



# మనసులో మాట

KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

ప్రచురణ:-విశాఖపట్నం:- పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర:- సంపుటి:1 సంచిక: 110: శనివారం 06 డిసెంబర్ 2025:- ఎడిటర్ కంచర్ల అచ్యుతరావు:-పేజీలు24:- వెలరూ/ 7-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్







## భారత్-రష్యా మధ్య 64 బిలియన్
# డాలర్ల వ్యాపారం

### భారత్‌తో బంధం మరింత బలోపేతం

ఇరుదేశాల మధ్య మరింత వాణిజ్య సహకారం
అమెరికా ఆంక్షలు ఉన్నా చమురు రవాణా ఆగదు
సొంత కరెన్సీలతో వ్యాపారానికి చేరువగా ఉన్నాం
అణువిద్యుత్ తదితర రంగాల్లో సహకారం కొనసాగిస్తాం
ఉగ్రవాదంపై పోరులో భారత్‌తో కలసి నడుస్తాం
ఉక్రెయిన్‌తో యుద్ధంపై మోడీ సూచనలు స్వాగతిస్తున్నాం
మోడీతో భేటీలో సంయుక్త మీడియా సమావేశంలో పుతిన్

**న్యూఢిల్లీ :** టెర్రరిజానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో భారత్‌తో కలిసి నడుస్తామని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అన్నారు. టెర్రరిజాన్ని పూర్తిగా నాశనం చేసేందుకు భారత్‌కు అండగా ఉంటామని స్పష్టం చేశారు. శుక్రవారం ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో ద్వైపాక్షిక శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని మోదీ, పుతిన్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుతిన్ మాట్లాడుతూ.. 'మోదీతో నిర్మాణాత్మక చర్చలు జరిగాయి. భారత్ ఆతిథ్యం ఎంతో సంతోషాన్నిచ్చింది. అనేక అంశాల్లో ఇరుదేశాల మధ్య అవగాహన కుదిరింది. విభిన్న అంశాలపై పరస్పరం అభిప్రాయాలు

మిగతా 3 లో

## భారత్ ఎల్లప్పుడూ
# శాంతిపక్షమే

### భారత్, రష్యాల శాంతిమార్గం

ద్రైత్యంతోనే రష్యా, ఉక్రెయిన్‌ల విభేదాల పరిష్కారం
పుతిన్‌తో భేటీలో ప్రధాని మోడీ స్పష్టీకరణ

3

## విద్యార్థుల కలలకు
# రెక్కలు తొడుగుతాం

### వెనుకబడిన పిల్లల విషయంలో ప్రత్యేక శ్రద్ధ

షైనింగ్ స్టార్స్ కార్యక్రమం ప్రవేశపెట్టాం
విదేశాలకు వెళ్లి చదువుకోండి
"ఎంత ఖర్చో.. అంతా అప్పుగా ఇస్తాం
పావలా వడ్డీకే ఆ మొత్తం అందజేస్తాం
త్వరలో కొత్త పథకం ప్రారంభిస్తాం
మన విద్యావిధానం భేష్
అనుకున్న దానికన్నా వేగంగా ఫలితాలు
అందిపుచ్చుకున్న విద్యార్థులు
మంత్రి లోకేష్ బృందానికి అభినందనలు
మూడేళ్లలో దేశంలో గుర్తింపు రావాలి
జగన్ హయాంలో
విద్యా వ్యవస్థను అస్థవ్యస్తం
లోకేశ్ పరికోరి విద్యాశాఖ
తీసుకున్నాడు
బామిని పేరెంట్స్ టీచర్స్
మీటింగ్‌లో చంద్రబాబు

**పార్వతీపురం :** చదువులో వెనుకబడిన పిల్లల విషయంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ప్రతిభ గల విద్యార్థులను ప్రోత్సహించడానికి షైనింగ్ స్టార్స్ కార్యక్రమం ప్రవేశపెట్టామని పేర్కొన్నారు. జగన్ హయాంలో విద్యా వ్యవస్థను అస్థవ్యస్తం చేశారని.. ఆ పరిస్థితిని తమ ప్రభుత్వంలో చక్కదిద్దామని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంలో స్పష్టమైన విధానంతో ముందుకెళ్తున్నామని

మిగతా 2 లో




## చంద్రబాబును కలిసిన
# తెలంగాణ మంత్రి

గ్లోబల్ సమ్మిట్‌కు ఆహ్వాన పత్రిక అందచేత



2



# పోలవరం.. ముగింపు లేని కథ



### పోలవరాన్ని సర్వనాశనం చేసిన బాబు
### 41 మీటర్లకే ఎత్తు పరిమితం చేయడం దారుణం
### మాజీ మంత్రి అంబటి రాంబాబు విమర్శలు

**గుంటూరు :** పోలవరాన్ని చంద్రబాబు సర్వనాశనం చేశారని వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు విమర్శించారు. దాన్ని బ్యారేజికే పరిమితం చేశారు.. 41 మీటర్లకే పూర్తి చేస్తుంటే కూటమి నేతలు ఏం చేస్తున్నారు?.. ఇప్పుడు చంద్రబాబు, వారి కేంద్ర మంత్రులు గుడ్డి గుర్రాలకి పళ్లు తోముతున్నారా? అని ప్రశ్నించారు. అమరావతిది అంతులేని కథ.. పోలవరం ది ముగింపు లేని కథగా మార్చారని ఆరోపించారు. పోలవరాన్ని చంద్రబాబు ఏటిఎంలాగా వాడుకుంటున్నారు.. రాష్ట్ర విభజన చట్టంలో కేంద్రమే పోలవరాన్ని పూర్తి చేయాలని ఉంది.. కానీ, డబ్బులు కొట్టేయటానికి ఆ ప్రాజెక్టును ఏపీకి బదలాయించుకున్నారు.. కాఫర్ డ్యాం

మిగతా 2 లో

## మెడికల్ కాలేజీల
## ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తున్నాం

16 నెలలో రెండు లక్షలు కోట్లు అప్పు విధ్వంసం కాదా
మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు విమర్శలు

.. వివరాలు 2లో



## ఆర్‌బీఐ మరోమారు
## కీలక నిర్ణయం

రెపోరేటును మరో 25
బేసిస్ పాట్లు తగ్గింపు
తాజా నిర్ణయంతో
తగ్గనున్న రుణాల వడ్డీలు

3

## దేవాలయాల డబ్బు
## బ్యాంకుల కోసమా

డిపాజిట్లను వెంటనే
వాపస్ చేయాలన్న సుప్రీం
కేరళ ఆలయ కేసులో
ధర్మాసనం తీవ్ర వ్యాఖ్యలు



3

## గురువును దైవంగా భావించే
# సంస్కృతి మనది




మనపై ఉపాధ్యాయుల ప్రభావమే ఎక్కువ
చదువుకు మీడియం అడ్డంకి కాదు
ఉపాధ్యాయులు దైవసమానులని,
వారిని గౌరవించాలని సూచన
ఆడపిల్లలను ఉన్నత చదువులు
చదివించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి
చిలకలూరిపేట పేరెంట్స్
మీటింగ్‌లో పవన్ కళ్యాణ్

**పల్నాడు :** గురువును దైవంగా భావించే అరుదైన సంస్కృతి మనదని, తల్లిదండ్రుల కంటే ఉపాధ్యాయులే మనల్ని ఎక్కువగా ప్రభావితం చేస్తారని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. చదువు చాలా బలమైన ఆయుధమని, లక్ష మెదల్లను కదిలించే శక్తి విద్యకు మాత్రమే సాధ్యమని అన్నారు. ఏ మాధ్యమంలో చదివామనేది ముఖ్యం కాదని.. విభిన్న అంశాలపై పట్టు సాధించడం ముఖ్యమని సూచించారు. అబ్దుల్ కలాం వంటి వారు తమిళ మాద్యమంలో చదివి మిసైల్ మ్యాన్‌గా, రాష్టపతిగా ఎదిగారని

మిగతా 2 లో

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# వెనుకబడిన పిల్లల విషయంలో ప్రత్యేక శ్రద్ధ

మొదటి పేజీ తరువాయి

వివరించారు. స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలో విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ చదివారని.. రాష్ట్రంలోని విద్యార్థులను కూడా అదే స్థాయికి తీసుకెళ్లాలని సూచించారు. లోకేశ్ కోసం తాను ఎప్పుడూ స్కూలుకు వెళ్లలేదని చెప్పుకొచ్చారు. ఏపీ విద్యశాఖలో నూతన ఒరవడి సృష్టిస్తానని లోకేశ్ అన్నారని.. ఈ విషయంలో తాను ఆశీర్వదించానని పేర్కొన్నారు. ఏపీ వ్యాప్తంగా పేరెంట్ టీచర్స్ మీటింగ్స్‌ను శుక్రవారం నిర్వహించారు. మన్యం జిల్లా బామినిలో జరిగిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు. తమ ప్రభుత్వంలో అత్యాధునిక విద్యను అందించడానికి కృషి చేస్తున్నామని వ్యాఖ్యానించారు. ఆ దిశగా ఉపాధ్యాయుల్లో నైపుణ్యాలు పెంపొందించ డానికి విదేశాల్లో శిక్షణ ఇస్తున్నామని వివరించారు. వారి ద్వారా దశల వారిగా.. ఉపాధ్యాయులు అందరికీ.. ప్రపంచ స్థాయి విద్యపై శిక్షణ ఇస్తామని తెలిపారు. గతంలో ఉపాధ్యాయులను అనేక వేధింపులకు గురి చేశారని ప్రస్తావించారు. కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వ ఉపాధ్యాయులను గౌరవించడమే ప్రథమ కర్తవ్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు. ఉపాధ్యాయులను గౌరవించటంతో పాటు పిల్లలను ఉన్నతంగా తీర్చిదిద్దుతామని వ్యాఖ్యానించారు సీఎం చంద్రబాబు. కేంద్రంలో వికసిత్ భారత్ తీసుకువస్తే రాష్ట్రంలో స్వర్ణంధ్రా నినాదంతో ముందుకెళ్తున్నామని తెలిపారు. భవిష్యత్‌లో పిల్లలు, ఉద్యోగాలు చేసే స్థాయి నుంచి, ఉద్యోగాలు కల్పించే స్థాయికి చేరుతారని తాను ఆశిస్తున్నానని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు. మన్యం జిల్లా కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి జిల్లాలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో వినూత్నమైన మార్పులు చేయడం అభినందనీయమని ప్రశంసించారు. ముస్తాబు కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి తీసుకువచ్చారని కొనియాడారు. ముస్తాబు కార్యక్రమాన్ని రాష్ట్రంలో అన్ని పాఠశాలలు, కళాశాలల్లో తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు.




విద్యార్థులు ప్రస్తుతం వినూత్నమైన ఆలోచనలతో ముందుకెళ్తున్నారని.. నూతన ఆవిష్కరణలు రూపొందిస్తున్నారని ప్రశంసించారు. ఈ ఏడాది జనవరిలో స్టూడెంట్ ఇన్నోవేషన్ సమ్మిట్ నిర్వహిస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. విద్యార్థులు నైతిక విలువలు అలవర్చుకోవాలని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సూచించారు. పిల్లలు అంటే తనకు చాలా ఇష్టమని.. అందుకే సీఎం చంద్రబాబును అడిగి విద్యాశాఖను తీసుకున్నానని ప్రస్తావించారు. తనకు పేరెంట్స్ మీటింగ్స్ అంటే చాలా భయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రకేసరి విద్యార్థి దశను ప్రస్తావించారు. అలాగే, శ్రీకాకుళం జిల్లా రచయిత కారా మాస్టరు (కాళీపట్నం రామారావు) సేవలను కొనియాడారు. తాను చదువుకున్నప్పుడు ఎప్పుడూ తన తల్లిదండ్రులు పేరెంట్స్ మీటింగ్‌కు రాలేదని చెప్పుకొచ్చారు. పిల్లలు, తల్లిదండ్రుల త్యాగాలను మరవకూడదని సూచించారు. తల్లి ప్రేమ, తండ్రి త్యాగం ఎంతో గొప్పదని చెప్పుకొచ్చారు. తల్లికి చెప్పలేని ఏ పని కూడా చేయకూడదని సూచించారు. మహిళలను గౌరవించాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు మంత్రి నారా లోకేశ్. పాఠ్యపుస్తకాల్లోనూ.. కవర్ పేజీల్లో ఎక్కడ కూడా మహిళలు ఇంటి పని చేస్తున్న చిత్రాలు ప్రచురించకుండా తగ్గించామని చెప్పుకొచ్చారు. 906 పాఠశాలల్లో అనేక విద్యా సంస్కరణలు తీసుకువచ్చామని వివరించారు. ఉపాధ్యాయుల బదిలీల్లో పారదర్శకత తీసుకువచ్చామని పేర్కొన్నారు. లీప్ యాప్ ద్వారా పిల్లల ప్రగతి, హాజరు, ఇతర విషయాలన్నీ తల్లిదండ్రులు తెలుసుకునే సదుపాయం కల్పించామని వివరించారు. 2029 నాటికి ఏపీలో విద్యావ్యవస్థను దేశంలోనే ప్రథమ స్థానానికి తీసుకువస్తానని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు.

## చంద్రబాబును కలిసిన తెలంగాణ మంత్రి

**అమరావతి :** చంద్రబాబు విజన్‌కి తగ్గట్టు అమరావతి ఫ్యూచరిస్టిక్ క్యాపిటల్‌గా అభివృద్ధి చెందుతోందని తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో జరిగే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబును ఆహ్వానించేందుకు ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయానికి వచ్చిన కోమటిరెడ్డి మీడియాతో మాట్లాడారు. పవన్ కల్యాణ్‌పై అప్పటి పరిస్థితుల మేరకు వ్యాఖ్యలు చేశా.. ఇప్పుడు చంద్రబాబును ఆహ్వానించడానికి వచ్చా. రెండు రాష్ట్రాలు కలిసి ఉండాలి.. అదే స్నేహం కొనసాగాలి. చంద్రబాబు విజన్ 2020 అభివృద్ధికి ప్రతిరూపం హైదరాబాద్ అని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శుక్రవారం కలిశారు. ఉండవల్లిలో చంద్రబాబు నివాసంలో మంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు సీఎం చంద్రబాబును ఆహ్వానించారు. అనంతరం ఇరు రాష్ట్రాలకు సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో మీడియాతో మాట్లాడారు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి. తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు సీఎం చంద్రబాబును ఆహ్వానించేందుకు తాను అమరావతికి వచ్చానని తెలిపారు. హైదరాబాద్‌లో హైటెక్ సిటీ ఏర్పాటయ్యాక పక్కనే రహేజా మైండ్ స్పేస్‌లో ఐదు లక్షల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారని వివరించారు. బెంగళూరు తర్వాత హైదరాబాద్ ఐటీ రంగంలో రెండో స్థానంలో ఉందని చెప్పుకొచ్చారు. తెలంగాణ ప్రభుత్వం గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తోందని.. ఈ క్రమంలోనే అన్ని రాష్ట్రాల సీఎంలను ఆహ్వానిస్తున్నామని పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఏపీ ముఖ్యమంత్రి, సీనియర్ నేత చంద్రబాబు నాయుడును ఆహ్వానించేందుకు వచ్చానని తెలిపారు. సీఎం చంద్రబాబు తప్పకుండా సమ్మిట్‌కు హాజరవుతారనే తాము భావిస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణలో కోకాపేట ఏరియాలో భూముల విలువ రూ.100 కోట్లు పలుకుతున్నాయని వివరించారు.



అందుకే ఆదిభట్ల వద్ద ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి తమ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని వ్యాఖ్యానించారు. తమ ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తోందని తెలిపారు. ఇప్పుడు ఇంజనీరింగ్ పూర్తయిన విద్యార్థుల్లో స్కిల్స్ ఉండటం లేదని... వారికి పలు అంశాలపై అవగాహన కల్పించేలా తమ ప్రభుత్వం కార్యక్రమాలు చేపడుతోందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు

## గురువును దైవంగా భావించే సంస్కృతి మనది

మొదటి పేజీ తరువాయి

గుర్తుచేశారు. చిలకలూరిపేట ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశంలో పవన్ కళ్యాణ్ మాట్లాడారు. కూటమి ప్రభుత్వంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి సమావేశాలు నిర్వహించాలన్న మంత్రి లోకేష్ ఆలోచన అద్భుతమని డిప్యూటీ సీఎం ప్రసంసించారు. మైలవరపు కృష్ణ తేజ తాతగారు గుండయ్య పేరుతో కూడలి ఉండటం ఆయన సేవా నిరతిని గుర్తు చేసిందన్నారు. అప్పట్లో పెద్దలు పాఠశాలలకు స్థలాలు ఇచ్చేవారని, కానీ ఇప్పుడు కొందరు స్థలాలు లాక్కుంటున్నారని అగ్రహాం వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే పవన్ కళ్యాణ్ పలు కీలక విషయాల గురించి మాట్లాడారు. పిఠాపురంలో విద్యార్థుల మధ్య చిన్న గొడవను కులాలకు అంటగట్టారని మండిపడ్డారు. కేరళలో తల్లిదండ్రుల సంఘాలు చాలా బలంగా ఉంటాయని, క్రియాశీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఇలాంటి సమావేశాల కారణంగా పిల్లల బలాబలాలు తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. తల్లికి వందనం కార్యక్రమం 67 లక్షల మందికి అందించినట్లు తెలిపారు. పిల్లలు ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ చాలా అద్భుతంగా ఉందని, వారు తయారు చేసిన పరికరాలు నైపుణ్యాన్ని తెలియజేస్తున్నాయని హర్షం వ్యక్తం చేశారు. స్కూల్ క్రీడా మైదానం సరిపోవడం లేదని విద్యార్థులు తన దృష్టికి తెచ్చారని, క్రీడా మైదానం సమకూర్చే విషయం విద్యాశాఖ ఉన్నతాధికారులు పరిశీలించాలని అన్నారు. గ్రంథాలయంలో పిల్లల సంఖ్యకు సరిపడా పుస్తకాలు లేవని, తన వైపు నుంచి పూర్తి స్థాయి గ్రంథాలయం ఏర్పాటు చేసి పుస్తకాలు అందిస్తానని డిప్యూటీ సీఎం హామీ ఇచ్చారు. పిల్లల ఆలోచనలు మెరుగు పర్చటానికి లైబ్రరీ ఎంతో అవసరమని, ప్రభుత్వ పాఠశాలల్లో గ్రంథాలయాల ఏర్పాటుకు జనసేన నేతలు, కార్యకర్తలు చేయూత అందించాలని కోరారు. పాఠశాలలో




పది కంప్యూటర్లు మాత్రమే ఉన్నాయని, తన వైపు నుంచి 25 కంప్యూటర్లు పంపిస్తానని స్పష్టం చేశారు. బాలికలకు ఆత్మరక్షణ విద్య చాలా ముఖ్యమన్నారు. మధ్యాహ్న భోజన పథకంలో పౌష్కాహారం చాలా అవసరమని వివరించారు. చిన్నప్పుడు సోషల్ టీచర్ చెప్పిన అంశాలు తనన్ను ఇప్పుడు బలంగా నిలబెట్టాయన్నారు. విద్యార్థులను భవిష్యత్తు కోసం తయారు చేసే బాధ్యత ఉపాధ్యాయులదేనని పేర్కొన్నారు. మన జీవితాలను మార్చిన శాస్త్రవేత్తలను గుర్తు పెట్టుకుని గౌరవించటం తన తల్లి నుంచి నేర్చుకున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థిలోనూ నిగూఢమైన శక్తి ఉంటుందని వ్యాఖ్యానించారు. బూతులు మాట్లాడే రాజకీయ నాయకులను పట్టించుకోవద్దని, సినిమా కూడా చిన్న వినోదం మాత్రమేనని అన్నారు. మీ ఆలోచనలు, ప్రవర్తన మన దేశ భవిష్యత్తుని నిర్ణయిస్తాయన్నారు. స్థలాలు లాక్కునే వారి వల్లే పిల్లలకు క్రీడా మైదానాలు దొరకటం లేదని, స్కూల్ గ్రౌండ్ ఏర్పాటు విషయం అధికారులు త్వరగా ఆలోచించాలని సూచించారు. ఈ క్రమంలోనే, మాదకద్రవ్యాలతో తీవ్ర అనర్థం జరుగుతుందని, యువత అటు వైపు అస్సలు చూడొద్దని కోరారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు సమాజాన్ని నాశనం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు పోలీసులు దీనిపై దృష్టి పెట్టాలని సూచించారు. గుంటూరు శేషేంద్ర శర్మ విద్యార్థుల భవిష్యత్తుపై రాసిన మాటలు స్ఫూర్తినిచ్చాయన్నారు. మనం సంపాదించినవి పోవచ్చు.. కానీ చదువు, జ్ఞానం ఎప్పటికి పోవని, వాటిని ఎవరూ దొంగిలించలేరని పేర్కొన్నారు. స్వయం వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన పాఠాలు చెబితే ఎందరో సమర్థులు తయారవుతారని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు.

## పోలవరం.. ముగింపు లేని కథ

మొదటి పేజీ తరువాయి



కట్టకుండా డయాఫ్రం వాల్ కట్టారు.. అది కొట్టుకు పోవటంతో వెయ్యి కోట్ల నష్టం జరిగిందని అంబటి రాంబాబు పేర్కొన్నారు. అయితే, స్పిల్ వే నిర్మిస్తే డబ్బులు రావని దాన్ని వదిలేశారు.. జగన్ హయాంలోనే స్పిల్ వే, కాఫర్ డ్యాంల నిర్మాణాలు పూర్తి చేశారని మాజీ మంత్రి అంబటి అన్నారు. 2013-14 రేట్ల ప్రకారం పోలవరం కడతానని చంద్రబాబు చెప్పారు.. కానీ, అది పూర్తి కాదని జగన్ కేంద్రంతో మాట్లాడి 2017-18 ధరల ప్రకారం నిర్మాణానికి అంగీకరించేలా చేశారు.. తొలిదశ నిర్మాణానికి రూ.12,157 కోట్లు ఎన్నికలకు ముందే రిలీజ్ కావాల్సి ఉంది.. ఎన్నికలకు ముందు చంద్రబాబు కుట్ర పన్నినప్పుడు ఆ నిధులు రాకుండా చేశారు.. మొదటి దశకే 41.5 కు మాత్రమే పోలవరాన్ని పరిమితం చేశారు.. రెండోదశ అయిన 45.72 మీటర్ల ఎత్తుకు నిర్మాణం జరగటం లేదు.. అది పూర్తయితేనే ఉత్తరాంధ్రకు నీరు వెళ్తుంది.. పోలవరాన్ని ఇప్పుడు బ్యారేజీకే పరిమితం చేశారని అంబటి రాంబాబు చెప్పుకొచ్చారు. ఇక, జగన్ కొన్ని వేల స్కూళ్లను నాడు-నేడు కింద బాగు చేశారని వైసీపీ నేత రాంబాబు పేర్కొన్నారు. జగన్ ఇచ్చిన బెంచీల మీద కూర్చుని చంద్రబాబు విమర్శించారు.. సినిమా సెట్టింగ్ మాదిరి సెట్ చేసినా, అందులో పెట్టినవన్నీ జగన్ ఇచ్చిన బెంచీలు, కుర్చీలే.. లోకేష్ విద్యా శాఖామంత్రిగా ఏ పనీ చేయలేదు.. హోంమంత్రి అనిత చౌకబారు విమర్శలు మానుకోవాలని సూచించారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ వారాంతంలో ఎక్కడ ఉంటున్నారు? అని ప్రశ్నించారు. అసలు వీరికి హెడ్ క్వార్టర్ ఏది?.. చంద్రబాబు ఇప్పటికీ అమరావతిలో ఎందుకు ఇల్లు కట్టుకోలేదు?.. హైదరాబాదులోని ఇంట్లోకి పవన్ కి తప్ప మరెవరికీ ప్రవేశం లేదు.. ధాన్యం కొనుగోలు చేయటం చేతగాని మంత్రి నాదెండ్ల మనోహర్ కూడా జగన్ ని విమర్శిస్తున్నాడు.. రేషన్ బియ్యంలో కమీషన్లు దండు కుంటున్నారు.. షిప్‌ని సీజ్ చేశారా? రేషన్ మాఫియాని అరికట్టారా? అని అంబటి రాంబాబు అడిగారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తున్నాం

**అమరావతి :** మెడికల్ కాలేజ్ లు ప్రైవేటీకరణ చేయొద్దని మేము ఆందోళన చేస్తుంటే ప్రభుత్వ హాస్పిటల్ ప్రైవేటు వ్యక్తులకు ఇచ్చి వారి జీతభత్యాలు రెండేళ్లు భరిస్తామని చెబుతున్నారని మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు పేర్కొన్నారు. ఐదేళ్లు మూడు లక్షల కోట్లు అప్పు చేయడం విధ్వంసమైతే.. 16 నెలలో రెండు లక్షలు కోట్లు అప్పు చేయడం విధ్వంసం కాదా చంద్రబాబు.. నాడు- నేడు కార్యక్రమం విధ్వంసం అని చంద్రబాబు చెప్తున్నారు.. ఇంగ్లీష్ మీడియం తెచ్చింది మేము.. మీరు ఆపేశారని ఆరోపించారు. ఇక, చంద్రబాబు మాటలు ఆడితే విధ్వంసం గత ప్రభుత్వం చేసిందని అంటున్నాడు.. రాష్ట్రాన్ని మీరు పూర్తిగా నాశనం చేస్తున్నారని సీదిరి అప్పలరాజు అన్నారు. హోం మంత్రి అనిత, సత్యకుమార్, బాలకృష్ణ లేని మెడికల్ కాలేజ్ లు ఎక్కడి నుంచి తేవాలని అంటున్నారు, జగన్ వచ్చి చూపించారని ప్రజలకు తెలిసింది.. చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్ ఎన్నికలకు ముందు సెల్ఫ్ ÷నాన్స్ కోటా కింద జగన్మోహన్ రెడ్డి 50 శాతం సీట్లు కేటాయిస్తే.. ఎన్నికల తర్వాత సెల్ఫ్ ÷నాన్స్ కూడా తీసేసి పేదవాళ్ళకి సీట్లు ఇస్తామన్నారు.. ఇప్పుడు పూర్తిగా పీజీ సీట్లు తీసేశారని మాజీ మంత్రి అప్పలరాజు వెల్లడించారు. అయితే, ఇది మాట తప్పడం కాదా పవన్ కళ్యాణ్.. సూక్తులు చెప్పడం కాదు నిజాలు చెప్పాలని వైసీపీ నేత సీదిరి అప్పలరాజు తెలిపారు. ప్రశ్నిస్తామని వచ్చిన పవన్ కళ్యాణ్ ఇప్పుడు ఎక్కడ ఉన్నారు.. మాట్లాడితే చాలు చంద్రబాబు డబ్బులు లేవు ఖజానా ఖాళీ అని చెబుతున్నారు.. పుష్కరాలకు రూ. 5000 కోట్లు అని చెప్పిన వారు మెడికల్ కాలేజ్ లకూ పెట్టలేరా అని ప్రశ్నించారు. నాబార్డ్ వారు మెడికల్ కాలేజ్ లకు డబ్బులు ఇస్తామని అంటున్నారు.. వాటిని తీసుకొని మెడికల్ కాలేజ్ లు పూర్తి చేయండి అని సూచించారు. అలాగే, ప్రైవేట్ వ్యక్తులకు హాస్పిటల్స్ ని ఇవ్వడం వలన పేద వారికీ భారం అవుతుందని సీదిరి అప్పలరాజు పేర్కొన్నారు. క్షఖ ఫ్రీ అయితే మిగతా వాటికి లక్షలలో డబ్బులు వసూల్ చేస్తారు.. వారి బినామీలకు ఈ హాస్పిటల్స్ కట్టబెట్టడానికి ఇది చేస్తున్నారు.. కూటమి ప్రభుత్వం చేసే ప్రతి పథకంలోని స్కాంని రాబోయే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వసూలు చేస్తుందన్నారు. ఈ నెల 16వ తేదీన గవర్నర్ ని కలిసి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా సేకరించిన ప్రజల కోటి సంతకాల ప్రతుల వినతిని ఇస్తారని సీదిరి అప్పలరాజు వెల్లడించారు.

## కల్తీ నెయ్యి, పరకామణి దొంగతనంపై చర్చ చేద్దామా?

### వైసీపీ అధినేత జగన్‌కు భాను ప్రకాశ్ రెడ్డి సవాల్

**తిరుపతి :** కల్తీ నెయ్యి, పరకామణి దొంగతనంపై ఎలాంటి చర్చకైనా సిద్ధమని టీటీడీ పాలక మండలి సభ్యుడు భానుప్రకాశ్ రెడ్డి సవాల్ చేశారు. శ్రీవారి ఆలయంలో జరిగిన వ్యవహారంపై జగన్ ఎగతాళిగా ఎలా మాట్లాడుతారని ధ్వజమెత్తారు. ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి భానుప్రకాశ్ రెడ్డి గట్టిగా సమాధానం ఇచ్చారు. మీ దేవుడు విషయంలో ఇలాగే వ్యవహరిస్తారా..? అని ప్రశ్నించారు. పరకామణిలో జరిగిన దొంగతనాన్ని వెనుకేసుకురావడం జగన్‌కు తగదని చెప్పుకొచ్చారు. శుక్రవారం తిరుపతి వేదికగా భానుప్రకాశ్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. వేంకటేశ్వరస్వామితో తాము రాజకీయం చేయడం లేదని... వైసీపీ ప్రభుత్వంలోనే దేవుడును రాజకీయంగా వాడుకున్నారని ఆరోపించారు. కల్తీ నెయ్యి విచారణలో దర్యాప్తు జరుగుతోందని.. అన్ని వాస్తవాలు బయటకు వస్తాయని చెప్పుకొచ్చారు. స్వామి వారికి నిత్యం భక్తులు దర్శనం తర్వాత కానుకలు సమర్పిస్తారని తెలిపారు. పరకామణి గురించి జగన్ చులకనగా మాట్లాడటం తగదని పేర్కొన్నారు. శ్రీవారి ఖజానాలో దొంగతనం జరిగితే చిన్న చోరీ అని ఎలా అంటారని ప్రశ్నించారు. హిందువుల మనసు గాయపడే విధంగా జగన్ మాట్లాడారని భానుప్రకాశ్ రెడ్డి ఫైర్ అయ్యారు. పరకామణి చోరీ తర్వాత జరిగిన పరిణామంలో జగన్‌కు కూడా వాటా ఉందా అని ప్రశ్నించారు. ఇక నుంచి దొంగతనాలు చేసిన వారు కూడా ఆయన వద్దకు పోతే రాజీ చేయిస్తారా అని ఎద్దేవా చేశారు. ప్రజా నాయకుడు ఇలాంటి మాటలు మాట్లాడుతారా అన్ని ÷ర్ అయ్యారు. జగన్‌కు ఇందులో వాటా ఉండబట్టే రాజీ జరిగిందని అర్థమవుతోందని ఆరోపించారు. దేవుడును అడ్డం పెట్టుకునే రాజకీయాలు తాము చేయమని స్పష్టం చేశారు. వైవీ సుబ్బారెడ్డి గోపూజ చేస్తారని చెబుతున్నారని.. మరీ కల్తీ నెయ్యి వాడినప్పుడు ఎందుకు స్పందించలేదని నిలదీశారు. సిట్ అధికారులను విమర్శించడం సరికాదని అన్నారు. పోలీస్ అధికారులకు వెంటనే జగన్ క్షమాపణ చెప్పాలని భానుప్రకాశ్ రెడ్డి డిమాండ్ చేశారు.

## ఐదురుగు విద్యార్థుల మృతి

### శోకసంద్రంలో కుటుంబాలు

**పల్నాడు :** చిలకలూరిపేట వద్ద జాతీయ రహదారిపై గురువారం రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం ఐదు కుటుంబాల్లో తీవ్ర విషాదం నింపింది. శబరిమలకు వెళ్లే క్రమంలో అతి వేగం వారిని అనంతలోకాలకు చేర్చింది. ఈ ఘటనలో ఐదుగురు విద్యార్థులు మృతిచెందారు. ఈ ఘటనలో కీలక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. జాతీయ రహదారిపై అనుమానిత కంటైనర్‌ను ఆర్టీవో అధికారులు ఆపే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో కంటైనర్‌ను పట్టుకోవడానికి ఆర్టీవో అధికారులు వారి వాహనాన్ని రోడ్డుకు అడ్డంగా పెట్టారు. దీంతో కంటైనర్ డ్రైవర్ ఆపే ప్రయత్నం చేశాడు. ఈ విషయాన్ని గమనించని విద్యార్థులు కారుతో అత్యంత వేగంతో వచ్చి కంటైనర్‌ను ఢీకొన్నారు. ఈ ప్రమాదంతో కారులో ప్రయాణిస్తున్న ఐదుగురు విద్యార్థులు అక్కడికక్కడే మృతిచెందారు. అయితే నలుగురు విద్యార్థులు అయ్యప్ప మాలలో ఉన్నారు. శనివారం శబరిమల యాత్ర వెళ్లేందుకు స్వగ్రామాలకు వెళ్తున్న క్రమంలోనే ఈ ఘటన జరిగింది. విద్యార్థుల మృతితో ఆయా కుటుంబాలు తీవ్ర శోకసంద్రంలో మునిగిపోయాయి. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. వారు ప్రయాణిస్తున్న కారు వేగం వందవరకు ఉందని పోలీసులు తెలిపారు. ప్రమాదంలో కారు తునాతునకలై పోయింది.

# భారత్‌తో బంధం మరింత బలోపేతం

మొదటి పేజీ తరువాయి

పంచుకున్నాం. భారత్-రష్యా మధ్య 64 బిలియన్ డాలర్ల వ్యాపారం జరిగింది. ఇరుదేశాల మధ్య ట్రేడ్ మరింత పెంచేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆయిల్ సహా అన్ని రంగాల్లో సహకారం అందిస్తాం. ఉమ్మడి ప్రాజెక్టులు, సాంకేతిక అంశాల్లో పరస్పర సహకారం ఉంటుంది. సొంత కరెన్సీల్లో ఇరుదేశాల మధ్య వాణిజ్యం జరుగుతోంది. కొడంకుళం అణువిద్యుత్ ప్రాజెక్టుకు సహకరిస్తాం. విద్యుత్ రంగంలో ఖర్చు తగ్గింపునకు సాయం అందిస్తాం. భారత్‌తో కీలక ఒప్పందాలపై సంతకాలు జరిగాయి. భారత్‌కు నిరంతరంగా ఇంధనాన్ని సరఫరా చేయడానికి సిద్ధంగా ఉన్నాం' అని అన్నారు. భారతదేశం బ్రిక్స్ అధ్యక్ష పదవిని చేపడుతుందని అధ్యక్షుడు పుతిన్ తెలిపారు. వచ్చే ఏడాది భారతదేశం బ్రిక్స్ అధ్యక్ష పదవిని చేపడుతుందన్నారు. భారత్‌కు అవసరమైన అన్ని రకాల సహాయాన్ని అందిస్తామన్నారు. ఉక్రెయిన్‌తో జరుగుతున్న యుద్ధాన్ని ఆపటానికి ప్రధాని మోదీ ఎంతో ప్రయత్నిస్తున్నారని చెప్పారు. యుద్ధం ఆపే ప్లాన్ గురించి తనకు వివరించి చెప్పారని అన్నారు. అమెరికా లాంటి దేశాల నుంచి వాణిజ్య ఒత్తిడులు ఎదురైతున్నప్పటికీ .. భారత్- రష్యా మధ్య ఇంధన సరఫరా కొనసాగుతుందని స్పష్టం చేశారు. పశ్చిమ దేశాల నుంచి వస్తున్న ఒత్తిడుల కారణంగా కొంతకాలంగా చమురు దిగుమతులను భారత్ తగ్గించినప్పటికీ.. ఆ దేశాభివృద్ధికి సహకరించడం కోసం సరఫరాను పెంచేందుకు చర్యలు చేపడతామని పేర్కొన్నారు. గతేడాది భారత్-రష్యా మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం 12 శాతం పెరిగి.. రికార్డు సృష్టించిందని రష్యా అధ్యక్షుడు అన్నారు. ఈ ఏడాది కూడా ఇదే స్థాయిలో పెరుగుదల ఉంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఇరు దేశాల ద్వైపాక్షిక వాణిజ్యం 2030 నాటికి 100 బిలియన్ డాలర్లకు చేరుతుందని పుతిన్ ఆశాభావం వ్యక్తం చేశారు. రక్షణ సహకరాన్ని కూడా మరింత విస్తరిస్తామని తెలిపారు. రష్యా దృష్టి పెట్టాల్సిన కీలక సవాళ్ల గురించి మోదీ తనతో చర్చించారని.. భారత్- యురేషియా ఆర్థిక సంఘం మధ్య స్వేచ్ఛా వాణిజ్య మండలాన్ని సృష్టించడం వంటి వాణిజ్య సంబంధాలను బలోపేతం చేయడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయన్నారు. అంతే కాకుండా భారత్-రష్యా క్రమంగా చెల్లింపుల కోసం తమ జాతీయ కరెన్సీలను ఉపయోగించే దిశగా కదులు తున్నాయని.. దాదాపు 96 శాతం వాణిజ్య చెల్లింపులు జాతీయ కరెన్సీలలోనే జరుగుతున్నాయన్నారు. మీడియా సమావేశంలో మోదీ మాట్లాడుతూ.. ఉగ్రవాదంపై పోరుకు భారత్- రష్యా కలిసి నడుస్తాయన్నారు. ఇటీవల పహల్గాంలో జరిగిన దాడికి, గతేడాది రష్యా రాజధాని మాస్కో లోని క్రాకస్ సిటీ



కాన్సర్ట్ హాల్‌లో జరిగిన దాడికి మూల కారణం ఉగ్రవాదమేనని అన్నారు.

మానవత్వ విలువలపై చేస్తున్న ఈ ప్రత్యక్ష దాడులకు వ్యతిరేకంగా ఉగ్రవాదంపై పోరుకు ఇరుదేశాలు ఏకమైనట్లు తెలిపారు. భారత్, రష్యా, యూఎన్, జీ20, బ్రిక్స్ వేదికలు సన్నిహిత సహకారాన్ని కలిగి ఉన్నాయని.. ఈ వేదికలన్నింటిలో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా సహకారాన్ని కొనసాగిస్తామన్నారు.

## పుతిన్‌కు రాష్ట్రపతి విందు

### ఆహ్వానం అందని కాంగ్రెస్

### అనూహ్యంగా శశిథరూర్‌కు ఆహ్వానం

రెండ్రోజుల భారత్ పర్యటనలో ఉన్న రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విందు ఇవ్వనున్న క్రమంలో కాంగ్రెస్‌కు ప్రభుత్వం షాక్ ఇచ్చింది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకు కానీ, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీకి కానీ ఆహ్వానం దక్కలేదు. అయితే ఇందుకు భిన్నంగా ఆ పార్టీ సీనియర్ నేత శశిథరూర్‌కు మాత్రం ఆహ్వానం లభించింది. పార్టీ లైన్స్‌కు భిన్నంగా శశిథరూర్ ఇటీవల బీజేపీకి దగ్గరవుతున్నారంటూ కాంగ్రెస్ వర్గాల్లో విమర్శలు వెలువడుతున్న క్రమంలో తాజా పరిణామం చోటుచేసుకుంది. పుతిన్‌కు రాష్ట్రపతి ఇస్తున్న విందుకోసం ఖర్గే, రాహుల్‌కు అహ్వానం అందలేదని కాంగ్రెస్ వర్గాలు ధ్రువీకరించాయి. కీలక దౌత్య ప్రముఖులు హాజరయ్యే కార్యక్రమంలో తమ నేతలకు ఆహ్వానం లేకపోవడంపై ఆ వర్గాల్లో చర్చ జరుగుతోంది. దీనిపై శశిథరూర్ స్పందిస్తూ, తనకు అందిన ఆహ్వానాన్ని గౌరవిస్తానని, ఏ ప్రాతిపదికపై విపక్ష నేతను ఆహ్వానించలేదో తనకు తెలియదని అన్నారు. కాగా, శశిథరూర్‌కు దౌత్య వవహారాల్లో అనుభవం ఉన్నందున ఆయనను ఆహ్వానితుల జాబితాలో చేర్చి ఉండొచ్చని చెబుతున్నారు. అయితే శశిథరూర్ గతంలో ఐక్యరాజ్యసమితి అండర్ సెక్రటరీ జనరల్‌గా బాధ్యతలు నిర్వహించడం, రష్యా అధికారులతో అనుబంధం కారణంగా ఆయనను విందుకు ఆహ్వానించి ఉండొచ్చని తెలుస్తోంది. ఇటీవల ఆపరేషన్ సిందూర్‌పై ప్రపంచ దేశాలకు బ్రీఫింగ్ ఇచ్చేందుకు వెళ్లిన ఎంపీల బృందంలో థరూర్ కూడా ఉన్నారు. ఇటీవల కొన్ని సందర్భాల్లో కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్ర మోదీకి మద్దతుగా ఆయన వ్యాఖ్యలు చేస్తుండడంతో సొంత పార్టీ నుంచి విమర్శలు వస్తున్నాయి. అయితే, గతంలో ఐక్యరాజ్యసమితిలో దౌత్యవేత్తగా విధులు నిర్వర్తించిన థరూర్‌కు రష్యా అధికారులతో అనుబంధం ఉండడంతోనే ఈ విందుకు ఆహ్వానం అంది ఉండవచ్చని తెలుస్తోంది.



## భారత్ ఎల్లప్పుడూ శాంతిపక్షమే

**న్యూఢిల్లీ :** శాంతిపక్షానే భారత్ నిలుస్తుందని, ఉక్రెయిన్ సంక్షోభాన్ని శాంతియుతంగా, చర్చల ద్వారా పరిష్కరించుకునేందుకు సహకరిస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. న్యూఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో రష్యా అధ్యక్షుడు పుతిన్ తో శుక్రవారం జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో ప్రధాని పాల్గొన్నారు. అనంతరం ప్రధాని మాట్లాడుతూ, దేశాల సంక్షేమం శాంతి మార్గంలోనే ఉందని, దౌత్యం ద్వారానే రష్యా, ఉక్రెయిన్‌లు విభేదాలను పరిష్కరించుకుంటారనే నమ్మకం తనకు ఉందని చెప్పారు. భారత్, రష్యా కలిసి ప్రపంచాన్ని శాంతి మార్గంలో నడిపిద్దామని పుతిన్‌తో అన్నారు. ఉక్రెయిన్ సంక్షోభం మొదలైనప్పటి నుంచి పుతిన్ ప్రభుత్వం భారత్‌పై విశ్వాసం ఉంచి ప్రతి విషయాన్ని తమతో పంచుకుందని మోదీ అన్నారు. ఇరుదేశాల మధ్య నమ్మకం అనేది గొప్ప బలమని, ఇదే విషయాన్ని తాము పదేపదే చెబుతూ వచ్చామని, ప్రపంచానికి కూడా తెలియజేశామని అన్నారు. ఇటీవల కాలంలో గ్లోబల్ నేతలతో తాను ఎప్పుడు మాట్లాడినా ఇండియా తటస్థం కాదనీ, ఇండియాకు స్పష్టమైన వైఖరి ఉందని, శాంతియుతంగా జరిగే ఏ పరిష్కారానికైనా తమ మద్దతు ఉంటుందని చాలా స్పష్టంగా చెప్పామని మోదీ తెలిపారు. భారత్-రష్యా మధ్య భాగస్వామ్యానికి ఇంధన భద్రత అనేది బలమైన స్తంభం వంటిందని, పరస్పర లాభదాయక సహకారాన్ని తాము కొనసాగిస్తామని మోదీ చెప్పారు. సివిల్ న్యూక్లియర్ ఎనర్జీలో తమ భాగస్వామ్యం దశాబ్దాల నాటిదని, క్రిటికల్ మినిరల్స్ అంశంలోనూ పరస్పర సహకారం తప్పనిసరని అన్నారు. ఆర్థిక సహకారం పెంపునకు విజన్ 2023 డాక్యుమెంట్‌పై ఉభయదేశాలు సంతకం చేసినట్టు చెప్పారు. ఇండియా-రష్యా బిజినెస్ ఫోరంలోనూ ఈరోజు తామిరువురూ పాల్గొంటామని, ఇరుదేశాల మధ్య వాణిజ్య సంబంధాలను పటిష్టం చేసేందుకు ఇది వేదిక అవుతుందని తాము బలంగా నమ్ముతున్నామని చెప్పారు. కాగా, ఉక్రెయిన్‌తో శాంతియుత పరిష్కారానికి తాము పని చేస్తున్నట్టు పుతిన్ కూడా ప్రధాని మోదీకి తెలిపారు. కాగా, దీనికి ముందు పుతిన్‌కు రాష్ట్రపతి భవన్‌లో ఘన స్వాగతం పలికారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ, ఇతర ప్రముఖులు హాజరయ్యారు. తన పర్యటనలో భాగంగా రాజ్‌ఘాట్‌లోని మహాత్మాగాంధీ విగ్రహానికి పుతిన్ నివాళులర్పించారు. మోడ్రన్ ఇండియా వ్యవస్థాపకుల్లో ఒకరిగా, గొప్ప ఫిలాసఫర్‌గా, మానవతావాదిగా మహాత్మాగాంధీ నిలిచారని, ప్రపంచ శాంతికి ఎనలేని కృషి చేశారని పుతిన్ అక్కడి విజిటర్స్ బుక్‌లో రాశారు. స్వేచ్ఛ, మంచితనం, మానవత్వంపై మహాత్మాగాంధీ ఆలోచన నేటికీ నిత్య నూతనమని గుర్తుచేసుకున్నారు.

# ఆర్బీఐ మరోమారు కీలక నిర్ణయం

- రెపోరేటును మరో 25 బేసిన్ పాట్లు తగ్గింపు
- తాజా నిర్ణయంతో తగ్గనున్న రుణాల వడ్డీలు



**ముంబై, డిసెంబర్ 5:** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరోసారి శుభవార్త ప్రకటించింది. కీలక వడ్డీ రేట్లను మరో 25 బేసిస్ పాయింట్ల మేర తగ్గిస్తున్నట్టు పేర్కొంది. దీంతో రెపో రేటు 5.25 శాతానికి దిగొచ్చింది. ఈ మేరకు ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాలను ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా శుక్రవారం వెల్లడించారు. అయితే.. ఈ ఏడాదిలో ఇప్పటికే వడ్డీ రేట్లపై ఆర్బీఐ ట్రిపుల్ బొనాంజా ప్రకటించింది. ఫిబ్రవరి, ఏప్రిల్ నెలల్లో కీలక వడ్డీరేట్లపై 25 బేసిస్ పాయింట్ల మేర తగ్గించింది. ఆ తర్వాత జూన్ నెలలో మరోసారి ఏకంగా 50 పాయింట్ల మేర కోత విధించింది. దీంతో 2025 ఏడాదిలోనే మొత్తం రెపో రేటు 1.25 మేర తగ్గింది. మొత్తంగా ఏడాది ముగింపు దశలో ఈ ఏడాది ఇప్పటికే వడ్డీ రేట్లపై ట్రిపుల్ బొనాంజా ప్రకటించిన ఆర్‌బీఐ.. మరోసారి గుడ్‌న్యూస్ చెప్పింది. దీంతో రెపో రేటు 5.25 శాతానికి దిగొచ్చింది. రూపాయి పతనం కొనసాగుతున్నప్పటికీ ద్రవ్యోల్బణం కనిష్ఠ స్థాయికి పడిపోవడం, వృద్ధిరేటు పెరగడంతో రేట్ల కోత చేపట్టినట్లు మల్హోత్రా వెల్లడించారు. వడ్డీ రేట్లను తగ్గించడంతో గృహ, వాహన రుణ గ్రహీతలకు మరికొంత ఉపశమనం లభించినట్లయ్యింది. జీఎస్‌టీ హేతుబద్ధీకరణతో కొనుగోళ్లు పెరగడంతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో 8.2శాతం వృద్ధి నమోదైంది. దీంతో 2025-26 ఆర్థిక సంవత్సరానికి గానూ వృద్ధి రేటు అంచనాలను 6.8 శాతం నుంచి 7.3 శాతానికి పెంచుతున్నాం. ద్రవ్యోల్బణం కూడా తగ్గుముఖం పట్టింది. అందువల్ల ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి ద్రవ్యోల్బణం అంచనాలను 2.6శాతం నుంచి 2 శాతానికి తగ్గిస్తున్నాం అని ఆర్‌బిఐ గవర్నర్ వివరించారు. రూ.1 లక్ష కోట్ల విలువైన ప్రభుత్వ సెక్యూరిటీస్‌ల విక్రయాల కోసం ఓపెన్ మార్కెట్ ఆపరేషన్స్‌ను నిర్వహించాలని నిర్ణయించాం. విదేశీ మారక నిల్వలు 686 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. రాబోయే 11 నెలల వరకు దిగుమతులకు ఇవి ఉపయోగపడతాయి. తాజాగా రెపో రేటును 25 బేసిస్ పాయింట్ల మేర తగ్గడంతో 5.50 శాతంగా ఉన్న రెపో రేటు 5.25 శాతానికి దిగొచ్చింది. దీంతో వడ్డీ రేట్ల తగ్గింపుతో దేశ వ్యాప్తంగా బ్యాంకులు తమ లోన్ వడ్డీ రేట్లను త్వరలోనే సవరించనున్నాయి. ఫలితంగా.. హోమ్ లోన్, కారు లోన్, పర్సనల్ లోన్‌లపై వడ్డీ రేట్లు తగ్గే అవకాశముంది. ఇది సామాన్యుడికి గొప్ప ఊరట కలిగించే నిర్ణయమని ఆర్థిక నిపుణులు పేర్కొంటున్నారు. ఆర్బీఐ తాజా నిర్ణయంతో హోమ్ లోన్ ఖాతాదారుల చెల్లింపు విధానం ఎలా ఉంటుందో ఓసారి పరిశీలిస్తే.. 8.5 శాతం వడ్డీ రేటుతో 15 ఏళ్లు, 20 ఏళ్లు, 25 ఏళ్ల చొప్పున కట్టేందుకు తీసుకున్న లోన్.. 25 బేసిస్ పాయింట్ల రెపో రేటు తగ్గింపుతో 8.25 శాతం వడ్డీతో కట్టాల్సి ఉంటుంది. రెపో రేటు తగ్గింపుతో ఫ్లోటింగ్ రేట్ లోన్ రుణాలు తీసుకున్న వారు వెంటనే ఈ ప్రయోజనాన్ని పొందుతారు. అనగా 2019 అక్టోబర్ 01 తర్వాత బ్యాంకు నుంచి లోన్ పొందిన కస్టమర్లు. ఈ గృహ రుణాల్లో చాలా వరకూ రెపో రేటుకు అనుసంధానమై ఉంటాయి. కాబట్టి ఆర్బీఐ రెపో రేటును తగ్గించినప్పుడు.. ఆయా బ్యాంకులు వెంటనే వడ్డీ రేట్లను సవరిస్తాయి. దీంతో హోమ్ లోన్ల తగ్గింపులు వెంటనే అమల్లోకి వస్తాయి.

# దేవాలయాల డబ్బు బ్యాంకుల కోసమా

**న్యూఢిల్లీ :** ఆలయాలకు చెందిన డబ్బును ఇతరత్రా పనులకు వినియోగించరాదని సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కో-ఆపరేటివ్ బ్యాంకులను రక్షించేందుకు ఉపయోగించొద్దంటూ సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. కేరళలో ఓ ఆలయానికి చెందిన సొమ్మును వాపస్ చేయడంలో కో ఆపరేటివ్ బ్యాంకులు తాత్సారం చేయడంపై సుప్రీం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆ సొమ్ము పూర్తిగా దేవుడికి చెందినదని తేల్చి చెప్పింది. ఆ నిధులను ఆలయ ప్రయోజనాలకు మాత్రమే ఉపయోగించాలని స్పష్టం చేసింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చిలతో కూడిన ధర్మాసనం శుక్రవారం ఈ వ్యాఖ్యలు చేసింది. సహకార బ్యాంకులకు ఆదాయ వనరుగా లేదా అవి మనుగడ సాగించేందుకు ఆలయ నిధులు ఉపయోగించొద్దని సర్వోన్నత న్యాయస్థానం తేల్చి చెప్పింది. కేరళలోని తిరునెల్లి దేవస్థానం చేసిన ఫిక్స్‌డ్ డిపాజిట్లను తిరిగి చెల్లించాలని కేరళ హైకోర్టు గతంలో ఆదేశించింది. దీనిని సవాలు చేస్తూ మనాంతవాడి కో-ఆపరేటివ్ అర్బన్ సొసైటీ లిమిటెడ్, తిరునెల్లి సర్వీస్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ సహా కొన్ని సహకార బ్యాంకులు సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. ఈ పిటిషన్‌ను విచారిస్తూ న్యాయస్థానం పైవ్యాఖ్యలు చేసింది. ఈ సందర్భంగా.. మీరు ఆలయ డబ్బును ఉపయోగించి బ్యాంకును రక్షించాలనుకుంటున్నారా? కష్టాల్లో ఉన్న ఒక సహకార బ్యాంకులో డబ్బు ఉంచే బదులు, ఎక్కువ వడ్డీ ఇచ్చే జాతీయ బ్యాంకుకు ఆ నిధులను మార్చాలని ఆదేశించడంలో తప్పేముందని జస్టిస్ సూర్యకాంత్ ప్రశ్నించారు. హైకోర్టు ఇచ్చిన ఆదేశాల వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని బ్యాంకుల తరఫు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. ఆ వాదనలతో ధర్మాసనం ఏకీభవించలేదు. దేవుడి డబ్బును తిరిగి చెల్లించడానికి సమయం పొడిగించాలని కోరుతూ మాత్రమే కో-ఆపరేటివ్ బ్యాంకులు హైకోర్టును ఆశ్రయించడానికి సుప్రీంకోర్టు అనుమతి ఇచ్చింది. ఈ బ్యాంకుల పిటిషన్లను విచారించడానికి మాత్రం నిరాకరించింది. తిరునెల్లి దేవస్థానం ఫిక్స్‌డ్ డిపాజిట్లు చేసిన ఐదు సహకార బ్యాంకులు గడువు ముగిసినా, తిరిగి చెల్లించాలని పదేపదే అడిగినా.. డబ్బు ఇవ్వడానికి నిరాకరించాయి. దీంతో దేవస్థానం హైకోర్టును ఆశ్రయించింది. విచారణ తర్వాత రెండు నెలల్లోగా దేవస్థానం డిపాజిట్ మొత్తాన్ని తిరిగివ్వాలని బ్యాంకులను హైకోర్టు ఆదేశించింది.

# 92 ఇండిగో విమానాల రద్దు

### శంషాబాద్ విమానాశ్రయంలో పోర్ట్‌లో ప్రయాణికుల ఆందోళన

### ఇండిగో విమానాల రద్దుతో ప్రయాణికుల ఆగ్రహం

### ఏపీ మంత్రి పార్థసారథి చొరవతో అయ్యప్ప భక్తులకు ప్రత్యేక విమానం



**హైదరాబాద్:** ఇండిగో విమానాల రాకపోకలను నిలిపేయడంతో శంషాబాద్ విమానాశ్రయంలో ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేశారు. మొత్తం 92 విమానాలు రద్దు చేసినట్లు ఆ సంస్థ వెల్లడించింది. ఇందులో శంషాబాద్‌కు రావాల్సినవి 43, ఇక్కడి నుంచి వెళ్లాల్సినవి 49 ఉన్నాయి. ముందుగా బుక్ చేసుకున్న సర్వీసుల రద్దుపై ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. చెక్‌ఇన్ అయిన తర్వాత రద్దు సమాచారం ఇవ్వడంపై నిరసన తెలిపారు. మరోవైపు విశాఖ నుంచి 8 ఇండిగో విమాన సర్వీసులు రద్దు చేశారు. వీటిలో హైదరాబాద్, చెన్నై, బెంగళూరు, అహ్మదాబాద్‌కు వెళ్లాల్సినవి ఉన్నాయి. ఏపీ మంత్రి పార్థసారథి జోక్యంతో శబరిమలకు వెళ్లే అయ్యప్ప భక్తులకు ప్రత్యేక విమాన సదుపాయాన్ని కల్పించారు. అంతకుముందు విజయవాడ వెళ్లేందుకు శంషాబాద్‌లో ఇండిగో విమానం కోసం పార్థసారథి వేచి ఉన్నారు. అయ్యప్ప భక్తులు ప్రయాణించే విమానం ఆలస్యంపై అడిగి తెలుసుకున్నారు. వారి ఆందోళనను గమనించి స్వయంగా కేంద్రమంత్రి రామ్మోహన్‌తో మాట్లాడారు. శబరిమలకు విమాన సర్వీసు ఏర్పాటు చేయించారు. విజయవాడకు వెళ్లాల్సిన విమానం మిస్ కావడంతో మంత్రి పార్థసారథి రోడ్డు మార్గంలో బయలుదేరారు. తమకోసం శ్రమపడి ప్రయాణ సదుపాయం కల్పించిన ఆయనకు అయ్యప్ప భక్తులు ధన్యవాదాలు తెలిపారు. ఇకపోతే దేశీయ విమానయాన సంస్థ ఇండిగో విమానాల రద్దు పరంపర కొనసాగుతున్నది. సిబ్బంది కొరత, సాంకేతిక సమస్యలతో వరుసగా మూడో రోజూ పెద్ద సంఖ్యలో సర్వీసులు నిలిచిపోయాయి. శుక్రవారం మొత్తం 500కుపైగా విమానాలను సంస్థ రద్దు చేసింది. దీంతో ఎయిర్‌పోర్టుల్లో ఇండిగో ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. బోర్డింగ్ పక్రియ ముగిసి 12 గంటలవుతున్నా తాము వెళ్లాల్సిన విమానానికి సం బంధించిన ఎలాంటి సమాచారం లేకపోవడంతో ఆందోళల నకు దిగుతున్నారు. శంషాబాద్ విమానాశ్రయంలో అయ్య ప్ప స్వాముల నిరసనతో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకున్నది. హైదరాబాద్ నుంచి కొచ్చి వెళ్లాల్సిన విమానం 12 గం టల పాటు ఆలస్యం కావడంతో అయ్యప్పలు ఆందోళనకు దిగారు. ఇండిగో విమానం గురువారం సాయంత్రం హైదరాబాద్ నుంచి కొచ్చి వెళ్లాల్సి ఉంది. ఈ విమానంలో వెళ్లాల్సిన అయ్యప్ప భక్తులు సాయంత్రమే శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్నారు. అయితే, విమానం శుక్రవారం ఉదయానికి కూడా బయలుదేరకపోవడంతో ఆందోళనకు దిగారు. బోర్డింగ్ గేటుకు అడ్డంగా బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. 12 గంటలుగా తాము విమానా శ్రయంలోనే ఉన్నామని, విమానం గురించి తమకు సమాచారం ఇవ్వడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కూడా చేయలేదని ఆసహనం వ్యక్తం చేశారు. కాగా, ఇండిగో విమానాల రద్దు కారణంగా ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రెండు, మూడు రోజులుగా విమానా సర్వీసులు లేకపోవడంతో ఎయిర్‌పోర్టుల్లో ప్రయాణికులు పడిగాపులు కాస్తున్నారు.

# కొలిక్కి వస్తున్న ఇండిగో వ్యవహారం

### పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు

**న్యూఢిల్లీ :** ఇండిగో విమానాల సర్వీసుల రద్దు వ్యవహారం కొలిక్కి వస్తోందని పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. గత రెండు రోజులుగా రద్దయిన సర్వీసులు క్లియర్ అయ్యాయని వెల్లడించారు. నేటి నుంచి ఎయిర్‌పోర్టుల్లో సాధారణ కార్యకలాపాలు ప్రారంభమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రద్దీ లేదా వేచి ఉండే పరిస్థితి ఉండదని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. వెంటనే మొదలుపెట్టగలిగే అన్ని కార్యకలాపాలను ప్రారంభించాలని ఇండిగోను ఆదేశించామని తెలిపారు. పరిస్థితిని సాధారణ స్థితికి తీసుకురావడం తమ తక్షణ కర్తవ్యమని మంత్రి తెలిపారు. ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ÷÷-లట్ డ్యూటీ టైమ్ లిమిటేషన్ నిబంధనలు, షెడ్యూలింగ్ నెట్‌వర్క్‌ను తాము నిశితంగా పరిశీలిస్తున్నామన్నారు. అన్ని విమానయాన సంస్థలు నిబంధనలు సరిగా పాటిస్తున్నాయో, లేదో నిర్ధారిస్తామని తెలిపారు. ఈ మొత్తం వ్యవహారంలో ఎక్కడ, ఎలా తప్పు జరిగిందో తెలుసుకోవడానికి ఒక విచారణ కమిటీని ఏర్పాటు చేశామని రామ్మోహన్ నాయుడు తెలిపారు. బాధ్యులైన వారిపై తప్పకుండా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పిల్లలు, వృద్ధులు, పాలిచ్చే తల్లులు, వికలాంగులకు విమానయానంలో ప్రాధాన్యం ఇవ్వాలని అన్ని ఎయిర్‌పోర్ట్, ఎయిర్‌లైన్ ఆపరేటర్లను ఆదేశించినట్లు పేర్కొన్నారు.


మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



సంపాదకీయం

# ఓట్ల రాజకీయంలో కుదేలవుతున్న ఆర్థిక వ్యవస్థ!

సమాజాం ఎదుర్కొంటున్న అనేకానేక సమస్యలను ప్రభుత్వాలు అస్సలు పట్టించుకోవడం లేదు. ఏదైనా ఘోరం జరినప్పుడు సంతాపం తెలియచేయడం..తరవాత మర్చిపోవడం షరమామూలుగా మారింది. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో పాలనలో కొత్తదనం కనిపించడంలేదు. భవిష్యత్ నిర్మాణం దిశగా వారి ఆలోచనలు లేవు. అధికారం ఉందికదాని ప్రజాధానం వృధాగా ఖర్చు చేస్తున్నారు. లక్షల కోట్లు అప్పులు చేసి కుప్పలు పెడుతున్నా రు. కెసిఆర్, జగన్ బాటలోనే రేవంత్, చంద్రబాబు నాయుడుల పాలన సాగుతోంది. ఉట్టి కెగరలేనమ్మ ఆకాశానికి ఎగిరిందన్న రీతిలో పాలకుల తీరు ఉంది. తెలంగాణలో స్థా నిక ఎన్నికలు జరుగుతున్నాయి. ఇక్కడ గ్రామాల్లో ప్రధానంగా కోతల బెడద విపరీతంగా ఉంది. గత సిఎం కెసిఆర్ కోతులు వాపస్ పోవాలె అని నినాదం ఇచ్చారు. అది అక్కడి కే ఆగిపోయింది. కోతులుకూడా కెసిఆర్‌వి కోతలే అనుకున్నాయేమో గ్రామాలు వదలడం లేదు. గ్రామాలు మొదలుకుని పట్టణాల వరకు వీధి కుక్కల బెడద తీవ్రంగా ఉంది. మొన్నటికి మొన్న వీధి కుక్కల బారిన పడి ఓ మూగబాలుడు ఆస్పత్రి పాలయ్యాడు. వీటిని నిరోధించే కార్యక్రమం చేపట్టడం లేదు. కోతుల కారణంగా తెలంగాణ పల్లెల్లో జనజీవనం తీవ్ర ప్రభావం చూపుతోంది. పంటలు నాశనం అవుతున్నాయి. ఇళ్లన్నీ ధ్వం సం అవుతున్నాయి. ప్రజలపై పడి రక్కుతున్నాయి. దీంతో ప్రతి ఇల్లూ ఓ జైలులాగా తయారయ్యింది. ఇంటికి గేట్లు పెట్టుకుని ప్రజలు తాళాలు వేసుకుంటున్నారు. తినడానికి గతిలేని వారు కూడా ఇంటికో గేటు పెట్టుకోవడం తప్పనిసరి అయ్యింది. తాజాగా ఈ విషయాన్ని చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి లోక్‌సభలో ప్రస్తావించారు. తెలంగాణతో పాటు దేశం యావత్తూ సమస్య ఉందన్నారు. దీనిపై జాతీయ విధానం తీసుకోవాలని, కోతుల నిర్మూలన చర్యలు తీసుకోవాలని కోరారు. కానీ ఆయన అధికారపార్టీ ఎంపి అయినా చెవిటివాడి ముందు శంఖం పూరించినట్లే. దీనిపై స్పందిస్తారని అనుకోవడానికి లేదు. ఎందుకంటే పార్లమెంట్ ఆవరణలోకి కుక్కతో వచ్చారని కాంగ్రెస్ ఎంపి రేణుకా చౌదరిపై అధికార పార్టీ ఎంపి జగదాంబికాపాల్ రచ్చ చేశారు. ఇలాంటివి చేయడం సులభమే కానీ..వీధి కుక్కల బెడదను తప్పించే ప్రయత్నం మాత్రం చేయరు. ఇక ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఉచిత బస్సు పేరుతో వందలకోట్లు తగలేస్తున్నారు. ఉచిత బస్సు బదులు టిక్కెట్ల రేట్లు తగ్గించి, రోడ్లు వేసి, బస్ సర్వీసులను పెంచితే ప్రజలందరికీ ఉపయోగం. ఇవన్నీ ఎందుకు చర్చించాల్సి వస్తోందంటే సామాజిక సమస్యలపై ప్రభు త్వాలు పూర్తిగా నిర్లక్ష్యంగా ఉంటున్నాయి. గ్రామాల్లో కోతులు నిర్మూలించే వారికే ఓటు వేస్తామని పలు గ్రామాల్లో ప్రకటనలు చేస్తున్నారు. పోస్టర్లు అంటిస్తున్నారు. ఇది ప్రభుత్వానికి సిగ్గుచేటు. దీనిగురించి ఆలోచించాలి. ఇదొక్కటే కాదు..ఉచితాలపై ఆలోచించాలి. సమాజాన్ని నిర్వీర్యం చేస్తున్న ఉచిత పథకాలపై ఆలోచన చేయాలి. లేకుంటే దేశం అధోగతి పాలు కాగలదు. ఉభయ తెలుగు రాష్ట్రాలలో పోటీపడి అమలు చేసే ఉచిత పథకాల వల్ల అభివృద్ధి కుంటు పడుతుందని గుర్తించాలి. అప్పులు చేసి ఉచిత పథకాలను అమలు చేయడం మంచిది కాదని వీరు గుర్తించడం లేదు. ఉచిత బియ్యం, ఉచిత విద్యుత్, ఉచిత బస్సు ఇలా చెప్పుకుంటూ పోతే అనేకం ఉన్నాయి. ఇవే కాకుండా దండగమారి ఖర్చు లు కూడా తగ్గించాలి. హెలికాప్టర్లు, ప్రత్యేక విమానాల ఖర్చులు కూడా వేలకోట్లల్లో ఉంటున్నాయి. రాజకీయ నాయకులు తమ పర్యటనలు, వ్యక్తిగత ఖర్చులు చూస్తే గుండె గుభేల్ మంటోంది. మాజీ సిఎం కెసిఆర్ ఐటి రిటర్న్ కూడా ప్రభుత్వ డబ్బులతోనే వెళ్లదీసారు. అసెంబ్లీకి రాకున్నా జగన్, కెసిఆర్ లక్షల్లో జీతాలు పొందుతున్నారు. నిజానికి ఇవన్నీ తగ్గించు కోవాల్సిందే. ప్రజలనుకూడా ఉచిత పథకాలతో సోమరిపోతులను తయారు చేయడం తప్ప మరోటి కాదు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అభివృద్ధికి సూచిక కానేకాదు. ఈ పథకాన్ని అమలుచేయాలని మహిళలెవరూ కోరలేదు. దీనిని గొప్పగా ప్రకటించుకుని ఇన్ని వందల కోట్లు ఆర్టీసికి కట్టామని చెప్పు కోవడం సిగ్గుచేటు. అర్హులైన పేదవారి అ భివృద్ధికి ప్రభుత్వాలు నిర్మాణాత్మకమైన సహాయ సహకారాలు అందించడంలో తప్పులేదు. అయితే ప్రజలను సోమరిపోతులుగా మార్చే ఉచిత పథకాలు ప్రగతిని దెబ్బతీస్తాయి. ఉచిత పథకాల వల్ల అనర్హులు సైతం వాటిని పొందడం ఎలా అని చూస్తున్నారు. తప్పుడు మార్గాలు అవలంబించి తమ పేర్లు పథ కాల్లో ఉండేలా పైరవీలు చేస్తున్నారు. మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం పథకం వల్ల ఒరిగేదమి లేదు. ఆ డబ్బులను రోడ్లు బాగు చేయడానికి, బస్ టిక్కెట్ రేట్లను తగ్గించి, సర్వీసులను పెంచడానికి ఉపయోగిస్తే బాగుండేది. చార్జీ చెల్లించి ప్రయాణం చేయలేని వృద్ధులు, వికలాంగులు, విద్యార్థులు, మహిళలకు ఈ సౌకర్యం కల్పిస్తే అభ్యంతరం ఉండదు. కానీ అందరినీ ఒకే గాటన కట్టి అమలు చేయడం సరికాదు. ప్రభుత్వ ఉద్యోగులైన స్త్రీలు, ఆర్థికంగా ఉన్న స్త్రీలు ఈ పథకాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. ఒక రకంగా చెప్పాలంటే ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించిన ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అనవసర ప్రయాణాలు పెరిగాయి. దేశ ఆర్థిక వ్యవస్థకు ఎంత నష్టం కలిగినా ఫరవాలేదు, మా పార్టీ ఎన్నికల్లో గెలవాలనే దుర్నీ తిని రాజకీయ పార్టీలు అనుసరించి, ఉచిత పథకాలను అమలు చేస్తున్నాయి. వృద్ధాప్య పింఛన్లు, వికలాంగుల పింఛన్ల విషయంలో అనేక అవకతవకలు బయటపడు తున్నాయి. వాస్తవిక వయసును తగ్గించి, బోగస్ ఆధార కార్డులు పొంది, వృద్ధాప్య పింఛన్లు పొందు తున్న కేసులు ఎన్నో ఉన్నాయి. అంగవైకల్యం లేకపోయినా, డాక్టర్లను మేనేజ్ చేసి అనేకమంది వికలాంగుల పింఛన్లు పొందుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఇక రేషన్ కార్డులు, బియ్యం జనాభాను మించి అమలు అవుతున్నాయి. రేషన్ కార్డుల ద్వారా పంపిణీ చేసే బియ్యం మాఫీ యాలకు ఆదాయ వనరుగా మారింది. ఎపిలో పోర్టు నుం చి టన్నులకొద్దీ బియ్యం తరలి నట్లు ప్రభుత్వమే గుర్తించింది. ప్రభుత్వం కిలో బియ్యా నికి 42రూపాయలు ఖర్చు చేస్తోంది. రేషన్ బియ్యం తినడానికి ఇష్టపడని ప్రజలు కేజీ 12 రూపాయల వంతున బయట అమ్ముకుంటున్నారు. వేల కోట్ల రూపాయలు ప్రజాధ నం ఇలా వృథా అయిపోతోంది. ఈ విషయంలో పత్రికలు గానీ, రాజకీయ నాయకులు గానీ, ప్రభుత్వ అధికారులు గానీ, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు గానీ, జాతీ యవాద సంస్థల నాయకులుగానీ చర్చించడం లేదు. ఎక్కడ తమ ఓట్లు పోతాయో అన్న భయం వారిని వెన్నాడుతోంది. అందుకే విపక్షంలో ఉన్నవారు సైతం ఉచిత పథకాలు మరిన్ని అమలుకు పట్టుబడుతున్నారు. ఉచిత పథకాలకు ఖర్చు చేసే ధనాన్ని మౌలిక సదుపాయాల కల్పనకు ఖర్చు చేస్తే రాష్ట్రాలు బాగుపడతాయి. విద్య,వైద్యరంగాలకు ఖర్చు చేయాలి. రోడ్లు అభివృద్ధి చేయాలి. కొతులు, కుక్కలను తరిమేందుకు ఉపయోగించాలి. దోమల నివారణకు ఉపయోగించాలి. చెత్త వేయకుండా నిరోధించాలి. ఇలా దీర్ఘకాలిక ప్రయోజనాలు నెరవేరుతాయి. అప్పుడే రాష్ట్రలు స్వయంశక్తితో ముందుకు సాగుతాయి. ఇందుకోసం ప్రజలే నడుం బిగించాలి.



కంచర్ల అచ్యుత్ రావు
ఎడిటర్

# పళనిలో తెలుగు అయ్యప్ప భక్తుడిపై దాడి

- పోలీసులు సర్ది చెప్పడంతో సద్దుమణిగిన వివాదం

**విజయవాడ,డిసెంబర్5 :**

శబరిమల యాత్రలో భాగంగా తమిళనాడులోని పళని సుబ్రమణ్య స్వామి దర్శనానికి వెళ్లిన ఓ తెలుగు భక్తుడిపై దాడి ఉద్రిక్తతకు దారితీసింది. బాధ్యులపై చర్యలు తీసుకోవాలంటూ అయ్యప్ప స్వాములు ధర్నాకు దిగారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన అయ్యప్ప స్వాముల బృందం శబరిమల దర్శనానికి వెళ్తున్నది. ఈక్రమంలో మార్గమధ్యంలో పళనిలోని సుబ్రమణ్య స్వామి ఆలయానికి చేరుకున్నారు. ఓ భక్తుడు సమీప దుకాణంలో వాటర్ బాటిల్, కూల్‌డ్రింక్స్ కొనుగోలు చేయడానికి వెళ్లారు. అయితే ఎంఆర్‌పీ రూ.30గా ఉండగా.. దుకాణదారుడు రూ.40 డిమాండ్ చేశాడు. అదేంటని నిలదీయగా.. తమిళంలో తిట్టడం మొదలుపెట్టాడు. గాజు సీసాతో అయ్యప్ప భక్తుడిపై దాడి చేశాడు. దీంతో బాధితుడి తలకు తీవ్ర రక్తగాయమైంది. అంతటితో ఆగకుండా మెడలో దండ తెంపివేశాడు. విషయం తెలుసుకున్న తోటి అయ్యప్ప భక్తులు ఒక్కొక్కరుగా ఘటనాస్థలికి చేరుకున్నారు. దాడికిపాల్పడిన దుకాణదారుడిని నిలదీశారు. ఈ క్రమంలో స్థానికులు ఆ వ్యాపారికి అండగా నిలిచి, అయ్యప్పలతో వాగ్వాదానికి దిగారు. ఆ వ్యాపారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ.. అక్కడే ఆందోళనకు దిగారు. ఎవరూ స్పందించకపోవడంతో రోడ్డుపై బైఠాయించారు. దీంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఇరువర్గాలకు సర్దిచేప్పే ప్రయత్నం చేశారు. అయినా తెలుగు భక్తులు వెనక్కి తగ్గకపోవడంతో చెదరగొట్టేందుకు యత్నించారు. అయితే క్రమంగా అయ్యప్పల సంఖ్య పెరిగిపోతుండటంతో నచ్చజెప్పి అక్కడి నుంచి పంపించారు.

## ఫీజు బకాయిలు పెట్టిన ఘనుడు జగన్

- పరకామణితో స్వామినే మోసం చేసారు
- మీకు తప్పకుండా శిక్ష పడుతుంది
- మంత్రి సంధ్యారాణి ఆవేదన

**అమరావతి,డిసెంబర్5 :**

గత ప్రభుత్వంలో తప్పులు చేసి మమ్మల్ని విమర్శిస్తారా అని మంత్రి సంధ్యారాణి ప్రశ్నించారు. పదేపదే అబద్ధాలు ఆడటం మాజీ సీఎం జగన్‌కు అలవాటుగా మారిందని విమర్శించారు. ఎంతకాలం ఇలా బుకాయిస్తారని ఆమె గట్టిగా ప్రశ్నించారు. ఏరంగంలో అయినా గత ప్రభుత్వం ప్రగతి సాధించిందా అని అన్నారు. వైకాపా హయాంలో బకాయిలుగా ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్, డైట్ బిల్లులు తామే చెల్లించామన్నారు. భోజనం, యూనిఫాం, పుస్తకాలు, కాస్మోటిక్స్ పిల్లలకు పంపిణీ చేస్తున్నామని చెప్పారు. ఇవన్నీ ఎందుకు చేశారని అన్నారు. వివేకా హత్యతో సంబంధం లేదని మీరు అంగీకరించగలరా? తల్లి, చెల్లిని ఇంట్లోంచి గెంటేసింది మీరు కాదా? గిరిజనుల మరణాలపై శవ రాజకీయాలు చేస్తున్నారు. గిరిజనులను చులకన చేసి అబద్ధాలు మాట్లాడితే ఊరుకోం. పరకామణి కేసులో చోరీ జరిగింది రూ.75 వేలే కదా అని జగన్ అంటున్నారు. రూ.75 వేలు అయితే దొంగతనం చేయవచ్చా? అని సంధ్యారాణి నిలదీశారు. భగవంతుడినే మోసం చేసిన మీరు ప్రజలను మోసం చేయడం ఓ లెక్కా అని అన్నారు. మోసాల్లో ఆరితేరారని వారికి స్వామివారి శిక్ష తప్పదన్నారు.

## పవన్ అభిమానిని.. అనుకోకుండా రాజకీయాల్లోకివచ్చా

### చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి ఆసక్తికర వ్యాఖ్యలు

**పల్నాడు,డిసెంబర్5 :**

చిలకలూరిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.. పల్నాడు జిల్లా చిలకలూరిపేటలో శారదా జడ్పీ హైస్కూల్లో మెగా పేరెంట్-టీచర్ మీటింగ్ లో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, కలెక్టర్ కృతిక శుక్లా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక విద్యా, అభివృద్ధి అంశాలపై చర్చ జరిగింది. చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో రాబోయే రోజుల్లో యువత కోసం కొత్త ఉద్యోగ అవకాశాలను సృష్టిస్తామని, యువత కోసం ఎదురుచూస్తున్న పరిస్థితులు మెరుగుపడతాయని తెలిపారు. అలాగే, ఐఏఎస్ కృష్ణతేజ చిలకలూరిపేటలో కోట్ల రూపాయల విలువైన స్థలాలను ప్రభుత్వానికి ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గురించి మాట్లాడిన పత్తిపాటి పుల్లారావు.. 'నేను పవన్ కల్యాణ్ అభిమాని అన్నారు.. అయితే, అనుకోకుండా రాజకీయాల్లోకి వచ్చాన ని పేర్కొన్నారు.. మరోవైపు పవన్ కల్యాణ్‌తో సినిమా తీయాలని భావించాను, అడిగిన వెంటనే అవకాశం లభించింది అని తెలిపారు పత్తిపాటి పుల్లారావు.. ఒక, తల్లిదండ్రులు పిల్లల చదువుపై కూడా తాము మీటింగ్ ద్వారా అవగాహన పొందవచ్చని పేర్కొన్నారు.. ఈ సమావేశం ద్వారా చిలకలూరిపేటలో విద్యా రంగం, యువత అభివృద్ధి, ప్రభుత్వ చర్యలపై ప్రజలకు స్పష్టమైన సమాచారం అందింది అన్నారు ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు..

## అధికార భాషా సంఘం అధ్యక్షుడిగా త్రివిక్రమ్ రావు

**అమరావతి,డిసెంబర్5 :**

మండలి వెంకట కృష్ణారావు అధికార భాషాసంఘానికి అధ్యక్షుడిగా పి.త్రివిక్రమ రావును నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. పదవీ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి రెండేళ్ల పాటు ఆయన ఈ పదవిలో కొనసాగనున్నట్లు ఆదేశాల్లో తెలిపింది. ఈ మేరకు యువజన, పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ ఉత్తర్వులు జారీ చేశారు.అధికార కార్యక్రమాల్లో తెలుగు వినియోగంలో ప్రగతిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని ప్రభుత్వం నిర్దేశించింది. అధికార భాషాభివృద్ధి కోసం తగిన సిఫార్సులతో ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలని ఆదేశించింది. వీటితో పాటు అధికార భాషా సంఘం చేయాల్సిన కార్యకలాపాలపై ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థల్లో తెలుగు భాష వాడుక తీరుపై తనిఖీలు చేయాలని నిర్దేశిరచింది. తెలుగు భాష వాడుకపై సంబంధిత అధికారులకు తగు సూచనలు, సలహాలు, ఆదేశాలు ఇవ్వాలని ఆదేశించింది. రాష్ట్ర ప్రభుత్వ అధికార కార్యక్రమాల్లో తెలుగు భాష వినియోగాన్ని పెంచేందుకు కార్యాచరణ రూపొందించాలని ఆదేశించింది. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే అధికార కార్యక్రమాల్లో ఆంగ్లభాష ఉపయోగించడంపై నిర్బంధం విధించడంపై కార్యాచరణ రూపొందించాలని సూచించింది

## పాన్ మసాలా తయారీ యూనిట్లపై సెస్సు

- బిల్లును ఆమోదించిన లోక్‌సభ

**న్యూఢిల్లీ,డిసెంబర్5 :**

పాన్ మసాలా తయారీ యూనిట్లపై సెస్సు విధించేందుకు ఉద్దేశించిన బిల్లుకు లోక్‌సభ శుక్రవారం ఆమోదం తెలిపింది. గురువారం ఈ బిల్లును లోక్‌సభలో ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ ప్రవేశ పెట్టారు. ఈ సెస్సు ద్వారా సమకూరిన నిధులను జాతీయ భద్రత, ప్రజారోగ్యానికి వినియోగించనున్నారు. 'హెల్త్ సెక్యూరిటీ సే నేషనల్ సెక్యూరిటీ సెస్సు బిల్లు, 2025'పై చర్చ సందర్భంగా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడారు. ఈ సెస్సు ద్వారా సమకూరిన నిధులను రాష్ట్రాలతో పంచుకుంటామని వెల్లడించారు. అనంతరం ఈ బిల్లు మజూవాణి ఓటుతో లోక్‌సభలో ఆమోదం పొందింది. పాన్ మసాలా, ఈ తరహా ఉత్పత్తులను తయారు చేసే యూనిట్లకు ఈ సెస్సు విధిస్తారు. జాతీయ ఆరోగ్యం, జాతీయ భద్రత వంటి అంశాలకు ఈ నిధులను వినియోగిస్తామని నిర్మలా సీతారామన్ తెలిపారు. ప్రస్తుతం పాన్ మసాలాపై జీఎస్టీలో గరిష్ఠ శ్లాబు అయిన 40 శాతం విధిస్తున్నట్లు చెప్పారు. సెస్సు వల్ల జీఎస్టీ రెవెన్యూపై ఎలాంటి ప్రభవమూ పడబోదని వివరించారు. తయారీ సామర్థ్యం ఆధారంగా ఈ సెస్సును విధించనున్నట్లు తెలిపారు. 2010-2014 మధ్య సెస్సుల రూపంలో ప్రభుత్వానికి వచ్చే ఆదాయం 7 శాతంగా ఉండగా.. ప్రస్తుత ఆర్థికసంవత్సరంలో ఆ మొత్తం 6.1 శాతానికి తగ్గిందని పేర్కొన్నారు.

## హిందువుల మనోభావాలు దెబ్బతీసిన జగన్



- పరకామణి చోరీపై చులకనగా మాట్లాడుతావా
- వెంటనే క్షమాపణలు చెప్పాలన్న ఎమ్మెల్యే సోమిరెడ్డి

**నెల్లూరు,డిసెంబర్5 :**

జగన్ అహంకారంతో మాట్లాడితే ఏ దేవుడు కూడా క్షమించరనే విషయాన్ని గుర్తుంచుకోవాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి హితవు పలికారు. హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా మాట్లాడినందుకు జగన్ వెంటనే క్షమాపణ చెప్పాలని హెచ్చరించారు. ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై సోమిరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం నెల్లూరులో ఆయన మీడియాతో మాట్లాడారు. తిరుమల వేంకటేశ్వర-స్వామి హుండీ అంటే అంత లోకువగా ఉందా అని ఫైర్ అయ్యారు. పరకామణి చోరీ కేసు విషయంలో అహకారంతో జగన్ మాట్లాడిన తీరును హిందూ సమాజం క్షమించదని వార్నింగ్ ఇచ్చారు. టీటీడీ హుండీ చోరీ చేస్తే తప్పేంటని అంటావా...? అని ఫైర్ అయ్యారు. పవిత్రమైన శ్రీవారి హుండీలో చేయి పెట్టినా తప్పు లేదన్నట్లుగా మాట్లాడుతావా...? అని మండిపడ్డారు. 'వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న తర్వాత కోరికలు తీరిన భక్తులు తమ నగలను శ్రీవారికి సమర్పించుకుంటారని.. కానీ నువ్వు శ్రీవారినే నిలువు దోపిడీ చేసిన రకం. సీఎంగా ఉన్నప్పుడు శ్రీవారి విషయంలో నువ్వు అనేక పాపాలు చేశావు. ఆ పాపాలే శాపాలై నిన్ను 11 సీట్లకు పరిమితం చేసింది. అయినా ఇంకా విమర్శిస్తునే ఉన్నావు. శ్రీవారి హుండీ నుంచి రూపాయి తీసినా పాపమే... అలాంటింది పరకామణి చోరీ... ఏదో చిన్న చోరీ అంటావా..? నీకు ఎంత ధైర్యం. ఒకటి గుర్తుంచుకో.. నువ్వు చేసిన పాపాలకు ఎక్కడ దాకున్నా మీ దేవుడు కూడా అసహ్యించుకుంటారు. భగవంతుడి విషయంలో అహంకారపూరితంగా మాట్లాడిన నిన్ను మీ దేవుడు కూడా క్షమించరు. శ్రీవారి హుండీ విషయంలో జగన్ వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలి. వైసీపీలోని హిందువులు, ముస్లింలు, క్రైస్తవులు కూడా మరో మతాన్ని విమర్శిస్తే సమర్థించరని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు.

## హిడ్మాను విజయవాడలో పట్టుకెళ్ళి కాల్చారు

- కలప వ్యాపారులే సమాచారం ఇచ్చారు
- దేవ్‌జీ, మళ్లా రాజిరెడ్డి మాతోనే ఉన్నారు
- వికల్ప్ పేరుతో మరో లేఖ విడుదల

**విశాఖపట్టణం,డిసెంబర్5 :**

మావోయిస్టు పార్టీ దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి వికల్ప్ పేరుతో మరో సంచలన లేఖ విడుదల చేసింది. ఇటీవల పోలీసులు హిడ్మాను ఎన్‌కౌంటర్ చేసిన విషయం తెలిసిందే. హిడ్మా ఆచూకీ గురించి దేవ్‌జీ పోలీసులకు చెప్పి ఉంటారనే వార్తలు పార్టీ ఖండించింది. 'దేవ్ జీతో పాటు మళ్ళా రాజిరెడ్డి మాతోనే ఉన్నారు.. లొంగిపోవటానికి వారు ఎలాంటి ఒప్పందము కుదుర్చుకోలేదు.. హిడ్మా సమాచారాన్ని దేవ్ జీ పోలీసులకు చెప్పాడు అనేది పూర్తిగా అవాస్తవం.. హిడ్మా హత్యకు నలుగురు వ్యక్తులే కారణం.. అడవి నుంచి బయటికి వచ్చిన కోసాల్ అనే వ్యక్తి హిడ్మా హత్యకు ప్రధాన కారణం.. విజయవాడకు చెందిన కలప వ్యాపారితోపాటు ఫర్నిచర్ వ్యాపారి, మరో కాంట్రాక్టర్ కారకులు.. అక్టోబర్ 27న చికిత్స కోసం కలప వ్యాపారి ద్వారా హిడ్మా విజయవాడకు వెళ్ళాడు.. ఆ సమాచారాన్ని పోలీసులకు చేరవేయడంతోనే 13 మందిని పట్టుకొని హత్య చేశారు.. హత్యను కప్పిపుచ్చేందుకు మారేడుమల్లి రంపచోడవరం ఎన్కౌంటర్లు కట్టు కథ అల్లారు.. హిడ్మా హత్య ఒక ఏపీ పోలీసులు చేసిన ఆపరేషన్ కాదు.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి చేసిన జాయింట్ ఆపరేషన్ ఇది.. వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని శపథం చేస్తున్నాం..' అని లేఖలో పేర్కొన్నారు.

## జనన ధృవీకరణ గడవు వార్తలు అబద్ధం

**న్యూఢిల్లీ,డిసెంబర్5 :**

జనన ధ్రువీకరణ పత్రాల కోసం దరఖాస్తు చేసేందుకు వచ్చే ఏప్రిల్ 27వ తేదీని తుది గడువుగా నిర్ణయించినట్లుగా సామాజిక మాధ్యమాల్లో జరుగుతోన్న ప్రచారాన్ని కేంద్ర ప్రభుత్వం ఖండించింది. వాట్సప్‌లో ప్రచారం అవుతున్న ఈ సమాచారం పూర్తిగా అవాస్తవమని తేల్చి చెప్పింది. ఈ తప్పుడు సందేశాన్ని ఎవరూ నమ్మవద్దని కోరుతూ పీఐబీ ఫ్యాక్ట్ చెక్ విభాగం శుక్రవారం 'ఎక్స్' వేదికగా పోస్టు పెట్టింది. జనన ధ్రువీకరణ పత్రాలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ఎలాంటి నోటిఫికేషన్‌ను గానీ, నిర్దేశిత గడువును గానీ జారీ చేయలేదని స్పష్టం చేసింది. ప్రజలు ఇలాంటి ధ్రువీకరణలేని సమాచారాన్ని షేర్ చేయొద్దని కోరింది. కచ్చితమైన సమాచారం కోసం ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్‌లలో చెక్ చేసుకోవాలని సూచించింది. ఏదైనా అనుమానాస్పద సమాచారం ప్రజల దృష్టికి వస్తే వెంటనే ఫ్యాక్ట్‌చెక్ విభాగాం 91 8799711259 నంబర్‌కు వాట్సప్ ద్వారా లేదా మెయిల్ ద్వారా పంపాలని కోరింది.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం
శనివారం 6 డిసెంబర్ 2025


# అరకులోయలో అట్టహాసంగా ఐక్య క్రిస్మస్ వేడుకలు



**అరకులోయ, డిసెంబర్ 5 (మనసులో మాట):** అరకులోయలో గల వాలీబాల్ గ్రౌండ్‌లో ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన ఐక్య క్రిస్మస్ వేడుకలు గురువారం సాయంత్రం ఘనంగాజరిగాయి. మారుమూలాల గ్రామాల నుంచి క్రైస్తవవిశ్వాసులు భారీ సంఖ్యలో తరలివచ్చి ఐక్య క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సభకు విశాఖ విశాలాక్షి నగర్ కేంద్రంగా నిర్వహిస్తున్న, తొమ్మిది వేల మందికి పైగా విశ్వాసులు మిరాకిల్ సెంటర్ చర్చ్ పాస్టర్ సామ్యూల్ కర్మోజి ముఖ్య అతిథిగా పాల్గొని దైవ వర్తమాన సందేశాన్నిఅందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఐక్యవేదిక 2026 క్యాలెండర్ విడుదల, క్రిస్మస్ కేక్ కటింగ్, క్యాండిల్ సాంగ్ ప్రదర్శన వంటి అనేక ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ కర్మోజి మాట్లాడుతూ తన చిన్ననాటి జీవితం అరకులోయ లో గడిచిందని, అందుకే అరకులోయ పైన తనకు ప్రత్యేకమైన అభిమానం ఉందని పేర్కొన్నారు. ఈ ఏడాది నా మొదటి క్రిస్మస్ సెలబ్రేషన్‌ను ఇక్కడ ప్రారంభించడం నాకు ఎంతో ఆనందంగా ఉందని ఆయన తెలిపారు. పాస్టర్ కర్మోజి సతీమణి సుస్మిత కర్మోజి క్రైస్తవ సంఘాలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కుమార్తె శ్రేష్ట కర్మోజి ప్రత్యేక క్రిస్మస్ గీతాలతో సభను ఆకట్టుకుంది. అదే విధంగా శ్రేష్ట కర్మోజి భర్త, కాకినాడకు చెందిన పాస్టర్ నిశ్చల్ ఈ సమావేశంలో పాల్గొని క్రిస్మస్ సందేశం అందించారు. ఇక స్థానిక సిబీఎం ఫీల్డ్ డైరెక్టర్ వెయిన్ జోసెఫ్ అతిథిగా విచ్చేసి క్రిస్మస్ గ్రీటింగ్స్ అందజేశారు. ఐక్య క్రిస్మస్ విజయవంతంగా నిర్వహించిన ఐక్యవేదిక నాయకత్వాన్ని సంఘ పెద్దలు మరియు విశ్వాసులు ప్రత్యేకంగా అభినందించారు.

# చదువు లేకపోతే సమాజంలో రాణించడం కష్టం

## స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు





**నర్సీపట్నం ,డిసెంబర్ 5 (మనసులో మాట)..** తల్లిదండ్రులు తమ పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం రోజుకు కనీసం 10 నిమిషాల సమయాన్ని కేటాయించి, వారి చదువుపై శ్రద్ధ వహించాలని శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు విలువనిచ్చారు. నర్సీపట్నం 5 రోడ్ల జంక్షన్ వద్ద ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం -మెగా పిటిఎం 3.0 కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్న మాట్లాడుతూ ఆస్తులు, అంతస్తుల కంటే చదువు చాలా ముఖ్యమని, చదువు లేకపోతే సమాజంలో రాణించడం కష్టమని అన్నారు. తాను ఎమ్మెల్యే అయిన కొత్తలో ఎన్టీఆర్ ఏం కావాలో కోరుకో అని అడిగితే, తన కోసం ఏమీ అడగకుండా నర్సీపట్నానికి డిగ్రీ కాలేజీ కావాలని కోరానని గుర్తు చేసుకున్నారు. నాడు విద్యావకాశాలు తక్కువగా ఉండేవని, కానీ నేడు నర్సీపట్నంలోనే ఇంజనీరింగ్, పాలిటెక్నిక్, ఐటీఐ, నర్సింగ్ వంటి అన్ని రకాల విద్యాసంస్థలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. తల్లిదండ్రులు ప్రతిరోజూ పిల్లలతో మాట్లాడి, వారు ఏ సబ్జెక్టులో వెనుకబడి ఉన్నారో తెలుసుకుని ఉపాధ్యాయులతో చర్చించాలని సూచించారు. మన ప్రాంతానికి చెందిన సత్యనారాయణ అనే వ్యక్తి కష్టపడి చదివి, నేడు ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికే డీజీపీ స్థాయికి ఎదిగారని, ఆణిముత్యాల్లాంటి పిల్లలు పల్లెటూర్లలోనే ఉంటారని, వారిని సానపెడితే వజ్రాలుగా మారుతారని స్ఫూర్తిదాయకంగా ప్రసంగించారు. అనంతరం పాఠశాల ఆవరణలో విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ స్టాల్స్ ను స్పీకర్ ఆసక్తిగా వీక్షించారు. విద్యార్థులు తయారు చేసిన నమూనాలను పరిశీలించి, వారిలో దాగి ఉన్న సృజనాత్మకతను, ప్రతిభను ఆయన ప్రత్యేకంగా మెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ సూర్యచంద్ర, 24వ వార్డు కౌన్సిలర్ ధనిమిరెడ్డి మధు, తహసిల్దార్ రామారావు, పాఠశాల ఉపాధ్యాయులు, పెద్ద సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# పిపి రాజశేఖర్ ను సన్మానించిన హోం మంత్రి

**కె. కోటపాడు, డిసెంబర్ 5 (మనసులో మాట):** పోక్సో చట్టం కింద విశేష ప్రతిభ కనబరిచిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ సీనియర్ న్యాయవాది బత్తి రాజశేఖర్ ను రాష్ట్ర హోమ్ శాఖ మంత్రి వంగలపూడి అనిత సన్మానించారు. మండల కేంద్రం కోటపాడు కు చెందిన భక్తి రాజశేఖర్ న్యాయవాదివృత్తిలో విశాఖలో స్థిరపడ్డారు. గురువారం ఆంధ్ర యూనివర్సిటీ కాన్వకేషన్ హాల్లో జరిగిన ఒక కార్యక్రమంలో మంత్రి తను సేవలను అభినందిస్తూ రాజశేఖర్ను శాలువా కప్పి సన్మానించారు. ఫోక్సో కోర్టులో ఆయన వివిధ కేసుల గెలుపు కోసం వాదించి ప్రతిభను కనబరిచారు. ఈ సేవలను గుర్తిస్తూ ఆయనను సన్మానించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశాఖ సిపి శంక బ్రత బాగ్చి, తదితరులు పాల్గొన్నారు. కోటపాడు మాజీ సర్పంచ్ దివంగత భత్తి సన్యాసినాయుడు కుమారుడు రాజశేఖర్ ను సన్మానించి జ్ఞాపికను అందజేసినందుకు కోటపాడు ప్రజలు రాజశేఖర్ ను అభినందిస్తున్నారు.



# అనకాపల్లి నూకాంబిక అమ్మవారి దేవస్థాన ఈవో గా యళ్ళ శ్రీధర్ భాధ్యతలు స్వీకరణ

**అనకాపల్లి, డిసెంబర్ 5 (మనసు లో మాట):** ఉత్తరాంధ్రలో ప్రసిద్ధి చెందిన అనకాపల్లి గవరపాలెం లోని శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థాన ఈవో,ఆలయ సహాయ కమిషనర్ గా యళ్ళశ్రీధర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. పశ్చిమగోదావరి జిల్లా తణుకు మండలం దువ్వ గ్రామం లోని శ్రీ దానేశ్వరి అమ్మవారి ఆలయంలో శ్రీధర్ విధులు నిర్వహిస్తూ అనకాపల్లి నూకాంబిక అమ్మవారి దేవస్థానానికి బదిలీ పై రావడం జరిగింది. ఈవో శ్రీధర్ ను ఆలయ పాల్గక వర్గ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నూకాంబిక అమ్మవారి దేవస్థాన చైర్మన్ పీలా నాగశ్రీను (గొల్ల బాబు), ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్, దాడి రవికుమార్, పొలిమేర స్వాతి ఆనంద్, మారిశెట్టి శంకర్రావు, కాంద్రేగుల రాజారావు , మజ్జి జానకి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్, వద్దాది మంగ,కోనేటి సూర్యలక్ష్మి, యర్రవరపు సంతోష్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

# పండగ వాతావరణంలో మెగా పేరెంట్-టీచర్స్ మీటింగ్స్

## - పాల్గొన్న హోం మంత్రి అనిత






**పాయకరావుపేట,డిసెంబర్ 05 మనసులో మాట.** పాయకరావుపేట పట్టణంలోని సమయమంతుల రెడ్డి జెడ్‌పిహెచ్ స్కూల్‌లో నిర్వహించిన మెగా పేరెంట్-టీచర్స్ మీటింగ్‌లో హోం మంత్రి వంగలపూడి అనిత పాల్గొన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, నృత్యాలు ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి మంత్రి అనిత ఫోటోలు దిగారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మెగా పేరెంట్-టీచర్స్ మీటింగ్స్ పండగ వాతావరణంలో జరిగాయని తెలిపారు. విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు ఈ కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు. మెగా పేరెంట్-టీచర్స్ మీటింగ్స్ కోసం ప్రత్యేకంగా కృషి చేసిన మంత్రి నారా లోకేష్‌కు ధన్యవాదాలు తెలిపారు. తల్లిదండ్రులు చదివిన ప్రభుత్వ పాఠశాలల్లోనే వారి పిల్లలు చదవడం ఎంతో అదృష్టంగా భావించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు మెరుగుపడటంతో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందని చెప్పారు. శనివారం 'నో బ్యాగ్ డే'ను టీచర్లు తప్పక అమలు చేయాలని సూచించారు. పిల్లలు శనివారం ఉల్లాసంగా గడపాలని, విద్య కేవలం మార్కుల వరకే పరిమితం కాకుండా విలువలు ముఖ్యమని పేర్కొన్నారు. మంచి వాతావరణంలోనే విద్య ఫలదీకరణం అవుతుందని, ప్రతి వ్యక్తికి చదువు, సంస్కారం అవసరమని అన్నారు. ఆడ,మగ పిల్లలను తల్లిదండ్రులు సమానంగా పెంచాలని, మగపిల్లల నడవడిక పై ప్రత్యేక శ్రద్ధ అవసరమని సూచించారు. పిల్లలకు చిన్నప్పటి నుంచే చట్టాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. చెడు అలవాట్లు, జల్సాలకు బానిసైతే భవిష్యత్ నాశనం అవుతుందని హెచ్చరించారు. అదేవిధంగా నక్కపల్లి ప్రాంతం నుంచి జాతీయ స్థాయిలో హాకీ క్రీడాకారులు రాణిస్తున్నారని ప్రశంసించారు. తాను కూడా ఒక టీచర్ అని, తనకు ఆదర్శం చంద్రబాబు నాయుడు అని తెలిపారు. పాయకరావుపేట మెయిన్ రోడ్‌ను త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. పాయకరావుపేట నియోజకవర్గంలో పదో తరగతి చదువుతున్న ఆడ,మగ విద్యార్థులకు సైకిళ్లు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. 10వ తరగతి విద్యార్థుల ఫీజును తానే భరిస్తానని హామీ ఇచ్చారు. చివరగా విద్యార్థులు మంచి చదువుతో మహోన్నత స్థాయికి చేరుకోవాలని మంత్రి అనిత ఆకాంక్షించారు.

# విద్యార్థులకు విద్యతో పాటు క్రమశిక్షణ అవసరం

## - అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ




**అనకాపల్లి, డిసెంబర్ 5 ( మనసులో మాట):** విద్యార్థులకు విద్య తోపాటు క్రమశిక్షణ అవసరమేనని మాజీ మంత్రి, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ అన్నారు. స్థానిక సిరసపల్లి హైస్కూల్ లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణెదల పవన్ కళ్యాణ్, రాష్ట్ర ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అదేశాలు మేర శుక్రవారం మెగా పేరెంట్స్, టీచర్స్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ స్కూలులో సమస్యలను తెలుసుకోవడానికి ఇటువంటి సమావేశాలు అవసరమన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు బాధ్యత వహించి పిల్లల్ని సంరక్షించడమే కాకుండా విద్యాబుద్ధుల తోపాటు అన్ని రంగాల్లో ఉత్తమంగా ఉండే విధంగా తీర్చిదిద్దాలన్నారు. అలాగే తల్లిదండ్రులు స్కూలు అభివృద్ధి కి తోడ్పడే విధంగా ఉండాలన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ తప్పినప్పుడు దండిస్తే వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో వాగ్విదానికి దిగడం సమంజసం కాదని విద్యార్థులకు విద్యతో పాటు క్రమశిక్షణ కూడా అవసరమని తల్లిదండ్రులను కోరారు. విద్యార్థులకు పురాణాలు, ఇతిహాసాలు పట్ల మక్కువ పెంచాలన్నారు. వీటితోపాటు యోగ, మెడిటేషన్ వివిధ రంగంలో రాణించే విధంగా కృషి చేయాలని ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. అలాగే ఉపాధ్యాయులు కూడా యోగా నేర్చుకోవాలని తద్వారా ఆరోగ్యంగా ఉండటమే కాకుండా విద్యార్థులకు కూడా యోగ బోధించే అవకాశం ఉంటుందన్నారు. అతిత్వరలో అన్ని స్కూళ్లలో యోగా చెప్పే విధంగా ఆచరణ లోకి తీసుకురావడం జరుగుతుందన్నారు. కాగా రాబోయే పరీక్షల్లో విద్యార్థులు శత శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా కృషి చేయాలని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు సూచించారు. అనంతరం సమగ్ర బాలల పరిరక్షణ పథకం కింద బాల్య వివాహాల అరికట్టడమే ధ్యేయమని విద్యార్థుల తల్లితండ్రులు చేత ప్రతిజ్ఞ చేయించారు. తదనంతరం మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆంధ్రప్రదేశ్ నిర్వహిస్తున్న కరపత్రాలను ఆవిష్కరించారు. అంతకుముందు స్కూల్ ఆవరణను పరిశీలించి, స్కూల్లో పెట్టే డొక్కా సీతమ్మ భోజనం పథకాన్ని పరిశీలించారు. ముందుగా విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు తోపాటు అక్కడ ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ అసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమం లో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఎం కోడూరు శ్రీ దుర్గాదేవి ఆలయంలో గురు పౌర్ణమి వేడుకలు



**వి మాడుగుల డిసెంబర్ 5 (మనసులో మాట)..** మాడుగుల మండలంలోని ఏం కోడూరు గ్రామంలో మార్గశిర మాసం గురు పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని గురువారం రాత్రి భవాని భక్తుల ఆధ్వర్యంలో శ్రీ దుర్గా అమ్మవారిని గ్రామంలో ఊరేగించి అనంతరం ఆలయంలో దీపారాధన కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా ఓంకారం త్రిశూలం స్వస్తిక్ ఆకారాలలోను, ఆలయం చుట్టూ కన్నుల పండుగగా దీపాలను వెలిగించారు అలాగే ముత్యాలమ్మ వారి దేవాలయం వద్ద దీపారాధన కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# నర్సీపట్నం ఎన్టీఆర్ ఆసుపత్రిలో అమృత మహిళా క్యాంటీన్ ప్రారంభించిన స్పీకర్ అయ్యన్న





**నర్సీపట్నం, డిసెంబర్ 5 (మనసులో మాట)..** నర్సీపట్నం ఎన్టీఆర్ ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'అమృత మహిళా క్యాంటీన్'ను స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, వారి సతీమణి కౌన్సిలర్ చింతకాయల పద్మావతి శుక్రవారం ప్రారంభించారు. కేవల్ పురం గ్రామానికి చెందిన ఓం సాయి డ్వాక్రా గ్రూపు సభ్యురాలు పైల రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో ఈ క్యాంటీన్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్న మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు ప్రభుత్వం భోజన సదుపాయం కల్పిస్తోందని, అయితే వారి వెంట వచ్చే సహాయకులు (అటెండర్లు) భోజనం, టీ కోసం బయట ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందన్నారు. వారి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, వారికి తక్కువ ధరకే నాణ్యమైన ఆహారం అందించాలనే ఉద్దేశంతోనే సుమారు రూ. 7.5 లక్షల వ్యయంతో ఈ క్యాంటీన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్త్రీ నిధి, డీఆర్డీఏ సహకారంతో మహిళలకు ఉపాధి కల్పించడంతో పాటు, ఆసుపత్రి అవసరాలు తీరుస్తున్నామన్నారు.

జీసీసీ ఉత్పత్తులు, అరకు కాఫీ: మహిళా క్యాంటీన్ల ఆదాయం పెంచడానికి, గిరిజన రైతులను ఆదుకోవడానికి జీసీసీ ఉత్పత్తులైన తేనె, పసుపు, సబ్బులు వంటివి ఇక్కడ విక్రయించేలా చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే మున్సిపాలిటీ పరిధిలో, ఆర్టీసీ కాంప్లెక్స్ వంటి రద్దీ ప్రదేశాల్లో అరకు కాఫీ కౌంటర్లను ఏర్పాటు చేస్తామన్నారు. ఆసుపత్రి ఆవరణలో ఉన్న డాక్టర్స్ క్వార్టర్స్ స్థలంలో రూ. 3.5 కోట్లతో 30 పడకల బర్త్ వెయిటింగ్ హాల్స్ నిర్మాణానికి చర్యలు తీసుకున్నామని, ఇందులో రోగులకు, సహాయకులకు, డాక్టర్లకు వేర్వేరుగా అంతస్తులు ఉంటాయని తెలిపారు. విద్యుత్ ఆదా కోసం కలెక్టర్ గారు సీఎస్ఆర్ నిధుల కింద రూ. 67 లక్షలు మంజూరు చేశారని, దీనితో ఆసుపత్రి నూతన భవనంపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేస్తామన్నారు.

ప్రస్తుతం ఉన్న 6 ఓపీ కౌంటర్ల వద్ద రద్దీ ఎక్కువగా ఉంటోందని, రోగుల సౌకర్యార్థం పార్కింగ్ ప్రదేశంలో మరో 6 కౌంటర్లు పెంచి, మొత్తం 12 కౌంటర్ల ద్వారా సేవలు అందిస్తామని స్పీకర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రమణమ్మ, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుధా శారద, మున్సిపాలిటీ కౌన్సిలర్లు, టిడిపి నాయకులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# డాక్టర్ బి, అంబేద్కర్ గురుకుల పాఠశాలలో పేరెంట్స్ మీటింగ్

## - కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే బండారు



**వి మాడుగుల డిసెంబర్ 5 (మనసులో మాట)..** నియోజకవర్గంలో తెనుగుపూడి గ్రామంలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో మెగా పేరెంట్స్ మీటింగ్ 3.0 కార్యక్రమంలో మాడుగుల నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ బండారు సత్యనారాయణమూర్తి మూర్తి గారు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి గారు మాట్లాడుతూ విద్యార్థులకు ఆశయాలతో, విలువలతో కూడిన విద్యను అభ్యసించాలని దిశానిర్దేశం చేశారు. అలాగే విద్యలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శాలువా కప్పి సన్మానం చేయడం జరిగింది. అనంతరం క్రీడల్లో జాతీయ, రాష్ట్ర స్థాయిలో పాల్గొని ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మానం చేయడం జరిగింది. పాఠశాల ఉపాధ్యాయులు, మండల కూటమి నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది



## ఇంటి పన్నులు ఆన్లైన్ లో మాత్రమే వసూలు చేయాలి

**ఎస్. రాయవరం, డిశంబర్ 5, (మనసులో మాట):** మండలంలోని అన్ని పంచాయితీల కార్యదర్శులు తమ పరిధిలోని ఇంటి పన్నులను ఆన్లైన్ లో మాత్రమే వసూలు చేయాలని డిప్యూటీ ఎంపిడిఓ బంగారు సత్యనారాయణ ఆదేశించారు. మండలంలోని తిమ్మాపురం గ్రామంలో ఇంటిపన్నులు వసూలు ను శుక్రవారం ఆయన పరిశీలించారు. పన్ను చెల్లించిన ఇంటి యాజమానులుకు పన్ను రశీదులును అందచేసారు. గ్రామంలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధిగా ఇంటి పన్నులు అన్లైన్ లోని వసూలు జరిపి రశీదు ఇవ్వాలన్నారు. నిబంధనలు పాటించి,సకాలంలో పన్నులు వసూలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో పంచాయితీ కార్యదర్శి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పిటిఎం లను రాజకీయ ప్రచార వేదికలుగా మార్చొద్దు

**ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎన్.నాగభూషణం**



**విజయనగరం (మనసులో మాట) డిసెంబర్ 5:** పిటిఎం సమావేశాలను రాజకీయ వేదికలుగా మార్చద్దని గురువారం ఒక ప్రకటనలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎన్.నాగభూషణం డిమాండ్ చేశారు ఈ సందరరేగా వారు మాట్లాడుతూ డిసెంబర్ 5వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలో జరుగునున్న మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశాలలో పాల్గొనమని తెలుగుదేశం కార్యకర్తలకు ముఖ్యమంత్రి పిలుపునివ్వడం తీవ్ర అభ్యంతరకరమని తెలిపారు. అధికారిక కార్యక్రమాలలో తమ పార్టీ కార్యకర్తలను పాల్గొనమని చెప్పడం పార్టీ ప్రభుత్వ కార్యకలాపాలకు తేడా లేకుండా చేయడమే ఎందుకు నిదర్శనం అన్నారు పాఠశాల అకాడమిక్ కార్యకలాపాలను అధికార పార్టీ రాజకీయ ప్రచారానికి వినియోగించుకోవడం సరైనది కాదని మండిపడ్డారు. విద్యా కమిటీలు తల్లితండ్రులు విద్యార్థి ఉపాధ్యాయ సంఘాలను మాత్రమే వీటికి అనుమతించాలన్నారు.. బయట వ్యక్తులు విద్యార్థి సంఘాలు విద్యాసంస్థలలోకి ప్రవేశించరాదని ఒక పక్కన జీవో ఇచ్చి మరో పక్కన తమ పార్టీ కార్యకర్తలను మాత్రం విద్యాసంస్థలలోకి జరిగే సమావేశాలలో పాల్గొనమని చెప్పడం ప్రభుత్వ ద్వంద వైకరిని ప్రదర్శిస్తుందన్నారు. విద్యాసంస్థలలో బయట వ్యక్తులని పేరుతో విద్యార్థి సంఘాలను నిషేధిస్తూ జారీ చేయడానికి రాష్ట్రంలో విద్యార్థి సంఘాలు ప్రజాతంత్ర వాదులు మేధావులు అందరూ నిరసించిన ప్రభుత్వం తన మొండి వైఖరి కొనసాగిస్తున్నది మరోపక్క తమ పార్టీ కార్యకర్తలను మాత్రం విద్యాసంస్థలలోకి వెళ్ళండి అని ప్రకటించడం సరైనది కాదు ప్రజాస్వామ్యతంగా విద్యాసంస్థలలో ప్రవేశానికి అవకాశం కల్పించే విధంగా ప్రభుత్వం ఇప్పటికైనా ఆ సర్కులర్ను ఉపసంహరించుకోవాలి లేని పక్షంలో రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందరరేగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎన్.నాగభూషణం డిమాండ్ చేశారు.

## నేటినుండి సాగరం కాలనీలో ఎన్ఎస్ఎస్ క్యాంప్

**వి మాడుగుల డిసెంబర్ 5 (మనసులో మాట)** మండలంలోని సాగరం కాలనీలో ఈనెల 6 నుండి 12వ తేదీ వరకు జాతీయ సేవా పథకం( ఎన్ఎస్ఎస్) కార్యక్రమాన్ని ఏడు రోజులు పాటు నిర్వహించనున్నామని మాడుగుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సి వి ఎస్ ఎస్ శాస్త్రి తెలిపారు. ఈ ఎన్ ఎస్ ఎస్ కార్యక్రమం ద్వారా గ్రామంలో అపారిసిద్దని నిర్మూలించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో లెక్చలర్స్ ఎం రామ్ కుమార్ పైడ్రాజు పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి సాగరం సర్పంచ్ కోట్నిజయమ్మ సన్యాసినాయుడు అన్ని విధాల సహకారం అందిస్తామని తెలిపియున్నారు.

# ఈనెల 16 నాటికి కోటిసంతకాలు అందిస్తాం

**- వైసిపి జిల్లా మజ్జిశ్రీనివాసరావు**




**విజయనగరం (మనసులో మాట) డిసెంబర్ 5:** మెడికల్ కళాశాలల ప్రేవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్సిపి చేపట్టిన కోటి సంతకాల కార్యక్రమం తుది దశకు చేరుకుందని ఈనెల 16వతేదీన గవర్నకు వాటిని సమర్పిస్తామని విజయనగరం జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్, వైయస్సార్ సిపి జిల్లా అధ్యక్షులు, మరియు భీమిలి నియెజకవర్గ సమన్వయ కర్త మజ్జిశ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 10వ తేదీనాటికి దాదాపుగా పూర్తి అవుతుందని, ఆరోజుసాయంత్రానికి టాటాఏసిలో వాటిని జిల్లా కేంద్రానికి తేవాలని 13 తేదీన ఏడునియోజకవర్గాల్లో ఉన్న కోటిసంతకాల సేకరణకు సంబంధించిన పత్రాలతో భారీ ర్యాలీ నిర్వహించాలని నిర్ణయించామన్నారు. ఈ కార్యక్రమానికి ఉద్యోగులు, విద్యార్థులు, వర్తకులు వివిధ సంఘాలు మద్ధతు ఇచ్చాయని తెలిపారు. అలాగే జెండా ఆవిష్కరణ ఉంటుందన్నారు. తదుపరి జిల్లాలో ఉన్న ఎమ్మెల్సేలు, ఇతర ప్రజాప్రతినిధులతో తాడేపల్లికి వెళ్తామన్నారు. కూటమి నిర్ణయం విద్యార్థులు కొందరు కూటమిలో ఉన్న ప్రజాప్రతినిధులు తప్పుపడుతున్నారని తెలిపారు. అంబేద్కర్ విద్య, వైద్యం ఉచితంగా అందించాలన్న ఆశయాన్ని పెడచెవిని పెట్టారని విమర్శించారు. గ్రామవైద్యం ప్రజల హక్కు నినాదంతో కార్యక్రమం చేపట్టామన్నారు. కాలేజీలను ప్రభుత్వమే నిర్వహించాలని, వెంటనే కూటమి నిర్ణయం మార్చుకోకుంటే ఉద్యమంగా మారుతుందని హెచ్చరించారు. ఇక గత ప్రభుత్వంలో రేషన్ నేరుగా ఇంటికి వచ్చేదని...దానిని కాదని డిపోలకు మరలా ఇచ్చేరని...దానివల్ల ఆనాటి వేన్ డ్రైవర్లు ఉపాధిలేక రోడ్డున పడ్డారని...ఇక గిరిజనులు రేషన్ తీసుకోవడానికి తమ కూలిపనులు వదులుకుని సుదూర తీరాలు వెళ్ళవలసి వస్తున్నాదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే వ్యవసాయదారుల పరిస్థితి చాలా దారుణంగా ఉందని పంటకు గిట్టుబాటు ధరలేదని...సరికథ...రైతు ఖాతాల్లో సొమ్ము సగం పడుతుందని మిగతాది రావటం లేదని తెలిపారు. ఇనాం, గిరిజన భూములకు అదికూడా లేదని అన్నారు. చెరుకు పరిశ్రమలు దాదాపుగా మూతపడ్డాయని...జిల్లాలో రెండవ పంటగా ఉన్నమొక్కజొన్న రైతుల కష్టాలు తీరలేదని వివరించారు. కూటమిలో ప్రజా సమస్యలు ప్రశ్నించే ప్రజాప్రతినిధులు కరువయ్యారని విమర్శించారు. ఈ సమావేశంలో వైయస్సార్సిపి ఎమ్మెల్సీ డాక్టర్ పి.సురేష్,నెల్లి సత్యం, నెక్కల నాయుడుబాబు, అల్లాడ సత్యనారాయణ మూర్తిసూర్యనారాయణ రాజు(పులిరాజు) తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా జివిఎంసి స్కూల్ లో

# విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం

**ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర గవర కార్పొరేషన్ ఛైర్మెన్ మళ్ళ సురేంద్ర**




**అనకాపల్లి, డిసెంబర్ 5 (మనసులో మాట):** అనకాపల్లి పట్టణం లోని కస్పావీధి జివిఎంసి స్కూల్ లో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ అదేశాల మేరకు విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశం ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర మాట్లాడుతూ విద్యాభివృద్ధి పై ప్రభుత్వం తీసుకుంటున్న ప్రత్రేక శ్రద్ధ, తాజా నిర్ణయాల పట్ల విద్యార్థుల తల్లితండ్రుల కి అవగాహన కల్పించేందుకే ఈ ఆత్మీయ సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పట్ల విద్యార్థులు ఏలా గౌరవభావంతో ఉండాలో తెలియజెప్పారు. ప్రతి ఒక్క విద్యార్థి మంచి ఆశయాలతో చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని పేర్కొన్నారు. అనంతరం స్కూల్ టాపర్స్ కు బహుమతులు అందించి, అభినందించారు. అలాగే టౌన్ గర్ల్స్ హైస్కూల్ కార్యక్రమం లో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో 83 వ వార్డు జనసేన పార్టీ ఇంచార్జ్ మంగా ఈశ్వర్, కస్పావీధి స్కూల్ హెడ్ మాస్టర్ పి.రమేష్, ఉపాధ్యాయులు దుర్గాప్రసాద్, కాంద్రేగుల జనార్ధన్, పూర్వపు ప్రధానోపాధ్యాయులు పెంటకోట జగన్నాథమ్ నాయుడు మాష్టారు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుకు భరోసానిద్దాం

- జిల్లాలో స్క్రబ్ టైఫస్ వైరస్ కేసులు లేవు - అదనంగా ధాన్యం తీసుకుంటే చర్యలు తప్పవు
- జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి వంగలపూడి అనిత - చెరకురైతుల సమస్యలపై ప్రత్యేక సమావేశం పెట్టాలి
- రాష్ట్ర ఎంఎస్ఎంఈ శాఖామంత్రి కొండపల్లి - జిల్లాలో మాతృమరణాలు సంభవిస్తే చర్యలు తప్పవు
- కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి - జిల్లా సమీక్షా సమావేశంలో పలు అంశాలపై చర్చ





**విజయనగరం (మనసులో మాట) డిసెంబర్ 5:** విలువలతో కూడిన విద్యను అందించడం ద్వారా నేటి తరాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేద్దామని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి వంగలపూడి అనిత పిలుపునిచ్చారు. విద్యార్థులకు నైతిక విలువలను బోధించడంతోపాటు ఫోక్సో తదితర చట్టాలపైన, డ్రగ్స్ వల్ల కలిగే దుష్పలితాలపైనా బాలురకు అవగాహన కల్పించాలని సూచించారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ తదితర అంశాలను బాలికలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. అన్ని రకాల ప్రభుత్వ పాఠశాలలు, వసతిగృహాలవద్ద సిసి కెమేరాలను ఏర్పాటు చేయాలని, పర్యవేక్షణ పెంచాలని ఆదేశించారు. మంత్రి అనిత అధ్యక్షతన కలెక్టరేట్ సమావేశమందిరంలో జిల్లా సమీక్షా సమావేశం గురువారం జరిగింది. జిల్లా అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలపై కూలంకషంగా చర్చించారు. వ్యవసాయం, ఉద్యాన సాగు, విద్య, వైద్యం, ధాన్యం కొనుగోలు, నీటి పారుదల, రీసర్వే, రెవెన్యూ అంశాలు, గృహనిర్మాణం, మహిళా శిశు సంక్షేమం తదితర అంశాలపై చర్చ జరిగింది. మంత్రి అనిత మాట్లాడుతూ అధికారులు ఖచ్చితమైన వివరాలతో నివేదికలను తమకు అందజేయాలని ఆదేశించారు. జిల్లాలోని ప్రాజెక్టులు, నీటి పారుదలకు సంబంధించిన పలు అంశాలుపై చర్చించాల్సి ఉందని, అందువల్ల ఇరిగేషన్‌పై ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి పదిరోజుల్లో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రాజెక్టులకు భూసేకరణను త్వరగా పూర్తి చేయాలన్నారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించిన చర్చ సందరరేగా, మంత్రి మాట్లాడుతూ మిల్లర్లు అదనంగా ఐదు కేజీల వరకు రైతులనుంచి తీసుకుంటున్నట్లు తమ దృష్టికి వచ్చిందని చెప్పారు. ఏ మిల్లరైనా రైతులనుంచి అదనంగా ధాన్యం తీసుకున్నట్లైతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎంతో కష్టపడి పంట పండిరచే రైతన్నను దగాచేస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. విపరీతంగా ఎరువులు వేసి పండిరచే పంటలువల్ల ప్రజల ఆరోగ్యం దెబ్బతింటోందని, కేన్సర్ కేసులు పెరిగిపోవడానికి కూడా ఇది ఒక కారణమని పేర్కొన్నారు. అందువల్ల సేంద్రీయ వ య వ సా య ా ని్న ప్రోత్సహించాలని, మార్కెటింగ్ సదుపాయాలను కల్పించాలని సూచించారు. ఇందుకు ప్రభుత్వ శాఖలమధ్య సమన్వయం అవసరమని చెప్పారు. మ్యుటేషన్లకు సంబంధించి రెవెన్యూశాఖలో అవినీతి ఎక్కువగా ఉందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయని, దీనిని ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందన్నారు. దీనికోసం క్రిందిస్థాయి నుంచి మార్పులు తేవాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం జిల్లా కలెక్టర్ ఏ చర్యలు తీసుకున్నా సంపూర?ంగా మద్దతు ఇస్తామని ప్రకటించారు. పదోతరగతిలో ఉత్తీర?తా శాతాన్ని పెంచాలని మంత్రి ఆదేశించారు. రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై సాధికారత సంబంధాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, చెరకు రైతుల సమస్యలపై చర్చించేందుకు, మద్దతు ధరకు అందించేందుకు ప్రత్యేకంగా సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కేన్ అధికారిని ఆదేశించారు. సమావేశం పెట్టకుండానే మద్దతు ధరను ఎలా ప్రకటిస్తారంటూ కేన్ అధికారిపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. సేంద్రీయ ఉత్పులను విక్రయించేందుకు డ్వాక్రా సంఘాల ద్వారా స్టాల్స్‌ను ఏర్పాటు చేసి, విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. అర్హులందరికీ ఇళ్లు మంజూరు చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. ఇంటి నిర్మాణానికి ఇచ్చే ప్రోత్సాహాన్ని కూడా పెంచేయోచనలో ప్రభుత్వం ఉందని వెల్లడిరచారు. స్క్రబ్ టైఫస్ వ్యాధి అంటువ్యాధి కాదని మంత్రి చెప్పారు. ఈ వ్యాధిపట్ల ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి సూచించారు. జెడ్‌పి ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతుల సమస్యలను ప్రస్తావించారు. ఈకెవైసిలో లోపాలు జరుగుతున్నాయని, సంపత్ స్వర?లో నూకల శాతం ఎక్కువగా ఉందని, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంవల్ల రైతులు నష్టపోతున్నారని చెప్పారు. రీసర్వే, ఇళ్ల మంజూరుపై ఆయన ప్రశ్నించారు. జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి మ ా ట్లా డ ు త ూ , జిల్లాలో ఎక్కడ్కైనా మాతృమరణాలు సంభవిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో సైతం అత్యున్నత ప్రభుత్వ యంత్రాగం ఉందని, ప్రభుత్వం మంచి పోషకాహారాన్ని సరఫరా చేస్తోందని, అయినప్పటికీ అక్కడక్కడా మాతృ, శిశు మరణాలు సంభవించడం బాధాకరమని అన్నారు. ఇకముందు జరిగితే చర్యలు తప్పవని హెచ్చరించారు. మంత్రులు, ప్రజాప్రతినిధులు ప్రశ్నలకు అధికారుల తరపున కలెక్టర్ సవివరంగా సమాధానాలిచ్చారు. స్క్రబ్ టైఫస్ వైరస్ పట్ల ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సూచించారు. పిహెచ్‌సిల్లోనే ర్యాపిడ్ టెస్టులు ఉన్నాయని, అక్కడ నిర్ధారణ అయితే కేంద్రాసుపత్రికి వచ్చి తదుపరి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. దీనిపై తప్పుడు నివేదికలను ఇచ్చిన కొన్ని ప్రయివేటు ఆసుపత్రులకు నోటీసులిచ్చామని చెప్పారు. టిడ్కో ఇళ్లకు మౌలిక సదుపాయాలను కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. జిల్లాలో చేపట్టిన ధాన్యం కొనుగోలు ప్రక్రియ గురించి జాయింట్ కలెక్టర్ ఎస్.సేథుమాధవన్ వివరించారు. ఎంఎల్‌సిలు డాక్టర్ పివివి సూర్యనారాయణరాజు, ఇందుకూరి రఘురాజు, కావలి గ్రీష్మ, ఎంఎల్‌ఏలు కోండ్రు మురళీమోహన్, బేబీ నాయన, లోకం నాగమాధవి, పూసపాటి అదితి విజయలక్ష్మి, డిసిసిబి ఛైర్మన్ కిమిడి నాగార్జున, బుడా ఛైర్మన్ తెంటు లక్ష్మునాయుడు తదితరులు మాట్లాడుతూ పలు ప్రజా సమస్యలను, తమ నియోజకవర్గాలకు చెందిన అంశాలను ప్రస్తావించారు.



### గిరిజన ప్రాంతాలలో ప్రకృతికి

# హారతి ఇస్తున్న భక్తులు

**వి మాడుగుల డిసెంబర్ 5 (మనసులో మాట)** మాడుగుల మండలంలోని శంకరం పంచాయతీలో బొడ్డరేవు రామచంద్రపురం మునిపల్లి కృష్ణం పాలెం తదితర గ్రామాలకు చెందిన గిరిజన మహిళలు శంకరం గ్రామం దేవాలయంలో మార్గశిర మాసం గురు పౌర్ణమి పురస్కరించుకొని గురువారం రాత్రి ప్రకృతికి దీపారాధన కార్యక్రమాన్ని సంపత్ వినాయక భజన బృందం, సమరత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి గురుపౌర్ణమి వెన్నెలలో పాలన మరిగించి ఆ పాలన ప్రసాదంగా స్వీకరించారు గిరిజనులు అలాగే తమకు గాలి నీరు వంటి అన్ని వసతులను కల్పిస్తున్న పంచభూతాలకు ప్రత్యేక హారతులు ఇచ్చి ప్రార్థించారు ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గొల్లవెల్లి సత్యారావు తవ్వ సన్యాసి శెట్టి చొక్కాకుల సింహాచలం,200 మంది గిరిజన మహిళలు పాల్గొన్నారు.

# మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం




**వి మాడుగుల డిసెంబర్ 5 (మనసులో మాట)** మాడుగుల నియోజకవర్గం,దేవరాపల్లి మండలం,బోయిల కింతాడ గ్రామంలో మండల పరిషత్ ప్రాధమిక పాఠశాల ఆవరణలో శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు పిల్లల బంగారు భవిష్యత్తు కోసం – బడివైపు ఒక అడుగు కోరకు ఏర్పాటు చేసిన మెగా పేరెంట్స్,టీచర్స్ సమావేశం 3.0 (పిల్లలు,తల్లిదండ్రులు,ఉపాధ్యాయులుతో ఆత్మీయ సమావేశం) కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా గ్రామ సర్పంచ్ మరియు దేవరాపల్లి మండల వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ బూరె బాబురావు గారు,మెగా పిటిఏమ్ నోడల్ అధికారి దేవరాపల్లి మండల గ్రామీణ మంచినీటి సరఫరా%ు%పారిశుధ్యం శాఖ విభాగం అసిస్టెంట్ ఇంజినీరు గారు,శ్రీ ఆర్. చంద్రశేఖర్ గారు,పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ శ్రీమతి బర్నికాల రత్నం గారు,వైస్ చైర్మన్ శ్రీమతి టేకేటి సాయిలక్ష్మి గారు విచ్చేసి కార్యక్రమంలో పాల్గొని విద్య యొక్క ఆవశ్యకత, ప్రభుత్వం అందిస్తున్న విద్యా విధానాలు,సదుపాయాలు,విద్యా ఫలితాలు ప్రగతి,పాఠశాలలో ఉన్న మౌలిక సదుపాయాలు తదితర విషయాలును అందరూ కలసి చర్చించి, పరిశీలించి వారితో కలిసి మధ్యాన భోజనం చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీ కిల్లో అర్జున్ గారు,గ్రామ పెద్దలు తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీ కడిమి నాగేశ్వరావు గారు, ప్రధానోపాధ్యాయులు శ్రీ గోర్లి సత్యనారాయణ గారు,సచివాలయం సిబ్బంది,ఆరోగ్య శాఖ సిబ్బంది,విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థి, విద్యార్థినులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధికి కృషి



**చీడికాడ, డిసెంబర్ 5, (మనసులో మాట)** పాఠశాల అభివృద్ధికి తలవంతు కృషి చేస్తానని ఎంపీపీ జయమ్మ అన్నారు మండలంలో అప్పలరాజు పురం ఎంపీపీ పాఠశాలలో మెగా పేరెంట్స్ సమావేశం శుక్రవారం జరిగింది ఈ సమాశంలో పాల్గొన్న ఎంపీపీ జయమ్మ మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు సక్రమైన విద్యా అందించాలని కోరారు ఈ సందర్భంగా విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఆటల పోటీలు నిర్వహించారు గెలుపొందిన వారికి ఎంపీపీ జయమ్మ బహుమతులు అందజేశారు ఈ సందర్భంగా పాఠశాల ఇంచార్జ్ హెచ్ఎం కురచా రామనాయుడు జి ఎఫ్ ఎన్ ఎల్ గురించి ప్రగత చర్చ కార్యక్రమం వివరించారు. సర్పంచ్ చుక్క అప్పలనాయుడు గ్రామ టిడిపి అధ్యక్షులు కురచా సురేష్ పాల్గొన్నారు.

# ప్రవేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ సంతకాల సేకరణ



**ఎస్. రాయవరం, డిశంబర్ 5,(మనసులో మాట):** మెడికల్ కాలేజీల ప్రవేటీకరణ ను నిలుపుచేయాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్సీపి అధిష్ఠానం ఇచ్చిన పిలుపుమేరకు కోటిసంతకాలు సేకరణలో భాగంగా శుక్రవారం ఎస్. రాయవరం మండలసర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు, తిమ్మాపురంగ్రామసర్పంచ్ కర్రి సత్యనారాయణ గ్రామంలో సంతకాల సేకరణ చేపట్టారు. స్థానిక సర్పంచ్ కర్రి సత్యనారాయణ అధ్వర్యంలో గ్రామస్తులు నుండి మెడికల్ కళాశాలల ప్రవేటీకరణ వద్దంటూ సంతకాలు సేకరించారు. వెంటనే కూటమి ప్రభుత్వం వైద్య కళాశాలలను ప్రవేట్ వ్యక్తులుకు అప్పగించే ప్రతిపాదనను విరమించుకోవాలని సర్పంచ్ సత్యనారాయణ డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమం లో వైఎస్సార్సీపి నాయుకులు సింహాద్రి యాదవ్, వంగలపూడి రాము తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## తిమ్మరాజుపేట హైస్కూల్లో లైబ్రరీ భవనాన్ని ప్రారంభించిన ఆడారి మంజు

**మునగపాక, డిసెంబర్ 5, మనసులో మాట..** మండలంలోని తిమ్మరాజుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాటశాలలో జరిగిన మెగా పెరెంట్స్ సదస్సులో పాలుగొన్న మాజీ ఎంపీపీ శ్రీమతి ఆడారి మంజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా లైబ్రరీ భవనాన్ని ఆమె ప్రారంభించారు., సర్పంచ్ భీమిశెట్టి మంగళలక్ష్మి కృష్ణారావు , ఎంపీటీసీ సభ్యులు శరగడం అప్పలనరసమ్మ, ,మాజి సర్పంచ్ సూరిశెట్టి రాము , ఉపసర్పంచ్ కాండ్రేగుల జగన్ , బిజెపి జిల్లా నాయకులు మళ్ల రామజోగినాయుడు , ఐసిడిఎస్ సిడిపిఓ , ఐసిడిఎస్సూపర్ వైజర్ , వార్డు సభ్యులు శ శరగడం ఈశ్వవరమ్మ, శ్రీమతి శరగడం పుష్ప లక్ష్మి , కాండ్రేగుల జగన్మోహనరావు, పాఠశాల కమిటి చైర్మన్లు కర్రి కృష్ణ, పెంటకోట అప్పారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అప్పారావు గారు మరియు టీచర్స్ , మరియు సచివాలయం సిబ్బంధి . పిల్లల తల్లి తండ్రులు పాల్గొన్నారు.

## పంచాయితీ నిధులు స్వాహా చేసిన బస్కి పంచాయితీ వైసీపీ సర్పంచ్ పాడి.రమేష్

### నిధులు సహా పై పాడేరు స్పందన మీకోసం కార్యక్రమంలో ఫిర్యాదు




**అరకులోయ, డిసెంబర్ 5 (మనసులో మాట):** అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు మండలం బస్కి పంచాయితీలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంచాయితీ అభివృద్ధి నిధులు 2023- 2025 డిసెంబర్ వరకు సుమారు రూ. 66,43,121లు నిధులుమంజూరు అయ్యాయని అయితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేసిన నిధులను పనులు చేయకుండానే చేసినట్టు, క్లాప్ మిత్రలకు చెల్లించవలసిన జీతాలు చెల్లించకుండ, సానిటేషన్ పేరిట, విద్యుత్ బల్బులు కొనుగోలు పేరిట పంచాయితీ పాలకవర్గం తీర్మానం లేకుండా అనధికార తీర్మానం ద్వారామెజార్మెంట్, రికార్డు బుక్కులు సృష్టించి 31,48,869బస్కి పంచాయితీ వైసీపీ సర్పంచ్ పాడి.రమేష్ నిధులు స్వాహా చేశారని బస్కి మాజీ ఎంపిటిసి బురిడీ దశరద్, సిపిఎం మండల పార్టీ కార్యదర్శి కిండంగి రామారావు, కొర్ర. సుబ్బారావు క్లాప్ మిత్రలు కిల్లో అర్జున్, సమద్ధి డోంబు, కొర్ర. దొన్ను శుక్రవారం పాడేరు స్పందన మీకోసం కార్యక్రమంలో ఫిర్యాదు చేసామన్నారు. అల్లూరి జిల్లా కలెక్టర్, అల్లూరి జిల్లా పంచాయతీ అధికారి వెంటనే స్పందించి బస్కి పంచాయతీలో ప్రభుత్వం విడుదల చేసిన నిధులు స్వాహా చేసిన వైసిపి సర్పంచ్ పాడి రమేష్ పై సమగ్ర విచారణ జరిపి, స్వాహా చేసిన నిధులను పంచాయితీ ఖాతాలో రికవరీ అయ్యేలా చర్యలు తీసుకుని అవినీతికి పాల్పడిన సర్పంచ్ పై క్రిమినల్ కేసు నమోదు చేసి పంచాయితీ అభివృద్ధి జరిగేలా చర్యలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు.

## అంకుపాలెం లో జాతీయ సేవా పథకం క్యాంప్




**చోడవరం, డిసెంబర్ 05:** పట్టణ సమీపంలోని అంకుపాలెం గ్రామ పంచాయతీలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం మూడవ యూనిట్ విధ్యార్థులచే ప్రత్యేక సేవా శిబిరం గురువారం ప్రారంభించారు . గ్రామ సర్పంచ్ చందు రాంబాబు ప్రారంభించి తమ గ్రామంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు సేవా కార్యక్రమాలు చేయాలని నిర్ణయించడం సంతోషదాయక మన్నారు. ప్రిన్సిపాల్ పి.కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఈ ఏడాది ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ లకు అవకాశం కల్పించారని తెలిపారు . ముఖ్య అతిథి రిటైర్డ్ లెక్చరర్ నడుపూరి దేముడు విద్యార్థులకు సత్ప్రవర్తన గురించి అవగాహన కల్పించారు .ఎన్ఎస్ఎస్ పీవోలు బి.పిచ్చమ్మ, డి.మాల్యాద్రి, వి.రత్నభారతి, సీనియర్ ఉపన్యాసకులు అప్పలనాయుడు, హెచ్.సుధీర్, నారాయణ మూర్తి, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు .

### వినయం, విధేయత, కూడిన విద్య

# మనిషికి అసలైన ఆభరణం

### విద్యాలయాల ప్రాంగణంలో మరో 30 తరగతి గదులను అందుబాటులోకి తెస్తాం - రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్



**విజయనగరం (మనసులో మాట) డిసెంబర్ 5:** వినయం, విధేయత, సత్య పూర్వకమైన ఆలోచన మనిషికి అసల్కెన ఆభరణాలని అటువంటి సౌశీల్యమైన లక్షణాలతో కూడిన విధ్యను అందించేది ప్రభుత్వ విధ్యాలయాలని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. గజపతినగరం పట్టణంలోని ప్రభుత్వ విద్యాలయాల సముదాయంలో సర్వ శిక్ష అభియాన్ ఏపీసి రామారావు అధ్యక్షతన జరిగిన మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ మీట్ కు మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ విలువలతో కూడిన చదువు గురించి మాట్లాడే రోజులు వచ్చాయని, ఈ రకమైన చర్చ జరగటం శుభ పరిణామం అని తెలిపారు. రాష్ట్రంలో కూటమి పాలన ప్రారంభమైన తర్వాత విద్యావ్యవస్థలో సమూలమైన మార్పులకు శ్రీకారం చుట్టామని ఫలితంగా ఈ ఏడాది కాలంలో విద్యాలయాల్లో కొంత మార్పు కనిపిస్తుందని, రాబోయే రోజుల్లో విద్యా వ్యవస్థను సమూలంగా మార్చేందుకు తమ ప్రభుత్వం యువనేత నారా లోకేష్ నాయకత్వంలో శక్తి వంచన లేకుండా కృషి చేస్తుందని ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే ప్రభుత్వ పథకాల ఫలాలు సామాన్యుడికి చేరినప్పుడే అసల్కెన లక్ష్యం సిద్దిస్తుందని, విద్యా వ్యవస్థ లో వస్తున్న మార్పుల గురించి సామాన్యులలో చర్చించినప్పుడు వారి నుంచి ఇదే రకమైన భావన వ్యక్తం అవుతుందని ఆయన అన్నారు. పిల్లల ఆలోచన శక్తిని అంచనా వేయగలిగేది తల్లిదండ్రులు మాత్రమేనని, తల్లిదండ్రులు విద్యార్థుల పురోగతిపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని మంత్రి చెప్పారు. చదువే అభివృద్ధికి అసల్కెన మూలమని మానవ ప్రగతి విధ్య సౌజన్యంతోనే సాధ్యమని మంత్రి అన్నారు. ఈ విద్యాలయాలకు అవసరమైన తరగతి గదులను వివిధ సంస్థల నుంచి వచ్చే సి ఎస్ ఆర్ ఫండ్స్ ద్వారా నిర్మించాలని నిర?యించామని, అందులో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 12 తరగతి గదులు, జూనియర్ కళాశాలకు 6 తరగతి గదులు, డిగ్రీ కళాశాలకు మరో 12 తరగతి గదులను నిర్మించేందుకు అవసరమైన కార్యాచరణతో ముందుకు వెళు తున్నామని రాబోయే రెండేళ్లలో ఈ మొత్తం 30 తరగతి గదులు అందుబాటులోకి వస్తాయని ఆయన చెప్పారు. ప్రభుత్వ విద్యాలయాల్లోని ఉపాధ్యాయులు బాధ్యతాయుతంగా విద్యార్థులను అభివృద్ధిలోకి తీసుకొచ్చేందుకు కంకణ బద్దులు కావడం అభినందనీయమని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. సర్వ శిక్ష అభియాన్ ఏపీసి రామారావు మాట్లాడుతూ డొక్కా సీతమ్మ ఉచిత భోజన పథకం, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష? ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణీ కార్యక్రమంతో పాటు విద్యాశాఖ చేపడుతున్న అన్ని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉంటున్నాయని చెప్పారు. ఈ సమావేశానికి ముందుగా విద్యార్థులకు విద్యా బోధన చేసేందుకు అవసరమైన టీచింగ్ అండ్ లెర్నింగ్ మెటీరియల్ ను మంత్రి పరిశీలించారు. పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పాఠ్య పుస్తకాలు, క్రీడా పరికరాలు, ఆటవస్తులు చిత్రలేఖన ప్రదర్శన, ప్రయోగశాలలో ఏర్పాటుచేసిన పరికరాలను మంత్రి పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించారు ఈ సందరరేగా విద్యార్థులకు ప్రశ్నలు సంధించి మంత్రి వారి ప్రావీణ్యతను అంచనా వేసే కార్యాక్రమాన్ని చేపట్టారు. ఈ సందరరేగా విద్యార్థుల నుంచి వచ్చిన సమాధానాలతో మంత్రి సంతృప్తిని వ్యక్తం చేసి ప్రభుత్వ విద్యాలయాల నుంచి తమ ప్రభుత్వం ఏమి కోరుకుందో అదే రకమైన మార్పు కనిపిస్తుందని మంత్రి చెప్పారు. ఈ సందరరేగా ఏర్పాటు చేసిన నృత్య, నాటక ప్రదర్శన పలువురిని ఆకట్టుకున్నాయి. విద్యార్థులు విలువలతో కూడిన విద్య ప్రాముఖ్యాన్ని తెలియజేస్తూ ప్రదర్శించిన రూపకం అందరిని ఆలోచింపజేసింది. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గోపాలరాజు, పిఏసిఎస్ చైర్మన్ బంగారు నాయుడు, టీడీపీ మండల అధ్యక్షురాలు గంట్యాడ శ్రీదేవి,డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ, జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రకాష్ పట్నాయక్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు ఎంఈఓలు యస్ విమలమ్మ, బి సాయి చక్రధర్, తోపాటు పలువురు ప్రజా ప్రతినిధులు అధికారులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొని ప్రసంగించారు.

### ఈనెల 31 నుంచి జనవరి 4 వరకు విశాఖ లో

# సిఐటియు అఖిలభారత మహాసభలు

### - సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరసింహారావు




**అనకాపల్లి, డిసెంబర్ 5 (మనసు లో మాట):** విశాఖపట్నం లో మొట్టమొదటి సారిగా ఈనెల 31 నుంచి జనవరి 4 వరకు జరగనున్న సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ (సిఐటియు) అఖిల భారత మహాసభ లు జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరసింహారావు పిలుపునిచ్చారు. అనకాపల్లి సిఐటియు కార్యాలయంలో శుక్రవారం సిఐటియు జిల్లా అధ్యక్షులు వి.వి శ్రీనివాసరావు అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ముఖ్యఅతిథి నర్సింగరావు మాట్లాడుతూ కార్మిక హక్కుల కై నికరంగా పోరాడుతున్న సిఐటియు యూనియన్ 18 వ అఖిల భారత మహాసభలు ఆంధ్ర రాష్ట్రం లో విశాఖపట్నం వేదిక గా మొట్టమొదటిసారి నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ మహాసభలను పురష్కరించుకొని జనవరి 4 న విశాఖపట్నం లో జరిగే కార్మిక ప్రదర్శన, బహిరంగ సభ కు అనకాపల్లి జిల్లా వ్యాప్తంగా ఉన్న కార్మిక వర్గం కుటుంబా లతో సహా హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్స్ తో ఈ ప్రాంత కార్మిక వర్గం భవిష్యత్తులో మరిన్ని సమస్యలు ఎదుర్కొంటుందని, రాష్ట్రంలో 13 గంటల వరకు పని గంటల పెంపుతో కార్మికులు తీవ్ర పని ఒత్తిడి, అనారోగ్యాలు గురి కావాల్సి వస్తుందని, ఈ నేపథ్యం లోనే లేబర్ కోడ్స్ కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటానికి ఈ మహాసభలు వేదిక కానున్నాయని అన్నారు. స్కీమ్ వర్కర్లకు ఉద్యోగ భద్రత, సంక్షేమ పథకాల అమలు, కనీస వేతనాలు వంటి సమస్యలపై ఈ మహాసభల్లో చర్చించనున్నామని అన్నారు. జిల్లాలో సంఘటిత రంగంలో ఫార్మా, ఎస్సీజెడ్, బ్రాండిక్స్ తదితర రంగాల కార్మికులు తీవ్ర అభద్రతా భావంతో, కనీస వేతనాలు అమలు కాక ఇబ్బందులు పాలవుతున్నారన్నారు. రాబోయే కాలంలో సంఘటిత రంగ కార్మికులు, స్కీం వర్కర్ల సమస్యలపై పెద్ద ఎత్తున ఉద్యమించ నున్నామని తెలిపారు. ఈ సమావేశంలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జి. కోటేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. శంకర్రావు, జిల్లా నాయకులు గనిశెట్టి సత్యనారాయణ, ఆర్ రాము, జీ దేవుడునాయుడు, ఏ. రాజు, ఎం. నాగశేషు, వి. సత్యవతి, కే. రాజేష్, పరమేశ్వరరావు, తాలయ్య బాబు తదితరులు పాల్గొన్నారు.

# తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ చేతుల మీదుగా క్రీడ మైదానం ప్రారంభం



**నాతవరం డిసెంబర్5( మనసులో మాట)..** ఈరోజు నాతవరం గ్రామంలో మన నాతవరం ఎస్ఐ వై.తారకేశ్వరరావు ఆధ్వర్యంలో నాతవరం ఫారెస్ట్ గ్రౌండ్లో " పోలీస్ మైత్రి క్రీడా మైదానం " తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ చేతుల మీదుగా రిబ్బన్ కటింగ్ చేసి క్రీడ మైదానాన్ని ప్రారంభోత్సవం చేశారు. ఈ గ్రౌండ్లో ప్రతిరోజు కబాడీ. కోకో. వాలీబాల్. క్రికెట్. లాంగ్ జంప్. షటిల్ బ్యాట్మెన్ ప్రతిరోజు జరుగుతాయి. అలాగే క్రీడల్లో పాల్గొన్న వారికి ఫస్ట్ సెకండ్ ప్రైజ్ లు ఇవ్వడం జరుగుతుందని ఎస్ఐ తారకేశ్వరావు చెప్పడం జరిగింది. అలాగే ఈ క్రీడా మైదానంలో గెలిచిన ప్రతి ఒక్కరు రాష్ట్ర జిల్లా స్థాయిలో కూడా వెళ్లి అక్కడ కూడా ప్రైజులు గెలిచి మన గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలు తెస్తారని కోరుతున్నామని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపీటీవో ఎస్ శ్రీనివాస రావు . పంచాయతీ సెక్రెటరీ చంద్రశేఖర్ . ఎంఈఓ 2 కామిరెడ్డి వరహాలు బాబు . రాష్ట్ర ఎస్సీ సెల్ డైరెక్టర్ కొండ్రు మరిడియ్య . మండల తెలుగు యువత ప్రెసిడెంట్ పోలుపర్తి సాయి. అనకాపల్లి పామ్ఆయిల్ డైరెక్టర్ పైల పోతురాజు . మాజీ ఎంపీపీ నేతల విజయ్ కుమార్ . అనకాపల్లి రైతు ఉపాధ్యక్షులు ఇటంశెట్టి సీతారామమూర్తి. జడ్పీహెచ్ స్కూల్ చైర్మన్ చిటికెల శ్రీనివాస్. మాజీ మండల్ యూత్ ప్రెసిడెంట్ శెట్టి లోవ. శెట్టి నానాజీ. నాతవరం ఎస్సీ సెల్ అధ్యక్షులు బంగారు సూరిబాబు. సామర్ల రామారావు. జడ్పీహెచ్ఎస్ స్కూల్ హెచ్ఎం . మాజీ ఎంఈఓ . తుతిక నాగేశ్వరావు . పిటి సార్ .. స్కూల్ విద్యార్థులు పాల్గొనడం జరిగింది

# చదువుతో విద్యార్థులకు మంచి భవిష్యత్



**గాజువాక (మనసులోమాట ) డిసెంబర్ 5 ...** విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయడానికి రాష్ట్రవ్యాప్తంగా మెగా టీచర్స్ పేరెంట్స్ మీటింగ్ నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. గాజువాక నడుపూరులో గల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మెగా టీచర్స్ పేరెంట్స్ మీటింగ్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మెగా టీచర్స్ పేరెంట్స్ మీటింగ్ పండగ వాతావరణం లో జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి కారకులైన మంత్రి నారా లోకేష్ కు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా మెరుగైన వసతులు ఉండడం చూసి పిల్లలను స్కూల్లో చేర్చడానికి తల్లిదండ్రులు ముందుకు వస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో స్థానిక వార్డు కార్పొరేటర్ పులి లక్ష్మీబాయి, పులి వెంకట రమణారెడ్డి,ప్రసాదుల శ్రీనివాస్,కూటమి నాయకులు, స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## పాఠశాలకు మైకులను విరాళంగా అందించిన పూర్వ విద్యార్థి

**ఎస్. రాయవరం, డిశంబర్ 5,(మనసులో మాట):** ఎస్. రాయవరం మండలం పెద్దగుమ్మూలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి చింతలపాటి మణిరాజు గార పాఠశాలకు 4 వేల రూపాయల విలువైన రెండు మైక్ లను విరాళంగా అందించారు. తమ చదివిన పాఠశాలకు సహాయం చేయడం తన నైతిక బాధ్యతని, మెరుగైన విద్యార్థులు కలిగిన పాఠశాలను నిర్మించడానికి తన పాత్ర తాను పోషిస్తానని, సమాజాన్ని మార్చడానికి అత్యంత ప్రభావితమైన మార్గం సహాయం అందించడమేనని మణిరాజు అన్నారు. హెచ్ ఎం సుధా మాధురి మాట్లాడుతూ మిమ్మల్ని మీరు కనుగొనడానికి ఉత్తమమైన మార్గం ఇతరులకు సేవ చేయడమేనని గాంధీజీ మాటల్ని గుర్తు చేశారు. సహాయం వలన ఉత్తమ సమాజ నిర్మాణం, వ్యక్తిగత అభివృద్ధి ,సామూహిక ప్రయోజనం చేకూరుతుందన్నారు. పూర్వ విద్యార్థులు, దాతల సహాయ సహకారాలు ఎల్లప్పుడూ పాఠశాలకు అందించాలని సుధామాధురి ఆకాంక్షించారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం మణి రాజు ని అభినందించారు.

## మెగా తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం




**పాయకరావుపేట డిసెంబర్ 5 మనసులో మాట..** గుంటపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెగా తల్లితండ్రులు ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశం శుక్రవారం జరిగింది.విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ఆత్మీయ సమావేశంలో పెద్దలు విద్యార్థులకు విలువైన సూచనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గెద్దం సుజాత కన్నబాబు,జనసేన ఉమ్మడి విశాఖ జిల్లా కార్యదర్శి పల్లి దుర్గారావు,కక్కల శ్రీను,పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామారావు,ఉపాధ్యాయులు,పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ నాగం చిన్న,విద్యార్థుల తల్లి తండ్రులు,విద్యావేత్తలు పాల్గొన్నారు.

## పలు ప్రభుత్వ స్కూల్స్ లో మెగా పీటీఎం




కోటవురట్ల(మనసులో మాట) డిసెంబర్ 5:కోటవురట్ల మండలంలో పలు ప్రభుత్వ హైస్కూల్స్, ఎంపీయూపీ స్కూల్స్, స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాలు శుక్రవారం జరిగాయి. స్థానిక జెడ్పీ బాలికల హైస్కూల్లో నిర్వహించిన సమావేశంలో హెచ్ఎం నిర్మల కుమారి మాట్లాడుతూ హైస్కూల్ అభివృద్ధికి పూర్వ విద్యార్థులు ముందుకు రావాలన్నారు. ముఖ్యంగా హైస్కూల్ ఆవరణలో విద్యార్థుల సైకిల్ భద్రపరుచుకునేందుకు సైకిల్ షెడ్ ఏర్పాటు చేయాలని కోరారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన సమావేశంలో మండల టిడిపి నాయకుడు జానకి శ్రీను రూ.20,000 విలువచేసే కంప్యూటర్ వితరణగా అందజేశారు. పాములవాక జడ్పీ హైస్కూల్లో జరిగిన సమావేశంలో పీఏసీఎస్ చైర్మన్ వేచలపు జనార్ధన్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో ఉండాలన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు.కైలాసపట్నం ఎంపీపీ స్కూల్లో జరిగిన సమావేశానికి ఎంపీడీవో చంద్రశేఖర్ అధ్యక్షత వహించారు.ధ

## ఇష్టపడి చదివితేనే భవిష్యత్తు



**చీడికాడ, డిసెంబర్ 5, (మనసులో మాట)..** విద్యార్థులు కష్టపడే కంటే ఇష్టపడి చదివితేనే మంచి భవిష్యత్తు ఉంటుందని రాజమండ్రి నన్నయ్య యూనివర్సిటీ మాజీ వైస్ చాన్సలర్ ముర్రు ముత్యాలనాయుడు అన్నారు మండలంలో అప్పలరాజు పురం ఖండివరం చీడికాడ హై స్కూల్ లో జరిగిన మెగా పేరెంట్స్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ వినయం విధేయత పాటించాలని కోరారు ఈ సందర్భంగా అప్పలరాజుపురంలో శ్రీ సత్య సాయి భజన మండలి ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు గెలుపొందిన విద్యార్థులకు ఆయన బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ జయమ్మ ఎంపీడీవో హేమ సుందర్ మండల విద్యాశాఖ అధికారి బొంజు బాబు సి డి సి చైర్మన్ సుంకర శ్రీనివాస్ మండల పరిషత్తు కోప్షన్ సభ్యులు షేక్ సూర్యనారాయణ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీష్ చిరంజీవి ఆచారి స్కూల్పాల్గొన్నారు కమిటీ చైర్మన్ లు రఘు రాళ్లపల్లి ఎర్రు నాయుడు శ్రీ సత్య సాయి భజన మండలి మండల కన్వీనర్ కురచా లక్ష్మణనాయుడు ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## పండగ వాతావరణం లో మెగా టీచర్స్ అండ్ పేరెంట్స్ సమావేశం

### సమావేశంలో మాట్లాడుతున్న ఆర్ఇసిఎస్ మాజీ చైర్మన్ బొడ్డేడు ప్రసాద్




**మునగపాక, డిసెంబర్ 5, మనసులో మాట..** మునగపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జరిగిన తల్లి తండ్రుల,ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో ఆర్ ఈ సి ఎస్ మాజీ చైర్మన్ బొడ్డేడ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ తల్లిదండ్రుల విద్యార్థుల నడవడికను గమనించాలన్నారు.విద్యార్థులు ఏ విధంగా చదువుతున్నారో తల్లిదండ్రులు ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మళ్ల జయలక్ష్మి,గ్రామ సర్పంచ్ దిమ్మల అప్పారావు,బీజేపీ నేత బద్దెమ్ సూర్యనారాయణ,ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు,హైస్కూల్ చైర్మన్ ఆడారి సూర్యచంద్ర రామారావు,ఆడారి లక్ష్మణరావు,పీహెచ్సి వైద్యధికారిణి విమలగిరి, విద్యార్థుల తల్లితండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## కూటమి ప్రభుత్వం తోనే విద్య కు అత్యంత ప్రాధాన్యత

### మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీశ్వరరావు

**అనకాపల్లి, డిసెంబర్ 5 (మనసులో మాట):** కూటమి ప్రభుత్వం విద్య కు అత్యంత ప్రాధాన్యత కల్పిస్తుందనీ మాజీ ఎమ్మెల్సీ, టిడిపి రాష్ట్ర కార్యానిర్వహక కార్యదర్శి బుద్ద నాగజగదీశ్వరరావు అన్నారు. స్థానిక గవరపాలెం హైస్కూల్ లో కూటమి ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఐటీ, విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ అదేశాలు మేర శుక్రవారం మెగా పేరెంట్స్, టీచర్స్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు.

ముఖ్య అతిధి మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీష్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులతో ఆత్మీయసమావేశాలు ఏర్పాటు చేసి సమస్యలు ఏమైనా ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు. క్రమశిక్షణతో కూడిన విద్య వలన విద్యార్థుల భవిష్యత్తు బంగారు బాటగా మారుతుందని, విద్యార్థి స్థాయికి తగ్గట్టుగా ఉపాధ్యాయులు బోధన జరగడంతో మంచి ఫలితాలు సాధిస్తున్నారన్నారు. విద్యార్థులకు అనేక మౌళిక సదుపాయాల తోపాటు డొక్కా సీతమ్మ మధ్యాహ్నభోజనం పథకం అందివ్వడం జరుగుతుందని నాగజగదీష్ అన్నారు. శ్రీ భోగలింగేశ్వరస్వామి దేవస్థాన చైర్మన్ కాంద్రేగుల సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థుల మనోభావాలను తల్లిదండ్రులు తెలుసుకొని

తదనుగుణంగా ఉపాధ్యాయులతో మమేకం కావాలని తద్వారా విద్యార్థులు భవిష్యత్తు బాగుంటుందన్నారు. రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ విల్లూరి హరికృష్ణ మాట్లాడుతూ భవిష్యత్ ప్రణాళికతో విద్యార్థులు కృషి చేస్తే మంచి ఫలితాలు సాధించే వీలు కల్గుతుందన్నారు. స్కూల్ కమిటీ చైర్మన్ సిహెచ్..మహాలక్ష్మీ మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి లోకేష్ విద్యార్థుల భవిష్యత్తు కోసం అహర్నిశలు కృషి చేయడమే కాకుండా భాగస్వామ్యం చేయడం తమకు సంతోషాన్ని కల్గజేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కొణతాల పద్మావతి, ఉపాధ్యాయులు కాంద్రేగుల జనార్ధన్, సూరిశెట్టి వేణుగోపాల్, ఎం.బీ.ఎస్ లక్ష్మి, ఆర్. కృష్ణకుమారి, కూటమి నేతలు కాంద్రేగుల జోగేంద్ర, దాడి బుజ్జి, బుద్ధ జోగినాయుడు, అధిక సంఖ్యలో విద్యార్దుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తోటాడ హై స్కూల్ విద్యార్థులకు లూపిన్ కంపెనీ ఆర్థిక సాయంతో మెటీరియల్ పంపిణీ



**మునగపాక, డిసెంబర్ 5, మనసులో మాట..** మండలంలోని తోటాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తోటాడ నందు మెగా పేరెంట్స్ మీటింగ్ లో పరవాడ లో ఉన్న లూపిన్ కంపెనీ, జేఎన్ ఫార్మాసిటీ, పరవాడ వారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తోటడ లో పదవ తరగతి చదువుతున్న 101 మంది విద్యార్థిని విద్యార్థులు కు ? 30,300/- తో డిస్ట్రిక్ట్ కామన్ ఎగ్జామినేషన్ బోర్డు అనకాపల్లి వారు రూపొందించిన మెటీరియల్ ను అందచేశారు. మెటీరియల్ పంపిణి కార్యక్రమానికి విచ్చేసిన లూపిన్ కంపెనీ, జేఎన్ ఫార్మాసిటీ, పరవాడ, సైట్ హెడ్ పిరీస్ విక్టర్ విద్యార్థులు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో జిల్లాలో అత్యధిక మార్కులు సాధించాలని కోరారు. అలాగే లక్ష్యాన్ని సాధించే క్రమంలో ఒత్తిడికి లోను కావొద్దు అని చెప్పడం జరిగింది..విద్యార్థులు కు మెటీరియల్ అందచేసిన లూపిన్ కంపెనీ, ప్రతినిధులను పాఠశాల తరుపున సత్కరించారు..ఈ కార్యక్రమం లో లూపిన్ కంపెనీ ఎంప్లాయిస్ కూడా పాల్గొన్నారు.

## పాఠశాలల్లో విద్యార్థుల తల్లిదండ్రుల సందడి



**చోడవరం, డిసెంబర్ 05:** మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశాలతో సందడి నిండుకుంది. ఆయా పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న విద్యా, వ్యాయామ విద్యా ప్రగతిని విధ్యార్థులకు వైజ్ఞానిక అవగాహన ద్వారా చేపడుతున్న ప్రాజెక్టుల ప్రదర్శనలను ఏర్పాటు చేసారు .పలు పాఠశాలల్లో విద్యార్థుల ప్రగతి పట్ల తల్లిదండ్రులు సంతృప్తి వ్యక్తం చేశారు. గవరవరం జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు జి.జె.సుందర్ సింగ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రజాప్రతినిధులు చప్పగడ్డ వెంకట స్వామి నాయుడు, సత్యం పంతులు తదితరులు మాట్లాడారు.

## నూతన గ్రామ పంచాయతీ ల ఏర్పాటు దిశగా చర్యలు చేపట్టాలి

### బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఇంచార్జి సూదికొండ మాణిక్యాలరావు



**అనకాపల్లి, డిసెంబర్ 5 (మనసు లో మాట):** జనాభా ప్రాతిపదికన ప్రస్తుతం ఉన్నటువంటి గ్రామ పంచాయతీలకు అదనంగా నూతన గ్రామ పంచాయతీ లు ఏర్పాటు చేయాలని బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఇంచార్జి సూదికొండ మాణిక్యాలరావు అన్నారు. అనకాపల్లి మండల అభివృద్ధి శాఖ కార్యాలయంలో శుక్రవారం బహుజన్ సమాజ్ పార్టీ అనకాపల్లి జిల్లా ఇన్చార్జ్ సూది కొండ మాణిక్యాలరావు, ఫోరమ్ ఫర్ సోషల్ రైట్స్ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు కొల్లి చిన్న అప్పారావు, దళిత బహుజన ఆదరణ సేవా సమితి జిల్లా కార్యదర్శి కొల్లి సత్యారావు, బహుజన్ సమాజ్ పార్టీ అనకాపల్లి మండల అధ్యక్షులు వనమాల నాగభూషణం తదితరులు ఎంపీడీవో ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో దశాబ్దాల క్రితం ఏర్పడిన గ్రామపంచాయతీ లనే నేటికీ కొనసాగిస్తూ ఉండడం వలన నూతనంగా గ్రామపంచాయతీలు ఏర్పాటు కాకపోవడం వల్ల గ్రామీణ ప్రాంతాలలో శివారు ప్రాంతాలు అభివృద్ధి చెందడం లేదని ఆయా ప్రాంతాల ప్రజలు భావిస్తున్నారన్నారు. కాలనీలు వంటి ప్రాంతాలు చేరికతో ఆయా గ్రామాలు విస్తీర్ణంలో గతంలో కంటే ప్రస్తుతం ఎక్కువ జనాభాను కలిగి ఉన్నాయన్నారు. అందువల్ల ఆయా గ్రామీణ ప్రాంతాలలో సభలు, సమావేశాలు ఏర్పాటు చేసి అవకాశం ఉన్నచోట అయా ప్రాంతాలను గుర్తించి నూతన గ్రామపంచాయతీలు ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## వినూత్నంగా ఆలివ్ గ్రీన్ స్కూల్లో మెగా పేరెంట్స్ మీటింగ్



**హుకుంపేట డిసెంబర్ 5 (మనసులో మాట)..** ఆలివ్ గ్రీన్ స్కూల్లో శుక్రవారం మెగా పేరెంట్స్ మీటింగ్ వినూత్నంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ రాజు ఆధ్వర్యంలో చేపట్టగా, విద్యార్థులు ఆకర్షణీయమైన యూనిఫామ్‌లో ముత్యాల ఆటలు, పాటలతో ప్రారంభించి అందరినీ మెప్పించారు. అనంతరం విద్యార్థుల విద్యా పురోగతి, తరగతి గది కార్యకలాపాలు, శైక్షణిక నైపుణ్యాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. తల్లిదండ్రులకు ప్రత్యేకంగా ఆటలు, వినోద కార్యక్రమాలు నిర్వహించడం ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తల్లిదండ్రులు–విద్యార్థులు కలిసి పలు ఆటల్లో పాల్గొని సందడిని పంచుకున్నారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు విద్యార్థుల చదువు, మార్కులు, ప్రవర్తనా వికాసం వంటి అంశాలపై ఉపాధ్యాయులతో సమీక్షించి సూచనలు అందించారు.

విద్యార్థుల ఉత్తీర్ణత శాతం, రాబోయే పరీక్షల సిద్ధతపై కూడా విస్తృత చర్చ జరిగింది. పిల్లల భవిష్యత్తు దృష్ట్యా విద్యకు మరింత ప్రాధాన్యతనిస్తూ, ఉపాధ్యాయులు సృజనాత్మక పద్ధతుల్లో బోధన కొనసాగించాలని తల్లిదండ్రులు అభిప్రాయం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ రమణ, వైస్ చైర్మన్ పద్మ, తల్లిదండ్రుల కమిటీ సభ్యులు బుజ్జిబాబు, ఆనంద్, సింహాచలం, వసంత, ఉపాధ్యాయులు కుసుమ, కావ్య, అంజలి,తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు పెద్దఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## తోటాడ జడ్పీ హైస్కూల్లో మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం



**మునగపాక, డిసెంబర్ 5, మనసు లో మాట..** తోటాడ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 3.0 పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కోట్ని రామ లక్ష్మి అధ్యక్షతన అంగరంగ వైభవంగా జరిగింది.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశ ప్రతేక అధికారిగా హాజరైన ఎం ఏ రహీం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోని ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రుల మధ్య అవగాహన కల్పించడం కోసం ఇటువంటి కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల యొక్క విద్యాభ్యాసం, నడవడిక, క్రమశిక్షణ తదితర విషయాలను ఉపాధ్యాయులను అడిగి తల్లిదండ్రులు తెలుసుకోవడం జరుగుతుందని అన్నారు.మొదటిగా విద్యార్థులు చేత తల్లికి వందనం కార్యక్రమం నిర్వహించారు.తల్లి తండ్రులు ఉపాధ్యాయులను కలిసి విద్యార్థులు ప్రగతి గురించి తెలుసుకోవడం జరిగింది.ఆ తరువాత తల్లితండ్రులు, గ్రామ పెద్దలు లైబ్రరీ పుస్తకాలు ప్రదర్శన, స్పోర్ట్స్ కిట్స్,విద్యార్థులు తయారు చేసిన సైన్స్ మరియు సోషల్ ప్రాజెక్ట్ లను సందర్శించి విద్యార్థులును అభినందించడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పాఠశాల సమగ్ర ప్రగతి నివేదిక చదివి వినిపించారు.విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు తల్లి తండ్రులను మరియు అతిధులను ఎంతగానో అలరించాయి.ఆ తరువాత విద్యార్థులు తో కలిసి తల్లి తండ్రులు, అతిధులు, గ్రామ పెద్దలు అందరికి భోజనం ( డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం ) లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఎం సి చైర్మన్ కరణం సంతోష్ , గ్రామ సర్పంచ్ దొడ్డి మంగవేణి కోటేశ్వరరావు , తోటాడ ఎంపీటీసీకాంద్రేగుల వెంకట లక్ష్మి , టీసిరసపల్లి ఎంపీటీసీ మద్దాల వీరు నాయుడు , ఎంఈఓ 2 బుద్ధ శివ నాయుడు ,, ఎస్ఎంసిమెంబెర్ మరియు కూటమి నాయకులు దొడ్డి రమేష్ , ఎస్ఎంసి మెంబెర్ మరియు అవకాలువ చైర్మన్ ఆడారి ఆనంద సన్యాసి నాయుడు , ఎస్ ఎం సివైస్ చైర్మన్ బొడ్డెడ వర లక్ష్మి గారు,కాంద్రేగుల శివ , మతుర్తి యుగంధర్ , బొడ్డెడ శ్రీను ,తోటాడ జన సేన గ్రామ శాఖ అధ్యక్షులు గోన్నాబత్తుల కుమార్ గారు, ఆళ్ల మహేశ్వర రావు , బుద్ధ రామారావు , మాజీ ఎంపీటీసీ దాడి శ్రీను , గవర్ల అనకాపల్లి టీడీపీ గ్రామ శాఖ అధ్యక్షులు దాడి గంగాజీ ,ఆళ్ల సాంబశివ , ఎం వి ఆర్ నాయుడు సత్య జగ్గారావు, సిఆర్పి మద్దాల గోవింద గారు దేవారపు నానాజీ గారు మరియు ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించినప్పటికీ విద్యార్థుల శాతం తక్కువ

### మూలపేట సర్పంచ్ బి శెట్టి గంగప్పల నాయుడు



**మునగపాక, డిసెంబర్ 5, మనసులో మాట..** మూల పేట గ్రామంలో గల మండల పరిషత్ పాఠశాల నందు మెగా పిటిఎం 3.0 తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం కార్యక్రమం స్కూల్ హెచ్ఎంపుతిన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ వేణుగోపాలరావు పాల్గొని గవర్నమెంట్ అనేక మౌలిక సదుపాయాలు కల్పించినప్పటికీ సంవత్సర సంవత్సరం గవర్నమెంట్ స్కూల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గుతుందని గ్రామస్తులు అందరు సహాయ సహకారాలతో విద్యార్థులను స్కూల్లో పంచే విధంగా సమావేశాలు లేదా ఇంటింటికి వెళ్లి వివరంగా చెప్పాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బి శెట్టి గంగ అప్పలనాయుడు, పంచాయతీ సెక్రటరీ మొల్లేటి గంగాధర్, ఉపసర్పంచ్ మొల్లేటి దేవిచంద్ర, కూటమి నాయకులు ఆడారి జనార్దన్ రావు, శరగడం నాగేశ్వరరావు, కాంద్రేగుల గాంధీ, బి శెట్టి నాగేశ్వరరావు, ఎల్లపు రాజేశ్వరరావు, వార్డు మెంబర్లు బీసెట్టి నారాయణమూర్తి, ఆడారి అమ్మాజీ సన్యాసినాయుడు గ్రామ పెద్దలు ఆడారి మోహన్రావు, కాంద్రేగుల భాస్కరరావు, అంగన్వాడి టీచర్ ఆడారి నాగమణి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జిఎంసి పాడేరులో - ఘనంగా "యువోత్సవ్ 2కె25" ఫ్రెషర్స్ డే



**పాడేరు డిసెంబర్5 (మనసులో మాట):** పాడేరు గవర్నమెంట్ మెడికల్ కాలేజ్‌లో 2025 బిబిఎస్ బ్యాచ్‌కు స్వాగతం పలుకుతూ "యువోత్సవ్ 2కె25" ఫ్రెషర్స్ డే శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలన, ప్రార్థనతో ప్రారంభమైన కార్యక్రమంలో సాంప్రదాయ వాతావరణం నెలకొంది. ప్రధాన అతిథిగా హాజరైన ఆంధ్ర మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా. కె.వి.ఎస్.ఎం. సంధ్యా దేవి విద్యార్థులను అభినందిస్తూ, గిరిజన ప్రాంతంలో మెడికల్ విద్యా అభివృద్ధికి జిఎంసి పాడేరు చేస్తున్న కృషిని ప్రశంసించారు. కొత్తగా స్థాపించబడిన మెడికల్ కళాశాలలు ఎదుర్కొనే సవాళ్లను ఆమె వివరించి, క్రమశిక్షణ, సేవాభావం, పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు.

కాలేజీ ప్రిన్సిపాల్ డా. డి. హేమలతా దేవి విద్యార్థులను స్వాగతిస్తూ, వైద్య వృత్తి అనేది కరుణ, బాధ్యత, నిజాయితీతో కూడిన మహత్తర ప్రయాణమని పేర్కొన్నారు. గ్రామీణ–గిరిజన ఆరోగ్యానికి సేవ చేయడం వైద్య విద్యార్థుల ప్రధాన లక్ష్యంగా ఉండాలని ఆమె సూచించారు. డా. టి. నరసింహ రావు సహా పలువురు అధ్యాపకులు ప్రసంగించి విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు.



సీనియర్లు%–%జూనియర్లు కలిసి ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మొత్తం కార్యక్రమాన్ని 2వ సంవత్సరం విద్యార్థులు సమర్థవంతంగా నిర్వహించారు. "యువోత్సవ్ 2%ఖ%25" కొత్త బ్యాచ్‌కు ఉత్సాహం నింపుతూ, జి ఎం సి పాడేరు విద్యా నిబద్ధతను ప్రతిబింబించింది.



## ఘనంగా 10వ భజన యజ్ఞం

**గాజువాక(మనసులోమాట)డిసెంబర్ 5..** చిన్నగంట్యాడ లో శ్రీ త్రిశక్తి భజన మండలి, శ్రీ భజరంగి భజన మండలి మరియు హిందూ ధర్మ ధార్మిక మండలి వారు సంయుక్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమం, రాజారావు ఆధ్వర్యంలో 10వ భజన యజ్ఞం అట్టహాసంగా జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా గాజువాక తాసిల్దారు బి.శ్రీనివాసరావుఅతిథులుగా 72వ వార్డ్ వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ సిరట్ల శ్రీనివాస్ (వాసు), రమణ రాజు పాల్గొన్నారు.తాసిల్దార్ శ్రీనివాస్ జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం మాట్లాడుతూ ఇటువంటి సాంస్కృతిక పాటల పోటీలు చిన్నపిల్లలకి పెట్టడం చాలా మంచిదని తనక్కూడా సంగీతం అంటే చాలా ఇష్టమనిచెపుతూ రెండు పాటలు పాడారు.72వ వార్డు ఇంచార్జ్ సిరట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ఇటువంటి పెద్ద ఎత్తున ఉత్తరాంధ్ర జిల్లాల పోటీలు 72వ వార్డు చిన్నగంట్యాడలో జరగడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమం లో శ్రీ త్రిశక్తి భజన మండలి సభ్యులు అమ్మాజీ, వీర లలిత కుమారి, నాగశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో తల్లితండ్రుల భాగ్యస్వామ్యం కీలకం

### నర్సీపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెలగా వెంకట కృష్ణారావు



**నాతవరం, డిసెంబర్ 5( మనసులో మాట)..** విద్యార్థుల భవిష్యత్ నిర్మాణంలో తల్లిదండ్రుల భాగస్వామ్యం అత్యంత కీలకమని నర్సీపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ డాక్టర్ వెలగా వెంకట కృష్ణారావు అన్నారు. నాతవరం మండలం మర్రిపాలెం కస్తూరిబాయి బాలికల పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన మెగా పేరెంట్స్- టీచర్స్ ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ విద్యార్థుల చదువు, ప్రవర్తన, హాజరు, వ్యక్తిత్వ వికాసం వంటి అంశాల్లో తల్లిదండ్రులు పాఠశాలతో సమన్వయం కొనసాగించాలని సూచించారు. బాలికల విద్యకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించి, అందుబాటులో ఉన్న అవకాశాలను పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలిసి పనిచేసినప్పుడు ప్రతి విద్యార్థి మెరుగైన ఫలితాలను సాధించగలడని చెప్పారు. ఈ పాఠశాల అభివృద్ధి కోసం తన వంతు సహాయం చేసినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఓ భవాని, పాఠశాల సిబ్బంది, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులకు నానో యూరియా వాడకంపై శిక్షణ

### ముఖ్యంగా పాల్గొన్న వ్యవసాయ సహాయ సంచాలకులు సిహెచ్ సుబ్రహ్మణ్యం



**మునగపాక, డిసెంబర్ 5 మనసులో మాట..** మండలం, మునగపాక గ్రామంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ( ఆత్మ ) మరియు వ్యవసాయ శాఖ నానోయూరియా పై శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వ్యవసాయం సహాయ సంచాలకుల సిహెచ్. సుబ్రమణ్యం మాట్లాడుతూవ్యవసాయ శాఖ మరియు ఆత్మ వారి సౌజన్యంతో నానో యూరియా పై శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఒక ఎకరాకు 500 ఎం.ఎల్ చొప్పున నానో యూరియా స్ప్రే చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా రైతులు ఈ నానో యూరియా స్ప్రే చేసుకోవడం వలన వరి పొలం పైరు పచ్చగా ఉంటుందని తెలిపారు, ఈ నానో యూరియా స్ప్రే చేయడం వలన వరి పొలం వేపుగా పెరుగుతుందని ఈ నానో యూరియా 500 ఎం ఎల?రీదు 225/-రూపాయలని తెలిపారు, ఈ నానో యూరియా ని అన్ని రకాల పంటలకు వాడుకోవచ్చని ఈ సందర్భంగా తెలియజేశారు, ఈ నానో యూరియా పశుగ్రాసం మరియు గడ్డి కి స్ప్రే చేయడం వలన గడ్డి పచ్చగా వేపుగా పెరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ సహాయ సంచాలకులు (ఏడిఏ) శ్రీధర్ మాట్లాడుతూ ప్రతి రైతు కూడా భూసార పరీక్ష తప్పనిసరిగా చేసుకోవాలని తెలిపారు. మనిషికి రక్త పరీక్ష ఎంత అవసరమో భూమికి భూసార పరీక్ష కూడా అంతా అవసరమని తెలిపారు. భూసార పరీక్ష చేసుకోవడం వలన భూమిలో ఉన్న పోషకాలు విలువలు తెలిస్తే అని తెలిపారు, భూసార పరీక్ష ఆధారంగా ఎరువులు యాజమాన్యం చేపట్టివచ్చని ఈ సందర్భంగా తెలిపారు.పతి రైతు కూడా జీవన ఎరువులు అయినటువంటి కె ఆర్ బి, పి ఎస్ బి వంటి జీవన ఎరువులుని ఒక ఎకరాకు 500 ఎంఎల్చొప్పున పొడిగత్తంలో కలుపుకొని పొలంలో జల్లు కావాలని ఈ సందర్భంగా తెలియజేశారు. మండల వ్యవసాయ అధికారి జోష్నకుమారి మాట్లాడుతూ రబీ పంటకు కావలసిన మినుములు, పెసలు మీ దగ్గరలో ఉన్న రైతు సేవా కేంద్రంలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వ్యవసాయ శాఖ ద్వారా అమలు అవుతున్న రాయితీలు,పథకాల గురించి రైతులకు వివరించారు. పతి రైతు రబీ ఈ పంట నమోనా తప్పనిసరిగా చేసుకోవాలని, ఈ పంట నమోదు వలన రైతుకు చాలా ఉపయోగాలు ఉన్నాయని ఈ సందర్భంగా తెలియజేశారు, ఆత్మ ఏటీఎం పి.రామకృష్ణ మాట్లాడుతూఆత్మ పథకం ద్వారా అనకాపల్లి డివిజన్లో ప్రతి మండలంలో నానో యూరియా స్ప్రే మరియు పకృతి వ్యవసాయంపై రైతులకు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా వ్యవసాయ శాఖ ద్వారా అమలవుతున్న పథకాలు,రాయితీలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ ఏటీఎం పి.రామకృష్ణ, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు పద్మిని, గ్రామ వ్యవసాయ సహాయకులు లలిత కుమారి, గ్రామ రైతు నాయకులు నాగ సుర అప్పారావు, విల్లూరి నర్సింగరావు, గ్రామ రైతులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
కోస్తాంధ్ర

| | | |
|---|---|---|
| తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా |
| గుంటూరు | ప్రకాశం | నెల్లూరు |

శనివారం 6 డిసెంబర్ 2025


# భరత్ కు ఒక్క పైసా కూడా ఇవ్వలేదు




- ▸▸ రామశర్మ ఆరోపణలను ఖండిస్తూ ప్రవీణ్ చౌదరి వీడియో
- ▸▸ టీడీపీ నేతలపైనా ఆగ్రహం వ్యక్తం చేసిన ప్రవీణ్
- ▸▸ సోషల్ మీడియా వేదికగా వైసీపీ, టీడీపీ నేతల విమర్శనాస్త్రాలు

**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 5:** సామాజిక మాధ్యమాలను వైసీపీ, టీడీపీ ఒక వేదికగా చేసుకుని ఒకరిపై ఒకరు విమర్శనాస్త్రాలు సంధించుకుంటున్నారు. ఒకటీ రెండు నెలల క్రిందట టీడీపీ నేతలు లిక్కర్ సిండికేట్లతో బేరసారాలు మాట్లాడినట్టు రెండు ఆడియోలు లీకై తీవ్ర సంచలనమైంది. అయితే లిక్కర్ సిండికేట్లతో తామేమీ మాట్లాడలేదని, కావాలని వైసీపీ నేతలు బురదజల్లుతున్నారని నగర టీడీపీ అధ్యక్షుడు మజ్జి రాంబాబు, మాజీ కార్పోరేటర్ నులుకుర్తి శ్రీనివాస్ వేర్వేరుగా ఖండించారు. అలాగే టీడీపీ లీగల్ సెల్ ప్రతినిధులు పోలీసులకు ఫిర్యాదు కూడా చేశారు. అంతకు ముందే మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ ఆడియోలను ఆధారంగా చూపిస్తూ టీడీపీ నేతలపై చర్య తీసుకోవాలని డిమాండు చేశారు. తమ ఫిర్యాదులకు పోలీసు అధికారులు చర్యలు తీసుకోకుంటే న్యాయ స్థానాన్ని ఆశ్రయిస్తామని హెచ్చరించారు. ఆ దిశగా భరత్ చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ఇదలా ఉంచితే..ఈ వేడిలోనే భరత్ బాల్య మిత్రుడు రామశర్మ రాజమండ్రి ప్రెస్ క్లబ్ లో పాత్రికేయుల సమావేశం నిర్వహించి..షాకింగ్ నిజాలు బయట పెట్టారు. భరత్ చీకటి సామ్రాజ్యంలో నేను భాగస్వామినని, ఎవరి ద్వారా ఎంతెంత వసూలు చేసి భరత్ కు ఇచ్చిందీ గణాంకాలతో సహా చెప్పి ఒక పెద్ద బాంబే భరత్ శిబిరంపై వేశారు. రామశర్మ ఆరోపణలు తరువాత మునుపటి లిక్కర్ సిండికేట్ ఆడియో గోల పక్కకు పోయింది. ఇది టీడీపీ స్ట్రాటజీ అనే ప్రచారం వినవచ్చింది. భరత్ తన బాల్య మిత్రుడు ద్వారా కోట్లాది రూపాయలు అడ్డంగా తినేసి నీతి వాఖ్యాలేమిటనే గుసగుసలూ వినిపించాయి. మరోసారి రామశర్మ ప్రెస్మీట్ కు సిద్ధమయ్యి..ఎందుచేతనో రద్దయింది. అయితే రామశర్మ తన బాల్య మిత్రుడు భరత్ పై చేసిన ఆరోపణలు తరువాత టీడీపీకి బలమేర్పడింది. రామశర్మ అస్త్రంతో టీడీపీకి బలమైన రాజకీయ ప్రత్యర్థి భరత్ ఆట కట్టించవచ్చనే అభిప్రాయం టీడీపీ శ్రేణులలో కలిగింది. అజ్ఞాతంలో ఎక్కడో ఉన్న రామశర్మను వెతికి పట్టుకొచ్చి అతనికి పూర్తి భరోసా ఇచ్చి మీడియా ముందుకు వదిలిందే టీడీపీ నేతలు అన్న ప్రచారం నగరంలో విస్తృతంగా వినిపించింది. వాస్తవం కూడా కావచ్చు. లిక్కర్ సిండికేట్లతో టీడీపీ నేతలు మాట్లాడినట్టు లీకైన ఆడియోలతో టీడీపీ కాస్త ఇరకాటంలో పడింది. ఆ నష్టాన్ని భర్తీ చేసుకోవాలంటే భరత్ పై ఏదో ఒక అస్త్రం వదిలి ప్రజల ఆలోచనను డైవర్ట్ చేయాలి. ఇది రాజకీయ వ్యూహం. ఆ వ్యూహంలో భాగంగానే తెర ముందుకు రామశర్మను తీసుకొచ్చారు. రామశర్మ చెప్పిన దాంట్లో వాస్తవాలెంత?, అవాస్తవాలెంత?..అనేది పక్కన పెడితే.. ఆ సమయానికి రామశర్మ ఆరోపణలు భరత్ గౌరవాన్ని, ప్రజల్లో ఉన్న నమ్మకానికి పెద్ద దెబ్బే. మామూలు నష్టం కాదు. కోలుకోలేనంత. మళ్ళా ఆ నష్టం పూడ్చుకోవాలంటే ఎలా?

టీడీపీ తమ వ్యూహం పారిందని సంబరపడుతున్న సమయం. ఇదే సమయంలో భరత్ పై మరో దెబ్బ కొట్టాలి. రంగంలోకి మరొకర్ని తీసుకు రావాలి. ఎవరు?, ఎవరు?.. ఈ లోగా భరత్ బాల్య మిత్రుడు యిన్నమూరి ప్రదీప్.. ఒక హింట్ ఇచ్చేశారు. త్వరలో భరత్ గురించి చెప్పడానికి పేపర్ మిల్లు కార్మిక నేత ప్రవీణ్ చౌదరి కూడా రావడానికి సిద్ధంగా ఉన్నాడని. ప్రవీణ్ చౌదరి వచ్చి..రామశర్మ చెప్పిన దాంట్లో వాస్తవాలు ఉన్నాయి.. భరత్ కు నేను రామశర్మ ద్వారా కోటిన్నర పంపించానని చెబుతాడని అందరూ ఊహించారు. ప్రవీణ్ చౌదరి ఎప్పుడొస్తాడో అని టీడీపీ శ్రేణులు నిరీక్షిస్తున్నారు. మరోవైపు యత్నిస్తున్నారు. ఈ లోగా ప్రవీణ్ చౌదరి ఒక వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.

**అనుకున్నదొకటి..అయిన దొకటి..**

రామశర్మ చెప్పినట్లు ప్రవీణ్ చౌదరి నేరుగా మీడియా ముందుకు రాకపోయినా..మొత్తం పై ఏదో ఒక రూపంలో ప్రవీణ్ చౌదరి వచ్చారు. సోషల్ మీడియా వేదికగా తన స్వరాన్ని వినిపించారు. "మాజీ ఎంపీ భరత్ కు ఒక్క పైసా కూడా తానివ్వలేదని, రామశర్మ అధికార పార్టీకి తొత్తుగా మారి..ఈ విధమైన ఆరోపణలు చేస్తున్నాడని" చెడామడా తిట్టారు. తననూ అదే విధంగా చెప్పమని, మేము రాసిచ్చిన స్క్రిప్ట్ చదివితే చాలని కొంతమంది వత్తిడి తెచ్చారని ఆ వీడియో ద్వారా ప్రవీణ్ చౌదరి వెల్లడించారు. దీంతో భరత్ బాల్య మిత్రులు రామశర్మ, దీపు మాటలు నీటి మూటలయ్యాయి. అంచనాలు తారుమారయ్యాయి. టీడీపీ శ్రేణులకు ఒక్కసారిగా గాలి తీసేసినట్లు అయింది. ఇదే వీడియోలో ప్రవీణ్ చౌదరి.. టీడీపీ నేతలను సూటిగా పలు ప్రశ్నలు సంధించారు. నేనెందుకు సిగ్గుపడాలని ప్రశ్నించారు. పేపర్ మిల్లు కార్మికులకు తానేమీ అన్యాయం చేయలేదని చెప్పకనే చెప్పారు. అలాగే రామశర్మను ఉతికి ఆరేశారు. నీకూ నాకూ నక్కకూ నాగ లోకానికీ ఉన్నంత తేడా ఉందంటూ తమ కుటుంబ నేపథ్యాన్ని ఉదహరించారు. స్నేహ ధర్మాన్ని విస్మరించి, అమ్ముడు పోయి, కష్టాల్లో ఆదుకున్న భరత్ పై లేనిపోని ఆరోపణలు చేయటం తగదని హితవు పలికారు. ప్రవీణ్ చౌదరి వీడియోయే కాకుండా వైసీపీ నేతలు ఒకరొకరుగా భరత్ కు అనుకూలంగా, రామశర్మను దూషిస్తూ సోషల్ మీడియాలో వీడియోలు పోస్ట్ చేశారు. వైసీపీ సిటీ ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీ మార్తి నాగేశ్వరరావు, హితకారిణీ సమాజం మాజీ డైరెక్టర్ ఉల్లూరి రాజు, వైసీపీ జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షుడు దూలం ప్రసాద్.. వేర్వేరుగా తమ అభిప్రాయాలను వీడియోల ద్వారా వ్యక్తం చేశారు. బాల్య మిత్రుడవని తప్పిస్తే..నీకూ భరత్ కు అంతరాల తేడా ఉందని, మిత్ర ద్రోహివి అని, కాసులకు కక్కుర్తిపడేది నువ్వేనంటూ రామశర్మ పై నిప్పులు చెరిగారు. భరత్ పిల్లలను ఎత్తుకుని ఆడించిన నీకు కనీసం మానవత్వం కూడా లేకుండా వారిపై భరత్ ను ప్రమాణం చేయమంటావా అని ప్రశ్నించారు. మరోసారి భరత్ గురించి కానీ, ఆయన కుటుంబం గురించి కానీ ప్రస్తావిస్తే నాలుక కోస్తాం..ఖబడ్దార్ రామశర్మ అని ఘాటుగానే హెచ్చరించారు. ఈ వీడియోల తరువాత రామశర్మ స్పందన ఇప్పటి వరకూ తెలియలేదు. టీడీపీ వైపు భరత్ బాల్య మిత్రులు దీపు, రామశర్మ ఉన్నారు. వీరిద్దరూ ప్రవీణ్ చౌదరి వస్తాడు.. చెబుతాడు అని పదేపదే చెప్పినా..తారుమారైంది. మరి నెక్స్ట్ ఎటు నుంచి వస్తుందోనని అటు టీడీపీ, వైసీపీ శ్రేణులు ఆసక్తిగా చూస్తున్నారు. ఎవరి వ్యూహం ఏమిటో, ఎవరు పావులు కదుపుతారో చూడాలి.

# వర్మకు షాక్
## పిఠాపురం నుండి విశాఖకు బదిలీ?
## తమ్ముళ్లలో అంతర్మథనం



- ▸▸ పవన్ కోసం సీటు త్యాగం
- ▸▸ ఎమ్మెల్సీ హామీ ఏమైంది?
- ▸▸ విశాఖకు బదిలీ వెనుక అంతర్యం ఏమిటి?
- ▸▸ వర్మ మౌనం వెనుక మర్మం ఏమిటి?

**పిఠాపురం,(మనసులో మాట) డిసెంబరు 5:** పిఠాపురం మాజీ ఎమ్మెల్యే టిడిపి అధికార ప్రతినిధి ఎస్ వి ఎస్ ఎన్ వర్మకు పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు షాక్ ఇచ్చారని విశ్వసనీయ వర్గాల సమాచారం. అనేక సంవత్సరాలుగా పిఠాపురం నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్న వర్మను విశాఖపట్నం నియోజకవర్గానికి ఇన్చార్జిగా వెళ్లాల్సిందిగా చంద్రబాబు ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తుంది. ఈ పరిణామం పిఠాపురం టిడిపి శ్రేణుల్లో తీవ్ర గందరగోళానికి అంతర్మథనానికి దారితీస్తుంది.

**పవన్ కోసం సీటు త్యాగం**

గత ఎన్నికల్లో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిఠాపురం నుంచి పోటీ చేసినప్పుడు పొత్తు ధర్మంలో భాగంగా ఎస్ వి ఎస్ ఎన్ వర్మ తన సీటును త్యాగం చేశారు. అందుకు ప్రతిఫలంగా ఆయనకు ఎమ్మెల్సీ పదవి ఇస్తారని వర్మ తో పాటు ఆయన వర్గం కూడా బలంగా ఆశించింది. అయితే అధికారంలోకి వచ్చాక కూడా వర్మకి ఎమ్మెల్సీ పదవి దక్కకపోవడంపై ఇప్పటికే తీవ్ర అసంతృప్తి నెలకొంది. ఈ నేపథ్యంలో ఇప్పుడు నియోజకవర్గాన్నే మార్చాలని అధినేత నిర్ణయం వర్మ వర్గాన్ని మరింత నిరాశకు గురి చేసింది.

**విశాఖకు బదిలీ వెనుక అంతర్యం ఏమిటి?**

పిఠాపురంలో బలమైన పట్టున్న వర్మను విశాఖకు పంపడం వెనక చంద్రబాబు వ్యూహం ఏమిటనే దానిపై తెలుగు తమ్ముళ్లలోనూ రాజకీయ వర్గాల్లోనూ తీవ్ర చర్చనీయంశంగా మారింది. పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురంలో జనసేనతో టిడిపికి అంతర్గత విభేదాలు ఉన్నాయని ఇది తరచుగా ఇరు పార్టీల మధ్య ఘర్షణలకు దారితీస్తుందని గత కొన్ని నెలలుగా వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో వర్మను విశాఖకు పంపడం ద్వారా పిఠాపురంలో పవన్ కళ్యాణ్ కు పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలని చంద్రబాబు యోచిస్తున్నారా? అనేది సందేహంగా మారింది. మరోవైపు విశాఖపట్నంలో పార్టీని బలోపేతం చేసేందుకు వర్మ అనుభవం ఉపయోగపడుతుందని చంద్రబాబు భావిస్తున్నారని కొందరు విశ్లేషిస్తున్నారు.

**ప్రలోభాలకు లొంగని వర్మ**

గతంలో పార్టీ టికెట్ రానప్పటికీ టిడిపికి విధేయుడుగా ఉంటూ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు వర్మ. అదే విధంగా గతంలో పార్టీ మారారన్న తప్పుడు ప్రచారాన్ని కూడా ఆయన ఖండించారు. పిఠాపురం టిడిపిని సుమారు 20 ఏళ్లగా బలోపేతం చేయడంలో ఆయన కృషి అమోఘం. పవన్ కళ్యాణ్ కు సీటును త్యాగం చేసి పవన్ కళ్యాణ్ గెలుపుకు కృషి చేసిన వర్మను ప్రశంసలతో రెండు తెలుగు రాష్ట్రాల్లోని పలువురు పవన్ కళ్యాణ్ అభిమానులు ముంచెత్తారు. అయితే తర్వాత పరిణామాలు మారుతున్న క్రమంలో ఈ నిర్ణయం పార్టీ శ్రేణులలో తీవ్ర కలకలం సృష్టించింది.

పిఠాపురం తెలుగుదేశం పార్టీకి వర్మ ఒక వరముగా యోధుడి వలె పని చేశాడు అన్న సంగతి అధినాయకత్వం మరిచిందా? అంటూ తెలుగు తమ్ముళ్లు గుసగుసలాడుకుంటున్నారు..

**వర్మ మౌనం వెనుక మర్మం ఏమిటి?**

ఈ పరిణామాలపై ఎస్ వి ఎస్ ఎన్ వర్మ ఇప్పటివరకు బహిరంగంగా స్పందించలేదు. ఆయన మౌనం అనేక ఊహగానాలకు తావిస్తుంది. అధినేత నిర్ణయాన్ని ఆయన సమర్థించారా లేక భవిష్యత్తులో ఏదైనా కీలక నిర్ణయం తీసుకోనున్నారా అనేది వేచి చూడాలి. ఈ అనూహ్య బదిలీ అంశం ఎంతవరకు నిజమో తెలియదు కానీ పిఠాపురం టిడిపి శ్రేణుల నిరుత్సాహానికి గురి చేయగా రాష్ట్ర రాజకీయాల్లోనూ ఆసక్తిని రేకెత్తిస్తోంది.

**వర్మను తప్పిస్తే ఇంకెవరు?**

పిఠాపురం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిగా ఎస్ వి ఎస్ ఎన్ వర్మను తప్పిస్తే ఇంకెవరికి కేటాయిస్తారు అన్న విషయంపై కూడా ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా ను జిల్లాలోనూ చర్చ నడుస్తుంది. కూటమి ఒప్పందం ప్రకారం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సొంత నియోజకవర్గంగా పిఠాపురం ని ఏర్పరచుకోవడం కోసం తెలుగుదేశం ఇన్చార్జి కేటాయింపు ఉండకపోవచ్చు అనే కోణంలోనూ పలు వాదనలు వినిపిస్తున్నాయి వీటన్నిటికీ తెరపడాలంటే డిసెంబర్ నెల ముగింపుకి రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం ఇన్చార్జిల నియమకం లో పూర్తి వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.




### జూనియర్ కళాశాలలో
# మెగా పీటీఎం 3.0
### ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి - ఎమ్మెల్యే గోరంట్ల



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 5:** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం మెగా పేరెంట్-టీచర్స్ మీటింగ్ 3.0 (ఎంపీటీఎం)కు రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన విద్యా సంక్షేమ పథకాల ప్రయోజనాలను ప్రతి విద్యార్థి వినియోగించుకోవాలని సూచించారు. ఉన్నత పాఠశాలలు, జూనియర్ కళాశాలలలో చదువుతున్న విద్యార్థులందరికీ పాఠ్య పుస్తకాలు, రాత పుస్తకాలు, ప్రాక్టికల్ మెటీరియల్, రికార్డులు, ఆబ్జెక్టివ్ మెటీరియల్ తదితరాలను ఉచితంగా అందజేస్తున్నామని తెలిపారు. అలాగే డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం సమర్థవంతంగా అమలవుతోందని వివరించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర పథకం ద్వారా అందించే పుస్తకాలను వినియోగించి ఎంసెట్, నీట్ వంటి పోటీ పరీక్షలకు సిద్ధమవ్వాలన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు కీలక విద్యా పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్, ప్రాంతీయ పర్యవేక్షణాధికారి నరసింహం అధ్యక్షత వహించి, కళాశాల పురోగతి నివేదికను సమర్పించారు. రిటైర్డ్ ప్రిన్సిపాల్ బీ కృపారావు మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు, ముఖ్యంగా మెడికల్, ఇంజనీరింగ్ ప్రవేశాలు పొందిన వారికి సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ జాయింట్ కార్యదర్శి ఏ శ్రీనివాసన్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు సాయం అందిస్తూనే, అంబులెన్స్, ఫ్రీజర్ వంటి సేవలు తమ సంస్థ ద్వారా ఉచితంగా అందిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో కళాశాల అభివృద్ధి సంఘం చైర్మన్ ఎం గోపాలకృష్ణ, ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ పీ త్రినాధరాజా, ఏజీఎంఒ బీ రామకృష్ణ, అధ్యాపకులు ఏ కిరణ్ కుమార్, ఏ శివకుమార్, ఏ కళ్యాణ్ కుమార్, పీ చార్లెస్ వెస్లీ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులతో భోజనం చేసిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 5:** స్థానిక 43వ డివిజన్ లోని నాగరాజ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్ - టీచర్ సమావేశానికి రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ హాజరై విద్యార్థులతో కలసి మధ్యాహ్నం భోజనం చేశారు. అలాగే విద్యార్థులతో ఆయన సరదాగా సెల్ఫీలు దిగారు. కాగా నాగరాజా మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్ టీచర్ సమావేశం (ఎంపీటీఎం) లో ఆసక్తికర సంఘటన ఇది. నాగరాజా పాఠశాలలో చదువుకున్న ఎల్ త్రివేణి చక్కగా చదువుకుని 2025 మెగా డీఎస్సీ లో ఉపాధ్యాయ కొలువు సాధించి, రాజమహేంద్రవరంలోనే, ఊటలంక నగర పాలక సంస్థ పాఠశాలలో ఉపాధ్యాయినిగా జాయిన్ అవ్వడం గ్రేట్ అని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆమెను అభినందించారు. తమ పాఠశాల మరో పూర్వ విద్యార్థి పొడుగు లక్ష్మి కూడా మెగా డీఎస్సీ లో ఎంపికై టౌన్ మున్సిపల్ స్కూల్ లో పనిచేస్తున్నట్టు ప్రధానోపాధ్యాయుడు టీ చక్రధర్ ఎమ్మెల్యే వాసు కి తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, పాఠశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# బొమ్మూరులో అత్యాధునిక అగ్నిమాపక కేంద్రం

## -రూ.2.25 కోట్లతో నిర్మించనున్న కేంద్రానికి ఎమ్మెల్యే గోరంట్ల శంకుస్థాపన



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 5:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం రూరల్ బొమ్మూరు పరిధిలో కేంద్ర ప్రభుత్వం నిధులు రూ.2 కోట్ల 25 లక్షలతో ఆధునాతన అగ్నిమాపక కేంద్రం నిర్మాణం చేపట్టడం జరుగుతోందని రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి తెలిపారు. శుక్రవారం ఉదయం బొమ్మూరు పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో నూతనంగా నిర్మించనున్న అగ్నిమాపక కేంద్రం శంకుస్థాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే గోరంట్ల ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నిధులతో అగ్నిమాపక కేంద్రాన్ని నిర్మిస్తున్నామని, దీనితో పాటు జిల్లా అగ్నిమాపక అధికారి కార్యాలయాన్ని కూడా పై అంతస్తులో ఏర్పాటు చేసే ప్రతిపాదనలు సిద్ధం చేసి ఉన్నతాధికారులకు పంపించామని తెలియజేశారు.రాజమహేంద్రవరం పరిసర ప్రాంతాల్లో అగ్ని ప్రమాద నివారణా చర్యలను బలోపేతం చేస్తూ, అవసరమైన అగ్నిమాపక పరికరాలు, యంత్రాలను సమకూర్చుకున్నామని తెలిపారు. రానున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని నదీ పరీవాహక ప్రాంతాల్లో అప్రమత్త చర్యలు చేపడుతున్నట్టు తెలిపారు. మానవ వనరుల నియామకాలను పూర్తి స్థాయిలో చేపట్టి, అగ్నిమాపక శాఖను ప్రజల రక్షణకు మరింతగా సిద్ధం చేస్తున్నామని చెప్పారు.అత్యాధునిక అగ్నిమాపక కేంద్రం పుష్కరాల నాటికి ప్రజలకు అందుబాటులోకి వచ్చేలా చర్యలు వేగవంతం చేస్తున్నామని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి వెల్లడించారు. రాజమహేంద్రవరం పరిధిలో 99 శాతం పూరిళ్లు లేకుండా పక్కా భవనాలు ఉండేలా చర్యలు తీసుకోవడంతో అగ్ని ప్రమాదాలు తగ్గే అవకాశం ఉందని తెలిపారు. రూరల్ పరిధిలో అగ్ని ప్రమాద ఘటనలు జరగకుండా ఈ కేంద్రం ఎంతో మేలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫైర్ ఆఫీసర్ ఎం మార్టిన్ లూథర్ కింగ్, ఇతర అగ్నిమాపక శాఖ అధికారులు, మండల స్థాయి అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.





# డిఫరెంట్ కథతో 'శంబాల'

## - 25న వస్తున్నాం ఆశీర్వదించండి
## - హీరో ఆది సాయికుమార్

**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 5 :** శంబాల సినిమా డిఫరెంట్ కథతో తెరకెక్కిందని హీరో ఆది సాయికుమార్ తెలిపారు. సినిమా ప్రమోషన్‌లో భాగంగా శుక్రవారం స్థానిక ఎఫ్ కేఫ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హీరో ఆది సాయికుమార్ మాట్లాడుతూ విజ్ఞానం, మూఢనమ్మకాల నేపథ్యంలో శంబాల సినిమా రూపొందించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్క కారెక్టర్ ప్రత్యేకంగా ఉంటుందని, అంతా చాలా కష్టపడి పనిచేసినట్లు తెలిపారు. శంబాల అనే రహస్యమైన ప్రాంతంలో ఏమి జరిగిందన్న కథను దర్శకుడు యుగంధర్ మునీ చాలా ఆసక్తికరంగా తెరకెక్కించారని చెప్పారు. సినిమా చూసిన ప్రతి ఒక్క ప్రేక్షకుడు డిఫరెంట్ మూవీని చూశామన్న సంతృప్తిని వ్యక్తం చేస్తారన్నారు. ఈ నెల 25న ప్రేక్షకుల ముందుకు వస్తున్నామని, తమను ప్రేక్షకులు ఆశీర్వదించాలని కోరారు. తెలుగుతో పాటు తమిళం, హిందీలో కూడా పెద్ద ఎత్తున విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నామన్నారు. హీరోయిన్ అర్చన ఐయ్యర్ మాట్లాడుతూ శంబాల ప్రేక్షకులను అలరిస్తుందనే ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఇప్పటికే ట్రైలర్‌కు మంచి ఆదరణ లభించిందన్నారు. శంబాల ఉత్కంఠతో పాటు, ప్రేక్షకులను కొద్దిగా భయపెడుతుందన్నారు. శివ, ఇంద్రనీల్‌లు మాట్లాడుతూ ఇందులో ప్రతి ఒక్క కారెక్టర్ కు ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఆది సాయికుమార్‌కు ఇది ఒక బిగ్ హిట్ అవుతుందన్నారు. ప్రేక్షకులు థియేటర్‌కు వచ్చి సినిమా వీక్షించాలని కోరారు. ఈ చిత్రాన్ని రాజశేఖర్ అన్నాభిమోజు, మహిందర్ రెడ్డిలు నిర్మించారు. శ్రీచరణ్ సంగీతాన్ని అందించారు.



# బస్సులలో చికిత్స కిట్లు అందజేత

**కాకినాడ(మనసులో మాట), డిసెంబర్ 5:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఏపీఎస్ఆర్టీసీ) కాకినాడ డిపోలోని అన్ని బస్సులకు అవసరమైన ప్రథమ చికిత్స కిట్లను కాకినాడకు చెందిన రంగా డిజిటల్స్ వారు బహుకరించారు. కాకినాడ రంగా డిజిటల్స్ అధినేత పి రంగా మొత్తం 165 ప్రథమ చికిత్స కిట్లను డిపో అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా ప్రజా రవాణా అధికారి ఎం శ్రీనివాసరావు, అసిస్టెంట్ మేనేజర్ టి బాలకృష్ణ, పీఆర్వో సిహెచ్ వెంకటరాజు పాల్గొని మాట్లాడారు.ప్రథమ చికిత్స కిట్ల అందజేతతో ప్రయాణికుల భద్రత, అత్యవసర పరిస్థితుల్లో స్పందన సామర్థ్యం మరింతగా పెరుగుతుందని అధికారులు తెలియజేశారు.

# పోరుబాటకు ఉపక్రమించిన మున్సిపల్ కార్మికులు

## - పని భారం తగ్గించాలని, గోదావరి పుష్కరాల నాటికి కొత్త శానిటేషన్ ఉద్యోగాలు భర్తీ చేయాలనే డిమాండ్లతో..
## - ఈ నెల 20 వరకూ 'పోరుబాట' - ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షుడు తాటిపాక మధు




**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 5:** రానున్న గోదావరి పుష్కరాల సందర్భంగా కార్మికుల సంఖ్య పెంచాలని, మున్సిపల్ కార్మికుల పని ఒత్తిడి తగ్గించాలని కోరుతూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం నుండి ఈ నెల 20వ తేదీ వరకు నిర్వహిస్తున్న పోరుబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు తాటిపాక మధు పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం 5 గంటలకు 1వ వార్డు నుండి ఈ ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న జనాభా దృష్ట్యా మున్సిపల్ శానిటేషన్ కార్మికుల సిబ్బందిని పెంచాలని ఆయన కోరారు. కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా అప్కోస్ కార్మికులను పర్మెంట్ చేయాలని ఆయన డిమాండు చేశారు. సుప్రీం కోర్టు తీర్పు మేరకు సమాన పనికి సమాన వేతనాలు ఇవ్వాలని, ఆప్కోస్ కార్మికులకు 35 వేలు జీతం చెల్లించాలని మధు డిమాండు చేశారు. ఈ ప్రచారం చేసిన తరువాత ఈ నెల చివరిలో మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు రెడ్డి రమణ, కార్యదర్శి అల్లం వెంకటేశ్వరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు డీ దుర్గమ్మ, కాకి శారద, పోలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల అదుపులో నిందుతుడు

## - అత్యాచారం, కిడ్నాప్ వంటి పలు కేసులు నమోదు
## - నిందుతుడు తెలుగు దేశం కార్యకర్త అంటూ పెద్ద ఎత్తున సోషల్ మీడియా లో ప్రచారం







**ముమ్మిడివరం(మనసులో మాట)డిసెంబరు 5:** ముమ్మిడివరం మండలం ఠాణే లంక గురుకుల పాఠశాల లో పదోతరగతి బాలికను మాయ మాటలు చెప్పి మోకాగిరిబాబు, మరో మహిళ అర్చన ను పోలీసులు అదుపులో తీసుకొని విచారణ చేస్తున్నారు. మోకా గిరిబాబు పై అత్యాచారం, కిడ్నాప్, పోక్సో వంటి కేసులు నమోదు చేసినట్టు ముమ్మిడివరం ఎస్. ఐ జ్వాలా సాగర్ తెలిపారు. ఈ కేసు ను అమలాపురం డీస్పీ టీ. ఎస్. కే. ప్రసాద్ పర్యవేక్షణ లో ముమ్మిడివరం సీ. ఐ. ఎం. మోహన్ కుమార్ ఆధ్వర్యంలో ముమ్మిడివరం ఎస్. ఐ జ్వాలా సాగర్ కేసు నమోదు చేశారు.

**నిందుతుడు తెలుగుదేశం కార్యకర్త అంటూ సోషల్ మీడియా లో ప్రచారం:** గురుకుల పాఠశాల విద్యార్థి ని అత్యాచారం చేసిన మోకా గిరిబాబు తెలుగుదేశం కార్యకర్తే అంటూ సోషల్ మీడియా లో నిన్నటి నుండి పెద్ద ఎత్తున ప్రచారం సాగుతుంది. ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు, అమలాపురం ఎంపీ హరీష్ మాధుర్ తో నిందుతుడు మోకా గిరిబాబు దిగిన ఫోటోలను షేర్ చేస్తూ, వైరల్ చేస్తున్నారు. జిల్లాలో మైనర్ బాలికల పై ఎటువంటి సంఘటన జరుగుతున్నా కూటమి కార్యకర్తలు ఆ కేసుల్లో ఉంటున్నారంటూ ప్రచారం జరుగుతుంది.

# కిర్లంపూడిలో సాయినాధుని విగ్రహం నుండి విభూదితో కూడిన గంగాజలం

## - భారీగా తరలివస్తున్న భక్తజనులు



**కిర్లంపూడి (మనసులోమాట) డిసెంబరు 5..** మండల కేంద్రమైన కిర్లంపూడిలో ఏనుగు జోగారావు ఇంట్లో గత ఐదు వారాలుగా దేవుని మందిరంలో గల శిరిడి సాయి విగ్రహం నుండి విభూదితో కూడిన గంగాజలం రావడంతో కుటుంబ సభ్యులతో పాటు గ్రామంలో చర్చనీయాంశంగా మారింది.8 సంవత్సరముల క్రితం ఏనుగు వెంకటలక్ష్మి స్నేహితురాలు శిరిడీ నుంచి తీసుకువచ్చిన సాయిబాబా విగ్రహాన్ని ఇవ్వడం జరిగింది.ఆ విగ్రహాన్ని శిరిడీసాయి ప్రసాదంగా భావించి,తన ఇంట్లోని దేవుని మందిరంలో పెట్టి నిత్యం ధూప దీప నైవేద్యములతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ వచ్చారు.గత కార్తీక మాసాన్ని పురస్కరించుకుని నిత్యాది పూజలు నిర్వహిస్తున్న సందర్భంలో సాయిబాబా విగ్రహం నుండి జల ప్రవాహం రావడం గమనించిన వెంకటలక్ష్మి ఆనందోత్సాహాల మధ్య తమ బంధువులకు,స్నేహితులకు తెలియజేయడంతో ప్రతినిత్యం ఎంతోమంది భక్తులు వెంకటలక్ష్మి నివాసానికి చేరుకుని స్వామివారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరిస్తున్నారు.ఈ క్రమంలో గ్రామంలో గల సత్యసాయి సేవా సమితి వారికి విషయాన్ని తెలియజేశారు.దీంతో సమాజ సభ్యులు అక్కడకు చేరుకుని స్వామి వారి విగ్రహం నుండి జల ప్రవాహాన్ని చూసి సంతోషం వ్యక్తం చేశారు.ఇది ముమ్మాటికి సాయిబాబా వారి మహత్యంగా భావించి సాయి నామ సంకీర్తనలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఇదే విధంగా గతంలో కొన్నిచోట్ల జరిగిందని ఈ సందర్భంగా సాయి సమాజ సభ్యులు తెలిపారు.సత్యసాయి సమాజ కన్వీనర్ ఒబిలిశెట్టి బద్రి,కుమారి, బోనం శ్రీనివాసరావు,బ్రహ్మ లింగం, కొత్త నూకరత్నం,మణి కుమారి, తదితర సమాజ సభ్యులు ఈ సాయి నామ సంకీర్తన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తూర్పు లో విలీనం పట్ల పాలాభిషేకం



**కపిలేశ్వరపురం (మనసులో మాట) డిసెంబర్ 5..** అమలాపురం జిల్లా కేంద్రంగా వున్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా లో గల మండపేట నియోజక వర్గం ను రాజమహేంద్రవరం కేంద్రం గా వున్న తూర్పు గోదావరి జిల్లాలో విలీనం చెయ్యడం పై ప్రభుత్వ శాఖాధికారులు సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారు.2024సార్వత్రిక ఎన్నికలు లో ఇచ్చిన హామీ ప్రకారం శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వర రావు సిఫార్సు మేరకు మండపేట నియోజక వర్గం ను రాజమహేంద్రవరం కేంద్రంగా గల తూర్పు గోదావరి జిల్లాలో విలీనానికి గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసిన సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఎమ్ ఎల్ ఏ వేగుళ్ళ చిత్రపటాలకు వివిధ శాఖాధికారులు వారి వారి కార్యాలయాలు వద్ద పాలాభిషేకం చేస్తున్నారు. అందులో భాగంగా ఈ నెల డిసెంబర్ 2వ, తేదీన అంగర పి హెచ్ సి సిబ్బంది, 3వ, తేదీన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సిబ్బంది పాలకుల చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు.అలాగే

కపిలేశ్వరపురం గ్రామంలో గల తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ జి. శ్రీనివాస్ ఆధ్వర్యంలో సీఎం, డిప్యూటీ సీఎం, ఎమ్ ఎల్ ఏ ల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ప్రభుత్వ అధికారులు శాఖా పరంగా ఏదైన పని నిమిత్తం జిల్లా కార్యాలయాలు వున్న అమలాపురం ,ముమ్మిడివరం వెళ్ళాలంటే కోటిపల్లి రేవు వద్ద గోదావరి నది దాటి వెళ్ళేవారమని తహసీల్దార్ శ్రీనివాస్ అన్నారు.గోదావరి నదికి వరద వస్తె ఆరు మాసాలు కోటిపల్లి రేవు బంద్ చేస్తారని, ఆ సమయంలో యానాం, రావులపాలెం గోదావరినది పై వంతెనలు దాటి ఎంతో వ్యయ ప్రయాసాలు కోర్చి వెళ్ళవలసి వచ్చేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం మండపేట నియోజక వర్గం ను రాజమహేంద్రవరం కేంద్రంగా వున్న తూర్పు గోదావరి జిల్లాలో విలీనం చెయ్యడం వలన ప్రజలకు, ప్రభుత్వ అధికారులకు ఎంతో సౌలభ్యం గా ఉంటుందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకుడు శ్రీనివాస్ చౌదరి, అధిక సంఖ్యలో ఎన్ ఆర్ జి ఎస్ క్షేత్ర స్థాయి సిబ్బంది,వి ఆర్ ఓ లు, వి ఆర్ ఏ లు పాల్గొన్నారు.

# విద్యార్థులు సేవా గుణం అలవార్చుకోవాలి

## - డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి



**కాకినాడ(మనసులో మాట), డిసెంబర్ 5 :** విద్యతోపాటు సేవా కార్యక్రమాల నిర్వహణ కూడా విద్యార్థులకు పరిచయం చేయాల్సిన అవసరం ఎంత ఉందని రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి అన్నారు. రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ హ్యాపీ స్కూల్స్ ప్రాజెక్టులో భాగంగా పి ఆర్ బాలికోన్నత పాఠశాలను క్లబ్ అధ్యక్షులు డాక్టర్ గోపీనాథ్ ఆధ్వర్యంలో రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి శుక్రవారం సందర్శించారు, హ్యాపీ స్కూల్ ప్రాజెక్టులో చేపడుతున్న అనేక విషయాలను ప్రాజెక్ట్ చైర్మన్ క్లబ్ పూర్వ అధ్యక్షులు ఎస్ చిరంజీవి రెడ్డి వివరించారు. అనంతరం విద్యార్థినులను ఉద్దేశించి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో ఇంటర్నెట్ క్లబ్ ఏర్పాటు చేయాల్సిందిగా సూచించారు. అందుకు సానుకూలంగా "విద్యార్థినులందరూ క్లబ్ కావాలి. మీరే రావాలి మీరే ప్రారంభించాలి" అంటూ వినూత్న నినాదాలతో హర్షద్వారాలు చేశారు. పాఠశాల స్థాయిలో సేవా కార్యక్రమాలు పరిచయం చేయడం ద్వారా విద్యార్థులు ఉన్నత పౌరులుగా ఎదిగేందుకు దోహదపడుతుందని డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి అన్నారు. పాఠశాలలో తోటి విద్యార్థులకు అవసరమైన పుస్తకాలను ఏర్పాటు చేయడం,పర్యావరణ పరిరక్షణ పట్ల కూడా అవగాహన కల్పనకు దోహదపడుతుందన్నారు. నేటి విద్యార్థులే రేపటి పౌరులు అన్న నినాదానికి పూర్తి న్యాయం జరుగుతుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పన చిరంజీవి రెడ్డి నేతృత్వంలో క్లబ్ సభ్యులందరూ సహకరించడం శుభ పరిణామం అని కొనియాడారు. విద్యార్థినులకు ఆరోగ్యపరంగా కూడా శ్రద్ధ తీసుకోవడం రోటరీ గోల్డ్ చేస్తున్న ఉత్తమమైన సేవగా అభినందించారు. ప్రముఖ వైద్యులే క్లబ్ సారధ్యం వహించడం మరియు సభ్యులుగా కొనసాగడం ఈ హ్యాపీ స్కూల్ పిల్లలకు ఒక వరంగా డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి అభివర్ణించారు. తాను చిన్ననాటి తరగతి గది ప్రార్ధన శ్లోకం తిరిగి ఈరోజు వినడం ఆనాటి మధుర స్మృతులు గుర్తుకు వచ్చాయని కళ్యాణ్ చక్రవర్తి అన్నారు. తొలితగా అందమైన గులాబీ మొక్కలను డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి నాటి వాటి పరిరక్షణ పట్ల విద్యార్థినిలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు.

ప్రాజెక్ట్ చైర్మన్ చిరంజీవి రెడ్డి మాట్లాడుతూ ఈ పాఠశాలలో విద్యార్థినులకు అవసరమైన సైకిల్ స్టాండ్ నిర్మాణానికి క్లబ్ అధ్యక్షులు డాక్టర్ గోపీనాథ్ ముందుకు రావడమే కాక సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహించుకునేందుకు అవసరమైన వేదిక నిర్మాణానికి క్లబ్బు సీనియర్ సభ్యురాలు ఉషారాణి 5 వేల రూపాయలు విరాళాన్ని ప్రకటించడం పట్ల ధన్యవాదాలు తెలుపుకున్నారు. విద్యార్థినులకు అవసరమైన కంప్యూటర్ను సీనియర్ సభ్యులు భూపేంద్ర డి ఫరెక్ అందజేయడం దానిని రోటరీ గవర్నర్ కళ్యాణ్ చక్రవర్తి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ పాఠశాల అభివృద్ధికి చిరంజీవి రెడ్డి నేతృత్వంలో అనేక కార్యక్రమాలు నిర్వహించడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ ధన్యవాదాలు తెలుపుకున్నారు. అద్భుతమైన గ్రంథాలయం ఏర్పాటు కూడా చేశారని పిల్లలకు ఎంతో మేలు చేకూరుతోందని చెప్పారు. తొలుత పొట్టి శ్రీరాములు మరియు గాంధీ విగ్రహాలకు పూల మాలలు వేసి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి భక్తాంజలి ఘటించారు. పాఠశాల ఉపాధ్యాయుల బృందం గవర్నర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి అసిస్టెంట్ గవర్నర్ ఆవసాని కృష్ణకుమారి లను ఘనంగా సత్కరించి పూల మొక్కలను కానుక అందజేశారు.కార్యక్రమంలో క్లబ్బు కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ సానా, కోశాధికారి ఉదయ్ చక్రవర్తి, మాజేటి పవన్, టేకుమోడీ సూర్యనారాయణ, నరహరిశెట్టి రవికృష్ణ, నల్లమిల్లి మాచారెడ్డి డాక్టర్ సతీష్, చలికాని సూర్యారావు, నేతి నాగేశ్వరరావు, లంక సాయిబాబు, డాక్టర్ పరశు రామ్ తోపాటు పలువురు పాల్గొన్నారు.

# భవిత పాఠశాలలో మెగా పేరెంట్స్ డే

## - ముఖ్య అతిథిగా తాహసిల్దార్ రవీంద్రనాథ్ ఠాగూర్



**కాజులూరు, మనసులో మాట, డిసెంబరు 5..** మెగా పేరెంట్స్ డే కార్యక్రమాన్ని పురస్కరించుకుని మండల కేంద్రమైన కాజులూరు లో గల భవిత పాఠశాల లో మెగా పేరెంట్స్ డే కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తాహసిల్దార్ రవీంద్రనాథ్ ఠాగూర్ విద్యార్థులు, తల్లిదండ్రులతో మాటలాడుతూ దివ్యాంగ విద్యార్థులపై ప్రతి ఒక్కరూ మరింత సహనం, ప్రేమ, ప్రోత్సాహం చూపాలని పిలుపునిచ్చారు. "దివ్యాంగత అనేది ఒక పరిమితి కాదు. వారు చూపించే సంకల్పం, ప్రతిభ అనేది ఏ విద్యార్థితోనూ తక్కువ కాదు. వారి ప్రతిభను వెలికితీయడం మన సమాజ బాధ్యత. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సరైన దిశలో మార్గనిర్దేశం చేస్తే వారు ఉన్నత శిఖరాలను అధిరోహించగలరు" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, కళా ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. తల్లిదండ్రుల భాగస్వామ్యంతో నిర్వహించిన కార్యకలాపాలు పాఠశాల – తల్లిదండ్రుల అనుబంధాన్ని మరింత బలోపేతం చేశాయి. పాఠశాల నిర్వాహకులు మాట్లాడుతూ, దివ్యాంగ విద్యార్థుల వ్యక్తిగత అభివృద్ధికి ప్రత్యేక శిక్షణా విధానాలు, సమగ్ర విద్యా పద్ధతులు అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి విచ్చేసి విద్యార్థులను ప్రోత్సహించినందుకు తాహసిల్దార్ రవీంద్రనాథ్ ఠాగూర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. సమాజం, పాఠశాలలు మరియు తల్లిదండ్రులు కలిసి పనిచేస్తే దివ్యాంగ విద్యార్థుల భవిష్యత్తు మరింత వెలుగొందుతుందని కార్యక్రమం ముగింపు సందర్భంగా నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 జాన్, మండల పరిషత్ కార్యాలయ కార్య నిర్వహణ అధికారి పద్మలత,కోటి పాఠశాల కరస్పాండెంట్ కాదా కోటేశ్వరరావు ఐఆర్పిలు జై ప్రకాష్ రెడ్డి, శివ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## మెగా కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన - ఈవో

**పెద్దాపురం (మనసులో మాట) డిసెంబర్ 5..** సామర్లకోట భీమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో గత నాలుగు రోజులుగా ఎర్నేని చారిటబుల్ ట్రస్ట్, చెన్నై శంకర్ నేత్రాలయ, యుఎస్ నటరాజ నాట్య అంజలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించినట్లు భీమేశ్వర స్వామి ఆలయ ఈవో బల్ల నీలకంఠం, చార్మినార్ కంటే జగదీష్ మోహన్ తెలిపారు. ఆలయ ప్రాంగణంలో శుక్రవారం కంటి వైద్యం శిబిరం ముగింపు వేడుకలు నిర్వహించారు. ఈ శిబిరానికి సుమారు 1500 మంది హాజరుకాక, 500 మందికి కళ్ళజోళ్ళు పంపిణీ, 90 మందికి అధునాతన కంటి శాస్త్ర చికిత్సలు నిర్వహించినట్లు ట్రస్ట్ కన్వీనర్ డాక్టర్ శివ తెలిపారు. శంకర్ నేత్రాలయ ప్రతినిధి రాజు మాట్లాడుతూ కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవడం ఆనందదాయకమన్నారు. సేవలు అందించిన భీమేశ్వర స్వామి ఆలయ కమిటీ, స్వచ్ఛంద సేవకులు, శంకర్ నేత్రాల వైద్య బృందాన్ని డాక్టర్ శివ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. వైద్య శిబిరానికి సహకరించిన అందరికీ డాక్టర్ శివ కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి ఏటా కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించాలని భీమేశ్వర స్వామి ఆలయ కమిటీ ప్రతినిధి చీమల కొండ వీరభద్ర ప్రసాద్ కోరారు. సుమారు 25 లక్షలు రూపాయలతో మెగా కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించడం పట్ల భీమేశ్వర స్వామి ఆలయ ట్రస్ట్ చైర్మన్ కంటే జగదీష్ బాబు, ఈవో నీలకంఠం, ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో డాక్టర్ శివ మిత్ర బృందాన్ని, సభ్యులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో అరుణ వంశీ, గుల్తి సత్యనారాయణ, కంచర్ల సుష్మా మోహిని, గోలిపాటి బుల్లమ్మ, అలోక్ చంద్ర జైన్, చీమల కొండ ప్రసాద్, నిడదవోలు వీర్రాజు. వేద పండితులు రాంబాబు శర్మ వెంకన్న శర్మ, సోమేశ్వర్ శర్మ రాజగోపాలశర్మ, దత్తాత్రేయ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## టెన్త్ లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

### - సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 5:** నగరంలోని కంటిపూడి రామారావు మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్, టీచర్ సమావేశంలో సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు పాల్గొన్నారు. బాలోత్సవంలో బహుమతులు సాధించి న విద్యార్థులను, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. టెన్త్ విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో అర్బన్ రేంజ్ డీఐ బీ దిలీప్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వైవీ రామారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సర్వే ఉద్యోగుల సంఘం జిల్లా, డివిజన్ కమిటీలు ఎంపిక..




**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 5:** నూతనంగా ఎన్నికైన సర్వే ఉద్యోగుల సంఘం (ఏపీఎస్ఈఏ) తూర్పు గోదావరి జిల్లా, డివిజన్ కమిటీ కార్యవర్గ సభ్యులు తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్, జిల్లా భూ సర్వే, భూ రికార్డుల అధికారి బీ లక్ష్మీనారాయణని మర్యాద పూర్వకంగా కలిశారు. నూతనంగా ఎన్నికైన కమిటీకి వారు శుభాకాంక్షలు తెలియజేశారు. భూ సంబంధిత విషయాలపై నూతన కమిటీకి పలు సూచనలు చేశారు. జిల్లా అధ్యక్షుడు పీ సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షుడు కేవీవీ రవికాంత్, జిల్లా కార్యదర్శులు ఎస్ సత్యనారాయణ, వై గంగరాజు, జిల్లా కోశాధికారి జీ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ధనం దుర్వినియోగం కాకూడదు..

**- నగరంలో 7వ డివిజన్ బీటీ రహదారికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వాసు**

**- పనుల కారణంగా ట్రాఫిక్ మళ్ళింపునకు సహకరించాలి - నగరంలో రోడ్ల గుంతలు వరుసగా పూడిపిస్తున్నాం**





**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 5:** ప్రజాధనం దుర్వినియోగం కాకూడదన్నదే కూటమి ప్రభుత్వ ధ్యేయమని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. గతంలో మాదిరిగా ప్రజాధనాన్ని ఇష్టం వచ్చినట్లు ఖర్చుచేయడం తమ విధానం కాదన్నారు. ఏది చేసినా నగర అభివృద్ధి, ప్రజాశ్రేయస్సు కోసమేనని ఆయన స్పష్టం చేశారు. స్థానిక 7వ డివిజన్లో రూ.30 లక్షలతో చేపట్టనున్న బీటీ రహదారి నిర్మాణానికి శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసు మాట్లాడుతూ బైపాస్ రోడ్డు, గోరక్షణ పేట, శీలం నూకరాజు రోడ్డు మీదుగా షెల్టాన్ హోటల్ కి ఇవతల వైపు పెట్రోలు బంకు వరకూ గల డ్రెయిన్ చాలా ముఖ్యమైనదని అన్నారు. ఆవకు వెళ్లే కీలక డ్రెయిన్ 60, 70 ఏళ్ళ క్రితం చేశారని, అది లీకేజ్ కారణంగా ఇబ్బంది రావడంతో అండర్ గ్రౌండ్ పైప్ లైన్ వేశామని తెలిపారు. ఫలితంగా రోడ్డు నిర్మాణం ఆలస్యమైందని ఎమ్మెల్యే వాసు చెప్పారు. ఆలస్యానికి గల కారణం కూడా ప్రజలు అర్థం చేసుకుని ఇబ్బందులున్నా సరే సహకరించారని ఆయన అన్నారు. ఇందుకు గాను ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. పైప్ లైన్ సెట్ అవ్వడానికి తగిన సమయం తీసుకోవడంతో ఇప్పుడు రోడ్డు వేస్తున్నామన్నారు. రోడ్డు వేయడం వలన ట్రాఫిక్ మళ్ళింపు కూడా ఉంటుందని, దీనికి కూడా సహకరించాలని ఎమ్మెల్యే వాసు కోరారు. గుంతలు కూడా పూడ్చే పని నడుస్తోందన్నారు. ప్రజలకు ఎక్కడైనా ఏదైనా ఇబ్బంది ఉంటే తక్షణమే స్పందిస్తున్నామని ఎమ్మెల్యే వాసు చెప్పారు. ఏవీ అప్పారావు రోడ్డు రామాలయం జంక్షన్ నుంచి ఎస్పీ ఆఫీసు వరకు, క్వారీ సెంటర్ నుంచి లాలా చెరువు వెళ్లే రోడ్డు, 12వ వార్డు సోమాలమ్మ టెంపులు రోడ్డు, టీటీడీ కల్యాణ మండపం రోడ్డు కూడా టెండర్లు పిలిచారని, వారం రోజుల్లో గుంతలు పూడ్చే కార్యక్రమాన్ని తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక పెద్దలు, నగర పాలక సంస్థ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సబ్ స్టేషన్ నిర్మానానికి ఎమ్మెల్యే భూమి పూజ



**కపిలేశ్వరపురం (మనసులో మాట డిసెంబర్ 5..** కపిలేశ్వరపురం మండలం టేకి గ్రామంలో నూతనంగా నిర్మిచనున్న విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మానానికి మండపేట నియోజక ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు శుక్రవారం భూమిపూజ చేశారు. వినియోగదారులకు నాణ్యమైన ను విద్యుత్ అందించాలనే ఉద్దేశంతో టేకి గ్రామంలో సబ్ స్టేషన్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని ఎమ్మెల్యే వేగుళ్ళ ఈ సందర్భంగా తెలిపారు. ఎన్ డి ఎ కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ లో విద్యుత్ కోతలు లేకుండా నిరంతరంగా మేలైన విద్యుత్ సరఫరా చేస్తోందని ఎమ్.ఎల్.ఏ వేగుళ్ళ పేర్కొన్నారు. విద్యుత్ బిల్లులు వినియోగదారులకు భారం కాకూడదనే సీఎం చంద్రబాబు నాయుడు టారీఫ్ రేట్లు తగ్గించడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం రాయితీ ధర తో ప్రవేశపెట్టిన పీఎం సూర్య ఘర్ పథకంలో గృహాలకు సౌర విద్యుత్ సమకూర్చుకొని విద్యుత్ బిల్లుల నుండి పూర్తి మినహాయింపు పొందాలని సూచించారు. టేకి గ్రామం విద్యుత్ సబ్ స్టేషన్ ను వచ్చే యేడాది జనవరి 9 న ప్రారంభోత్సవం అయ్యేలా పూర్తి చేయాలని సంబధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుక్కల నాగమణి, జడ్పీటీసీ సభ్యుడు పుట్టపూడి అబ్బు, ఏ ఎమ్ సి ఛైర్మెన్ చింతపల్లి రామకృష్ణ,టీడీపీ నాయకులు రెడ్డి ప్రసాద్, ఎంపిటిసి యు.వీరవేణి, దాసరి శ్రీనివాస్,ఎన్ .బుచ్చి రామారావు,దామిని వీరాఘవులు, మేడిశెట్టి శ్రీనివాస్, చుండ్రు రామ కృష్ణ చౌదరి, వైస్ ప్రెసిడెంట్ పుట్టా రాంబాబు, బి. సత్తి బాబు, పుత్సల శ్రీనివాస్,విద్యుత్ శాఖాధికారులు అధిక సంఖ్యలో ఎన్ డి ఎ కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

# వాకర్స్ యోగా - లాఫింగ్ క్లబ్ చే దేవాలయ డైరెక్టర్లకు ఘన సన్మానం

### -వృద్ధాప్య పింఛన్ల పంపిణీ



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 5:** వాకర్స్ యోగా అండ్ లాఫింగ్ క్లబ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ఎస్కేవీటీ డిగ్రీ కళాశాలలోని ఆనందా గార్డెన్స్ లో వృద్ధులకు వృద్యాప్య పింఛన్లు పంపిణి, నగరంలోని దేవస్థానాలకు నూతనంగా డైరెక్టర్లుగా నియమితులైనవారికి సన్మాన కార్యక్రమం క్లబ్ అధ్యక్షుడు శనపతి సత్తిబాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాజీ కార్పొరేటర్ వాసంశెట్టి గంగాధరరావు, కుటుంబ సభ్యులను, క్లబ్ కార్యదర్శి గుబ్బల గంగా భవాని, దాత తోట కిరణ్ లను వేదిక మీదకు ఆహ్వానించి వారిని సభకు పరిచయం చేశారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుంచి నిర్విరామంగా వృద్ధులకు పింఛన్లు అందించడం ఎంతో గొప్ప విషయంగా అభివర్ణిస్తూ ఇటువంటి కార్యక్రమాలు మరెన్నో జరగడానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని సభకు తెలియజేశారు. ముఖ్య అతిథుల చేతుల మీదుగా ఒక్కో వృద్ధునకు రూ.500ల చొప్పున 85 మందికి రూ.42,500 అందజేశారు. అదే విధంగా వాసంశెట్టి గంగాధరరావు భార్య కీ.శే.వాసంశెట్టి వరలక్ష్మి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు వృద్ధులకు అన్న వితరణ చేశారు. పెన్షనర్ జీ నారాయణమూర్తి వృద్ధులకు అల్పాహారం అందించారు. మార్కండేయస్వామి దేవస్థానం డైరెక్టర్ గా నియమితులైన శనపతి సత్తిబాబు, కోటిలింగేశ్వర స్వామి దేవస్థానం డైరెక్టర్లుగా నిరమితులైన తోట కిరణ్, గుబ్బల గంగాభవానిలకు క్లబ్ సభ్యులు శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో భేరి రత్నాంబ, మొగల్తూరు దుర్గ, లంకే శ్రీదేవి, మావూరి రామకృష్ణ, సూరపురెడ్డి తాతారావు, ఉప్పులూరి కాశీ విశ్వనాథం, అనసూరి శ్రీనివాస్, రొక్కం అప్పారావు, రొక్కం గోపి, బొల్ల పెద సత్తి బాబు, గీసాల బాపూజీ, సప్పా ఆదినారాయణ, బిల్డర్ చిన్న, మార్తి లక్ష్మి, ఎంవీవీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం క్లబ్ వ్యవస్థాపకుడు పామర్తి గోపాలరావు ఆధ్వర్యంలో నిర్వహించారు.

# ఆక్వా చెరువులతో మురుగు కాలువలు అస్తవ్యస్తం

### నిబంధనలను ఉల్లంఘిస్తున్న యజమానులు - ప్రమాదంలో వరి సేద్యం



**కాజులూరు, మనసులో (మనసులో మాట), డిసెంబరు 5:** గ్రామీణ ప్రాంతాల్లో ఆక్వా చెరువుల పెరుగుదలతో పాటు పర్యావరణ సమస్యలు కూడా అధికమవుతున్నాయి. ముఖ్యంగా మత్స్య, రొయ్యల సాగు కోసం ఏర్పాటుచేసిన చెరువుల యజమానులు మురుగు కాలువల విషయంలో పాటించాల్సిన ప్రాథమిక నిబంధనలను కూడా గాలికొదిలేస్తున్నారు. ఈ నిర్లక్ష్యం కారణంగా పంట పొలాల్లోకి ప్రవహించే నీటి మార్గాలు అస్తవ్యస్తమవుతున్నాయి.

మురుగు నీరు, కెమికల్లు, వ్యర్థాలు తగిన విధంగా శుద్ధి చేయకుండా పొలాల్లోకి చేరడం రైతులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. కాలువలు మూసుకుపోవటం, దారి మళ్లటం లేదా చెరువుల నుంచి నియంత్రణ లేకుండా నీరు వదలటం వల్ల వ్యవసాయ భూములు నష్టపోతున్నాయి. ముఖ్యంగా వరి సాగు ప్రాంతాల్లో ఈ పరిస్థితులు రైతులకు తీవ్రమైన ఆందోళనను కలిగిస్తున్నాయి.

రైతుల మాటల్లో "అక్వా చెరువుల నుంచి వచ్చే మురుగు నీరు వరి పంటకు పెద్ద నష్టం కలిగిస్తోంది. నీటి నాణ్యత క్షీణించడంతో మొలకలు నిలవడం లేదు. ఇలా కొనసాగితే వచ్చే సీజన్లో సేద్యం అసాధ్యం అవుతుంది," అని పలువురు రైతులు వేదన వ్యక్తం చేస్తున్నారు. నిబంధనల ప్రకారం చెరువులకు ప్రత్యేక మురుగు కాలువలు ఏర్పాటు చేయాలి, నీటిని శుద్ధి చేసిన తర్వాతే విడుదల చేయాలి. అలాగే సమీప వ్యవసాయ భూములకు హాని కలగకుండా చూసే బాధ్యత చెరువు యజమానులపైనే ఉంటుంది. కానీ ఈ మార్గదర్శకాలు పెద్దఎత్తున నిర్లక్ష్యం చేయబడుతున్నాయి. ప్రభుత్వ శాఖల తనిఖీలు కూడా తక్కువగా ఉండటంతో యజమానులు మరింత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. వ్యవసాయదారులు, గ్రామ ప్రజలు చెబుతున్నదేమిటంటేనిబంధనలు కఠినంగా అమలు చేయకపోతే భవిష్యత్లో వరి సేద్యం సాధ్యమే కాకపోవచ్చు. పర్యావరణం, వ్యవసాయం రెండూ కాపాడాలంటే సంబంధిత శాఖలు కంట్రోల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. చెరువులలో రొయ్యల సాగు అనంతరం దానిలో ఉన్న బురదను ఆడబెట్టి తొలగించినట్లయితే కొంతవరకు పర్యావరణం తో పాటు వరి సేద్యానికికొంతవరకు ఉపయోగపడుతుంది. ఈ మధ్యకాలంలో చెరువుల యజమానులు అధిక ఆదాయం వస్తుందని నెపంతో చెరువులు సాగు అనంతరం చెరువులో ఉండే బురద ఆరబెట్టకుండా నూతనంగా వచ్చిన సాంకేతిక విజ్ఞానాన్ని అందిపుచ్చుకుని నూతన మిషన్ ద్వారా చెరువులో ఉన్న బురదను మురుగు కాలువ లోకి తోడేస్తున్నడంతో మట్టి కొంత దూరం వెళ్లి ఆగిపోతుంది. దీనివల్ల ఖరీఫ్లో అధిక వర్షాలు వచ్చినప్పుడు చేలల్లో నుండి వర్షపు నీరు ములుగు కాలువలలోకి వెళ్లే నీరు కాలువలు మట్టితో మూసుకుపోవడంతో నీరు వెళ్లే మార్గం లేకపోవడంతో వరి పంటలు మునిగిపోయి తీవ్ర నష్టం వాటిల్లుతుంది . రబీలో అధిక శాతం మంది రైతులు కౌలు రైతులు నీటి ఇబ్బందులు దృష్ట్యా మురుగు కాలవల్లలో ఉన్న నీటిని తోడుకుని పంట సాగు చేస్తున్నారు ఈ క్రమంలో చెరువుల్లో ఉపయోగించే రసాయనాలు మందులతో పాటు చెరువుల్లో గల నీరు మురుగు కాలువలో ఉన్న మీరు ఉపయోగిస్తూ ఉండడం వల్ల అనేక సార్లు వరి పంట నష్టపోయిన సందర్భాలు చాలా ఉన్నాయి

మొత్తం మీద, ఆక్వా చెరువులు ఆర్థికంగా లాభదాయకమైనప్పటికీ, పర్యావరణాన్ని, వ్యవసాయాన్ని దెబ్బతీయకుండా నిబంధనలను కచ్చితంగా పాటించడం అత్యవసరం. లేకుంటే పంటలు, రైతుల ఉపాధి, గ్రామీణ జీవనం అన్నీ ప్రమాదంలో పడే అవకాశమే ఉందని పలువురు రైతులు తెలియజేస్తున్నారు.



## ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి

**కపిలేశ్వరపురం (మనసులో మాట) డిసెంబర్ 5..** కపిలేశ్వరపురం మండలం అంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ బి.సత్యనారాయణ శుక్రవారం ఆకస్మికం సందర్శించి తనిఖీ చేశారు ఈ తనిఖీలో భాగంగా ఓ.పి. రిజిస్ట్రేషన్ విభాగం, ఇన్ పేషెంట్ వార్డు గదులను, అక్కడి సౌకర్యాలు,రోగులకు అందుతున్న వైద్య విధానం, లేబర్ రూమ్, లాబరేటరీ, మమెడికల్ ఫార్మసి, అక్కడి స్టాక్ రికార్డు నిర్వహణ, వ్యాక్సిన్ స్టోరేజ్ గది తదితర విభాగాలను ఆయన పరిశీలించారు, ఇ.హెచ్.ఆర్ చేసే విధానాన్ని ల్యాబ్ టెక్నిషియన్ ఎం. ఆలీ, హెల్త్ ఎడ్యుకేటర్ బి.రామారావులను అడిగి,తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మరింత మేలైన సేవలను అందించాలని పీహెచ్ సి వైద్యాధికారి డాక్టర్.పి.ఎన్.ఎస్.డి. రత్నకుమారి, సిబ్బందికి సూచించారు. ఈ తనిఖీ లో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి వెంట డా. జె. అనూజా ప్రియాంక పీహెచ్ సి సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రయోజనాలను మోదీకి తాకట్టు పెడుతున్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్

**- వచ్చే ఎన్నికల్లో ఎర్ర జెండాలే ప్రత్యామ్నాయం**

**- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జీ ఈశ్వరయ్య**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 5:** భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) భారత దేశంలో ఆవిర్భవించి ఈ నెల 26వ తేదీకి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో ఈ దేశ సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక పునర్జీవనంపై కమ్యూనిస్టు పార్టీ ఉద్యమం చాలా ప్రధాన పాత్ర పోషించి సామాజిక హక్కుల సాధనలో ప్రజలకు భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడే విషయంలో సీపీఐ విశేషమైన త్యాగాలు చేసిందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జీ ఈశ్వరయ్య అన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక సీపీఐ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో భూ సంస్కరణలు, రాజాభరణాలు రద్దు కావాలని కానీ, ప్రభుత్వ రంగ సంస్థలు ఉండాలని చెప్పి..ఇలాంటి అనేక ఉద్యమాలు చేసిన సీపీఐ ఈ నెల 20 నుంచి 26 వరకు వారం రోజుల పాటు జాతాలు నిర్వహించనునట్టు తెలిపారు. కమ్యూనిస్టు పార్టీ దాదాపు 3,600 శాఖల్లో పెద్ద ఎత్తున సీపీఐ ఆవిష్కరణ సభలు నిర్వహించబోతున్నామని తెలిపారు. అదే విధంగా జనవరి 18న ఖమ్మంలో దేశ వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఐదు లక్షల మంది జనాన్ని సమీకరణ చేసి ఒక నూతన రాజకీయ ప్రత్యామ్నాయ దిశగా భారత కమ్యూనిస్టు పార్టీ పునర్ వైభవాన్ని తీసుకునే నేపథ్యంలో భారీ బహిరంగ సభను, అదే విధంగా లక్ష మంది యంగ్ అండ్ ఎనర్జిటిక్ యూత్ తో జన సేవాదళ కవాతును నిర్వహించబోతున్నాం అన్నారు. ఇందులో ప్రజలందరూ కూడా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ వంద సంవత్సరాల కాలంలో భారత కమ్యూనిస్టు పార్టీ సాధించిన అనేకమైన విజయాలు అన్ని కూడా ఈ సందర్భంగా పునశ్చరణ చేసుకుని , భవిష్యత్తులో కూడా పోరాటాలకు మరింత సమాయత్తం కావడానికి ఖమ్మం వేదిక కాబోతుంది అన్నారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు తాటిపాక మధు, జిల్లా కార్యదర్శి రేఖ భాస్కర రావు, సహాయ కార్యదర్శి కే రాంబాబు, నగర కార్యదర్శి వీ కొండలరావు, సహాయ కార్యదర్శి పీ లావణ్య, సప్ప రమణ, జిల్లా కార్యవర్గ సభ్యుడు పీ త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు 18వ జాతీయ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

**- జనవరి 4 ఛలో విశాఖ పిలుపు**

**- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్**



**కాకినాడ (మనసులో మాట) డిసెంబర్ 5..** ఆంధ్రప్రదేశ్లో మొదటిసారిగా విశాఖపట్నంలో జరిగే సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ సిఐటియు 18వ జాతీయ మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ గోడపత్రికను మెడికల్ రిప్రజెంటేటివ్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి దుంపల ప్రసాద్, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమళ్ళ పద్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్ మాట్లాడుతూ డిసెంబర్ 31వ తేదీ నుండి జనవరి 4వ తేదీ వరకు ఐదు రోజులపాటు విశాఖపట్నం కేంద్రంగా సిఐటియు జాతీయ మహాసభలు జరగనున్నాయని, ఈ 18వ మహాసభ పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకుని నో ప్లాస్టిక్ నినాదంతో నిర్వహిస్తున్నామని తెలియజేసారు. ఇందులో భాగంగానే పర్యావరణ అనుకూల క్లాత్ బ్యానర్లు మాత్రమే ఉపయోగిస్తున్నామని తెలియజేశారు. ఈ మహాసభలలో ప్రభుత్వ రంగ సంస్థల రక్షణ, అసంఘటితరంగా కార్మికుల సామాజిక భద్రత, స్కీం వర్కర్ల సమస్యలపై, కనీస వేతనం 26వేలు సాధించేందుకు, కార్మికులను బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్లను తిప్పికొట్టేందుకు, కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ఉద్యోగ భద్రత, ప్రజల రాజ్యాంగ హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం, మహిళల పని భద్రత అంశాలపై మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద, కార్పొరేట్ అనుకూల విధానాలపై చర్చించి, ప్రజలను, కార్మికులను, రైతులను సమీకరించి దేశవ్యాప్త ఐక్య పోరాటాల రూపకల్పన చేయనున్నామని తెలిపారు. కాకినాడ జిల్లాలో 21 వేల కార్మిక కుటుంబాలను నేరుగా కలిసి ఈ మహాసభల ప్రాముఖ్యతను వివరించి పోరాటాలకు సిద్ధం చేస్తామని తెలిపారు. 2026 జనవరి 4వ తేదీన విశాఖపట్నం ఆర్కే బీచ్ లో భారీ బహిరంగ సభకు కాకినాడ జిల్లా నుండి యావత్ కార్మిక వర్గం తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియ్ వర్కింగ్ కమిటీ సభ్యులు పలివెల వీరబాబు, మేడిశెట్టి వెంకటరమణ, టి రాజా, శ్రీనివాస్, శేఖర్, భారతీ ప్రియ, మనఉరు మన భాద్యత మేడిశెట్టి రాంబాబు, అంగన్వాడి సంఘం నాయకులు జ్యోతి, రమణమ్మ, జిల్లా కోశాధికారి వెంకటలక్ష్మి, రాణి, జిజిహెచ్ తలుపులమ్మ పాల్గొన్నారు



## మెగా టీచర్స్ పేరెంట్స్ డే ను ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రచార కేంద్రాలుగా ఉపయోగించుకోవడం సరికాదు

**- ఎస్.ఎఫ్.ఐ**

**కాకినాడ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లోవరాజు సూరిబాబు విమర్శ...**

**కాకినాడ (మనసులో మాట) డిసెంబర్ 5..** మెగా పేరెంట్స్ డే మీట్ ను రాజకీయ లబ్ధి కోసం ఉపయోగించుకోవడం సరికాదని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్.ఎఫ్.ఐ) కాకినాడ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు లోవరాజు, సూరిబాబు విమర్శించారు. టీచర్స్ పేరెంట్స్ సమావేశాలు విద్యార్థుల సమస్యలు విద్యారంగ అభివృద్ధి చర్చించే వేదికగా ఉండాలి కాని రాజకీయ వేదిక ఉండకూడదని అధికారం లో ఉన్న రాజకీయ పార్టీలు ఈ వేదికను వారి రాజకీయ వేదికగా ఉపయోగించుకోవడాన్నీ తప్పుబట్టారు. ఒకవైపు విద్యాసంస్థల్లోకి విద్యార్థి సంఘాలు రాకూడదని సర్కులర్ ను రిలీజ్ చేసిన ఈ కూటమి ప్రభుత్వం ఇంకో వైపు నేరుగా పాఠశాలల టీచర్స్ పేరెంట్స్ సమావేశాలకు పార్టీ కార్యకర్తలని పంపించి రాజకీయ ప్రసంగాలను ఇప్పించడం విడ్డూరంగా ఉందని, నారా లోకేష్ ఒకవైపు విద్యాసంస్థల్లో రాజకీయ ప్రసంగాలొద్దు, కార్యకలాపాలు వద్దు జెండాలు వద్దు అని చెప్పూనే వారి పార్టీ కార్యకర్తలతో ఈ టీచర్స్ పేరెంట్స్ సమావేశాలు నిర్వహించడం దుర్మార్గమైన చర్యని, విద్యారంగంలో సమస్యలు గాలికి వదిలి ఇప్పుడు అది కప్పిపుచ్చేందుకు ఈ మీటింగ్లో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం హాస్యాస్పదంగా ఉందని వారు విమర్శించారు. టీచర్స్ పేరెంట్స్ మీటింగ్ ఏదైతే ఉందో దీనిని ప్రజాతంత్ర యతంగా విద్యార్థులు విద్యార్థి సంఘాలు విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో చర్చించి రాష్ట్ర విద్యారంగం అభివృద్ధికి తోడ్పడే విధంగా ఉండాలే తప్ప రాజకీయ వేదికలుగా ఉండకూడదని వారు అన్నారు.

## మెగా పేరెంట్స్ డే అంటే ఘనంగా విద్యా పండుగ

**ప్రధానోపాధ్యాయుడు సిహెచ్ సుబ్బారావు**



**కాకినాడ (మనసులో మాట) డిసెంబర్ 5..** స్థానిక ఒకటో డివిజన్ రమణయ్యపేట నగరపాలక సంస్థ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం విద్యా పండుగ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్. సుబ్బారావు మాట్లాడుతూ తల్లిదండ్రులకు వారి పిల్లల పురోగతిని తెలియజేయడం, పాఠశాల కార్యకలాపాలలో వారిని భాగస్వాములను చేయడం లక్ష్యంగా మెగా తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం నిర్వహిస్తున్నామని అన్నారు. అడబాల ట్రస్ట్ చైర్మన్ అడబాల రత్న ప్రసాద్ మాట్లాడుతూ సంపూర్ణ అక్షరాస్యత దిశగా కూటమి ప్రభుత్వం విద్యారంగంలో అనేక సంస్కరణలను చేపట్టిందన్నారు. భారత భారత దేశంలోనే విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకు వచ్చిన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని అన్నారు. దేశంలోనే ఆంధ్ర రాష్ట్రం నెంబర్ వన్ గా నిలిచిందన్నారు. ప్రభుత్వ ఆంధ్ర రాష్ట్రం పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్యను బోధించడంతోపాటు బాల బాలికలకు అవసరమైన పుస్తకాలు, బ్యాగులు, యూనిఫామ్ తో పాటు రుచికరమైన భోజనాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. ఉన్నత విద్యాభ్యాసం కోసం ఫీజు రీయింబర్స్మెంట్ కూడా అమలు చేస్తుందన్నారు. విద్యా కమిటీ చైర్మన్ ఎం. వీరబాబు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లలు విద్యను అభ్యసించడం మేలని తెలిపారు. అనంతరం ప్రతి విద్యార్థి తల్లిదండ్రులతో క్లాస్ టీచర్ వ్యక్తిగతంగా సమావేశమై విద్యార్థుల ప్రగతిని వారికి వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బుద్ధరాజు సత్యనారాయణ రాజు ,చింతపల్లి సుబ్బారావు, ప్రసాద్ నాయుడు, ఉపాధ్యాయులు సిరిజ, నీలవేణి, శాంతి కుమారి, లావణ్య రజిత, విద్యా కమిటీ సభ్యులు జ్యోతి, రమ ,కిరణ్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన సైన్స్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్





**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 5:** ఆదికవి నన్నయ యూనివర్సిటీలో డిపార్ట్మెంట్ ఆఫ్ కెమిస్ట్రీ, అయోంకి పబ్లిష్కో హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో "భౌతిక, రసాయన, జీవ శాస్త్రాలలో నూతన ఆవిష్కరణలు: వ్యవసాయ-ఆహార సాంకేతికత, ఔషధ ఆవిష్కరణ, పర్యావరణ స్థిరత్వంలో వాటి ఉపయోగాలు" అనే అంశంపై అంతర్జాతీయ సదస్సు నిర్వహించారు. శుక్రవారం యూనివర్సిటీ ఎన్టీఆర్ కన్వెన్షన్ సెంటర్ లో రెండు రోజుల పాటు నిర్వహించిన అంతర్జాతీయ సదస్సుకు ముఖ్య అతిథులుగా వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ, రిజిస్ట్రార్ ఆచార్య కేవీ స్వామి, కాన్ఫరెన్స్ చైర్మన్ అయోంకి పబ్లిష్కో సంస్థ చైర్మన్ ప్రొఫెసర్ చంద్ర మౌళి పావులూరి, కన్వీనర్ యూనివర్సిటీ ఇంచార్జ్ ఆఫీసర్ ప్రొఫెసర్ బీ జగన్మోహన్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ కెమిస్ట్రీ విభాగాధిపతి డాక్టర్ కే దీప్తి హాజరై నన్నయ విగ్రహానికి పూలమాలలు సమర్పించి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ మాట్లాడుతూ అంతర్జాతీయ సదస్సు సామాజిక శ్రేయస్సు కోసం అంతర్-విభాగ పరిశోధన, ఆవిష్కరణలను పెంపొందించడానికి విశ్వ విద్యాలయం వేదిక అయిందన్నారు. శాస్త్ర సాంకేతికతలో వేగవంతమైన పురోగతులు సహజ ప్రక్రియల గురించి మన అవగాహనను నిరంతరం పునర్నిర్మించాయని తెలిపారు. భౌతిక, రసాయన, జీవ శాస్త్రాల ఏకీకరణ స్థిరమైన వ్యవసాయ పద్ధతులు, తదుపరి తరం ఔషధాలు, పర్యావరణపరంగా బాధ్యతాయుతమైన సాంకేతిక పరిజ్ఞానాలను అభివృద్ధి చేయడంలో కీలకమైనదిగా మారిందన్నారు. అత్యాధునిక పరిశోధనలను పంచుకోవడానికి, ఆలోచనలను మార్పిడి చేసుకోవడానికి, ఆహార భద్రత, వాతావరణ మార్పు, ప్రజారోగ్యం-పర్యావరణ పరిరక్షణ వంటి ప్రపంచ సవాళ్లను పరిష్కరించగల సహకారాలను నిర్మించడానికి సదస్సులు దోహదపడతాయని చెప్పారు. డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలామ్ తో సన్నిహిత్యం చేసిన ప్రొఫెసర్ ఆర్ జీ సోంకవాడే ఈ అంతర్జాతీయ సదస్సులో కీలక ఉపన్యాసం అందించడం హర్షణీయమన్నారు. చక్కని అంతర్జాతీయ సదస్సును ఏర్పాటు చేసిన నిర్వహకులను వీసీ అభినందించారు. కొల్లాపూర్ శివాజీ విశ్వ విద్యాలయం ప్రొఫెసర్ ఆర్ జీ సోంకవాడే ఆన్లైన్ లో కీలక ఉపన్యాసం అదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ప్రభుత్వం సాంకేతిక పరిజ్ఞానానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, భారత ప్రధాని ఇటీవల భారత సాంకేతిక పరిజ్ఞానికి సంబంధించి గొప్ప సందేశాన్ని దేశ ప్రజలకు ఇచ్చారని గుర్తు చేశారు. ఆత్మ నిర్భర్ భారత్ లక్ష్యాలు అవగాహన చేసుకుని ముందుకు సాగాలన్నారు. విద్య, వైద్యం, పేదరిక నిర్మూలన కోసం అందరూ పోరాటం చేస్తారని, కోవిడ్ వంటి విపత్కర పరిస్థితుల్లో మనం ఎంతో ధైర్యంతో ముందుకు సాగామని చెప్పారు. 67 శాతం యువత ఉన్న గొప్ప దేశం భారత దేశమని, సాంకేతిక పరమైన వినూత్న ఆలోచనలకు మన దేశంలో అవకాశాలు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. విమానాల రద్దు కారణంగా తాను రాలేకపోయానని, విశ్వ విద్యాలయంలో చక్కని అంతర్జాతీయ సదస్సును నిర్వహిస్తున్న నిర్వహకులకు, వారికి చక్కని మార్గదర్శకం చేస్తూ విశ్వ విద్యాలయ అభివృద్ధికి కృషి చేస్తున్న వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ కి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తు తరాల కోసం ఎనర్జీ నిల్వ, భవిష్యత్తు శక్తి వనరుల కోసం అధిక-పనితీరు గల నానో స్ట్రక్చర్ పదార్థాలను నిర్వీర్యం చేయడం, శక్తి ఉత్పత్తి కోసం నీటి విభజన, బ్యాటరీల ట్యూనింగ్ను ప్రభావితం చేసే వివిధ అంశాలు, బ్యాటరీ మెటీరియల్కు సంబంధించి భవిష్యత్తు ఆలోచనలపై ఉపన్యసించారు. పునరుత్పాదక శక్తిని స్వీకరించడం, పునరుత్పాదక ఇంధన వనరుల ప్రాముఖ్యత, పెరుగుతున్న ప్రాముఖ్యత, సామర్థ్యం, ప్రపంచ శక్తి వినియోగంలో పునరుత్పాదక శక్తి వాటా 30 శాతం కంటే ఎక్కువ విద్యుత్తును కలిగి ఉందని తెలియజేశారు. ముఖ్యమైన సామాజిక-ఆర్థిక ప్రయోజనాలు: పునరుత్పాదక శక్తి యొక్క విస్తృత వినియోగం ప్రపంచ వ్యాప్తంగా గణనీయమైన సానుకూల ఫలితాలను సృష్టిస్తోందన్నారు. వీటిలో ఇంధన భద్రతను పెంచడం, వాతావరణ మార్పుల ప్రభావాలను తగ్గించడం, గణనీయమైన ఆర్థిక ప్రయోజనాలను అందించడం వంటివి ఉన్నాయన్నారు. విస్తృత ప్రాప్యత, బహుముఖ ప్రజ్ఞ, మానవ అభివృద్ధికి శక్తి ప్రాప్యత కీలకమైన ప్రాంతాలను అభివృద్ధి చేయడం, దీర్ఘకాలిక స్థిరత్వం, మద్దతు, వాతావరణ మార్పుపై ఆందోళనలు, సోపాంగ్విండ్ టర్బైన్లు, సూపర్ కెపాసిటర్లకు ఎలక్ట్రోడ్ పదార్థాలు కీలక పాత్ర పోషిస్తుందన్నారు. అలాగే నీటి విభజన అవసరాలను తెలియజేస్తూ క్లీన్ హైడ్రోజన్ ఉత్పత్తి-కార్బన్ రహిత మరియు స్థిరమైనదన్నారు. పునరుత్పాదక శక్తి నిల్వ సౌర, పవన శక్తిని హైడ్రోజన్గా నిల్వ చేస్తుందన్నారు. పరిశ్రమల డీకార్బనైజేషన్ - శిలాజ ఇంధనాలను భర్తీ చేస్తుందన్నారు. పర్యావరణ స్థిరత్వం - ఉప ఉత్పత్తిగా ఆక్సిజన్ను మాత్రమే ఉత్పత్తి చేస్తుందని తెలిపారు. శక్తి భద్రత - స్థానిక హైడ్రోజన్ను ప్రారంభిస్తుందని చెప్పారు. ప్రస్తుతం మార్కెట్ లో ఉన్న ఎలక్ట్రికల్ వెహికల్స్ ప్రమాదానికి గురి కావడానికి యాంత్రిక ఒత్తిడి, ఉష్ణోగ్రత, తేమ, కలుషితాలు కారణాలవుతున్నాయని చెప్పారు. ఉపయోగంలో లేని బ్యాటరీలను సరైన పద్ధతిలో డిస్పోజ్ చేయాలని, పర్యావరణ హితానికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలియజేశారు. అలాగే ఎలక్ట్రో కెమికల్ లక్షణాలను విశ్లేషించారు. ప్రపంచ దేశాల్లో ఇండియా సూపర్ పవర్ కలిగిన దేశమని తెలియజేశారు. కాన్ఫరెన్స్ చైర్మన్ అయోంకి పబ్లిష్కో సంస్థ చైర్మన్ ప్రొఫెసర్ చంద్ర మౌళి పావులూరి మాట్లాడుతూ భౌతిక రసాయన, జీవశాస్త్ర అంశాలపై పరిశోధనలు ప్రకృతి అర్థం చేసుకోవడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలియజేశారు. ఈ అంతర్జాతీయ సదస్సుకు దేశ విదేశాల నుండి మూడు వందల మంది హాజరవుతున్నారని తెలియజేశారు. ఈ సదస్సులో నిష్ణాతులు తమ పరిశోధన అనుభవాలను పంచుకుంటారని తెలియజేశారు. సదస్సు కన్వీనర్ ఆచార్య బీ జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయంలో అంతర్జాతీయ సదస్సు నిర్వహించడానికి సహాయ సహకారాలు అందించిన వీసీ ప్రసన్న శ్రీ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సదస్సు సైన్స్ అధ్యాపకులకు భావి పరిశోధకులకు ఎంతో ఉపయోగపడుతుందని, శాస్త్ర సాంకేతిక రంగాల్లోని అనేక నూతన విషయాలను తెలుసుకోవడానికి వేదిక అవుతుందని సూచించారు.
తరువాత అతిథులను సన్మానించి జ్ఞాపికలు అందించారు. అంతర్జాతీయ సదస్సుకు సంబంధించిన వంద పరిశోధన పత్రాలతో ముద్రించిన పుస్తకాన్ని వీసీ ఆవిష్కరించారు. మధ్యాహ్నం అరగన్ లైఫ్ సైన్సెస్ సంస్థ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ వీ కృష్ణరెడ్డి, వెస్ట్ ఫార్మా ఎన్విరాన్మెంటల్ విభాగాధిపతి బీ విజయసారధి, చైనాలోని తియాంజీన్ యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జాంజీఎషూ లు వివిధ అంశాలపై తమ ప్రెజెంటేషన్స్ ను అందించారు. ఈ కార్యక్రమంలో విశ్వ విద్యాలయ అధికారులు, అధ్యాపకులు, పరిశోధకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## తరగతి గదిలో జిల్లా కలెక్టర్

**మెగా పేరెంట్ - టీచర్స్ డే సందర్భంగా కలెక్టర్ కీర్తి చేకూరి స్కూళ్ల సందర్శన**



**తాళ్ళపూడి, మనసులో మాట, డిసెంబరు 5:** మెగా పేరెంట్- టీచర్స్ డే సందర్భంగా తూర్పు గోదావరి జిల్లా మేజిస్ట్రేట్- కలెక్టర్ కీర్తి చేకూరి శుక్రవారం తాళ్లపూడి మండలంలోని అన్నదేవరపేట ప్రభుత్వ ఎలిమెంటరీ స్కూల్, అన్నదేవరపేట ప్రభుత్వ హై స్కూల్, వేగేశ్వరపురం ప్రభుత్వ హై స్కూల్ ను సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కీర్తి చేకూరి తరగతి గదుల్లో విద్యార్థులతో, తల్లిదండ్రులతో, ఉపాధ్యాయులతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు.

**విద్యార్థులకు కలెక్టర్ కీలక సూచనలు..**

కలెక్టర్ కీర్తి చేకూరి విద్యార్థులతో మాట్లాడుతూ.. రోజుకు కనీసం 6 గంటలు నిద్ర తప్పనిసరి, చదువులో ఒత్తిడి కాకుండా ఆసక్తి పెంచాలి, వెనుకబడిన సబ్జెక్ట్స్కు రీమెడియల్ క్లాసులకు తప్పక హాజరు కావాలి, అర్థం కానిదేమైనా ఉంటే శిక్షకులను అడగడంలో సంకోచం వద్దు, ఫిజిక్స్, ఇతర సజెక్ట్ లలో మార్కులలో వెనుకబడినా నిరుత్సాహం వద్దు... మీలో ప్రతిభ సాధన చెయ్యడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధ్యం, ప్రతి విద్యార్థిలో సృజనాత్మక ప్రతిభ ఉంటుంది-దాన్ని వెలికితీయాలి ఆ బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తీసుకోవాలన్నారు. "మీలో ఉన్న ప్రతిభ మీ భవిష్యత్తును నిర్మిస్తుంది..ఆత్మ విశ్వాసం , క్రమశిక్షణ కలిగి ఉండాలని అప్పుడు తప్పక విజయం సాధించవచ్చు అని ప్రోత్సహించారు. తల్లిదండ్రుల బాధ్యత అత్యంత ముఖ్యం అంటూ విద్యార్థుల హాజరు, శైలి, పిల్లల అభ్యాస ప్రక్రియ పై తల్లిదండ్రులు ప్రతి రోజూ పర్యవేక్షించాలన్నారు. ప్రభుత్వ స్కూళ్లలో నాణ్యమైన బోధన వలన ప్రైవేట్ స్కూళ్లకు వెళ్లకుండా ఈ పాఠశాలలపైనే ప్రజల విశ్వాసం పెరుగుతోందని, ఇందుకు ఈ పాఠశాలలే ప్రత్యక్ష నిదర్శనం అంటూ అభినందించారు. ఈ సందర్భంగా విలేఖరులతో కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ మెగా పేరెంట్ టీచర్స్ సమావేశం వలన సానుకూల దృక్పథంతో ప్రయోజనకర చర్చలు జరిపినట్లు కలెక్టర్ కీర్తి చేకూరి తెలియజేశారు. సుమారు రెండు గంటల పాటు సానుకూల వాతావరణంలో ప్రొడక్టివ్ డిస్కషన్ జరిగినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఒకే రోజున 1,570 స్కూళ్లలో 'మెగా పేరెంట్-టీచర్స్ డే' (ఎంపీటీఎం) నిర్వహించి- 2.37 లక్షల విద్యార్థులు, తల్లిదండ్రులతో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు ప్రత్యక్షంగా పాల్గొన్నారన్నారు. కలెక్టర్ కీర్తి చేకూరి క్లుప్త సందేశం "పిల్లల భవిష్యత్తు కోసం పాఠశాల ఉపాధ్యాయులు - తల్లిదండ్రులు -ప్రభుత్వం భాగస్వాములుగా కలిసి కృషి చేయాలనే ప్రభుత్వ లక్ష్యానికి ఈనాటి సమావేశం సానుకూల స్పందన లభించిందన్నారు. ఇదే స్ఫూర్తితో తూర్పు గోదావరి విద్యా రంగాన్ని రాష్ట్రానికి ఆదర్శంగా నిలుపుదాం" అని పిలుపు ఇచ్చారు. ఈ మెగా పేరెంట్ టీచర్స్ సమావేశంలో ఎస్ఎస్ఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఎస్ సుభాషిణి, ఎంఈఓ నెహ్రూ, ప్రధానోపాధ్యాయులు రాధిక, బాలమణి, ఉపాధ్యాయులు, ఎస్ఎంసీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వసతి గృహాలలో విద్యార్థులకు దోమ తెరల పంపిణీ



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 5:** రూరల్ నియోజకవర్గంలోని గిరిజన, బీసీ, సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో ఉండే విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా 200 దోమ తెరలను పంపిణీ చేసినట్లు రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి తెలిపారు. శుక్రవారం ఉదయం స్థానిక పాలిటెక్నిక్ కాలేజీ ఆవరణలో ఫైర్ స్టేషన్ నూతన భవనం శంకుస్థాపన కార్యక్రమంలో భాగంగా బొమ్మూరు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల వసతి గృహంలో 50మంది బాలికలకు దోమ తెరలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థులతో మాట్లాడుతూ వసతి గృహాల్లో వసతి, భోజనం, ఆరోగ్య పరిరక్షణపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజన సదుపాయాలు అందుతున్నాయని విద్యార్థులు తెలిపారు. విద్యలో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఎంపీడీఓ ఆర్మ్ స్ట్రాంగ్ మాట్లాడుతూ మండల పరిధిలోని స్త్రీ-శిశు సంక్షేమ శాఖ నిధులను సమర్థవంతంగా వినియోగించి బీసీ విద్యార్థులకు 100, గిరిజన విద్యార్థులకు 50, సాంఘిక సంక్షేమ వసతి గృహాలలోని విద్యార్థులకు 50 దోమ తెరలను అందజేస్తున్నట్లు తెలిపారు. అలాగే సాంఘిక సంక్షేమ ఆశ్రమ పాఠశాలకు వంట సామాగ్రి అవసరాన్ని గుర్తించిన జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కేవన్ జ్యోతి శుక్రవారం తన సొంత నిధుల ద్వారా రూ.10 వేలు విలువైన డబరా గిన్నెలను విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, స్థానిక ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## విద్యార్థులు డ్రగ్స్ కు దూరంగా ఉండాలి

- ఎటువంటి ప్రలోభాలకు లొంగవద్దు
- దేశంలో ఎక్కడా డిజిటల్ అరెస్టులు లేవు...
- ఈగల్ క్లబ్స్ ప్రతి పాఠశాలలో ఏర్పాటు చేసేందుకు డీఈవో నీ అభినందించిన
- జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్
- మెగా పిటిఎం ముఖ్య ఉద్దేశం పాఠశాలల్లో జరుగుతున్న ప్రతి కార్యక్రమం తల్లిదండ్రులకు తెలియాలి...
- పిల్లల ప్రగతి ఉపాధ్యాయులను తల్లిదండ్రులు తెలుసుకోవాలి
- కాకినాడ డీఈఓ పి రమేష్

**కాకినాడ మనసులో మాట డిసెంబర్ 5..** జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ఏ.పీ ఎస్ పి నందు జరిగిన తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశము 3.0 నందు ముఖ్య అతిథిగా కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ జిల్లా విద్యాశాఖ అధికారి పి.రమేష్ విచ్చేసేసారు. ఈ సమావేశంలో ఎస్పి బిందు మాధవ్ మాట్లాడుతూ ఈగల్ క్లబ్స్ జిల్లా లో ప్రతి పాఠశాల లోనూ ఏర్పాటు చేసినందుకు డీఈవో రమేష్ ని అభినందించారు. విద్యార్థులు డ్రగ్స్ కు దూరంగా ఉండాలని, ఎటువంటి ప్రలోభాలకు లొంగవద్దని డ్రగ్స్ గురించి వివరములు తెలిసినట్లయితే పోలీస్ వారికి తెలియజేయాలని వారి వివరములు గోప్యంగా ఉంచుతారని తెలిపారు .దేశం లో ఎక్కడ డిజిటల్ అరెస్ట్ వంటివి ఉండవని ఏదైనా సమస్య ఎదురైనప్పుడు పోలీసులను తప్పక సంప్రదించాలని ,సైబర్ క్రైమ్స్ పై ప్రజలందరూ అవగాహన కలిగి ఉండాలని, విద్యార్థిని విద్యార్థులు సమస్య ఎదురైనప్పుడు 1972 నెంబర్ ఫోన్ చేసి సంప్రదించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్ పి మాదకద్రవ్యాలకు యువత బానిస కావద్దని అందరిచే ప్రతిజ్ఞ చేయించారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా విద్యాశాఖ అధికారి పి రమేష్ మాట్లాడుతూ ఏపీఎస్పీ ఉన్నత పాఠశాల అన్ని సదుపాయాలతో ఉన్నదని, మెగాపిటిఎం యొక్క ముఖ్య ఉద్దేశ్యము పాఠశాలలో జరుగు ప్రతి కార్యక్రమం మీకు తెలియాలని , పిల్లల ప్రగతి ఉపాధ్యాయులతో చర్చించి తెలుసుకోవాలని, హెూలీ స్టిక్ ప్రోగ్రెస్ కార్డుల నందు విద్యార్థి మార్కులతోపాటు విద్యార్థి యొక్క అభిరుచులు ఆసక్తులు మొదలగు వాటిని కూడా తెలుసుకోవచ్చని, పదవ తరగతి పరీక్షల యందు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక తప్పనిసరిగా అమలు పరచాలని ప్రభుత్వం అందించే అన్ని సౌకర్యాలను వినియోగించుకోవాలని తెలియజేశారు . రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విద్యార్థుల పాఠాల రివిజన్ కు ఉపయోగపడే క్లిక్కర్ విధానాన్ని ప్రారంభించారు.
పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు, టి.ఎల్.ఎమ్ స్టాల్స్ సైన్స్ ల్యాబ్ నందు ప్రయోగాలు వంటివి ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం శ్రీనివాస్ విద్యా కమిటీ చైర్మన్ కర్రి దుర్గాదేవి సర్వ శిక్ష అభియాన్ అధికారి జోగి రెడ్డి , పూర్వ అధికారి చామంతి నాగేశ్వరరావు, ఎస్ఎంసి సభ్యులు, తల్లిదండ్రులు పాఠశాల ఇంచార్జి మూర్తి, జగదీష్, నాగేశ్వరరావు ,హరి , ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సామాజిక సేవలతోనే జీవితానికి సార్థకత

**విశ్రాంతి గ్రంథాలయ అధికారి చింతపల్లి సుబ్బారావు**



**కాకినాడ (మనసులో మాట) డిసెంబర్ 5..** సామాజిక సేవలతో కొందరు స్వచ్ఛంద సేవకులు తమ జీవితాలను సార్థకతం చేసుకుంటున్నారని గ్రంథాలయ విశ్రాంతి అధికారి చింతపల్లి సుబ్బారావు పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ స్వచ్ఛంద సేవకుల దినోత్సవం పురస్కరించుకుని జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు .పేదలకు దుప్పట్లు పంపిణీ, నిత్య అన్నదానం, ప్రాణాంతక వ్యాధిగ్రస్తులకు నిత్యవసర సరుకులు పంపిణీ, పేద విద్యార్థులకు పుస్తకాలు, రక్తదానం వంటి అనేక సేవా కార్యక్రమాలను స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్నాయని సుబ్బారావు తెలిపారు . ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ అడబాల రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో ఎం. వరలక్ష్మి, రాజేశ్వరి, పిల్లి నాగేశ్వరావు లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బుద్ధరాజు సత్యనారాయణ రాజు, ప్రసాద్ నాయుడు, రాజా తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ లో కేసుల సత్వర పరిష్కారం

**- న్యాయవాది కే.శ్రీరామరాజు**




**కాకినాడ (మనసులో మాట) డిసెంబర్ 5..** వివిధ కోర్టుల్లో ఉన్న కేసులపై తక్షణ పరిష్కారానికి లోక్ అదాలత్ లు దోహదం చేస్తున్నాయని న్యాయవాది కే .శ్రీరామరాజు పేర్కొన్నారు. స్థానిక బోట్ క్లబ్ ఉద్యానవనంలో వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. రాజీయోగమైన అన్ని క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, వాహన ప్రమాద బీమా కేసులు తదితర కేసులు లోక్ అదాలత్ లలో పరిష్కారం చేసుకోవచ్చని అన్నారు. డిసెంబర్ 13న జరిగే జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని శ్రీరామరాజు కోరారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ సంఘ అధ్యక్షులు అడబాల రత్న ప్రసాద్, కార్యదర్శి డాక్టర్ దాసరి శ్రీధర్, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సుబ్బారావు నగర్‌లో అగ్నిప్రమాదం

## - బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి





**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 5:** స్థానిక 49వ డివిజన్ సుబ్బారావు నగర్‌లో ప్రమాదవశాత్తు జరిగిన అగ్నిప్రమాదం విషయాన్ని తెలుసుకున్న రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ గారు సంఘటన స్థలానికి చేరుకుని బాధితులను పరామర్శించారు. బాధితులను పరామర్శించి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. తక్షణ సాయంగా వంట సామాగ్రి, నిత్యావసర వస్తువులను బాధిత కుటుంబాలకు అందించారు. ప్రభుత్వ పరంగా తగిన నష్ట పరిహారం బాధిత కుటుంబాలకు అందేలా చూడాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సూచించారు. కూటమి నాయకులు ఆయన వెంట ఉన్నారు.

# విద్యార్థుల బంగారు భవితకు కృషి చేస్తున్న ప్రభుత్వం

## -మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్ లో కమిషనర్ రాహుల్ మీనా



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 5:** విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం ప్రభుత్వం పనిచేస్తుందని కమిషనర్ రాహుల్ మీనా అన్నారు. వీరభద్రపురంలోని టౌన్ హైస్కూల్లో శుక్రవారం నిర్వహించిన మెగా పేరెంట్స్ - టీచర్స్ మీటింగ్ లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్, విద్యార్థులచే ప్రదర్శింపజేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ.. విద్యార్థి దశలో తల్లిదండ్రుల పట్ల గౌరవం, సమాజం పట్ల బాధ్యత పెంచేందుకు, విద్యార్థుల భవిష్యత్తుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయడానికి ఈ కార్యక్రమం ఉపకరిస్తుందన్నారు. పాఠశాల దేవాలయం వంటిదని.. ఇక్కడే చిన్నారుల ఆశలు, ఆశయాలకు పునాది పడుతుందన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు కల్పించామని, వీటిని సద్వినియోగం చేసుకుని జీవితంలో ఉన్నతంగా ఎదిగేందుకు కృషి చేయాలని సూచించారు. ఎవరైతే విద్యార్థి దశలో కష్టపడతారో.. వారు ఎప్పుడు విజయాలు సాధిస్తూ, ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని చెప్పారు. చిన్నారులకు మంచి భవిష్యత్తు అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం వినూత్న కార్యక్రమాలను ఆవిష్కరిస్తున్నట్లు కమిషనర్ తెలిపారు. కేవలం ప్రైవేట్ పాఠశాలల్లో మాత్రమే కనిపించే ప్రోగ్రెస్ రిపోర్టులు.. ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లోనూ హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులు రూపంలో అందిస్తున్నట్లు వెల్లడించారు. అలాగే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులను ఒక చోటకు చేర్చి చిన్నారుల సమగ్రాభివృద్ధి లక్ష్యంగా మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్ నిర్వహించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు కూడా ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు. పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు, ఇంటి దగ్గర విద్యార్థి ప్రవర్తన, విద్యార్థుల అభిరుచులు తదితర సమాచారాన్ని పంచుకునేందుకు ఈ ఆత్మీయ సమావేశం దోహదం చేస్తుందన్నారు. నాణ్యమైన విద్య, మౌలిక వసతులు, యూనిఫాం, పుస్తకాలు, మధ్యాహ్న భోజనం.. ఇలా ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను ఉపయోగించుకుని, లక్ష్యాల సాధనకు నిరంతరం శ్రమించాలని సూచించారు. అనంతరం అందరూ మధ్యాహ్న భోజనం చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఏ సూరిబాబు, విద్యార్థులు, తల్లిదండ్రులు, పేరెంట్స్-టీచర్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పండుగ వాతావరణంలో ఎంపీటీఎం

## - విద్యార్థుల భవిష్యత్తు కోసం - తల్లిదండ్రుల, గురువుల సమన్వయం అవసరం

## - రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి




**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 5:** రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి విద్యార్థులతో మమేకమయ్యారు. శుక్రవారం 'మెగా పేరెంట్ - టీచర్స్ మీటింగ్' (ఎంపీటీఎం) నిర్వహణలో భాగంగా ఆయన రాజమండ్రి రూరల్ ధవళేశ్వరం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, బాలికోన్నత పాఠశాలల్లో నిర్వహించిన కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులను ఉద్దేశించి..”ఎలా ఉన్నారు?, బాగా చదువుతున్నారా?, పుస్తకాలు, బ్యాగులు అందుకున్నారా?, వైద్య పరీక్షలు క్రమం తప్పకుండా చేస్తున్నారా?” అని ఆప్యాయంగా ప్రశ్నించగా విద్యార్థుల నుండి సంతృప్తికర సమాధానాలు వచ్చాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ సూచనల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాలను పండుగ వాతావరణంలో నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి విద్యార్థుల అభ్యాస దిశను నిర్ధేశించి, వారి ప్రతిభను వెలికి తీయాలని సూచించారు. సాధారణ వృత్తులలో ఉన్న తల్లిదండ్రుల పిల్లలు కూడా శ్రేష్ఠ ఫలితాలు సాధించడం ప్రేరణగా నిలుస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన బోధన, మౌలిక వసతులు, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనంతోపాటు ఇంటర్ విద్యార్థులకు కూడా భోజనం అందిస్తున్నామని చెప్పారు. విద్యార్థులతో కలిసి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో పాల్గొని ఆహార పదార్థాలు రుచి చూశారు. రాష్ట్ర వ్యాప్తంగా 16,240 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయడం, 4 వేల మందికి పదోన్నతులు ఇవ్వడం, పారదర్శక బదిలీలు అమలులో ఉన్నాయని వివరించారు. 67 లక్షల విద్యార్థులకు తల్లికి వందనం, 35 లక్షల 90 వేల మందికి విద్యా కిట్లు పంపిణీ చేశామని తెలిపారు. బాల్య వివాహాల నిర్మూలనపై విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు.

**అంతరిక్ష విజ్ఞానంలో మెరిసిన విద్యార్థిని జెస్సీ..**

**-ఎమ్మెల్యే గోరంట్ల ప్రత్యేక అభినందన**

ఎస్డీఎన్ఎక్స్, నాసా, నెహ్రూ ప్లానిటోరియం సంయుక్తంగా నిర్వహించిన స్పేస్ సైన్స్ గ్లోబల్ లెర్నింగ్ ఆపర్చ్యునిటీ లో చురుకైన పాత్ర పోషించి, అంతరిక్ష విజ్ఞానం లో ప్రతిభ చాటిన విద్యార్థిని కందుల జెస్సీ ను ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి ప్రత్యేకంగా అభినందించారు. నాసా నిపుణులతో కలిసి రాకెట్, స్టీమ్ ఆవిష్కరణలు, అంతరిక్ష అన్వేషణ గురించి నేర్చుకుని ఈ ప్రాంతానికి గర్వకారణంగా నిలిచారని ప్రశంసించారు. భవిష్యత్తు అంతరిక్షాన్ని తాకాలని ఆశీర్వదించారు. ఎంపీడీఓ ఆర్మ్‌స్ట్రాంగ్, ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లితండ్రులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





### ఎస్.ఎఫ్.ఐ రాష్ట్ర మహాసభలను

# జయప్రదం చెయ్యాలి

## - ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి పి సత్యం

**ఏలేశ్వరం (మనసులో మాట) డిసెంబర్ 5..** భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్.ఎఫ్.ఐ) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ఎస్.ఎఫ్.ఐ నాయకులు శుక్రవారం స్థానిక ఏలేశ్వరం డిగ్రీ కళాశాల వద్ద గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్.ఎఫ్.ఐ జిల్లా సహాయ కార్యదర్శి. పి సత్యం మాట్లాడుతూ....ఈ నెల 12,13,14 తేదీలలో తిరుపతిలో జరిగే రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి విద్యారంగాన్ని సరిగ్గా పట్టించుకోవడం లేదని, స్త్రీ శక్తి పథకం పెట్టి బస్సుల సంఖ్య పెంచలేదని దీనివలన విద్యార్థులు కాలేజీలకు వెళ్ళేటప్పుడు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, విద్యార్థులకు బస్సులు సరిపోవడం లేదని విమర్శించారు. నూతన విద్యావిధానం వల్ల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని కావున తక్షణమే నూతన విద్యావిధానాన్ని రద్దుచేయాలని, రాష్ట్రంలో జీ.ఓ నంబర్ 77 ను రద్దు చేసి పీజీ విద్యార్థులకు కూడా ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో చాలా మంది విద్యార్థులు పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ పడక ఇబ్బందులు పడుతున్నారన్నారు. అన్ని సమస్యల పరిష్కారం కోసం భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్.ఎఫ్.ఐ) నిరంతరం పోరాడుతుందన్నారు.

తిరుపతిలో జరిగే రాష్ట్ర మహాసభలను విద్యార్థులు జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ జిల్లా కమిటీ సభ్యులు విఫెన్ కుమార్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

### నగరంలో రోడ్లపై తిరుగుతున్న పశువులపై

# ప్రత్యేక డ్రైవ్

## పశువుల యజమానులపై కఠిన చర్యలు

## - కలెక్టర్ ఆదేశాలు



**కాకినాడ(మనసులో మాట), డిసెంబర్ 5:** కాకినాడ నగరంలో రోడ్లపై తిరుగుతున్న ఎద్దులు, ఆవులు, గేదెల వల్ల వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, ఈ సమస్యపై వచ్చిన ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ శణ్మోహన్ ఆదేశాల మేరకు నగరంలో ప్రత్యేక డ్రైవ్‌ను ప్రారంభించారు. పలుమార్లు నోటీసులు జారీ చేసినప్పటికీ పశువుల యజమానులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో చర్యలు తప్పని పరిస్థితి ఏర్పడినట్లు కార్పొరేషన్ అధికారులు వెల్లడించారు.

శుక్రవారం నుండి నగర పాలక సంస్థ ఇన్చార్జి కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ సూచనలతో రహదారులపై సంచరిస్తున్న పశువులను పట్టి జంతు ఆశ్రయ కేంద్రాలకు తరలించే ప్రక్రియ ప్రారంభమైంది. ప్రారంభ దశలో విద్యుత్‌నగర్‌లోని నాన్సీ వీధిలో తిరుగుతున్న పశువులను శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ దుర్గారావు పర్యవేక్షణలో శానిటేషన్ సిబ్బంది తోలుకొని ఎస్.పి.సి.ఎకు తరలించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ మాట్లాడుతూ, “నగరంలో రోడ్లపై తిరుగుతున్న జంతువుల సమస్యను నిర్మూలించేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టామన్నారు. పశువులను తక్షణమే పట్టుకుని జంతు ఆశ్రయ కేంద్రాలకు తరలించడం జరుగుతుందన్నారు. .నగర ప్రజల భద్రత, రహదారి రవాణా సమస్యలను దృష్టిలో ఉంచుకొని చర్యలు మరింత వేగవంతం చేయనున్నట్లు ఇంచార్జ్ కమిషనర్ ఎన్ వి వి సత్యనారాయణ తెలిపారు. నగరవ్యాప్తంగా ఈ డ్రైవ్ కొనసాగుతుందన్నారు.



# పురుగే వణికిస్తుంది

## - లక్షణాలు కనిపిస్తే డాక్టర్ని సంప్రదించండి -

**ముమ్మిడివరం(మనసులో మాట) డిసెంబరు 5:** కంటికి కనిపించని చిన్న పురుగు ప్రజలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. పచ్చని పొదల్లో దాగి ఉన్న కీటకం కాటు వేసి మంచాన్ని పట్టిస్తోంది. సాధారణ జ్వరం వస్తే చాలు ప్రజలు హడలిపోతున్నారు. ఓ వైపు మారుతున్న వాతావరణం, మరోవైపు విజృంభిస్తున్న స్క్రబ్ టైఫస్ కేసులు ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నాయి. డా. బీ. ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా లో గడచిన 11 నెలల్లో ఈ వ్యాధి 177 మంది కి పరీక్షలు నిర్వహించగా 17 కేసులు నమోదయ్యాయని వీరికి సకాలంలో వైద్యం అందించడం తో పూర్తిగా కోలుకున్నారని ప్రస్తుతం ఈ జిల్లా లో ఈ వ్యాధి కి సంబంధించిన కేసులు ఏమి లేవని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎం. దుర్గారావు దొర తెలిపారు.

**అసలేంటీ వ్యాధి:**

నల్లి జాతికి చెందిన 'ట్రాంబికులిడ్ మైట్స్' అనే కంటికి కనిపించని చిన్న కీటకాలు కుట్టడం ద్వారా ఈ వ్యాధి సోకుతుంది. ఇవి పొదలు, గడ్డి ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ఉంటాయి. ఈ కీటకం కుట్టినప్పుడు 'ఓరియాంటియా సుత్సుగముషి'అనే బ్యాక్టీరియా మనిషి శరీరంలోకి ప్రవేశిస్తుంది. ఆగస్టు నుంచి ఫిబ్రవరి మధ్య కాలంలో వీటి ఉధృతి ఎక్కువగా ఉంటుంది. పొలాల్లో లేదా చెట్ల పొదల్లో పనిచేసే వారు కాళ్లకు, చేతులకు పూర్తిగా దుస్తులు ధరించాలి. ఇంటి పరిసరాల్లో బ్లీచింగ్ పౌడర్ లేదా యాంటీ-ఇన్సెక్టిసైడ్స్ స్ప్రే చేయాలి. పిల్లలు పార్కులు లేదా మైదానాల్లో ఆడుకునేటప్పుడు కీటకాలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. సాధారణ జ్వరం.. మందులకు తగ్గకుండా 3 రోజులకు మించి ఉంటే వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలి.

**మరణాలు లేవు:**

జిల్లాలో స్క్రబ్ టైఫస్ కేసులు నమోదవుతున్నప్పటికీ.. ఇప్పటి వరకు ఈ వ్యాధి వల్ల ఒక్క మరణం కూడా సంభవించలేదు. 2025లో ఇప్పటి వరకు 17పాజిటివ్ కేసులు వచ్చాయి. డాక్సిసైక్లిన్, అజిత్రోమైసిన్ వంటి మందులతో దీనిని సులభంగా నయం చేయవచ్చు. అయితే డాక్టర్ సలహా మేరకు మాత్రమే మందులు వాడాలి. ఇంటి పరిసరాల్లో పొదలు లేకుండా శుభ్రం చేసుకోవాలి. జ్వరం వస్తే సమీపంలోని పీహెచ్‌సీ ఉచితంగా పరీక్షలు చేయించుకోవచ్చు. ఈ కీటకం కుట్టిన వెంటనే ఎలాంటి నొప్పి ఉండకపోవచ్చు. కానీ కుట్టిన 6 నుంచి 21 రోజుల్లో వ్యాధి లక్షణాలు బయటపడతాయి. కీటకం కుట్టిన చోట శరీరంపై మచ్చ, దద్దుర్లు ఏర్పడతాయి. ఇది ఈ వ్యాధిని గుర్తించడానికి ప్రధాన సూచిక. తీవ్రమైన జ్వరం, చలి, వణుకు, తలనొప్పి, కండరాల నొప్పులు, పొడి దగ్గు, జీర్ణ సమస్యలు ఉంటాయి. సరైన సమయంలో చికిత్స అందకపోతే శ్వాస సంబంధిత సమస్యలు, మెదడు వాపు, మూత్రపిండాల వైఫల్యం వంటి తీవ్ర పరిణామాలకు దారితీసి ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఉంది. మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ పరీక్షల్లో నెగటివ్ వచ్చి, జ్వరం తగ్గకపోతే తప్పనిసరిగా ఎలిసా పరీక్ష ద్వారా స్క్రబ్ టైఫస్‌ను నిర్ధారించుకోవాలి. ప్రస్తుతం కేజీహెచ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రైవేట్ ఆసుపత్రుల్లో స్క్రబ్ టైఫస్ కేసులు నమోదవుతున్నాయి. అన్ని ఆసుపత్రుల గణాంకాల ప్రకారం దాదాపు 200 మందికి పైగా పాజిటివ్ కేసులు వచ్చినట్లు సమాచారం. అయితే, బాధితులకు సకాలంలో వైద్యం అందించి డిశ్చార్జ్ చేస్తుండటంతో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని సమాచారం

# ప్రజా సమస్యలపై పోరాడండి

# పార్టీని బలోపేతం చేయండి

## రాజకీయ ప్రత్యామ్నాయాన్ని సిద్ధం చేయండి

## - సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జీ ఈశ్వరయ్య




**రాజమహేంద్రవరం (మనసు లో మాట), డిసెంబరు 5:** గ్రామ గ్రామాన్నా అనేక ప్రజా సమస్యలు నెలకొని ఉన్నాయని, ఆ సమస్యలను గుర్తించి వాటిపై పోరాటాలు చేయాలని తద్వారా పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జూ ఈశ్వరయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం మధ్యాహ్నం స్థానిక సీపీఐ కార్యాలయంలో తూర్పు గోదావరి జిల్లా విస్తృత సమితి సమావేశం సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కే రాంబాబు అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జీ ఈశ్వరయ్య మాట్లాడుతూ పార్టీ శతాబ్దిక పోరాట గాథలు, కార్మిక-రైతు ఉద్యమాల్లో చేసిన త్యాగాలను స్మరించుకునే విధంగా భారీ ఎత్తున ప్రజలను సమీకరించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా కార్యకర్తలు, ప్రజాసంఘాలు, కార్మిక వర్గాలు పెద్ద ఎత్తున సభకు తరలి రావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ఈశ్వరయ్య తీవ్ర విమర్శలు గుప్పించారు. ఎన్నికల సమయంలో నిరుద్యోగ యువత, రైతులు, విద్యా రంగానికి చేసిన హామీల్లో ఏ ఒక్కటీ అమలు కావడం లేదన్నారు. పేదలకు పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీలిచ్చి రెండు సంవత్సరాలు గడిచినా ప్రభుత్వం దానిపై ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడం దారుణమన్నారు. బడ్జెట్‌లో ఒక రూపాయి కూడా కేటాయించకపోవడం పేదలపై తెరచాప ద్రోహమని అన్నారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు తాటిపాక మధు, జిల్లా కార్యదర్శి రేఖ భాస్కరరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు వీ కొండలరావు, పీ లావణ్య, కే శ్రీనివాస, సప్ప రమణ, పీ త్రిమూర్తులు, అల్లం వెంకటేశ్వరావు, నల్ల రామారావు, పీడీ బాబు, రెడ్డి రమణ, ఎం ప్రసాద్, నాగరాజు, పంతం నాగేశ్వరావు, జట్ల సంఘం నేత పీ సత్యనారాయణ , కొండావతి, దుర్గమ్మ పాల్గొన్నారు.

# మేలైన యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు



**కాజులూరు, మనసులో మాట, డిసెంబరు 5** మేలైన యాజమాన్య పద్ధతులతో వరి సాగు చేసినట్లయితే అధిక దిగుబడులు సాధించ వచ్చునితెలిపారు. శుక్రవారం తర్లంపూడి గ్రామంలో వ్యవసాయ శాఖ వారిచే పొలంబడి క్షేత్ర దినోత్సవం నిర్వహించడం జరిగింది . 14 వారాలు పాటు నిర్వహించిన పొలంబడి ముగింపులో కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి వారి అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు తమ స్పందన తెలియజేస్తూ పొలంబడి ద్వారా ఎరువులు మరియు పురుగుమందులు ఖర్చులు సుమారు ఎకరాకు 5000 నుండి 6000 రూపాయల వరకు పెట్టుబడి ఆదా అయిందని, అలాగే పొలంబడి యొక్క విశిష్టతను మరియు ముఖ్య ఉద్దేశాన్ని రైతులకు వ్యవసాయ అధికారి అశోక్ స్వయంగా వివరించారు. ఇటువంటి విస్తరణ కార్యక్రమం రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందని రైతులు హర్షం వ్యక్తం చేశారు. మారుతున్న ఆహారపు అలవాట్లు అనుసరించి రైతులు కూడా వ్యవసాయంలో ఎరువులు మరియు పురుగు మందుల వాడకం తగ్గించి వ్యవసాయం చేయాలని వ్యవసాయ అధికారి వి. అశోక్ సూచించారు. ఈ కార్యక్రమంలో మామిడాడ ఎంపీటీసీ గొల్లపల్లి సింహాద్రి , ఏ ఈ ఓ లు ప్రశాంత్, శ్రీనివాస్ వర్మ, రైతులు వీరబోయిన వెంకట్రావు, పెంకే అప్పారావు, కొండమూరి భద్ర రావు, కొండమూరి నరేష్ వ్యవసాయ అసిస్టెంట్ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజా దర్బార్



**కాకినాడ (మనసులో మాట), డిసెంబరు 3:** ప్రజా సమస్యలు పరిష్కరించి దిశగా ప్రజా దర్బార్ను నిర్వహించడం జరుగుతుందని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు కార్యాలయం ఇంచార్జ్ మేకా లక్ష్మణ్ మూర్తి తెలిపారు. శుక్రవారం జరిగిన 33వ వారం ప్రజాదర్బార్ కు ప్రజలు భారీ సంఖ్యలో హాజరై తమ సమస్యలను పరిష్కరించాలంటూ అర్జీలు సమర్పించారు. రీయింబర్స్‌మెంట్, పింఛన్లు, తల్లికి వందనం వంటి పలు సమస్యల పరిష్కారం కోసం ప్రజలు రాజ్యసభ సభ్యుల కార్యాలయాన్ని ఆశ్రయించారు. ఈ సందర్భంగా కార్యాలయం ఇంచార్జ్ మేకా లక్ష్మణ్ మూర్తి మాట్లాడుతూ ప్రజల్లో నమ్మకం కలిగించే విధంగా రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు కార్యాలయంలో ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కార్యక్రమం విస్తృత స్పందనను పొందుతుందన్నారు. రేషన్ కార్డులు, సీఎం రిలీఫ్ ఫండ్, ఫీజు . వచ్చిన అర్జీలను కార్యాలయ సిబ్బంది స్వీకరించి సంబంధిత శాఖలకు పంపించి, పరిష్కార దిశగా చర్యలు ప్రారంభించినట్లు కార్యాలయ ఇన్‌ఛార్జ్ మేకా లక్ష్మణమూర్తి తెలిపారు. అంతేకాకుండా కాకినాడ జిల్లాలోని సమస్యలను రాజ్యసభ సభ్యులు సాన సతీష్ బాబు రాజ్యసభలో చర్చిస్తుండడంతో జిల్లావాసులు హర్షన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు.ఈ వారం మొత్తం 20 అర్జీలు వచ్చినట్లు, అందులో 7 అర్జీలను వెంటనే అధికారులు స్పందించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు న్యూటన్ ఆనంద్, జున్నూరు బాబ్జి, హరి, కొండబాబు, కామెడీ దశరథ్ డిఆర్యసిసి సభ్యులు ముత్యాల అనిల్, ఐటిడిపి పాలిక సతీష్ తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభుత్వ ధ్యేయం

### - ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ



**ఏలేశ్వరం (మనసులో మాట) డిసెంబర్ 5..** కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం పెద్దనాపల్లి గ్రామంలో మండల పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి బుజ్జి ఆధ్వర్యంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమల్లో ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా ముఖ్య అతిదిగా శుక్రవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్దనాపల్లి గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, జనసేన నాయకులు మేడిశెట్టి బాబి, కూటమి పార్టీ శ్రేణులకు గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. పెద్దనాపల్లి గ్రామము నుండి చిన్నింపేట జాతీయ రహదారి వరకూ 1.35 కోట్ల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించనున్న బిటి రోడ్ పనులకు ఎమ్మెల్యే సత్యప్రభ కొబ్బరి కాయ కొట్టి శంకుస్థాపన చేశారు. 10 లక్షల రూపాయల వ్యయం లో గ్రామపంచాతీ నిధులతో నిర్మించనున్న పంచాయతీ కార్యాలయం కాంపౌండ్ వాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే సత్యప్రభ, స్థానిక నాయకులు సమక్షంలో శంకుస్థాపన చేశారు.గ్రామంలో యం జి, ఎన్. ఆర్. ఇ.జి. ఈ.ఎస్ 15 లక్షల రూపాయల నిధులతో నూతనముగా నిర్మించిన సి. సి రోడ్ ను ఆమె ప్రారంభించారు. స్థానిక ఆదియాంధ్ర కాలనీలో 75 వేల రూపాయల వ్యయంతో నిర్మించిన మినీ వాటర్ ట్యాంక్ ను కూడా ఆమె గ్రామ ప్రజలు కూటమి శ్రేణులు సమక్షంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ గ్రామాల అభివృదే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు.ప్రత్తిపాడు నియోజకవర్గంలో ప్రతి గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దుతామని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బుద్ధ సూర్యప్రకాశరావు. ఎంపీటీసీ బుద్ధ సత్యవతి, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు జ్యోతుల పెదబాబు, సూతి భూరయ్య, పెంటకోట మోహన్, చిక్కాల లక్ష్మణరావు. పసల సూరిబాబు,అవసరాల సూర్య ప్రకాష్, రావు, దనేకుల భద్రరావు, అదృష్టదీపుడు, బస్సా ప్రసాద్, మైరాల కనకారావు, నూకతాతీ ఈశ్వరుడు, ఎంపీడీవో రవికుమార్ వర్మ, డిప్యూటీ ఎంపీడీవో రామరాజు వర్మ, ఎమ్మార్వో.కే కుసరాజు, పలువురు అధికారులు కూటమి శ్రేణులు హాజరయ్యారు.

## తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం



**ఎటపాక ( మనసులో మాట), డిసెంబరు 5:** ఎటపాక మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం గౌరిదేవిపేట, నందిగామ, నెల్లిపాక, ఎటపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు మరియు ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం (మెగా 3.0 పేరెంట్స్ – టీచర్స్) ఘనంగా నిర్వహించారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశానికి ప్రభుత్వ పాఠశాలలన్నీ సందడి వాతావరణం సంతరించింది. గౌరీదేవి పేట జిల్లా పరిషత్ పాఠశాలకు ముఖ్య అతిథులుగా ఎటపాక వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు, టిడిపి మండల అధ్యక్షుడు బొల్లా పుల్లయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్య వ్యవస్థను పూర్తి ప్రక్షాళన దిశగా తీసుకువెళ్తున్నారని అన్నారు. అలాగే విద్యార్థిని విద్యార్థులకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యామిత్ర కిట్లు డొక్కా మాణిక్యమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా ప్రత్యేకంగా సన్నబియ్యం ఆరోగ్యకరమైన పౌష్టికాహారం అందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. విద్యార్థులు గురువుల పట్ల క్రమశిక్షణతో బాధ్యతగా ఉండాలని గురువులు చెప్పే పాఠాలపై విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. టిడిపి ఎటపాక మండల అధ్యక్షులు బొల్లా పుల్లయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఎటువంటి రాజకీయ ప్రమేయం లేకుండా విలువలతో కూడిన విద్యను బోధించడం జరుగుతుందని , విద్యార్థులు అసాంఘిక కార్యకలాపాలపై దృష్టి సారించకుండా , మంచిగా విద్యనభ్యసించి వృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సరియం రాజులు , ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు , సర్పంచ్ శివ కనకరాజు , ఉపసర్పంచ్ నరసింహారావు , టిడీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు అమరవరపు రాము , స్థానిక వైద్యాధికారులు డా.దేవీనాగ్ , డా.శ్రీలక్ష్మి , పోస్ట్ మాస్టర్ చిలుకూరు శ్రీనివాసరావు , వార్డెన్ , గ్రామ పెద్దలు , పేరెంట్స్ , విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కేంద్ర కారాగారాన్ని సందర్శించిన సీనియర్ సివిల్ జడ్జి





**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 5:** తూర్పు గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఎన్ శ్రీలక్ష్మి శుక్రవారం రాజమహేంద్రవరం కేంద్ర కారాగారాన్ని సందర్శించారు.

కారాగారంలోని ఆహార ప్రమాణాలు, ఖైదీలకు లభ్యమవుతున్న వైద్య-ఆరోగ్య పరమైన సదుపాయాలు, శుభ్రత తదితర అంశాలను ఆమె పరిశీలించారు. అనంతరం ఖైదీలతో మాట్లాడి వారికి లభించే న్యాయ సహాయంపై అవగాహన కల్పించారు. ఖైదీల తరఫున ఉచితంగా వాదించేందుకు న్యాయవాదుల సేవలు కావాలన్నా, బెయిల్ పిటీషన్లు లేదా పై కోర్టుల్లో అప్పీలు వేయాలన్నా ఒక్క రూపాయి ఖర్చు లేకుండా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సహకరిస్తుందని ఆమె స్పష్టం చేశారు. ఇందు కోసం పారా లీగల్ వాలంటీర్లు అందుబాటులో ఉంటారని, తమ అర్జీలను వారి ద్వారా సమర్పించాలని సూచించారు. అదే విధంగా ముద్దాయిలు, ఖైదీల న్యాయ పరిరక్షణ కోసం పనిచేస్తున్న లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సేవలను ఖైదీలు తప్పని సరిగా వినియోగించుకోవాలన్నారు. న్యాయ సహాయం ప్రతి వ్యక్తి హక్కని, ప్రభుత్వం ఈ సేవలను అందుబాటులోకి తెచ్చిందని జడ్జి ఎన్ శ్రీలక్ష్మి పునరుద్ఘాటించారు.

## ఉచిత ఇసుక పాలసీకి అనుగుణంగా త్రవ్వకాలు చేపట్టాలి - కలెక్టర్



**అమలాపురం (మనసులో మాట) డిసెంబరు 5:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఉచిత ఇసుక పాలసీకి అనుగుణంగా ఇసుక త్రవ్వకాలు, రవాణా మరియు పంపిణీ ప్రక్రియలను పారదర్శకంగా, సమర్థవంతంగా చేపట్టి ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఇసుక సరఫరా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ కమిటీ సభ్యులకు సూచించారు. శుక్రవారం స్థాని కలెక్టరేట్ నందు జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమా వేశం కమిటీ సభ్యులతో జిల్లా కలెక్టర్ మరియు చైర్మన్ ఆర్ మహేష్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. దీనిలో ప్రధానంగా ప్రస్తుత ఇసుక నిల్వలు, ఇప్పటి వరకు నిర్వహించిన లావాదేవీలు,ఆన్లైన్ బుకింగ్ వ్యవస్థ, రవాణా నియం త్రణ, అక్రమ తవ్వకాలపై చర్యలు వంటి అంశాలపై కమిటీ సభ్యులతో సమీక్ష నిర్వహిం చారు . మ్యాప్ లో ఆధారంగా ఇసుక నిల్వలు ఉన్న ప్రాంతాలను గుర్తించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ రంగాన్ని అవసరాలను దృష్టిలో ఉంచుకొని పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత నిస్తూ, ప్రభుత్వ మార్గదర్శ కాలు మరియు చట్టాల ప్రకారం సక్రమంగా చర్యలు తీసుకో వడమే కమిటీ ప్రధాన ధ్యేయమన్నారు.ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో ఇసుక నిర్వహణ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని జిల్లా కలెక్టర్ సూచిం చారు. ప్రస్తుతం స్టాక్ యార్డ్ లలో ఉన్న ఇసుక నిల్వలను సమీక్షించి అనుమతులతో కొనసాగుతున్న 9 ఇసుక రీచులను ఈనెల 15 వ తేదీ నుండి తిరిగి ఇసుక తవ్వకాలు పున: ప్రారంభిం చాలని ఆయన భూగర్భ గనుల శాఖ అధికారులు ఆదేశించారు. భవన నిర్మాణ రంగాలకు ఎటు వంటి ఇబ్బంది లేకుండా ఇసుకను సజావుగా సరఫరా చేయాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రభుత్వ రంగంలో ఉన్న అన్ని నిర్మాణ రంగ భవన కార్మికుల ఉపాధిని నిరంత రాయంగా కొనసాగించేలా ఇసుకను సరఫరా చేయాలని సూచిం చారు. గోదావరి నది ప్రాంతాలలో డ్రోన్ సర్వే ఆధారంగా ఇసుక నిల్వలను గుర్తించి పరిశీలన బృందాలు ఎంత స్థాయిలో ఇసుక నిల్వలు ఉన్నాయో పర్యవేక్షించాలని ఆదేశించారు . ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నిశాంతి, గనులు భూగర్భ శాఖ ఏడి ఎల్ వంశీధర్ రెడ్డి, రహదారులు భవనాల శాఖ పర్యవేక్షకు ఇంజనీర్ బి రాము, భూగర్భ జల శాఖ ఏడి ప్రత్యూష, ఆర్టీవో డి శ్రీనివాసరావు, డిపిఓ శాంత లక్ష్మి ఆర్డబ్ల్యూఎస్ పర్యవే క్షక ఇంజనీర్ ఏవీఎస్ రాజన్, జి ఎస్ డబ్ల్యూ ఎస్ కోఆర్డినేటర్ సువిజయ్ పాల్గొన్నారు.

## విద్యార్థులు సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలి



**కపిలేశ్వరపురం (మనసులో మాట) డిసెంబర్ 5..** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు డిసెంబర్ 5వ తేదీ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా,కపిలేశ్వరపురం మండలం పరిదిలో గల ప్రభుత్వ పాఠశాలలు లో మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కపిలేశ్వరపురం మండలం లోని కోరుమిల్లి,కపిలేశ్రపురం, చిన్న కోరుమిల్లి తదితర అన్ని గ్రామాలలో గల ప్రభుత్వ పాఠశాలలు లో నిర్వహించిన ఆత్మీయ సమావేశానికి విద్యార్థులు తల్లితండ్రులు పాల్గొని, విద్యార్థులు వికాసం పై ఉపాధ్యాయులు తో చర్చించారు. మానసిక, ఆరోగ్యం పై ప్రతికూల ప్రభావం చూపే స్మార్ట్ ఫోన్లు ను విద్యార్థులు కు దూరం పెట్టాలని ఉపాధ్యాయులు తల్లి తల్లిదండ్రులు కు విజ్ఞప్తి చేశారు. ప్రాథమిక విద్యదశ నుండి విద్యార్థులుకు విజ్ఞానం తో పాటు నైపుణ్య శిక్షణ ఇవ్వాలి అని పేరెంట్స్ ప్రభుత్వానికి సూచించారు. విద్యార్దులు ఆటపాటలు తో మెగా పేరెంట్స్ ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం ఉత్సాహభరితంగా సాగింది. తల్లితండ్రులు తో సహ ఈ ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ప్రతీ ఒక్కరూ పాఠశాలలో భోజనం చేశారు.తల్లి తండ్రులు బడి వైపు ఒక అడుగు వేయాలనే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని పేరెంట్స్ స్వాగతించారు.ఈ ఆత్మీయ సమ్మేళనంలో హెచ్ ఎమ్ లు గంటా రామారావు, శ్రీనివాస్, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్ పర్సన్ లు తుట్టుపు నాగవల్లి, సత్యవోలు వీర వెంకట సత్య నారాయణ, వైస్ చైర్మన్ కర్రి దుర్గారావు,ఉపాధ్యాయులు, వెంకటేశ్వర రావు, విజయానంద,అంగన్వాడీ కార్యకర్తలు, ఏ ఎన్ ఎమ్ లు, ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

## కిర్లంపూడి హై స్కూల్లో మెగా పేరెంట్స్ మీటింగ్ 3.0

### - కార్యక్రమంలో పాల్గొన్న తుమ్మలపల్లి రమేష్, జ్యోతుల నవీన్






**కిర్లంపూడి (మనసులోమాట) డిసెంబరు 5..**విద్యార్థులు భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దడానికి మెగా పేరెంట్స్ మీట్ కార్యక్రమం చక్కని వేదిక అని జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ అన్నారు.మండలం కేంద్రమైన కిర్లంపూడి కొక్కొండ రామ శేషగిరి రావు పంతులు ఉన్నత పాఠశాలలో జరిగిన మెగా పేరెంట్స్ మీటింగ్ 3.ఓ కార్యక్రమంలో జ్యోతుల నవీన్, స్థానిక నాయకులు,ఇతర అధికారులతో, కలిసి పాల్గొన్నారు. జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్. మాట్లాడుతూ నియోజకవర్గం లోనే కిర్లంపూడి హైస్కూల్ ప్రత్యేకమైనదన్నారు. కిర్లంపూడిలో చాలా ప్రైవేటు స్కూల్స్ ఉన్నప్పటికీ ఈ హై స్కూల్లో సుమారుగా 700 మంది విద్యార్థులు చదవడం గొప్ప శుభ పరిణామం అని ఆయన తెలిపారు.విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో మెగా పీటీఎం 3.0 కార్యక్రమాన్ని సీఎం చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్ర వ్యాప్తంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమం ద్వారా తల్లిదండ్రులు తమ పిల్లల విద్య,ఆరోగ్యం ఇతర అంశాలను ఉపాధ్యాయులతో కలిసి కూర్చుని చర్చించుకునేందుకు చక్కని అవకాశమని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క తల్లితండ్రి సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోట రవి,తోట గాంధీ,ప్రత్యేక అధికారు లు సత్యనారాయణ,బి శ్రీనివాస రెడ్డి, ఎంఈఒ టి జోసెఫ్,ఎంపిడివో బి.హరికృష్ణ, హెచ్ ఏం రమణి కుమారి, సర్పంచ్ గుడాల శ్రీలత రాంబాబు,నాయకులు గంధం ప్రభాకర్, బోండా రమణ, బోండా నంది బాబు, దాడి చిన్న బుజ్జి,చదరం చంటిబాబు, ఆళ్ల బాబులు నాగబోయిన శివ, సత్యనారాయణ, చిక్కాల కల్కి భగవాన్ ,మేడిబోయిన శ్రీను, మేడిబోయిన గంగా, అంకం ఓం కృష్ణ, పాలెం బాబీ, రేవూరి శ్రీను,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే కూటమి ప్రభుత్వ కట్టుబాటు

### - రాష్ట్ర టిడిపి కార్యదర్శి గుత్తుల సాయి



**ఐ. పోలవరం,(మనసులో మాట) డిసెంబర్ 5..** ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి సీఎం చంద్రబాబు ప్రభుత్వం ప్రజాదర్బార్ను ఏర్పాటు చేసిందని రాష్ట్ర టిడిపి కార్యదర్శి , నరసాపురం నియోజకవర్గ టిడిపి పరిశీలకులు గుత్తుల సాయి అన్నారు. ఆయన మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానందుతో కలిసిమురమళ్ల కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల వేదిక ప్రజాదర్బార్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజలు నేరుగా అర్జీలను స్వీకరించారు. ప్రజలు తమ సమస్యలను నాయకులకు ప్రజాదర్బార్లో వివరించారు. ప్రజా దర్బార్లు ఇచ్చిన ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఎంతో మంచి ఆశయంతో ఈ కార్యక్రమాన్ని ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ప్రజల నుండి విశేష స్పందన ప్రజాదర్బార్లకు లభించడంతోపాటు ప్రతి సమస్య పరిష్కారం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు శ్రీ చెల్లి వివేకానంద , తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీ గుత్తుల సాయి , ఐ. పోలవరం మండల అధ్యక్షుడు సాగిరాజు సూరిబాబు రాజు , మురమళ్ళ సొసైటీ అధ్యక్షులు పలివెల త్రినాధరావు,చోడిశెట్టి రాంబాబు, మురమళ్ళ టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు గంజా శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



## విద్యా కమిటీ చైర్మన్ ఎన్నిక

**ముమ్మిడివరం(మనసులో మాట) డిసెంబరు 5:** ముమ్మిడివరం మండలం కొత్తలంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ గా జైను లక్ష్మణ కుమార్ శుక్రవారం ప్రమాణస్వీకారం చేశారు. డైరెక్టర్ లు గా మోకా రాజు,దొంగ గోపాల కృష్ణ, మట్టపర్తి లక్ష్మి లు ఎన్నికయారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు పెద్దిరాజు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను తయారు చేయాలని సామాన్యుడికి సైతం కార్పొరేట్ స్థాయిలో ఉచిత విద్య అందించాలని ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని అన్నారు. ఈసమావేశం లో కొత్తలంక ఎంపీటీసీ గీసాల దుర్గ చంద్రరావు,వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్, వీపూరి నాగరాజు,మాజీ సర్పంచ్ గుత్తుల మల్లికార్జున రావు, తోలేటి రాంబాబు,నడిమింటి సూర్య భాస్కరం, దాసరి గంగాధర్ రావు,జంగారెడ్డి రమేష్,దూడలస్వామి, బీర శివ,మట్టా గోవిందు, వంగా సీతారామ్, మందూరి బుజ్జి, సామంతకుర్తి సుబ్బారావు పోలిశెట్టి సత్యనారాయణ పోలిశెట్టి వీరబాబు లతో పాటు కూటమి నాయకులు, స్కూల్ ప్రధానోపాధ్యాయులు, గోవర్ధన్ గిరి ఉపాధ్యాయలు, కాశి బాబాయ్, కే.పెద్దిరాజు, గంగుల సురేష్, మెండి శ్రీనివాస్, సోమరాజు, నాగులాపల్లి శ్రీనివాస్,సుజాత,లక్ష్మి బాయి, బేబి పద్మజ,వల్లీ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

### సచివాలయాలకు వచ్చే ప్రజలతో

## మర్యాదగా వ్యవహరించాలి

### - 44వ వార్డు సచివాలయంలో ఆకస్మిక తనిఖీలు
### - ఇన్‌చార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ



కాకినాడ(మనసులో మాట), డిసెంబర్ 5: వివిధ సేవల కోసం సచివాలయాలను సందర్శించే ప్రజలతో మర్యాదపూర్వకంగా, బాధ్యతతో వ్యవహరించాలని నగర పాలక సంస్థ ఇన్‌చార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ సూచించారు. శుక్రవారం మధ్యాహ్నం ఆయన మెహర్ నగర్‌లోని 44వ వార్డు సచివాలయాన్ని ఆకస్మికంగా పరిశీలించారు. పర్యటనలో భాగంగా సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించిన కమిషనర్, ప్రజలకు మెరుగైన సేవలను అందించేందుకు సిబ్బంది శ్రద్ధ వహించాలని ఆదేశించారు. సచివాలయంలో పనిచేస్తున్న ఏఎన్ఎంను పలకరించిన ఆయన, డివిజన్ పరిధిలో ఆరోగ్య పరిస్థితులు, సీజనల్ వ్యాధుల ప్రబలింపు వంటి అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. ప్రస్తుత కాలంలో సీజనల్ వ్యాధులు పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ అప్రమత్తం చేయాలని వైద్య సిబ్బందికి సూచించారు. అలాగే సచివాలయానికి వచ్చే ఫిర్యాదులను ఆలస్యం చేయకుండా త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.

## బెల్లంకొండలో రబీ డ్రై సోయింగ్ కిట్ల పంపిణీ




**పల్నాడు, డిసెంబర్ 5, (మనసులో మాట):** బెల్లంకొండ రైతు సేవా కేంద్రంలో రబీ డ్రై సోయింగ్ కిట్ల తయారీ, పంపిణీ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్, జిల్లా శిక్షణ కోఆర్డినేటర్ ఇన్‌ఛార్జ్ కె. అమల కుమారి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, భూసారం మెరుగుపరచుకోవడానికి ప్రకృతి వ్యవసాయ పద్ధతులు అవలంబించడం అనివార్యమని తెలిపారు. ఖరీఫ్ అనంతరం డ్రై సోయింగ్ కిట్స్ వినియోగం వలన రబీ పంటలకు మంచి స్థాపన లభిస్తుందని వివరించారు. అనంతరం రైతులతో కలిసి కిట్ల తయారీ కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం అమల కుమారి మోడల్ మేకర్ షేక్ హజరాబీ వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు.ఏటిఎం మోడల్, మునగ మోడల్, టమోటా ఎ–గ్రేడ్ మోడల్, మల్టిపుల్ ఇంటర్క్రాప్ పద్ధతులను పరిశీలించారు. కార్యక్రమంలోఎన్ఎపిఎ నందకుమార్, ఎంఎల్ టి పవన్ , అనంత లక్ష్మీ, విఏఏ లు కరీమున్, సైదాబాబు,ఏపిసిఎన్ఎఫ్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## పెదపూడి లో ఘనంగా మెగా పేరెంట్స్ డే..




**పెదపూడి (మనసులో మాట) డిసెంబర్ 5..** కాకినాడ జిల్లా పెదపూడి గాంధీ మెమోరియల్ ప్రభుత్వ పాఠశాలలో హెచ్ఎం. ఉదయ్ కుమార్ అధ్యక్షతన శుక్రవారం మెగా పేరెంట్స్ డే నిర్వహించారు. అనపర్తి నియోజకవర్గం కన్వీనర్ నల్లమిల్లి మనోజ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జుట్టుక సూర్య కుమారి, పెదపూడి పిఎసిఎస్ చైర్మన్ పుట్టా గంగాధర్ చౌదరి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వివిధ రంగాల్లో పెదపూడి హై స్కూల్ సాధిస్తున్న ఫలితాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉదయ్ కుమార్ తెలిపారు. విద్యారంగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నందున విద్యారంగా అవకాశాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మనోజ్ రెడ్డి కోరారు. కూటమి ప్రభుత్వం విద్యారంగానికి పెద్ద పీట వేస్తుందని, కార్పొరేట్ స్థాయి పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అందించేలా ఉపాధ్యాయుల కృషి చేయాలని పుట్టా గంగాధర చౌదరి కోరారు. యూత్ నేత ఆరుమిల్లి అమ్మన్న చౌదరి, సర్పంచ్ కృష్ణమూర్తి, ఎంపీడీవో నరేంద్రరెడ్డి, మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. గంగ్రేడు ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం పంపన సత్యనారాయణ ఆధ్వర్యంలో విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహించి, విజేతలకు బహుమతులు అందించారు. మెగా పేరెంట్స్ డే సందర్భంగా విద్యార్థులకు, తల్లిదండ్రులకు స్వీట్లు పంపిణీ చేశారు.



## పోలీస్ స్టేషన్ ను సందర్శించిన డీఎస్పీ

**కపిలేశ్వరపురం (మనసులో మాట) డిసెంబర్ 5..** కపిలేశ్వరపురం మండలం అంగర పోలీస్ స్టేషన్ ను రామచంద్రపురం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి బి. రఘువీర్ సందర్శించారు. వార్షిక తనిఖీలో భాగంగా వచ్చినట్లు ఈ సందర్భంగా తెలిపారు. అంగర పోలీస్ స్టేషన్ లో రికార్డులను ఈ సందర్భంగా పరిశీలించిసబ్ డివిజనల్ పోలీస్ అధికారి బి. రఘువీర్ సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం అయన మీడియా సమావేశంలో మాట్లాడారు.నేర పరిశోధనలో ఆధునిక సాంకేతిక విధానం తో నేరస్తులను త్వరిగతిని గుర్తించగలు గుతున్నామని పేర్కొన్నారు. అంగర స్టేషన్ పరిధిలో 2024 2025 వ,సంవత్సరంలో నేరాలు నమోదు గణనీయంగా తగ్గిందని వివరించారు.కపిలేశ్వరపురం మండలం పరిధిలో పోలీసు శాఖ వారు ఏర్పాటు చేసిన 70 వరకూ సీ.సి కెమెరాలు పనిచేస్తున్నాయని తెలిపారు. గంజాయి నిర్మూలనకు కాలేజీ స్థాయి విద్యార్థుల తో అవగాహన కార్యక్రమాలు చేపట్టుతున్నామని పోలీస్ అధికారి రఘువీర్ మీడియా సమావేశంలో పేర్కొన్నారు. ఎవరైనా నిషేధిత మాదక ద్రవ్యాలు వాడిన, కలిగి ఉండిన పోలీస్ చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో మండపేట రూరల్ సీఐ దొరరాజు, అంగర పోలీసు స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ హరీష్ కుమార్, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కరాటే పోటిల్లో సత్తా చాటిన రామ్ సాకేత్



**రామచంద్రపురం(మనసులో మాట)డిసెంబరు5..** వైజాగ్ లో గురువారం జరిగిన రాష్ట్రస్థాయి కరాటే పోటిల్లో ఏబీసీ మోడరన్ ప్రైమరీ స్కూల్ నందు నాలుగవ తరగతి చదువుతున్న పంపన రామసాయి సాకేత్ అనే విద్యార్థి అండర్ -11 కేటగిరీలో కాటా, కుమిటే విభాగాల్లో ప్రథమ స్థానం సాధించినట్లు అకాడమిక్ డైరెక్టర్ ఎ. రమాదేవి తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం జరిగిన అభినందన సభలో రామ్ సాకేత్ ను మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి. వి. రావు, అకాడమిక్ డైరెక్టర్ ఎ. రమాదేవి, ప్రైమరీ స్కూల్ స్టాఫ్ అభినందించారు. రామ్ సాకేత్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని రావు, రమాదేవి ఈ సందర్భంగా ఆకాంక్ష వ్యక్తం చేశారు.

## విద్యార్థుల చదువు పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి
### - తహసిల్దార్ విద్యాపతి



**అయినవిల్లి (మనసులో మాట) డిసెంబరు 5..** విద్యార్థుల కు ఇంటర్మీడియట్ వారి జీవితంలో టర్నింగ్ పాయింట్ అని ఈ వయస్సు లోనే విద్యార్థులు చదువు పట్ల ఎలా ఉంటున్నారనే దానిపై విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని అయినవిల్లి తహసిల్దార్ విద్యాపతి విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. శుక్రవారం అయినవిల్లి ఎస్ ఎన్ వి ఆర్ ప్రభుత్వ కళాశాలలో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం (మెగా పేరెంట్స్ డే ) కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణలో బాధ్యతయతంగా ఉంటూ గురువుల పట్ల మర్యాదగా ఉండాలని క్రమశిక్షణే వారి విద్యకు మెట్టని గురువులు చెప్పే పాఠాలపై విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ చూపించాలన్నారు. ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించే విద్యార్థులు పై చదువులకు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. అంతకుముందు విద్యార్థులు వందేమాతరం గీతాలాపన చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సరోజినీ లెక్చరర్లు అయినవిల్లి డిప్యూటీ తహసిల్దార్ సుబ్రమణ్యం విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పచ్చళ్ళ తయారీలో డ్వాక్రా మహిళలు ఆర్థికంగా లాభపడాలి - కలెక్టర్



**అమలాపురం (మనసులోమాట) డిసెంబరు 5:** డ్వాక్రా సంఘాలు పేదరిక నిర్మూలన పథకాల వర్తింపు సంఘటితశక్తితో ప్రజాప్రియ పచ్చళ్ళ తయారీ కార్యక్ర మాన్ని సమర్థవంతంగా నిర్వహించి లాభాలను అర్జించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ మహిళలకు సూచించారు. శుక్రవారం కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండల పరిధిలోని నార్కేడి మిల్లి గ్రామంలో 11 మంది డ్వాక్రా సంఘ మహిళలతో నిర్వ హిస్తున్న ప్రజాప్రియ పచ్చళ్ళ తయారీ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తమమైన, పచ్చి మామిడికాయలను సకాలంలో తాజాగా సేకరిస్తూ నాణ్యత గల మిరప పొడి, ఉప్పు, నువ్వుల నూనె వంటి పదార్థాలతో రుచికరంగా తయారు చేస్తున్నారన్నారు. సరఫరాదారులతో స్థిరమైన లావాదేవీలు నిర్వహిస్తూ పరిశ్రమను లాభాపేక్ష దిశగా నిర్వహించాలని సూచిం చారు. సీజన్‌లో పెద్ద మొత్తంలో మామిడి కాయలు కొనుగోలు చేసి నిల్వలో ఉంచుకోవడం వంటి అంశాలలో మహిళలు మరింత కీలకంగా వ్యవహరించాల న్నారు. ముడి పదార్థాలైన మామిడి మిరప నూనెలు ఎక్కడి నుంచి సేకరిస్తున్నారని కలెక్టర్ ఆరా తీశారు. తయారుచేసిన పచ్చళ్లను మహారాష్ట్ర, కర్ణాటక, గుంటూరు, చిత్తూరు, తమిళనాడు తెలంగాణ తదితర ప్రాంతాలకు తరలించి విక్రయాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తయారీ ప్రక్రియ ప్రణాళిక గూర్చి డ్వాక్రా మహిళలను కలెక్టర్ ప్రశ్నించగా పచ్చడి తయారీలో పరిశుభ్రత నిబంధనలు పాటించాలని, సరైన పద్ధతులు, ప్రామాణిక రుచులతో పచ్చళ్ళు తయారు చేయాలన్నారు. ప్రతిదశలో నాణ్యత ప్రమాణాలు ఉండేలా ప్రత్యేక చొరవ చూపాల న్నారు. నాణ్యత నియంత్రణ చర్యలు పరిశుభ్రత చర్యలు ప్రతి దశలోనూ పాటించాలన్నా రు.సభ్యు లకు శుభ్రత పట్ల అవగాహన కల్పించడం ఆహార భద్రత ప్రమా ణాలు చట్ట ప్రకారం పాటించాల న్నారు.శుద్ధి చేసిన నీరు, పరిశు భ్రమైన పాత్రలు విని యోగించాల ని, ప్యాకింగ్‌కు ముందు నాణ్యత తనిఖీ చేసుకోవాలన్నారు. ప్యాకేజిం గ్, లేబెలింగ్ నిర్వహణ ఆకర్షణీయ మైన లేబుల్స్ తయారీ తేదీ, గడువు తేదీ, పదార్థాలు, పోషక విలువలు, చట్ట ప్రకారం ఉండాలన్నారు. వివిధ గ్రేడ్లలో ప్యాకింగ్ ఎంపికలతో పాటుగా మూలధనం, నిత్యావసర ఖర్చులు, లాభం లెక్కిం చడం,బిల్లులు, ఖాతాలు, రికార్డులు నిర్వహణ పక్కాగా ఉండాలన్నారు.

**బ్యాంకు రుణాలు, ప్రభుత్వ సబ్సిడీల వినియోగం** లాభనష్ట విశ్లేషణ, ఖర్చుల నియంత్రణపై దృష్టి పెట్టాల న్నారు. స్థానిక రైతు బజార్లలో విక్రయాలు చేపట్టాలన్నారు.కస్టమర్ల నుంచి అభిప్రాయాలు సేకరిస్తూ వ్యాపార అభివృద్ధికై ముందుకు సాగాలన్నారు.గిడ్డంగి నిల్వ నిర్వహణ గ్రామీణ మహిళలకు ఉద్యోగావ కాశాలు, స్థిరమైన ఆదాయంతో ఆర్థిక స్వయం సమృద్ధిని సాధించాలన్నారు. ఆర్డిఓ పి శ్రీకర్, ఏపీఎం గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల పరిసరాలను ప్రతి రోజు పరిశుభ్రంగా ఉంచుకోవాలి
### - కాకినాడ జిల్లా కలెక్టర్ సన్మోహన్ సగిలి



**కాకినాడ (మనసులో మాట) డిసెంబర్ 5..** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మెగా పీటీఎం సమావేశాలు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి దోహదపడతా యని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్ కాకినాడ రూరల్ మండలం ఇంద్రపాలెం, కాకినాడ పట్టణంలోని శ్రీనగర్ బాలికల మున్సిపల్ పాఠశాలలో జరుగుతున్న మెగా పీటీఎం - 3.0 సమావేశాలకు అకస్మత్తుగా హాజరై సమావేశాలు జరుగుతున్న తీరును పరిశీలించారు. ఉదయం నుంచి ప్రారంభమైన తల్లిదండ్రుల- ఉపాధ్యాయుల సమావేశాలు ఏ విధంగా నిర్వహించారు, తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో తమ పిల్లల గురించి చర్చించిన వివరాలు, పాఠశాలలోని వసతులు, విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్నం భోజనం నాణ్యత తదితర విషయాలను జిల్లా కలెక్టర్ సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులతో మాట్లాడి అడిగి తెలుసుకున్నారు. పాఠశాల పరిసరాలను ప్రతిరోజు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ.. విద్యారంగాన్ని మరింత పటిష్టం చేయడంతో పాటు విద్యార్థులకు మెరుగైన వస్తువులు కల్పించాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వరుసగా మూడోసారి ఈ తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాలు నిర్వహిస్తుందన్నారు. ఈ మెగా పీటీఎం సమావేశాలు సక్రమంగా నిర్వహించడం ద్వారా విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి దోహదపడతాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా కాకినాడ జిల్లా వ్యాప్తంగా మంచి వాతావరణంలో అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలో ఈ మెగా తల్లిదండ్రుల - ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాలు ఘనంగా జరిగుతున్నాయన్నారు. కాకినాడ శ్రీనగర్ బాలికల పాఠశాలకు సంబంధించి తల్లిదండ్రుల నుంచి మంచి అభిప్రాయం వచ్చిందన్నారు. ఈ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల అందరి తల్లిదండ్రులు ఈ సమావేశానికి హాజరై విద్యార్థుల యొక్క హెూలిస్టిక్ కార్డులు తీసుకుని ఆయా ఉపాధ్యాయులతో తమ పిల్లల కోసం చర్చించడం జరిగిందన్నారు. ఈరోజు ఉన్న మెనూ ప్రకారం నాణ్యమైన భోజనానం సిద్ధం చేశారన్నారు. పిల్లల ఇంటి వాతావరణం, పాఠశాల జీవితాన్ని మిళితం చేసే కీలకమైన సమావేశాలు నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వం ఒక కొత్త సంప్రదాయానికి నాంది పలికిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా తల్లిదండ్రులు తమ పిల్లల విద్య, ఆరోగ్యం, వ్యక్తిత్వం, అభిరుచులు, అలవాట్లు ఇతర అంశాలను ఉపాధ్యాయులతో కలిసి కూర్చుని చర్చించుకునేందుకు మంచి అవకాశమని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క విద్యార్థి యొక్క తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదిగేందుకు విద్యార్థి దశ చాలా కీలకమైనదని, తల్లిదండ్రులు, ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోకుండా కొంతమంది విద్యార్థులు చెడు సహవాసాలు, ముత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలకు ఆకర్షితులై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. ప్రతిరోజు ప్రణాళిక ప్రకారం, పట్టుదలతో చదువుకున్న వారే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోగలరని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఈ సందర్భంగా విద్యార్థులకు సూచించారు.

## పిల్లల భవిష్యత్తు.. తల్లిదండ్రుల చేతుల్లోనే..
### - పిల్లలపై తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి సారించాలి... - మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ మీటింగ్ లో వక్తలు



**తాళ్ళరేవు (మనసులో మాట), డిసెంబరు 5:** పిల్లల భవిష్యత్తు తల్లిదండ్రుల చేతుల్లోనే ఉందని, పిల్లల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి సారించాలని ఇంజరం సర్పంచ్ ముద్దన వెంకట శివరామ ప్రసాద్ కోరారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ మీటింగ్ లు తాళ్లరేవు మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ముఖ్యంగా ఇంజరం జిల్లా పరిషత్ హైస్కూల్లో హెచ్ఎం కోట శ్రీధర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ముద్దన వెంకట శివరామ ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వారిని ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలన్నారు. తల్లిదండ్రులు పిల్లల నడవడిక పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పిల్లలకు ఆస్తులు అంతస్తులు ఇవ్వాల్సిన పనిలేదని వారికి ఉన్నతమైన విద్యను అందిస్తే వారి భవిష్యత్తు బంగారు మైమవుతుందన్నారు. ఎంపీటీసీ సభ్యురాలు కోరుకొండ కిరణ్ కుమారి మాట్లాడుతూ ప్రస్తుతం అధిక శాతం మంది పిల్లలు మొబైల్ కు బానిస అవుతున్నారని, చదువుకునే సమయంలో మొబైల్ కు దూరంగా ఉంచాలన్నారు. నైతిక విలువలతో కూడిన విద్యను అందించడం ద్వారా సమాజంలో ఉన్నత పౌరులుగా తయారవుతారని తెలిపారు. దీనిలో భాగంగా సమావేశానికి హాజరైన తల్లిదండ్రులకు బాల్య వివాహాలు చేయడం వల్ల కలిగే అనర్థాలను ఐసిడిఎస్ విస్తరణ అధికారి సిహెచ్ నాగలక్ష్మి వివరించారు. విద్యార్థులకు బాల్య వివాహాలకు వ్యతిరేకంగా తల్లిదండ్రులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రగతిని ఉపాధ్యాయులు వివరించారు. పీ. మల్లవరం, తాళ్ళరేవు, జి.వేమవరం తదితర పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారుచేసిన ప్రదర్శనలను నాయకులు ఆసక్తిగా తిలకించారు. అదేవిధంగా చిన్నారులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. తాళ్ళరేవు హైస్కూల్లో విద్యార్థులు ప్రదర్శించిన 3డి ప్రింటర్ అందరిని ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమాల్లో ఉంగరాల వెంకటేశ్వరరావు, నడింపల్లి వినోద్, రోళ్ల చక్రవర్తి, వాసంశెట్టి శ్రీనివాస్, కోరుకొండ అప్పారావు, మోపురి రెడ్డి నాయుడు, చీకట్ల నాగేశ్వరరావు, నాయకులు చేదురి అరవింద్, వతుమిల్లి రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే సార్.. ఒక్క సెల్ఫీ.. ప్లీజ్

**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 5:** సార్..సార్..ఎమ్మెల్యే సార్..ఒక్క సెల్ఫీ..ప్లీజ్ సార్ అంటూ విద్యార్థినులు పోటీ పడి మరీ సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు)తో ఫొటోలు తీసుకున్నారు. ఈ దృశ్యం.. స్థానిక శ్రీ నాగరాజ మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్-టీచర్స్ సమావేశం (ఎంపీటీఎం) కనిపించింది. ఆ కార్యక్రమానికి ఎమ్మెల్యే వాసు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే వాసును చూడగానే విద్యార్థినులు ఎంతో ఉత్సాహంగా తమ మొబైల్ ఫోన్లలో సెల్ఫీ తీసుకునేందుకు పోటీపడ్డారు. అసలే ఎమ్మెల్యే పొడుగ్గా ఉంటారు. కానీ పిల్లల కోరికను కాదనలేక వారితో సమానంగా ఉండేందుకు ఇదిగో ఇలా వంగి వంగి..విద్యార్థినులతో ఫొటోలకు ఫోజులిచ్చారు. ఇలా అడిగిన వారందరికీ నవ్వుతూ, కుశల ప్రశ్నలు వేస్తూ విద్యార్థినులతో సెల్ఫీ దిగారు.

### పిల్లలు బంగారు భవిష్యత్ కోసం
## తల్లి తండ్రులు ఆలోచన చేయాలి
### - బిజెపి పట్టణ అధ్యక్షుడు చిట్టా మధు



**గొల్లప్రోలు (మనసులో మాట)డిసెంబరు 5:** గొల్లప్రోలు నగర పంచాయతీ పరిధిలోని గర్ల్స్ హైస్కూల్ మరియు బాయ్స్ హైస్కూల్‌లో శుక్రవారం పిల్లల బంగారు భవిష్యత్ కోసం బడి వైపు ఒక అడుగు అనే నినాదంతో మెగా పిటీఎమ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తల్లి తండ్రులు, ఉపాధ్యాయులు ముఖాముఖి సమావేశమై విద్యార్థుల విద్యా పురోగతి, భవిష్యత్ దిశపై చర్చించారు. ఈ కార్యక్రమానికి బిజెపి, జనసేన, తెలుగుదేశం పార్టీ నాయకులు హాజరై పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి నాయకుడు చిట్టా మధు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి స్కూల్ ఫర్ రైజింగ్ ఇండియా , జాతీయ విద్యా విధానం 2020, సర్వశిక్షా అభియాన్, పీఎం పోషణ్ వంటి పథకాల ద్వారా దేశంలో విద్య రంగాన్ని విస్తృతంగా రూపుదిద్దుతున్నట్టు తెలిపారు. ఈ పథకాల ముఖ్య లక్ష్యం పాఠశాలల్లో ఆధునిక సౌకర్యాలు అందించడం, విద్యా ప్రమాణాలను పెంచడం, లింగ అసమానతలు తొలగించడం, ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందుబాటులో ఉండేలా చూడడమేనని ఆయన పేర్కొన్నారు. అలాగే, విద్యార్థుల కోసం అందిస్తున్న మధ్యాహ్న భోజనం వంటి పథకాలను సద్వినియోగం చేసుకుని పిల్లల భవిష్యత్‌ను బలపరచాలని తల్లిదండ్రులను కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులతో పాటు బిజెపి, జనసేన, టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

### ఇర్రిపాకలో కోటి సంతకాల సేకరణలో
## వైసీపీ శ్రేణులు



**జగ్గంపేట (మనసులోమాట) డిసెంబరు 5..** మాజీ మంత్రి, మాజీ ఏం.పి,జగ్గంపేట నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోట నరసింహం,రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి, విద్యార్థి విభాగం జోన్ 2 వర్కింగ్ ప్రెసిడెంట్,తోట శ్రీ రాంజీ ఆదేశాల మేరకు మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చెయ్యడాన్ని వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ లో భాగంగా జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామం లో సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఇర్రిపాక గ్రామ సర్పంచ్ తిర్రి దేవి వీరబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేయడం చాలా దుర్మార్గమైన చర్య అని, పేద, బడుగు బలహీన వర్గాలకు, విద్య, వైద్యం అందని ద్రాక్షలా మారుతుందని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వారికి నచ్చిన వారికి దోచి పెట్టే విధంగా జీవోలు ఉంటున్నాయని ఇలాంటి విధానాలను మానుకోవాలని మాను కునేంతవరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటలు చేస్తూనే ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జగ్గంపేట మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రావుల గణేష్ రాజా, మండల ఉపాధ్యక్షుడు భూమాడు గణపతి రావు, మండల కార్యదర్శి తిర్రి రాజా, జగ్గంపేట టౌన్ అధ్యక్షుడు కాపవరం ప్రసాద్, గౌరిశెట్టి దుర్గ, కోట జోగినాయుడు, బుర్రి లక్ష్మణరావు, పప్పల అప్పారావు, మాకిరెడ్డి అచ్చారావు, కొండ్రపు కన్నారావు, భూరెడ్డి రాంబాబు, పైలా అప్పారావు, చుక్కా ప్రసాద్, పైలా వీరబాబు, రెడ్డి బాబురావు, చుక్క సత్తిబాబు, కొండ్రపు సన్నాసి రావు,అధిక సంఖ్యలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

### తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు విద్యార్థు లందరూ సంకల్పిస్తేనే
## ఇంటర్ విద్యార్థులలో ఉత్తమ ఫలితాలు



**కాకినాడ (మనసులో మాట) డిసెంబర్ 5..** స్థానిక జగన్నాథపురం, కాకినాడ ఎమ్. ఎస్. నాయకర్ ఎయిడెడ్ జూనియర్ కళాశాల నందు రాష్ట్ర విద్యా శాఖ పిలుపు మేరకు శుక్రవారం ఉదయం కళాశాల డిజిటల్ సెమినార్ హాల్ నందు కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ టి. రాజశేఖర్ అధ్యక్షతన మెగా పేరెంట్స్ మీట్ శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సమావేశానికి విశిష్ట అతిథులుగా రిటైర్డ్ డి.ఎస్.ఓ. రామకృష్ణ పరమహంస, స్వామి వివేకానంద భావ పరిషత్ జోనల్ కన్వీనర్ కె. మహాలక్ష్మి(ప్రముఖ అడ్వకేట్ ) కాకినాడ బార్ కౌన్సిల్ లీగల్ మహిళా ప్రతినిధి జి. దివ్య శ్రీ విద్య ఎం ఎస్ ఎన్ చారిటీస్ ట్రస్ట్ బోర్డు మెంబెర్స్ పిర్ల లక్ష్మీ ప్రసన్న రాంజీ, పి.దుర్గాప్రసాద్, మందపాక దుర్గాప్రసాద్, నురుకుర్తి సత్య సాయి,రాళ్లపూడి ప్రకాష్ లు, పేరెంట్స్ కమిటీ మెంబెర్ సురేష్ లు పాల్గొని, తల్లిదండ్రుల సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థుల సంసిద్ధత, టీచర్స్ మార్గదర్శనం, తల్లిదండ్రుల పర్యవేక్షణ, బాధ్యత ఉంటేనే మెరుగైన ఫలితాలు సాధించవచ్చున్నారు. తొలుత విద్యార్థుల తల్లిదండ్రులకు, అతిథులకు విద్యార్థుల బృందం స్వాగతం పలికారు . అనంతరం గ్రూపులు, కోర్సుల వారీగా పేరెంట్స్ తో క్లాస్ టీచర్స్ సమావేశమయ్యారు. విద్యార్థుల ప్రగతి గురించి చర్చించారు. విద్యా విషయాలపై మెరుగుపరచడానికి తీసుకోవాల్సిన చర్యలను వివరించారు.అనంతరం కాలేజీ వరండాలో ఏర్పాటు చేసిన సైన్స్ మోడల్స్ ఎగ్జిబిషన్, క్యాంపిటేటివ్ ఎగ్జామ్స్ బుక్స్ స్టాల్ ను అతిథులు చేతులు మీదుగా ప్రారంభించారు. అధ్యాపకులువిద్యార్థులుచే సంకల్ప్ -2025 50 రోజుల ప్రణాళిక,ఎథిక్స్ అండ్ హ్యూమన్ వాల్యూస్, పోక్సో యాక్ట్, సైబర్ నేరాలు, డ్రగ్స్ నియంత్రణ పై ఉపన్యసించారు.ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా నగదు బహుమానాలు అందచేశారు. అనంతరం అతిథులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో విద్యార్థులు, తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.



## వరి పంట దిగుబడి అంచనా

**-క్రాప్ కట్టింగ్ ప్రయోగం నిర్వహణ**
**-సీపీఓ ఎల్ అప్పల కొండ**

**రాజానగరం (మనసులో మాట), డిసెంబరు 5:** వ్యవసాయ, గణాంక విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో పంటల దిగుబడి అంచనాల కోసం చేపట్టే క్రాప్ కట్టింగ్ ప్రయోగం శుక్రవారం రాజానగరం మండలం వెలుగుబంద గ్రామంలో నిర్వహించినట్లు జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి జాయింట్ డైరెక్టర్ ఎల్ అప్పల కొండ తెలిపారు. వ్యవసాయం లాభదాయకంగా మారేందుకు ఆధునిక పద్ధతులు, శాస్త్రీయ విధానాలు రైతులకు చేరేలా ప్రయత్నాలు కొనసాగుతున్నాయన్నారు. ఈ సందర్భంగా పేడ పంట నమూనా ప్రాంతం నుండి 14.810 కిలోల శుద్ధ ధాన్యం లభించిందని అధికారులు తెలిపారు. దీని వల్ల ఎకరాకు సగటు 32 సంచుల (ప్రతి సంచి 75 కిలోల) దిగుబడి లభిస్తుందని అంచనా తెలిపారు. ఈ ప్రయోగం ద్వారా ప్రభుత్వానికి పంటల వాస్తవ ఉత్పాదకతపై ఖచ్చితమైన గణాంకాలు లభించి, రైతులకు నేరుగా లాభదాయకమైన విధానాల రూపకల్పనలో ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శాసనపర గణాంక శాఖ అధికారులుగా రామానుజాచార్యులు (గణాంకాధికారి), జే సూర్యనారాయణ, హరికృష్ణ (ఉప గణాంకాధికారులు), ఎన్ జ్యోతి (సహాయ సాంకేతికాధికారి), కీర్తి మనస్విని (గ్రామ వ్యవసాయ సహాయకుడు) పాల్గొన్నారు.
ఈ ఎక్స్పరిమెంట్ పర్యవేక్షణాధికారిగా ఎల్ అప్పలకొండ (సంయుక్త సంచాలకులు) వ్యవహరించారు. ఈ ప్రయోగం కోసం రైతు కే వెంకట సత్యం పంట అందించారని తెలిపారు.

## బేతెస్థా క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న, ఎమ్మెల్యే బండారు



**కొత్తపేట (మనసులో మాట) డిసెంబర్ 5..** ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే క్రిస్మస్ పర్వదినం ప్రేమ, శాంతి, సేవల సందేశాన్ని అందిస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. రావులపాలెం బేతెస్థా ప్రార్థన మందిరంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే బేతెస్థా ప్రార్థన మందిరం ఈ ప్రాంత ప్రజలకు జెరూసలేం లా ఆధ్యాత్మిక వెలుగునిస్తోందని చెప్పారు. రెవ. విశ్వాసరావు కుటుంబం పలు దశాబ్దాలుగా ఆచరిస్తున్న సేవలను ప్రశంసించారు. "ఎంత తగ్గించబడతారో వారు హెచ్చింపబడతారని ప్రభువు బోధించారు. ప్రజల ఆశీస్సులతో నాన్గోసారి ఎమ్మెల్యేగా సేవ చేసే అవకాశం లభించింది" అని తెలిపారు. ప్రార్థనా మందిరానికి వచ్చే మార్గంలో రహదారి దుస్థితిని పరిశీలించినట్టు, రహదారి నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోనసీమ తిరుమల వెంకన్న ఆలయ నిత్యాన్నదాన ట్రస్ట్ కు రూ. 5 లక్షలు విరాళం



**కొత్తపేట (మనసులో మాట )డిసెంబర్ 5..** కోనసీమ తిరుమల,ఏడు శనివారాల వెంకన్నగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయ నిత్య అన్నదాన ట్రస్ట్ కు నిడదవోలు మండలం, పురుషోత్తపల్లి చెందిన ముళ్ళపూడి వెంకట సుబ్బారావు,లక్ష్మి రజని, ముళ్ళపూడి శివ రామకృష్ణ , సాయి శృతి దంపతులు, కుటుంబ సభ్యులు, రూ 5, లక్షలు విరాళం ఆలయ సహాయ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు కు అందజేశారు. దాతలకు స్వామివారి ప్రత్యేక దర్శనం చేయించి వేద ఆశీర్వచనం స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు.

### జిల్లాలో వార్షిక రుణ ప్రణాళిక క్రింద నిర్దేశించిన లక్ష్యాలను

# బ్యాంకు అధికారులు విధిగా చేరుకోవాలి..

**- జిల్లా రెవిన్యూ అధికారి జే. వెంకట్రావు**



**కాకినాడ (మనసులో మాట )డిసెంబర్ 5..** జిల్లాలో వార్షిక రుణ ప్రణాళిక కింద వివిధ రంగాలకు నిర్దేశించిన లక్ష్యాలను బ్యాంక్ అధికారులు విధిగా చేరుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి జె .వెంకట్రావు బ్యాంక్ అధికారులను కోరారు. శుక్రవారం మధ్యాహ్నం బ్యాంకర్లు, జిల్లా అధికారులతో జిల్లా సంప్రతింపుల కమిటీ, జిల్లా స్థాయి సమీక్షా సమితీ సమావేశాలు జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకట్రావు అధ్యక్షతన కలెక్టరేట్ వివేకానంద హాలులో జరిగింది. ఈ సమావేశంలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో సెప్టెంబర్ మాసాంతానికి జిల్లాలో వివిధ రంగాలకు, ప్రభుత్వ ప్రాధాన్య పథకాలకు రుణాల కల్పనను సమీక్షించి, తదుపరి త్రైమాసాలలో అనుసరించాల్సిన ప్రణాళికలపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకట్రావు మాట్లాడుతూ గత మాసాంతానికి జిల్లాలో
రుణ ప్రణాళిక కింద 26,408 యూనిట్లు టార్గెట్ నిర్ణయించగా ఇప్పటివరకు 17,935 యూనిట్లు గ్రౌండ్ చేసి 67.91శాతం చేయడం జరిగిందని, దీనిని నూరు శాతం పూర్తి చేసే విధంగా బ్యాంక్ అధికారులు పనిచేయాలని ఆయన సూచించారు.
వ్యవసాయ రంగంలో స్వల్పకాలిక రుణాలుగా 3954 కోట్లు, టర్మ్, ఇన్ ఫ్రాస్ట్రక్టర్, యాన్సిలరీ రుణాలుగా 4687 కోట్లు వెరసి 8741 కోట్లు రుణాలను రైతులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. రానున్న త్రైమాసాల్లో పంటరుణాలను మరింత ముమ్మరం చేయాలని బ్యాంకర్లకు సూచించారు. జిల్లాలో 38,150 మంది కౌలు రైతలకు ఇప్పటి వరకూ 159.76 కోట్లు పంటరుణాలు కల్పించడం జరిగిందన్నారు. డిఆర్డిఏ ద్వారా ఈ ఆర్థిక సంవత్సరం ఇప్పటి వరకూ 7,365 డ్వాక్రా సంఘాలకు 519.69 కోట్లు బ్యాంకు రుణాలు పంపిణీ చేయగా, మెప్మా ద్వారా 1982 పట్టన సంఘాలకు 301.77 కోట్లు బ్యాంకు రుణాలు పంపిణీ చేసారన్నారు. అలాగే 3,277 మంది మహిళా పారిశ్రామిక, వ్యాపారవేత్తలకు 46 కోట్లు రుణాలు అందించడం జరిగిందన్నారు. పి. యం విశ్వకర్మ యోజన ద్వారా 775 మంది వృత్తిపనివార్లకు లక్ష నుండి 2 లక్షల వరకూ రుణాలు కల్పించామన్నారు. పియంఈజిపి ద్వారా 83 యూనిట్లకు 4.05 కోట్లు ఉపాధి రుణాలు, చేనేత కార్మికులకు ముద్రా రుణాలు కింద 98 మందికి 59 కోట్లు మంజూరు చేసామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివి ఉపాధి, ఆర్థిక ప్రోత్సాహ కార్యక్రమాలపై వివిధ గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. పియం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన ద్వారా రూఫ్ టాప్ సోలార్ ప్లాంటుల ఏర్పాటుకు జిల్లాలో ఇప్పటి వరకూ 6276 ధరఖాస్తులు అందగా, వీటిలో 2,764 ధరఖాస్తులకు 23.41 కోట్లు రుణాలు అందించడం జరిగిందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక ప్రాధాన్యతగా అమలు చేస్తున్న ఈ పథకం పై ప్రజలలో మరింత అవగాహన కల్పించి జిల్లాలో సోలార్ యూనిట్లకు ముమ్మరంగా రుణాలు కల్పించాలని, త్వరితగతిన యూనిట్ల ఏర్పాటు జరిగేట్లు చూడాలని బ్యాంకర్లు, కంపెనీల ప్రతినిధులను జిల్లా రెవెన్యూ అధికారి కోరారు. ఈ సమావేశంలో యూనియన్ బ్యాంక్ రీజనల్ హెడ్ బి.జి.ఆర్.నాయుడు, ఆర్.బి.ఐ ఎల్డిఓ ఏ . రామక్రిష్ణ, నా బర్డ్ డి డి ఎం వై సోమి నాయుడు, ఎల్డియం సిహెచ్.ఎస్.వి. ప్రసాద్, వ్యవసాయశాఖ జెడి ఎన్.విజయకుమార్, జిల్లా పరిశ్రమల కేంద్రం జియం సిహెచ్.గణపతి, డిఆర్డిఏ పిడి జి.శ్రీనివాస్, మెప్మా పిడి ప్రియంవద, వివిధ బ్యాంకుల కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

## పి. మల్లవరంలో ఘనంగా పొలంబడి క్షేత్ర దినోత్సవం

**- ప్రకృతి వ్యవసాయ రైతులకు ఘన సన్మానం**



**తాళ్ళరేవు (మనసులో మాట), డిసెంబరు 5:** మండల పరిధిలోని పి. మల్లవరం పంచాయతీలో గత 14 వారాలుగా తాళ్ళరేవు మండల వ్యవసాయ శాఖ అధికారి ప్రశాంతి ఆధ్వర్యంలో పొలంబడి కార్యక్రమం ఘనంగా జరిగింది. శుక్రవారం జరిగిన ముగింపు క్షేత్ర దినోత్సవ వేడుక కు ముఖ్య అతిథిగా జిల్లా జాయింట్ డైరెక్టర్ యన్. విజయ్ కుమార్, కరప డివిజన్ వ్యవసాయ అధికారి యన్ బాబూరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ రైతులు అందరూ రాబోయే దాళ్వ పంట సమయం లో పొలంబడి లో నేర్చుకున్న మెలుకువలు ఉపయోగించి ఖర్చు తక్కువ తో అధిక దిగుబడులు సాధించాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయం మేరకు ప్రకృతి వ్యవసాయం చేయడానికి అలవాటు చేసుకోవాలని, అందువలన భూమి ఆరోగ్యం, మనిషి ఆరోగ్యం బాగుంటుందని రైతులకు కావలసిన అన్ని రకాల సేవలు రైతు సేవా కేంద్రం ద్వారా పొందగలతన్నారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ రైతులను దుస్సాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం కు ముందు నుండి ప్రోత్సహించిన ప్రకృతి రైతు ధూళిపూడి వెంకటరమణ (బాబి) ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పంపన రామకృష్ణ, వైస్ ఎంపీపీ ధూళిపూడి నాగేంద్ర ప్రసాద్, వుంగరాల వెంకటేశ్వర రావు, గుత్తుల వెంకటరమణ, విళ్ళ సత్యనారాయణ, దడాల సత్తికొండ, నాగార్జున, చంటి, కిట్ట, పాపారావు వ్యవసాయ సిబ్బంది నోవా,గౌతమి, అజయ్, ప్రియాంక, తేజేశ్వరి, యంటి ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ రామారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు

## మెగా పేరెంట్ టీచర్స్ సమావేశం



**అనపర్తి మనసులో మాట డిసెంబరు 5:** పేరెంట్స్ డే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అనపర్తి నియోజకవర్గం స్పెషల్ ఆఫీసర్, డిప్యూటీ కలెక్టర్ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ తల్లిదండ్రుల మధ్య, ఉపాధ్యాయుల మధ్య సత్సంబంధాలు నెలకొని పిల్లల పురోభివృద్ధికి పాటుపడే విధంగా ప్రభుత్వం ఈ సమావేశం, ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని తల్లిదండ్రులు పూర్తి సహకారం ఉపాధ్యాయులకు అందివ్వాల న్నారు. ఎమ్మార్వో అనిల్ కుమార్ మాట్లాడుతూ, తల్లిదండ్రులైన ఉపాధ్యాయులైన విద్యార్థుల శ్రేయస్సే అంతిమ లక్ష్యంగా పనిచేయాలన్నారు. మాక్ అసెంబ్లీలో పాల్గొన్న విద్యార్థి జీవీ వి సతీష్ ను స్పెషల్ ఆఫీసర్ అభినందించారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేయబడిన డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనంను ముఖ్య అతిథులు, తల్లిదండ్రులు, విద్యార్థులు అందరూ భుజించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 శ్రీ నల్లమిల్లి సత్తి రెడ్డి, మామిడి శెట్టిశ్రీను,ధర్మాసుల సతీష్,రాయి పెద్దిరాజు, లోవరాజు, శ్రీను, ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్ఎస్ఎస్ఏ ద్వారా సామాజిక సేవలు అందిస్తాం

**మదర్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఫౌండర్ నూతిక రాజు నేతల ఉమా...**



**కాకినాడ (మనసులో మాట) డిసెంబర్ 5..** మదర్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ద్వారా సామాజిక సేవలు చేయడం జరుగుతుందని మదర్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఫౌండర్ నూతిక రాజు, నేతల ఉమా పేర్కొన్నారు. కాకినాడ సాంబమూర్తినగర్ లో గల ప్రభుత్వ బదిరుల ఉన్నత పాఠశాల లో మదర్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ లోగోను శుక్రవారం ఆవిష్కరించారు. తొలుత సరస్వతి దేవికి పూలదండలు వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆర్గనైజేషన్ ద్వారా తొలి కార్యక్రమాన్ని బదిరు పాఠశాలలో పాఠశాల బదిరుల విద్యార్థులకు అన్నదానం చేయడం జరిగిందన్నారు.భవిష్యత్తులో ఈ ఆర్గనైజేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.గత కొన్నేళ్లుగా ఆర్గనైజేషన్ ఏర్పాటు చేసేందుకు ప్రయత్నం చేయడం జరిగిందని కుటుంబ సభ్యులు, స్నేహితుల సహకారంతో కల ఈ నాటికీ సాకారమైందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దినకర్, వసీం ఖాన్, మనోహర్ రాజ్, జాన్ కుమార్, శేఖర్, సత్యనారాయణ, ప్రేమ్ స్వరూప్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## మీ బంగారు భవిష్యత్తుకు మీరే బాటలు వేసుకోవాలి

**- విద్యార్థులకు సూచన - డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు**



**గొల్లప్రోలు (మనసులో మాట) డిసెంబరు 5 :** గొల్లప్రోలు పట్టణ పరిధి పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం పిల్లల బంగారు భవిష్యత్ కోసం బడి వైపు ఒక అడుగు అనే నినాదంతో మెగా పిటీఎమ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిసిసిబి చైర్మన్, కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు మరియుఫైన్ మాన్ కమిటీ సభ్యులు తుమ్మల రామస్వామి, ఓదురి కిషోర్, పెండెం దొరబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి మాట్లాడుతూ... విద్యార్థులు సోషల్ మీడియా, మొబైల్ ప్రభావాలకు దూరంగా ఉండి విజ్ఞానంపై దృష్టి పెట్టాలని సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చెప్పే మార్గంలో నడిస్తే మీ బంగారు భవిష్యత్తుకు మిరే బాటలు వేస్తారని విద్యార్థులకు సందేశం ఇచ్చారు.
అదేవిధంగా ప్రతి విద్యాసంస్థలో విద్యార్థులకు ఉపాధ్యాయులు అర్థమయ్యే విధంగా బోధించాలని, విద్యార్థుల వ్యక్తిగత వికాసంపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని ఉపాధ్యాయులకు సూచించారు. పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గంలో విద్యకు కొత్త ఊపు రావాలని, విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించేలా జనసేన ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.
ఈ కార్యక్రమం ద్వారా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల మధ్య అవగాహన పెంపొందించడంతో పాటు విద్య ప్రాముఖ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టేలా చైతన్యం కల్పించారు.
తదుపరి ఆయన విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్, క్రీడా స్టాళ్లను పరిశీలించారు.
ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.



## మహాభారతం రామాయణం గురించి విద్యార్థులకు తెలియజేయాలి

**పల్నాడు, డిసెంబర్ 5,(మనసులో మాట):** మహాభారతం రామాయణం గురించి తల్లిదండ్రులు విద్యార్థులకు తెలియజేయాలని పెదకూరపాడు శాసనసభ్యుడు భాష్యం ప్రవీణ్ అన్నారు.బెల్లంకొండ మండలంలోని పాపాయపాలెం గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ఏర్పాటు చేసిన మెగా పేరెంట్ - టీచర్స్ కార్యక్రమంలో పెదకూరపాడు శాసన సభ్యుడు భాష్యం ప్రవీణ్ ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులతో ముచ్చటిస్తూ విద్యార్థులు మంచి పౌరుడిగా ఎదగాలంటే తల్లిదండ్రులు గురువులు స్నేహితులేనని బాల్యాన్ని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ దేశాన్ని కాపాడుతుంది రైతులు, జవాన్లేనని అందుకే జై జవాన్ జై కిసాన్ అన్నారన్నారు. ఇంత మంది తల్లిదండ్రులను చూస్తుంటే చాలా ఆనందంగా ఉందని, యువనేత నారా లోకేష్ పిలుపు మేరకు రాష్ట్రంలోని అన్ని పాఠశాలలో మేగా పేరేంట్ టీచర్స్ కార్యక్రమంతో తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమన్వయంతో విద్యార్థులలో మంచి పురోగతి సాధించవచ్చన్నారు.పాఠశాలకు వెళ్లినప్పుడు విద్యార్థులందరూ చాలా సంతోషంగా, బాగా చదువుకుంటున్నారని, ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలైన యూనిఫామ్స్ పుస్తకాలు, మధ్యాహ్న భోజన పథకం పట్ల అందరూ సంతృప్తిగా ఉన్నారని పేర్కొన్నారు.తల్లికి వందనం పథకం ద్వారా బడికి వెళ్లే పిల్లల కోసం ప్రభుత్వం అందించిన రూ. 15,000 ఆర్థిక సాయం పట్ల తల్లిదండ్రులు చాలా ఆనందాన్ని, సంతృప్తిని వ్యక్తం చేశారన్నారు.ప్రభుత్వం మారాక ఉపాధ్యాయులు కూడా చాలా శ్రద్ధగా పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పిస్తున్నారని తెలిపారు..విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల్లో అంతా బాగుందనే భావన ఉందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు, ఎంపిడిఓ,విద్యా కమిటి చైర్మన్, మండల పార్టీ అధ్యక్షుడు, మండల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల సమిష్ఠి కృషికి డ్వాక్రా సంఘాలు

**- జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్**



**కొత్తపేట ( మనసులో మాట) డిసెంబర్ 5..** డ్వాక్రా సంఘాలు మహిళల పేదరిక నిర్మూలన కు ఉపయోగంగా ఉంటాయని అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అన్నారు. శుక్రవారం ఆత్రేయపురం మండల పరిధిలోని నార్కెడి మిల్లి గ్రామంలో 11 మంది డ్వాక్రా సంఘ మహిళలతో నిర్వ హిస్తున్న ప్రజాప్రియ పచ్చల తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడు తూ రుచికరంగా తయారు చేసి. సరఫరాదారులతో స్థిరమైన లావాదేవీలు నిర్వహిస్తూ పరిశ్రమను లాభాపేక్ష దిశగా నిర్వహించాలని సూచిం చారు. సీజన్లో పెద్ద మొత్తంలో మామిడి కాయలు కొనుగోలు చేసి నిల్వలో ఉంచుకోవడం వంటి అంశాలలో మహి ళలు మరింత కీలకంగా వ్యవహరించాలన్నారు. ముడి పదార్థాలైన మామిడి మిరప నూనెలు ఎక్కడి నుంచి సేకరిస్తున్నారని ఆరా తీశారు. అనంతరం ఎగుమతి విక్రయాలపై అడిగి తెలుసుకున్నారు. మహారాష్ట్ర కర్ణాటక గుంటూరు చిత్తూరు తమిళనాడు తెలంగాణ తదితర ప్రాంతాలకు తరలించి విక్రయాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తయారీ ప్రక్రియ ప్రణాళిక గూర్చి డ్వాక్రా మహిళలను ప్రశ్నించారు. పచ్చడి తయా రీలో పరిశుభ్రత నిబంధ నలు పాటించాలని, సరైన పద్ధతులు, ప్రామాణిక రుచులతో పచ్చళ్ళు తయారు చేయాలన్నారు. ప్రతి దశలో నాణ్యత ప్రమా ణాలు ఉండేలా ప్రత్యేక చొరవ చూపాలని, నాణ్యత నియంత్రణ చర్య లు, పరిశుభ్రత చర్యలు, ప్రతి దశలోనూ పాటించాలి, సభ్యులకు శుభ్రత పట్ల అవగాహన కల్పించడం ఆహార భద్రత ప్రమాణాలు చట్ట ప్రకారం పాటించాలని సూచించారు .శుద్ధి చేసిన నీరు, పరిశుభ్రమైన పాత్రలు విని యోగించాలని,ప్యాకింగ్కు ముందు నాణ్యత తనిఖీ చేసుకోవాలన్నారు. ప్యాకేజింగ్, లేబెలింగ్ నిర్వహణ ఆకర్షణీయమైన లేబుల్స్ తయారీ తేదీ, గడువు తేది, పదార్థాలు, పోషక విలు వలు, చట్ట ప్రకారం ఉండాలన్నారు వివిధ గ్రేడ్లలో ప్యాకింగ్ ఎంపికలతో పాటుగా మూలధనం, నిత్యావసర ఖర్చులు, లాభం లెక్కిం చడం,బిల్లులు, ఖాతాలు, రికార్డులు నిర్వహణ పక్కాగా ఉండాలని, బ్యాంకు రుణాలు, ప్రభుత్వ సబ్సిడీల వినియోగం లాభనష్ట విశ్లేషణ, ఖర్చుల నియంత్రణపై దృష్టి పెట్టాల న్నారు. స్థానిక రైతు బజార్లలో విక్రయాలు చేపట్టాలి.కస్టమర్ల నుంచి అభిప్రాయాలు సేకరిస్తూ వ్యాపార వ్యాపార అభివృద్ధికై ముందుకు సాగాలన్నారు.గిడ్డంగి నిల్వ నిర్వహణ గ్రామీణ మహిళలకు ఉద్యో గావ కాశాలు, స్థిరమైన ఆదా యంతో ఆర్థిక స్వయం సమృద్ధిని సాధించాలన్నా రు ఈ కార్యక్రమంలో ఆర్డిఓ పి శ్రీకర్, ఏపీఎం గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరం పాలెం గ్రామంలో 33/11 కె.వి విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభం



**గండేపల్లి (మనసులోమాట) డిసెంబర్ 5..** గండేపల్లి మండలం సింగరం పాలెం లో శుక్రవారం 33/11కెవి విద్యుత్ సబ్స్టేషన్ ప్రారంభించిన జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మూడు కోట్ల 29 లక్షలు రూపాయలతో నిర్మించిన ఈ సబ్ స్టేషన్ సుమారు మూడు గ్రామాలకుఉపయోగపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ లో వోల్టేజ్ సమస్యతో బాధపడుతున్న సింగరంపాలెం, రామయ్య పాలెం, కే గోపాలపురం గ్రామాలకు విద్యుత్ సమస్యలు తీర్చేందుకు 33/11 విద్యుత్ సబ్స్టేషన్ నిర్మించడానికి స్థలం అందించిన మోహనరావుని ఈ సందర్భంగా అభినందిస్తున్నానని అదేవిధంగా గండేపల్లి లో ఐదు ఎకరాల స్థలంలో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మిస్తామని అన్నారు.

**ఫిల్టర్ వాటర్ ప్లాంట్ ప్రారంభం..**

గండేపల్లి మండలం సింగరం పాలెం గ్రామంలో మండల ప్రజా పరిషత్ నిధులు సుమారు రూ.5 లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ను జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ శుక్రవారం ప్రారంభించారు. ముందుగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సింగరంపాలెం గ్రామంలో ప్రజలకు శుద్ధి చేసిన మంచినీళ్లు అందించేందుకు ఈ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని మండల ప్రజా పరిషత్ నిధుల ఈ వాటర్ ప్లాంట్ నిర్మించమని అన్నారు. రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు, ఎస్వీఎస్ అప్పలరాజు, అడబాల భాస్కరరావు, కొత్త కొండబాబు, పాలచర్ల నాగేంద్ర చౌదరి, బొల్లం రెడ్డి రామకృష్ణ, సింగలూరి రామ్ దీప్, అక్కిన సుదర్శన్ రావు, ఎంపీడీవో హరికృష్ణ సత్యరెడ్డి, అక్కిన నాగేశ్వరరావు, బోళ్ల సతీష్, కుక్కల రమేష్, కుక్కల సురేష్, ఎస్ ఇ ప్రసాద్, ఇ ఇ వీరభద్రరావు, ఏ డి మలాకి అధికారులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ప్రచార దరువు.. చేయూత కరువు

- రైతులకు సాయమందించకున్నా ప్రచారం కోసం కోట్లు వెచ్చించిన కూటమి ప్రభుత్వం కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యం
- మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి



**అనపర్తి (మనసులోమాట) డిసెంబర్ 5..** ఇటీవల వ్యవసాయ శాఖ నిర్వహించిన "రైతన్నా....మీ కోసం" ప్రభుత్వ ప్రచార వేదికగా మారిపోయిందని, అనపర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి వ్యాఖ్యానించారు. అరచేతిలో వైకుంఠం చూపించడం, అబద్దాలతో మోసం చేయడం, రైతు చెవిలో పూలు పెట్టడంలో అరితేరిన ముఖ్యమంత్రి చంద్రబాబుఅని, "రైతన్నా....మీ కోసం" అంటూ లేని గొప్పలు చెప్పుకునేందుకు వేసిన ఎత్తుగడలు విఫలమయ్యాయని మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు. రైతుల సమస్యలు పరిష్కరించడంతో పాటు, పంచసూత్రాలు లక్ష్యంగా కార్యక్రమాన్ని రూపొందించి ప్రజా ప్రతినిధులందరూ ఇంటింటికి వెళ్లాలని ముఖ్యమంత్రి ఆదేశించినా, అన్నదాతలకు పూర్తి స్థాయిలో న్యాయం జరగడంలేదన్న అపనమ్మకం ఒకటైతే, ప్రస్తుత పరిస్థితుల్లో గిట్టుబాటు ధరలు లేక ఆవేశంతో రగిలిపోతున్న అన్నదాత వద్దకు వెళ్తే ఆగ్రహం తప్పదని కూటమి నేతలు భావిస్తున్నారని, అందుకే రైతుల గడపలు తొక్కడానికి కూటమి నేతలు భయపడుతున్నారని మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు.

కష్టకాలంలో రైతులను ఆదుకోలేకపోయినా ప్రభుత్వం కార్యక్రమ నిర్వహణ, ప్రచారం కోసం కోట్లు కుమ్మరించడం దారుణమన్నారు. ధాన్యం ధర విషయంలో రామకృష్ణారెడ్డి మాట్లాడలేని పరిస్థితిలో ఉన్నారని,అన్నదాత సుఖీభవ పథకం ప్రవేశపెట్టినా చాలామంది రైతులకు అనేక కారణాలతో పథకం దూరమైంది. ఇటీవల తుఫాను ప్రభావంతో పంటలు దెబ్బతిన్నా పరిహారం అందించలేదన్నారు.

వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వ హయాంలో అన్నదాతలకు సంబంధించి ఏటా మే నెలలోనే పెట్టుబడి సాయం కింద పంట సాగుకు సాయం అందించేవారు. కూటమి ప్రభుత్వం అధికార పగ్గాలు చేపట్టినా దాదాపు ఏడాది వరకు అన్నదాతకు సుఖీభవ అందలేదని డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు. వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వ హయాంలో రైతన్నకు వెన్నుదన్నుగా నిలిచామని డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి స్పష్టం చేశారు.

# భావి భారత సమాజం పాఠశాలల నుంచే రూపొందుతుంది

- కూటమి అధికారంలోకి వచ్చాక విద్యావ్యవస్థలో సమూల ప్రక్షాళన
- తమ పిల్లలు ఏమి చదువుతున్నారో తల్లిదండ్రులకు తెలియడానికే మెగా పేరెంట్ మీటింగ్స్
- కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రభుత్వం
- జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్



**జగ్గంపేట (మనసులోమాట) డిసెంబర్ 5..** భావిభారత సమాజం పాఠశాలల నుంచే రూపొందుతుందని జిల్లా టిడిపి అధ్యక్షుడు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ వ్యాఖ్యానించారు. జగ్గంపేట బిఆర్ అంబేద్కర్ బాలికల గురుకులలో జరిగిన మెగా పేరెంట్స్ మీట్ లో ఆయనపాల్గొన్నారు. ఉపాధ్యాయులతో, విద్యార్థుల తల్లిదండ్రులతో, విద్యార్థులతో మాట్లాడారు. ఒక రైతు అయినా,ఒక పారిశ్రామికవేత్త అయినా, ఒక రాజకీయ నాయకుడు అయినా విద్యార్థుల నుంచే వస్తారన్నారు. గత ప్రభుత్వ హయాంలో నాడు – నేడు పేరుతో కొన్ని పాఠశాలల్లో రంగుల మార్పు, అసంపూర్తి పనులతో వాటి భవిష్యత్తును గాలిలోకి నెట్టారని అన్నారు. ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టకుండా విద్యా వ్యవస్థకు ఇబ్బందులు కలిగించారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో డబుల్ ఇంజన్ సర్కార్ ప్రజల కోసం భావితరాల కోసం ఆలోచిస్తూ పనిచేస్తున్నాయన్నారు. మెగా డీఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టారని అన్నారు. యువ నాయకుడు నారా లోకేష్ విద్యా శాఖ మంత్రిగా ఏరీ కోరి బాధ్యతలు తీసుకుని ఆ శాఖ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నారని అభినందించారు. విద్యాశాఖ మంత్రిగా మంచి పేరు తెచ్చుకోవడం చాలా కష్టంగా గతంలో ఉండేదని అయితే తన పనితీరుతో అందరి ప్రశంసలు అందుకునేలా నారా లోకేష్ విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కార్పొరేట్ స్కూళ్లతో పోటీపడి ప్రభుత్వ పాఠశాలలు ముందుకు వెళ్లలేని పరిస్థితులు ఉన్నా విద్యావ్యవస్థను గాడిలో పెట్టి ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన మంచి విద్యను అందజేస్తున్నారని ప్రశంసించారు. కార్పొరేట్ పాఠశాల కంటే ప్రభుత్వ పాఠశాలల్లో మంచి విద్య, నాణ్యమైన విద్య లభిస్తుందని అన్నారు. కార్పొరేట్ పాఠశాలలు పెద్ద పెద్ద బిల్డింగుల్లో ఉండవచ్చని అయితే ప్రభుత్వ పాఠశాలల్లో పని చేసే ఉపాధ్యాయుల ప్రతిభ కార్పొరేట్ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు కన్నా అధికమన్నారు. గతంలో రెండు మెగా పేరెంట్ మీట్స్ నిర్వహించడం జరిగిందని ఇది మెగా పేరెంట్ మీట్ 3.0 అని అన్నారు. విద్యార్థులు ఎలా చదువుతున్నారు? ఎలా ప్రవర్తిస్తున్నారు అనేది తల్లిదండ్రులు తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అందుకోసం ఈ పేరెంట్ మీట్స్ అవసరమన్నారు. ఉపాధ్యాయుల్లో పోటీతత్వం పెరగడానికి ఎవరికి వారు తమ పాఠశాలల్లో విద్యార్థులకు కష్టపడి చదువు చెప్పి వారిని ఉన్నతంగా తీర్చిదిద్దాలనే స్ఫూర్తిని అందివ్వడం కోసం ఈ మెగా పేరెంట్ మీట్స్ దోహదపడతాయని ఆయన అన్నారు. గత ప్రభుత్వంలో పిల్లల ఎదురుగా రాజకీయాలు మాట్లాడటం, నాయకులను తిట్టడం, ప్రతీదానికి జగనన్న, జీలుగన్న అనే పేర్లు పెట్టడం ఉండేదన్నారు. ఇప్పుడు అటువంటి పరిస్థితులులేవన్నారు. మహానుభావులైన సర్వేపల్లి రాధాకృష్ణన్, డొక్కా సీతమ్మ వంటి మహనీయుల పేరుతో పథకాలు అమలవుతున్నాయన్నారు. తమ జీవితాన్నంతా సమాజం కోసం ధారపోసిన ఇటువంటి మహనీయుల పట్ల చిన్నారులకు అవగాహన కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు. మన నియోజకవర్గంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ విద్యాభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని కేజీ నుండి పీజీ వరకు ఒకే చోట విద్యను అందించేందుకు ఎడ్యుకేషనల్ హబ్ తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు,గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో పిల్లల తల్లిదండ్రులు ఎక్కడ?

- హై స్కూల్ మెగా పేరెంట్స్ డే లో ప్రశ్నించిన జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ
- ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తల్లిదండ్రుల హాజరుపై సంతృప్తి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే నెహ్రూ



**జగ్గంపేట (మనసులోమాట) డిసెంబరు 5..** రాష్ట్ర విద్యాభ్యాసంలో మౌలికమైన మార్పులు తీసుకువచ్చే దశలో మానవ వనరుల శాఖ మంత్రి, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విద్యార్థుల తల్లిదండ్రులతో ,ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం మెగా పేరెంట్స్ డే జగ్గంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశం పిల్లలు ఏ విధంగా చదువుతున్నారు, ఏ స్థాయిలో వారి విద్యాభ్యాసం జరుగుతుంది, ఈ పాఠశాలలో ఉన్న మౌలిక వసతులు ఏ విధంగా ఉన్నాయి, వీటికి కావలసిన ఏర్పాట్లు ఏ విధంగా చేసుకోవాలి అన్న విషయాలు పై విద్యార్థుల తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు చర్చించుకునే సమావేశం ఈ ఆత్మీయ సమావేశమని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు. కానీ ఈ ఆత్మీయ సమావేశంలో విద్యార్థులు ఉన్నారే తప్ప వాళ్ళ తల్లిదండ్రులు తక్కువ మంది హాజరు కావడంతో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ హై స్కూల్ హెడ్మాస్టర్ ను ప్రశ్నించారు. పాఠశాల పై దృష్టి పెట్టి మీ యొక్క విధి నిర్వహిస్తే ఈ విధంగా జరిగేది కాదని హెచ్చరించారు. మీకేమైనా పనులు ఉంటే, వ్యాపారాలుంటే, వేరే ఉద్యోగాలు ఏమైనా చేసుకుంటే ఇక్కడ నుంచి బదిలీ అయిపోయి మీ ఉద్యోగాలు చేసుకోండి అని సలహా ఇచ్చారు. అంతేగాని ఇక్కడ ఉద్యోగం చేస్తూ మీ యొక్క వ్యవహారాలను చక్కబెట్టుకోవడం సరైన విధానం కాదని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. మీరు హెచ్ఎం గా ఉండగా పాఠశాలలో 10 50 మంది ఉండగా ఇప్పుడు 850 మందికి ఎందుకు తగ్గిందని ప్రశ్నించారు. హై స్కూల్లో మధ్యాహ్న భోజన పథకంలో విద్యార్థులందరూ భోజనం చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన మెగా పేరెంట్స్ డే లో పాల్గొని విద్యార్థులు ఉద్దేశించి ప్రసంగించారు. కాలేజీలో జరుగుతున్న మంచి కార్యక్రమాలను చూసి ఆయన అభినందించారు. విద్యార్థుల తల్లిదండ్రుల హాజరు ఎక్కువగా ఉండటంతో సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఒక విద్యార్థిని తల్లి ప్రభుత్వం చేస్తున్న ఈ మంచి కార్యక్రమం పై మాట్లాడి ఆహుతులను అలరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, ఉపాధ్యాయులు, లెక్చరర్స్, స్కూల్ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు తక్షణ పరిష్కారం కోసం అధికార్లు ప్రత్యేక దృష్టిపెట్టాలి

**ఏలూరు/ నూజివీడు, డిసెంబరు 05(మనసులో మాట) ..** నూజివీడు మంత్రి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం పిజిఆర్ యస్ (ప్రజాధర్బార్) వేదిక ద్వారా ప్రజలు నుండి అర్జీలను స్వీకరించి, రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కారం చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ ఈ రోజు నిర్వహించిన ప్రజాధర్బార్ కు విశేషస్పందన వచ్చిందని, ఎక్కువ సంఖ్యలో ప్రజలు హాజరు అయ్యి అర్జీలు ఇవ్వడం జరిగిందని అన్నారు. కొన్ని సమస్యలను తక్షణ పరిష్కారం చూపామని, మిగిలిన అర్జీలను నిర్ణీత సమయంలోగా నాణ్యమైన పరిష్కారం చూపాలని అధికారులకు ఆదేశించామని తెలిపారు. ప్రజలు నుండి వచ్చిన ఏలాంటి సమస్యనైనను చిరునవ్వుతో పలకరిస్తే సగం సమస్య పరిష్కారం అయినట్లేనని అన్నారు. ఓర్పు, సహనంతో జాగ్రత్తగా పరిశీలించి నాణ్యమైన పరిష్కారం చూపినప్పుడే ప్రజా ప్రతినిధులకు, అధికారులకు మంచి పేరు వస్తుందని అన్నారు. ముఖ్యంగా ప్రజలు అనేక దీర్ఘకాలిక సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని గమనించామని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజా ధర్బార్ నిర్వహించాలని ఆదేశించారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నుండి శాసనసభ్యులు వరకు సమంత తప్పకుండా ప్రజా ధర్బార్లు నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రజలు నుండి ముఖ్యంగా ల్యాండు, రెవిన్యూ, సివిల్, ఫారెస్ట్, విద్యుత్, ఇతర సమస్యలు నాదృష్టికి వచ్చాయని పరిష్కారం చూపాలని క్రమం తప్పకుండా ప్రజాధర్బార్ వేదికలు ఏర్పాటు చేసి, ప్రజలు సమస్యలకు పరిష్కారం చూపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, కూటమి నాయకులు, అర్జీదారులు వారి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.





## చింతూరు లో మావోయిస్టుల కార్యకలాపాలకు తీవ్ర వ్యతిరేకత

- గ్రామ ప్రజలు విద్యార్థి సంఘాల ధర్నా
- మావోయిస్టు పార్టీ దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసన
- మారేడుమిల్లి ఎన్కౌంటర్ ప్రాంతాన్ని సందర్శనకు వచ్చిన ఓ యు విద్యార్థులను చింతూరులో అడ్డగింత

**ఎటపాక( మనసులో మాట), డిసెంబరు 5:** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు డివిజన్ కేంద్రంలో స్థానిక గ్రామస్తులు విద్యార్థి సంఘాలు, శుక్రవారం మావోయిస్టులకు వ్యతిరేకంగా ఒక సంయుక్త ధర్నాను నిర్వహించరు. ఏజెన్సీ ప్రాంతంలో మావోయిస్టుల కార్యకలాపాలు, బంద్ ప్రకటనల వల్ల ప్రజలకు కలిగే బాధలను వ్యతిరేకించారు. మావోయిస్టులు మాకు వద్దు అనే నినాదం మధ్య జరిగిన ఈ నిరసనలో స్థానికులు తమ ఆగ్రహాన్ని స్పష్టంగా వ్యక్తం చేశారు. ప్రజలు విద్యార్థి నేతలు తమ విజ్ఞప్తిలో మావోయిస్టులు తమ స్వార్థపూరిత రాజకీయ లక్ష్యాల కోసం మా ఏజెన్సీ ప్రాంతాన్ని అభివృద్ధికి అడ్డంగా ఉంచారు అని అన్నారు. మావోయిస్టులు తరచూ ఏదో ఒక కారణం చూపిస్తూ బంద్ ప్రకటిస్తూ, ప్రజా రవాణాను పూర్తిగా స్తంభింప చేస్తున్నారని. దీనివల్ల సామాన్య జనులు, విద్యార్థులు, రోజువారీ కార్మికులు భయంతో, బాధతో జీవిస్తున్నారన్నారు. పాఠశాలు, వైద్యం, రోజుగారీ అవసరాల కోసం కూడా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు.

విద్యార్థి సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ, మావోయిస్టు కార్యకలాపాలకు బహిరంగ మద్దతు ఇవ్వడం ఇటీవలి ఎన్కౌంటర్ స్థలానికి విచారణకు వెళ్లడం వంటి చర్యలు మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అందుకే ఇటీవల ఎన్కౌంటర్ జరిగిన ప్రాంతానికి వెళ్తున్న ఓయుస్ (ఉస్మానియా విశ్వవిద్యాలయం) విద్యార్థులను స్థానిక ప్రజలు, విద్యార్థి సంఘాలు అడ్డుకున్నామని అన్నారు. ఇటువంటి చర్యలు ఏజెన్సీప్రాంత శాంతి భద్రతలకు, అభివృద్ధి ప్రక్రియకు భంగం కలిగిస్తాయి అని తెలిపారు.

ఈ సందర్భంగా,మావోయిస్టు పార్టీ దిష్టి బొమ్మను తగలబెట్టి వారి కార్యకలాపాల పట్ల తీవ్ర నిరసనను ప్రదర్శించారు. ప్రజలు విద్యార్థులు ప్రభుత్వాన్ని రాష్ట్ర పోలీస్ శాఖను కోరారు. మావోయిస్టుల కార్యకలాపాలను నిర్ణయాత్మకంగా అరికట్టాలని తద్వారా ప్రాంత ప్రజలు భయముకు లేకుండా, అభివృద్ధి మార్గంలో సురక్షితంగా నడవగలరని ఏజెన్సీ ప్రాంత ప్రజలు ఈ ప్రాంతం శాంతియుతంగా ఉంచాలని కోరారు. ఈ ధర్నాకు స్థానిక గ్రామస్తులు, వివిధ విద్యార్థి సంఘాల ప్రతినిధులు, సామాజిక సంస్థలు పాల్గొన్నారు.

## గోకవరంనకు డిగ్రీ కాలేజీ తీసుకువస్తా

- విద్యాశాఖ మంత్రి లోకేష్ ఆలోచనలతో విద్యాశాఖలో నూతన సంస్కరణలు
- గోకవరం మెగా పేరెంట్స్ డే లో ఎమ్మెల్యే జ్యోతుల
- ఎమ్మెల్యే నెహ్రూ చొరవతో ప్రభుత్వ జూనియర్ కళాశాలకు మౌలిక వసతులు ఆనందం వ్యక్తం చేసిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు



**గోకవరం (మనసులో మాట), డిసెంబర్ 5 :** గోకవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన మెగా పేరెంట్స్ డే కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గం శాసనసభ్యులు, టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలల ద్వారా ఉన్నత విద్య అందించడమే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విజన్ నని ఎమ్మెల్యే జ్యోతుల అన్నారు. ప్రపంచంతో పోటీపడే విధంగా నూతన టెక్నాలజీని విద్యార్థులకు మంత్రి లోకేష్ అందుబాటులోకి తీసుకొచ్చారన్నారు. విద్యార్థులు జీవితాలు బాగుండాలంటే ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమిష్టిగా కొన్ని త్యాగాలు చేయక తప్పదన్నారు. రాష్ట్రంలో నూతనంగా డిగ్రీ కళాశాలలు మంజూరు అయినట్లయితే మంత్రి నారా లోకేష్ తో మాట్లాడి మొదటగా గోకవరంనకు డిగ్రీ కళాశాల తీసుకొస్తానని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తెలిపారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ అడపా భరత్ కుమార్ , రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్ వి ఎస్ అప్పలరాజు, సూరంపాలెం ప్రాజెక్ట్ చైర్మన్ ఉంగరాల రాము, సొసైటీ చైర్మన్ గాజింగం సత్తిబాబు, మండల టిడిపి కన్వీనర్ పిల్లా అర్జున సారధి, క్లస్టర్ ఇంచార్జ్ కన్న బాబు , బిజెపి మండల అధ్యక్షుడు ఇనుకోటి బాపన్న దొర, రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయి, నియోజవర్గ స్థాయి కూటమి నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు,

## ఒయాసిస్ ఐ వి ఎఫ్ ఆధ్వర్యంలో జననీ యాత్ర మొబైల్ బస్సు



**అనపర్తి (మనసులో మాట) డిసెంబర్ 5:** అనపర్తి కళావేదిక వద్ద ఒయాసిస్ ఐ వి ఎఫ్ ఫెటిలిటీ వారి ఆధ్వర్యంలో, జనని యాత్ర మొబైల్ అటిలిటీ క్లినిక్ ను ప్రారంభించిన, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో ఈస్టర్న్ డెల్టా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ తమలంపూడి సుధాకర్ రెడ్డి, అనపర్తి సొసైటీ చైర్మన్ కొవ్వూరి శ్రీనివాసరెడ్డి ( దత్తుడు శీను ) కర్రీ వెంకటరామారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జుత్తిక సూర్య కుమారి, కుతుకులు ప్రెసిడెంట్ జీ. హేమ తులసి, ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గం, అనపర్తి మండలం,అనపర్తి టౌన్ కూటమి నాయకులు, కార్యకర్తలు,తెలుగు మహిళలు పాల్గొన్నారు.



## పేరెంట్స్ మీటింగ్ వల్లఎన్నో ప్రయోజనాలు

### ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఒక చక్కటి వేదిక ఆర్జెడి.జి.నాగమణి వెల్లడి

**ఐ. పోలవరం,(మనసులో మాట) డిసెంబర్ 5..** సమాజంలో తల్లితండ్రుల బాధ్యత తెలుసుకునేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న సమీక్ష సమావేశాలు ఎంతో సత్ప్రయోజనాలను ఇస్తాయని విద్యాశాఖ ఆర్జెడి జి నాగమణి వెల్లడించారు. క్రమశిక్షణ, మంచి విద్య, సంస్కారం తోపాటు సమాజంలో జరుగుతున్న పరిణామాలు ఎప్పటికప్పుడు తెలుస్తాయన్నారు. శుక్రవారం ఐ. పోలవరం హై స్కూల్ వద్ద జరిగిన తల్లితండ్రుల ఉపాధ్యాయులు పేరెంట్స్ సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఐ పోలవరం హై స్కూల్ హెచ్.ఎం వీధి సురేష్ బాబు అధ్యక్షతన జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల సమావేశం జరిగింది. ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. విద్యా వ్యవస్థలో ప్రధానంగా విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు కీలకమని ప్రభుత్వం విద్యా వ్యవస్థ బలోపేతానికి వీరితో పాటు సమాజాన్ని భాగస్వాములు చేసి పాఠశాల బలోపేతానికి మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మూడవ దఫా జరుగుతున్న ఈ సమావేశంలో ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులతో చర్చించి వారి బంగారు భవిష్యత్తుకు పునాదులు వేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో భాగంగా ఫిజిక్స్ ల్యాబ్ బయాలజీ ల్యాబ్ ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ తదితర ప్రయోగశాలను సందర్శించి విద్యార్థులు వివరించే విషయాలను పరిశీలించి విద్యార్థులను అలాగే ఉపాధ్యాయులను ఆర్జెడి జి. నాగమణి అభినందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ , సమగ్రశిక్ష ఏపీసి మమ్మీ సీఎంఓ బొరుసు సుబ్రహ్మణ్యం . పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ బొలిశెట్టి వీర్రాజు , కో ఆప్టేడ్ మెంబర్ సాగిరాజు సూరిబాబు రాజు, బొంతు వరప్రసాద్ , మద్దిరెడ్డి కుమార్ . సీతారాం తదితరులు పాల్గొన్నారు.

## జగన్మోహిని కేశవ, వేణుగోపాల స్వామి ఆలయ అన్నదాన పథకానికి రూ 5వేలు విరాళం




**కొత్తపేట (మనసులో మాట) నవంబర్ 5..** జిల్లాలోని ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం ర్యాలీ జగన్మోహిని కేశవ స్వామి వేణుగోపాలస్వామి ఆలయ అన్నదాత పథకానికి, తణుకు చెందిన పొక్కునూరి లలితా పద్మ కామేశ్వరి, ఆలయొ భాగవతం వెంకటరమణమూర్తి కి రూ.5,వేలు116 విరాళం అందజేశారు . దాతలకు ఆలయ విశిష్టత తెలిపి స్వామి ప్రత్యేక దర్శనం, ఆశీర్వచనం చేయించి, స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వేద పండిట్ పని శర్మ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లల
## ఉన్నత విద్యకు కృషి చేయాలి



**ఏలూరు, డిసెంబర్, 5 (మనసులో మాట)..** విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తుని అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని జిల్లా జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ చెప్పారు. స్థానిక ఈదర సుబ్బమ్మదేవి నగరపాలక హైస్కూల్ లో శుక్రవారం జరిగిన మెగా పేరెంట్స్, టీచర్స్ ఆత్మీయ సమావేశంలో జేసీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేసీ అభిషేక్ గౌడ మాట్లాడుతూ విద్యార్థుల విద్యా పురోగతి కోసం ప్రజల భాగస్వామ్యం ముఖ్యంగా తల్లితండ్రుల పాత్ర మెగా పిటిఎంలో కీలకమని, తల్లితండ్రులు, ఉపాధ్యాయులు మరియు పాఠశాలల మధ్య బంధాన్ని బలోపేతం చేయడానికి పేరెంట్స్, టీచర్స్ సమావేశం వేదికగా పనిచేస్తోందన్నారు. విద్య ద్వారానే సమాజంలో మార్పును తీసుకురాగలమన్నారు. ప్రతీ తల్లితండ్రులు తమ పిల్లలకు ఉన్నత విద్య అందించేందుకు కృషి చేయాలన్నారు. తల్లితండ్రులు తమ పిల్లల అభ్యాసన సామర్ధ్యాన్ని తెలుసుకోడానికి , వాటిలో లోపాలను ఉపాధ్యాయులతో సరిదిద్దేందుకు అవకాశం ఉంటుందన్నారు. తమ పిల్లలు ఏ ఏ సబ్జెక్టు లలో వెనుకబడి ఉన్నారో తెలుసుకుని, వాటిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవచ్చని, దీని కారణంగా నూరుశాతం ఉత్తీర్ణతా ఫలితాలు కలుగుతాయన్నారు. ప్రతీ విద్యార్థికీ 10వ తరగతి ఉత్తీర్ణత ఎంతో కీలకమని, విద్యార్థులకు వారి ఉజ్వల భవిష్యత్తుకు తీసుకోవలసిన ఎంపికలపై ఉపాధ్యాయులు విద్యార్థులకు దిశా నిర్దేశం చేయాలన్నారు. మెగా పేరెంట్స్, టీచర్స్ ఆత్మీయ సమావేశంలో విద్యార్థుల విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాన్ని సమీక్షించుకోవడంతోపాటు, వారి శారీరక, మానసిక ఆరోగ్య పరిస్థితులను గురించి కూడా చర్చించడం జరుగుతుందన్నారు. అనంతరం విద్యార్థులు, వారి తల్లితండ్రులకు భోజనాన్ని జేసీ అభిషేక్ గౌడ స్వయంగా వడ్డించి, వారితో కలిసి సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో విద్యా శాఖ, నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రధానమంత్రి స్కూల్ ఆఫ్ రైజింగ్ ఇండియా పథకం ద్వారా లైబ్రరీ భవనం ప్రారంభించిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి

**అనపర్తి (మనసులో మాట) డిసెంబర్ 5:** అనపర్తి ద్వారంపూడి బుల్లెమ్మాయి జడ్పీ గర్ల్స్ హై స్కూల్ నందు శుక్రవారం ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి వివిధ ప్రారంభత్సవాల్లో భాగంగా ప్రధానమంత్రి స్కూల్ ఆఫ్ రైసింగ్ ఇండియా పథకం ద్వారా, 23.10 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన లైబ్రరీ భవనం, 7.16 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన, పాల్ ల్యాబ్, స్థానిక ఐటిసి కంపెనీ 1977- 78 బ్యాచ్ పూర్వ విద్యార్థుల భాగస్వామ్యంతో, 9 లక్షల రూపాయలతో నిర్మించిన కాంపౌండ్ వాల్, శంకుస్థాపన చేసిన చేసిన ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గ మండల, టౌన్ కూటమి నాయకులు కార్యకర్తలు, తెలుగు మహిలలు పాల్గొన్నారు.

## మొబైల్ ఫోన్ వినియోగానికి విద్యార్థులంతా దూరంగా ఉండాలి



**పిఠాపురం,(మనసులో మాట) డిసెంబరు 5:** ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ స్ఫూర్తిగా ప్రతి విద్యార్థి జీవితంలో అత్యున్నత శిఖరాలకు చేరుకోవాలని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు తుమ్మల రామస్వామి(బాబు ) తెలిపారు. శుక్రవారం పిఠాపురం నియోజకవర్గంలోని పలు పాఠశాలల్లో తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాలు ఘనంగా నిర్వహించారు. పిఠాపురం పట్టణంలో గల ఆర్ఆర్బీ హెచ్ ఆర్ ప్రభుత్వ కళాశాలలో ఏర్పాటుచేసిన తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని తుమ్మల బాబు మాట్లాడారు. విద్యార్థి దశ నుండే మంచి అలవాట్లు క్రమశిక్షణ నేర్చుకోవాలని తద్వారా ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రుల విద్యార్థుల యొక్క ఉజ్వల భవిష్యత్తుకై కృషి చేయాలన్నారు. పిల్లలు ఎక్కువగా మొబైల్ ఫోన్ వినియోగిస్తున్నారని మొబైల్ ఫోన్ వల్ల ఉపయోగం ఎంతుందో నష్టం కూడా అంతే ఉందన్నారు. మొబైల్ ఫోన్ కు దూరంగా పుస్తకాలకు దగ్గరగా విద్యార్థులంతా ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం నియోజకవర్గ అయిదుగురుకు కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు,ఓదురి కిషోర్, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ చల్లా లక్ష్మి, శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ పెంకె జగదీష్, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టిడిపి యువ నాయకుడు బత్తుల పుట్టినరోజు వేడుకలు



**గోకవరం (మనసులో మాట), డిసెంబర్ 5 :** జగ్గంపేట శాసనసభ్యుడు , టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ సమక్షంలో గోకవరం మండలం వెదురుపాక టిడిపి యువ నాయకుడు, యూనిట్ ఇన్చార్జ్ బత్తుల శ్రీనివాస సారంగదరుడు (ఎస్ బాబు) పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సమక్షంలో ఎస్ బాబు కేక్ ను కట్ చేశారు. స్వయంగా ఎమ్మెల్యే కేకును ఎస్ బాబుకి తినిపిస్తూ శుభాకాంక్షలు అందజేశారు. ఎమ్మెల్యే నెహ్రూ కు ఎస్ బాబు పాదాభివందనం చేస్తూ ఆశీస్సులు అందుకోవడం జరిగింది. ఎమ్మెల్యే తో పాటు నియోజవర్గ టిడిపి నాయకులు ఎస్ బాబు కి శుభాకాంక్షలు అందించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మద్దతు ధరతో ధాన్యం కొనుగోలు చేయాలి



**యానాం (మనసులో మాట), డిసెంబరు 5:** ఆరుగాలం శ్రమించి పండించిన పంటను మద్దతు ధరతో తక్షణమే కొనుగోలు చేయాలని యానాం ప్రాంత రైతులు కోరారు. ఈ మేరకు శుక్రవారం వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ పండించిన పంటను యానం రైస్ మిల్స్ కొనుగోలు చేయడం లేదని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. ట్రాక్టర్ల కోసం 8నెలల క్రితం డబ్బు చెల్లించినా ఈ రోజు వరకు ట్రాక్టర్లు రిలీజ్ చేయలేదని, వెంటనే రైతులు ధాన్యం కు మద్దతు ధర ఇప్పించమని, రైతులకు సహకరించమని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో యానాం ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ కోపరేటివ్ సొసైటీ అధ్యక్షులు మాజేటి సత్య భాస్కర్, కోన వెంకట్రావు, ఈలప్రోలు విష్ణు , మల్లాడి శామ్యూల్, కొండమూరి భాస్కరావు, మాజేటి కృష్ణ మూర్తి , ప్రసాదరాజు, మట్ట సురేష్ పలువూరు రైతులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు

# మెగా పేరెంట్స్,టీచర్స్ సమావేశాలు దోహదం



**దెందులూరు/ ఏలూరు, డిసెంబర్, 5 (మనసులో మాట)..** ప్రభుత్వ పాఠశాలలలో విద్యా ప్రమాణాల స్థాయిని మెరుగుపరిచేందుకు పేరెంట్స్, టీచర్స్ సమావేశాలు ఎంతగానో దోహదం చేస్తాయని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. స్థానిక గారపాటి హైమావతి దేవి జిల్లా పరిషత్ హైస్కూల్ ప్లస్ లో శుక్రవారం పండుగ వాతావరణంలో జరిగిన మెగా పిటిఎం -3. %వా% కార్యక్రమంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తమ పిల్లల అభ్యాసన సామర్థ్యాన్ని ప్రతీ తల్లితండ్రులు తెలుసుకుని వాటిని మెరుగుపరచుకోవడం ద్వారా ఉత్తమ ఫలితాలు సాధించవచ్చున్నారు. గత జులై, 10వ తేదీన జిలాల్లోని అన్ని ప్రభుత్వ, పాఠశాలలు, కళాశాలల్లో నిర్వహించిన మెగా పిటిఎం -2. %వా% కార్యక్రమం మంచి ఫలితాలు ఇచ్చిందన్నారు. విద్యావ్యవస్థలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చిందని, వాటిని అందిపుచ్చుకుని విద్యార్థులు ఉజ్వల భవితను సాధించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నూరు శాతం ఉత్తీర్ణత స్థాయిని సాదించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని, అందుకు 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలన్నారు. ఏ సబ్జెక్టులలో ఏ విద్యార్థి వెనుకబడి ఉన్నాడో తెలుసుకుని, వారిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి అందుకు అనుగుణంగా ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. పాఠశాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు తాను అందిస్తానని, అందుకు ప్రతిగా చక్కగా చదువుకుని మంచి ఫలితాలు సాదించాలన్నారు.

దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నదన్నారు. రాష్ట్ర బడ్జెట్ లో తల్లికి వందనం కార్యక్రమానికి అత్యధిక నిధులు కేటాయించడం , విద్యాభివృద్ధికి తమ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందన్నారు. తల్లితండ్రులు తమ పిల్లల అభ్యాసన సామర్థ్యాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకుని, వాటిని మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులతో చర్చించేందుకు పేరెంట్స్, టీచర్స్ సమావేశాలు మంచి వేదికని, ఇటువంటి కార్యక్రమానికి విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ శ్రీకారం చుట్టారన్నారు. ప్రతీ విద్యార్థి తల్లితండ్రులు మెగా పిటిఎం కార్యక్రమంలో తప్పనిసరిగా పాల్గొనేలా ఉపాధ్యాయులు, విద్యాశాఖాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు విద్యా ప్రమాణాలు మెరుగుపడేలా కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా రైజింగ్ స్టార్ సాధించిన విద్యార్థి, ఎం ఎం ఎస్ స్కాలర్షిప్ సాధించిన విద్యార్థులు, మాక్ అసెంబ్లీ కి ఎంపికైన విద్యార్థులకు మెమెంటోలను జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే అందజేశారు ఈ సందర్భంగా పాఠశాలకు అవసరమైన క్రీడా పరికరాలు, ప్రహరీ గోడ, టాయిలెట్లు, క్రీడా స్థలం అభివృద్ధి, సైకిల్ స్టాండ్ తదితర సౌకర్యాలను కల్పించాల్సిందిగా విద్యార్థులు కోరగా, మంజూరు చేస్తామని కలెక్టర్, ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బాల్య వివాహాలను నిర్మూలిస్తామని సభకు హాజరైన అందరితో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో జిల్లా విద్య శాఖాధికారి వెంకటలక్ష్మమ్మ, నియోజకవర్గ ప్రత్యేక అధికారి, గృహ నిర్మాణ శాఖ పీడీ సత్యనారాయణ ఐసిడిఎస్ శారద, జిల్లా బాలల సంరక్షణాధికారి సూర్యచక్రవేణి, తహసీల్దార్ సుమతి, ఎంఈఓ ఏ .వి. ఎన్ .వి. ప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వడ్లపట్ల విజయ్ కుమార్, యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ పెనుబోయిన మహేష్, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ బొత్సా కిషోర్, సర్పంచ్ తోట ఏసమ్మ ప్రభృతులు పాల్గొన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు, తల్లితండ్రులకు జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి, ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ లు భోజనం స్వయంగా వడ్డించి వారితో కలిసి సహపంక్తి భోజనం చేశారు.

# కేజీబీవీ లో మెగా పేరెంట్స్ అండ్- టీచర్స్ డే



**కోటనందూరు (మనసులో మాట) డిసెంబర్ 5..** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రభుత్వ పాఠశాలలో జరిగిన మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ అల్లిపూడి కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిథిగా తుని నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షుడు అంకంరెడ్డి బుల్లిబాబు పాల్గొన్నారు .ఈకార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు నాయకులు విద్యార్థునుల కు పోటీ పరీక్ష లలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేసి విద్యలో మరింతగా రాణించాలని తెలియజేశారు .అంకంరెడ్డి బుల్లిబాబు మాట్లాడుతూ పబ్లిక్ పరీక్షలు దగ్గర పడుతున్నవి కనుక విద్యార్థినులందరు చదువుపై దృష్టి పెంచి మంచి రిజల్ట్ తీసుకుని రావాలని మాట్లాడారు ఈ కార్యక్రమంలో పాఠశాలలో ఏర్పాటు చేసిన, తల్లిదండ్రుల ఆహ్వానం, టి.ఎల్. ఎమ్ ఎగ్జిబిషన్ క్రాఫ్ట్ ఫైర్, సైన్స్ ఫైర్, లైబ్రరీ బుక్స్ ప్రదర్శనలు మరియు విద్యార్థునుల సాంస్కృతిక కార్యక్రమంలు అందర్నీ ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జి. రాజేశ్వరి పాఠశాల నివేదికను తెలియజేయడం జరిగింది. ఈ కార్యాక్రమం లో తెలుగుదేశం పార్టీ నాయకులు జనసేన పార్టీ నాయకులు విద్యార్థినులు మరియు తల్లిదండ్రులు ,స్కూల్ టీచర్లు పాల్గొన్నారు . స్కూల్ చైర్మన్ అంకంరెడ్డి దుర్గ గోపి, గ్రామ తెలుగుదేశం గ్రామ పార్టీ ప్రెసిడెంట్ అంకంరెడ్డి గోపి, పి హెచ్ సి వైస్ చైర్మన్ కొండబాబు, చిటికెల సత్తిబాబు, చింతకాయల వెంకటరమణ, నరేష్,పెదపాత్రుని సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం కృషి

### - మండల వ్యాప్తంగా మెగా పేరెంట్స్ ,టీచర్స్ మీటింగ్



**ప్రత్తిపాడు, (మనసులోమాట).** విద్యా రంగాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం మెగా పేరెంట్స్-టీచర్స్ సమావేశాలు 3.0ను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందనీ పలువురు వక్తలు కొనియాడారు. శుక్రవారం మండల వ్యాప్తంగా మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా ప్రత్తిపాడు,ధర్మవరం గ్రామంలో ఏర్పాటు చేసిన పేరెంట్స్ మీటింగ్ లో ఖాదీ బోర్డ్ వైస్ చైర్మన్ కొమ్ములు కన్నబాబు,మండల అభివృద్ధి అధికారి ఎం వి ఆర్ కుమార్ బాబులు మాట్లాడుతూ తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల మధ్య అనుబంధం ఎంత దృఢంగా ఉంటే పిల్లల్లో పాజిటివ్ దృక్పథం అంత వేగంగా పెరుగుతుందన్నారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ, సృజనాత్మకత,విలువలు పెంచడం సమాజ భవిష్యత్తును కచ్చితంగా నిలబెడుతుందని చెప్పారు. ప్రతి విద్యార్థిలో అద్భుతమైన ప్రతిభ దాగి ఉంటుందని దాన్ని వెలికి తీయడమే తల్లిదండ్రుల బాధ్యతని, ప్రతి విద్యార్థి ఉత్తమ భవిష్యత్తు కొసం ఇటువంటి సమావేశాలు దోహదపడతాయని మండల విద్యాశాఖ అధికారి రాజబాబు అన్నారు.బాల్య వివాహాలతో అనర్థాలు తప్పవని వాటిని నిర్మూలించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చర్యలు అమల్లోకి తెచ్చేయన్నారు,గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత భవిష్యత్ నాశనమవుతుందనని తల్లిదండ్రులు తమ పిల్లలను ఎంతో గొప్పవాళ్ళను చేయాలనే ఆశతో ఉంటే కొంత మంది యువత డ్రగ్స్కు అలవాటు పడుతున్నారని, ప్రతి ఒక్కరు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని ఎస్సై లక్ష్మి కాంతం చెప్పారు. అనంతరం వివిధ రకాల క్రీడలు, తది తర వాటిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు మండల తహశీల్దార్ సూర్యకుమారి ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యా కమిటీ చైర్మన్ లు, మాజీ సర్పంచ్ లు యేళ్ళ విశ్వేశ్వరరావు మురవరప్రసాద్.కూటమి నాయకులు మదీనే దొరబాబు ఐసిడిఎస్ అధికారులు, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బాల్య వివాహ ముక్త భారత్ లక్ష్యంగా ముమ్మర కృషి

### - బాల్య వివాహ ముక్త భారత్ పేరిట అవగాహన కార్యక్రమాల నిర్వహణ
### - బాలికల విద్యా, రక్షణ, ఆరోగ్యం, అభివృద్ధికి ప్రతి కుటుంబం కృషి చేయాలి




**పిఠాపురం, (మనసులో మాట) డిసెంబరు 5 :** శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ సిహెచ్ లక్ష్మి ఆదేశాల మేరకు బాల్య వివాహాల నిర్మూలన లక్ష్యంగా బాల్య వివాహ ముక్త్ భారత్ కార్యక్రమం నిర్వహించారు. మండల స్థాయి బాల్యవివాహ నిషేధ అధికారులకు శుక్రవారం ఉప్పాడ కొత్తపల్లిలో అవగాహన కల్పించారు.స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల నందు ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ దుర్గాదేవి ఆధ్వర్యంలో ఈ సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు తుమ్మల బాబు, పాల్గొన్నారు. బాల్యవివాహాల వలన కలిగే దుష్పరిణామాలు చట్టపరమైన అంశాలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. బాల్యవివాహాల నిర్మూలనకు అవగాహన కోసం ప్రతిజ్ఞ చేశారు. పిఠాపురం ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ దుర్గాదేవి మాట్లాడుతూ బాల్యవివాహాల నిర్మూలనకు అధికారులు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పని చేయాలని కోరారు. అమ్మాయి వివాహ వయసు కనీసం 18 సంవత్సరాలుగాను అబ్బాయి వివాహ వయస్సు 21 సంవత్సరాలుగాను నిర్ణయించడమైనదని అంతకన్నా తక్కువ వయసు కలిగిన వారి వివాహాలు చేసుకోవడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. బాల్యవివాహాలు తమ దృష్టికి వస్తే ప్రజలు 1098 కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు. జిల్లా బాలల హక్కుల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ బి దుర్గారాణి మాట్లాడుతూ, బాలల హక్కుల పరిరక్షణ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సమాజంలో మార్పు తీసుకు రావడంలో ప్రతి అధికారి పాత్ర కీలకమని పేర్కొన్నారు. విద్యార్థులును ఉద్దేశించి మాట్లాడుతూ బాలివివాహాలను నిరోధించడంలో విద్యార్థులు కూడా భాగ్యస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం నియోజకవర్గ జనసేన ఐదుగురు సభ్యులు కమిటీ సభ్యుడు మాజీ ఎమ్మెల్యే పెండం దొరబాబు, మండల విద్యాధికారి బుర్ర వేణుగోపాల్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు వీరలక్ష్మి సారమ్మ, మానసా దేవి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అన్నపూర్ణ, జనసేన నాయకులు ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్

**గండేపల్లి (మనసులో మాట) డిసెంబర్ 5..** మండలంలో ఉన్న సమస్యలు పరిష్కరించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా దర్బార్ ఏర్పాటు చేసిందని స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కర్రీ హరికృష్ణ సత్యారెడ్డి ఆధ్వర్యంలోప్రజా దర్బార్ కార్యక్రమానికి ఎమ్మెల్యే నెహ్రూ విచ్చేసి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్రాగునీరు, డ్రైనేజీ రోడ్లు, పింఛన్లు, పాఠశాల అభివృద్ధిలో పై అర్జీలు వచ్చాయని వాటిని వెంటనే సంబంధిత అధికారులకు తెలపడం జరిగిందన్నారు. ఈ డిసెంబర్ నెలలో ప్రతి శుక్రవారం ప్రజా దర్బార్ కార్యక్రమం ఉంటుందని ఎవరికి ఎటువంటి సమస్య వచ్చినా, వారు ఈ ప్రజా దర్బార్ లో ఫిర్యాదు చేసుకోవచ్చున్నారు. అంతే తప్ప కుటుంబ తగాదాలు వ్యక్తిగత గొడవలు వంటి సమస్యలను పరిశీలించడం జరగదు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చలగళ్ళ దొరబాబు, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు పోతుల మోహన్రావు,పరిమిబాబు, అడబాల భాస్కరరావు, కందుల చిట్టిబాబు, జాస్తి వసంత్,అడబాల ఆంజనేయులు,సుంకవల్లి రమేష్, రామకుర్తి నరసింహ, ఏవో కర్రి చంద్రరావు,కూటమి నాయకులు, పంచాయతీ కార్యదర్శులు,మండల సిబ్బంది పాల్గొన్నారు.

# నిందుతుడ్ని కఠినంగా శిక్షించాలి

### మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద - బాధితురాలని పలువురు పరామర్శ



**ముమ్మిడివరం (మనసులో మాట) డిసెంబరు 5:** ముమ్మిడివరం మండలం రాణేలంక డా. బీ.ఆర్. అంభేద్కర్ సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలలో చదువుతూ వంచనకు గురైన బాలిక విషయంలో నిందుతులను కఠినంగా శిక్షించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద పేర్కొన్నారు. ముమ్మిడివరం ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న బాలికను కూటమి నాయకులతో కలసి చెల్లి వివేకానంద, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గుత్తుల సాయి, ఎస్సి కార్పొరేషన్ డైరెక్టర్ చెల్లి అశోక్,గొలకోటి దొరబాబు, అర్థాని శ్రీను, బద్రి రమ, గోదశి పుండరీష్ తదితరులు పరామర్శించారు. బాలిక కుటుంబం లో సభ్యుడుగా మెలుగుతూ, వివాహితుడైన మోకా గిరిబాబు చేసిన అకృత్యం తీవ్ర దారుణమైనదని, ఇలాంటి వ్యక్తులను కఠినం గా శిక్షించాలని కోరారు. నిందుతుడుపై, అతనికి సహకరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అదికారులను ముమ్మిడివరం శాసనసభ్యుడు, ప్రభుత్వ విఫ్ దాట్ల సుబ్బరాజు పోలీసులకు ఆదేశాలు జారీ చేశారన్నారు. పోలీసులు కూడా వేగంగా స్పందించి విచారణ అనంతరం కఠిన శిక్షలు పడేలా అత్యాచారం, కిడ్నాప్,పొక్సో కేసులు నమోదు చెయ్యాలన్నారు

**దుర్ఘటన పై విచారణ:**

గురుకుల పాఠశాలలో గరల్స్ వైల్డ్ డెవలప్మెంట్ కమీషన్ సభ్యులు ఎం. ఎ. కె. బీమారావు జరిగిన దుర్ఘటనపై విచారణ జరిపారు. గురుకుల పాఠశాల సిబ్బంది, పేరెంట్స్ తో సమావేశ మయ్యారు.పాఠశాల లో ఇలాంటి దుర్ఘటన జరగడం దురదృష్టకరమన్నారు. పోలీసులు, ఇతర అధికారులు వేగంగా స్పందించి నిందుతుడను, సహకరించిన వారిని అదుపులోకి తీసుకుని వేగంగా విచారించి, తగిన ఆదారాలతో కేసు నమోదు చేశారని అన్నారు. సిబ్బంది ఇకపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, పేరెంట్స్ కూడా పాఠశాలకు వచ్చేటప్పుడు పరాయి వారిని తీసుకురాకుండా బాద్యతతో వ్యవహరించి సహకరించాలని సూచించారు.

**సరైన న్యాయం జరగకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతాం :**

గురుకుల పాఠశాల లో ఇటువంటి సంఘటన జరగడం ఎంతో చింతిచవలసిందని, ఇలాంటివి జరిగినప్పుడు నిందూతుడ్ని వెంటనే శిక్షించాలని కోనసీమ జిల్లా అఖిల భారత విద్యార్థి సమాఖ్య సెక్రటరీ రవికుమార్ పేర్కొన్నారు. నిందుతుడ్ని కఠినం గా శిక్షించి, ఫోక్సో కేసు నమోదు చెయ్యాలన్నారు.ఇలాంటివి జిల్లాలో తరచూ జరుగుతున్నా కూడా ఎటువంటి భయం లేకుండా ఉంటున్నారంటే కఠినమైన చర్యలు తీసుకోకపోవడమే కారణమన్నారు. బాధితురాలకి సరైన న్యాయం జరగకపోతే విద్యార్థులను ఒక్కటి చేసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

# విద్యార్థులకు చదువుతోపాటు విలువలు ముఖ్యం

### - విద్యార్థులు దురలవాట్లకు దూరంగా ఉండాలి



**కాజులూరు, మనసులో మాట, డిసెంబర్ 5..** విద్యార్థులకు చదువుతోపాటు విలువలు ముఖ్యమని, వారి ప్రవర్తన పై ఉపాధ్యాయులు తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మాజీ ఎంపీపీ యాళ్ళ కృష్ణారావు పేర్కొన్నారు. శుక్రవారం కాజులూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల జిల్లా పరిషత్ పాఠశాలలు , ప్రాథమికోన్నత ,ప్రాథమిక పాఠశాలలో పేరెంట్స్ మీటింగ్ లు నిర్వహించారు కాజులూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ ఎస్ఎస్ శ్రీనివాస్ అధ్యక్షతనఉపాధ్యాయుల, తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం నిర్వహించిగా ముఖ్య అతిథిగా మాజీ ఎంపీపీ యాళ్ళ కృష్ణారావు ముఖ్య పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ చిన్ననాటి నుండే విద్యార్థులు విలువలతో ప్రణాళిక బద్ధంగా చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. ఉపాధ్యాయులకు తల్లిదండ్రులు కూడా పూర్తిస్థాయిలో సహకరించాలన్నారు. నేటి ఆధునిక సమాజంలో విద్యార్థులు సోషల్ మీడియా, చెడు సహవాసాలు ద్వారా పెడ దారి పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల ప్రవర్తనపై స్కూల్లో ఉపాధ్యాయులు, ఇంట్లో తల్లిదండ్రులు నిత్యం గమనిస్తూ ఉండాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో బృహత్ సమావేశాలు(మెగా పిటిఎం) నిర్వహించేందుకు శ్రీకారం చుట్టిందన్నారు. చదువు ద్వారానే ఉన్నత స్థానాలకు ఎదగగలం అనే జీవిత సత్యాన్ని గుర్తించి విద్యార్థులు చక్కగా చదువుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్య వ్యవస్థలో పలు సంస్కరణలు తీసుకొచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దండంగి సరోజినీ సహకార సంఘ అధ్యక్షుడు యాళ్ల వెంకటరమణ ఓటమి నాయకులు దూడల శంకర్ నారాయణ చోడిశె

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
రాయలసీమ
కర్నూలు | అనంతపురం
చిత్తూరు | కడప
శనివారం 6 డిసెంబర్ 2025


# పేరెంట్స్ టీచర్స్ మీటింగ్

పలమనేరు డిసెంబర్ 5( మనసులో మాట ) ఏపీ రాష్ట్ర ప్రభుత్వం మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ను శుక్రవారం ప్రభుత్వ, జూనియర్ కళాశాలలో నిర్వహించడానికి ఆదేశించారు. పలమనేరు పురపాలక సంఘ పరిధిలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల, తీర్థం కృష్ణయ్య శెట్టి జూనియర్ కళాశాల నందు మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి అధ్యక్షతన పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి మాట్లాడుతూ... ప్రతి ఒక్క విద్యార్థి క్రమశిక్షణ కలిగి సూచించారు. సమాజ పరిస్థితుల దృష్ట్యా అందరూ విద్యార్థులు చదువుతోపాటు వారి యొక్క నైపుణ్యాలను ఎప్పటికప్పుడు అందిపుచ్చుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థి హాజరు 90 శాతం కలిగి ఉండాలన్నారు. తక్కువ ఉండకుండా చూసుకోవాలన్నారు. చదువుతోపాటు క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాలు లో కూడా పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి, మున్సిపల్ మేనేజర్ ఖాదర్ మోహిద్దీన్, జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, తీర్థం కృష్ణయ్య శెట్టి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.





## మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిని కలిసిన మున్సిపల్ వింగ్ ప్రెసిడెంట్ షరీఫ్

పలమనేరు డిసెంబర్ 5( మనసులో మాట): పలమనేరు మున్సిపాలిటీకి చెందిన వైఎస్ఆర్సిపి నాయకుడు పలమనేరు మున్సిపల్ వింగ్ ప్రెసిడెంట్ ఎస్ డి షరీఫ్ శుక్రవారం మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిని కలసి శాలవా కప్పి పూల బొకే అందించారు. ఈ సందర్భంగా షరీఫ్ మాట్లాడుతూ... తాను మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిని కలవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నౌషాద్, అక్బర్, ఖాదర్, అఫ్జల్, సమీర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు నాగరాజుకు సన్మానం



పలమనేరు డిసెంబర్ 5( మనసులో మాట) : నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడిగా నాగరాజు, కార్యదర్శి నవీన్ కుమార్ ఎన్నికైన సందర్భంగా స్థానిక వైసిపి పార్టీ కార్యాలయంలో ఆధ్వర్యంలో ఇద్దరికీ ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ.... తనకు ఈ పదవి ఇచ్చిన నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. తనను సన్మానించిన వైసీపీ నాయకులకు వైసీపీ కార్యకర్తలకు వైసీపీ కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హేమంత్ కుమార్ రెడ్డి, ప్రహల్లాద,చెంగారెడ్డి, మురళీకృష్ణ, క్యూడీఎస్ రాజేష్, శ్యాంసుందర్ రాజ్, ప్రసాద్ రెడ్డి, నరేష్, భాస్కర్ రెడ్డి, ముజ్జు, వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోతుకుంట గ్రామంలో పర్యావరణ పరిరక్షణకు మొక్కల నాటిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు




**ధర్మవరం డిసెంబర్ 5 (మనసులో మాట)..** మండల పరిధిలోని పోతుంట గ్రామంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ ధర్మవరం ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రత్యేక శిబిరంలో భాగంగా ఐదవ రోజు పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహిస్తూ మొక్కల నాటకం కార్యక్రమం నిర్వహించారు. ఉదయం గ్రామ సర్పంచ్ ఎ. నాగవేణి , ప్రభుత్వ పాఠశాల పరిసరాల్లో మొక్కలు నాటుతూ కార్యక్రమానికి శ్రీకారం చుట్టగా, ఎన్ఎస్ఎస్ కార్యక్రమాధికారి డా. డి. మల్లికార్జున మార్గనిర్దేశంలో వాలంటీర్లు సచివాలయం, ప్రభుత్వ ఆసుపత్రి, ఆర్డిటి పాఠశాల వద్ద మొక్కలు నాటారు. అటవీ శాఖ అధికారులు గిరీష్ , అక్కులప్ప వాలంటీర్లతో కలిసి మొక్కలు నాటి పర్యావరణ సంరక్షణపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమానికి విచ్చేసిన హనుమంతనప్ప (ప్రాంతీయ డైరెక్టర్, ఆర్డిటి – ధర్మవరం) శ్రీనివాసులు గారు (ఏటీ ఎల్ ధర్మవరం – ఆర్ డి టి) చెట్ల ప్రాముఖ్యత , గ్రామ హరితవాతావరణం అవసరాన్ని ప్రజలకు వివరించారు. అటవీశాఖ అధికారులు, అతిథులు, గ్రామ ప్రజలు , వాలంటీర్ల సహకారంతో ఐదవ రోజు కార్యక్రమం సార్థకంగా పూర్తయింది అయినందుకు ప్రిన్సిపాల్ సురేష్ బాబు కృతజ్ఞతలు తెలియజేశారు.

### ధర్మవరం పట్టణం లో రూ. 60 కోట్ల విలువైన 650-2 సర్వే నెంబర్ లో జరిగిన

# భారీ అవినీతి అక్రమాలపై వెంటనే విచారణ జరిపించాలి

**- సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు**



**ధర్మవరం డిసెంబర్ 5 (మనసులో మాట)..** పట్టణంలో 60 కోట్లు విలువైన 650–2 సర్వే నెంబర్లు జరిగిన భారీ అవినీతి అక్రమాలపై వెంటనే విచారణ జరిపించాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలో ఎమ్మార్వో ఆఫీస్ నందు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. తరువాత ఎమ్మార్వో కార్యాలయ అధికారికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మధు మాట్లాడుతూ ధర్మవరం పట్టణంలోని బెంగళూరు వెళ్లే రోడ్డు నందు గల 650–2 సర్వే నంబర్ లో 60 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని పేదల పేర్లు చెప్పుకొని ప్లంబర్స్ యూనియన్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు కుమ్మక్కై ఆ ప్రభుత్వ భూమిని అర్హులైన ప్లంబర్ల కు అందకుండా తమ బినామీ పేర్లతో ఆ భూమిని అంతా నొక్కేశారు అని మండిపడ్డారు. వీరికి అప్పటి తాసిల్దార్ రమేష్ అవినీతి అక్రమార్కులకు పూర్తిగా సహకరించారు అని తెలిపారు. 1996 లో ప్లంబర్ అంతా ఒక యూనియన్ గా ఏర్పాటు చేసుకొని పట్టాల కోసం ప్రభుత్వాన్ని విన్నవించుకోగా వారికి మంజూరు చేసిందన్నారు. అయితే సదరు భూమి మాది అంటూ పట్టణానికి చెందిన కొందరు వ్యక్తులు కోర్టును ఆశ్రయించడంతో అప్పటినుంచి అది పెండింగ్లో పడుతూ వచ్చింది అని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వంలో భూమి యజమానులు ప్లంబర్స్ యూనియన్ రాజీమార్గంలో పరిష్కరించుకోవాలని తీర్పునిచ్చింది అని తెలిపారు. దీన్ని ఆసరాగా చేసుకున్న ప్లంబర్స్ యూనియన్ ముసుగులో అప్పటి అధికార పార్టీని అడ్డుపెట్టుకొని భూమి యజమానులను బెదిరించి మరోవైపు అసలైన ప్లంబర్స్ ని కూడా తొక్కి పెట్టేసి, యూనియన్ పేరు చెప్పుకొని ముగ్గురు వ్యక్తులు దాదాపు 30 నుంచి 35 పట్టాలు తమ బినామీ పేర్లతో దోచేశారు అని మండిపడ్డారు. పట్టాలు ఇచ్చినందుకు అప్పటి ఎమ్మార్వో రమేష్ బాబు, మున్సిపల్ కమిషనర్ కూడా 21,24,66 నెంబర్ గల పట్టాలు బినామీ పేర్లతో కేటాయించి, వాటి అమ్మకం ద్వారా వచ్చిన డబ్బును సదరు తాసిల్దార్, అప్పటి కమిషనర్ కు నజరానాగా ఇచ్చినట్లు సమాచారం అని తెలిపారు. 60 కోట్ల విలువైన 2 ఎకరాల భూమి కేవలం యూనియన్ లోనీ ముగ్గురు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లింది అన్నారు. ఆ ముగ్గురిలో డి రాజు, డి సురేంద్రలు అన్నదమ్ములు కావడం విశేషం అన్నారు. మరో వ్యక్తి ఎన్. లతీఫ్ లు ఉన్నారు అని తెలిపారు. రూ. 60 కోట్ల విలువ చేసే 2 ఎకరాల భూమిని యూనియన్ ముసుగులో తల్లి, తండ్రి, సోదరి, తోడల్లుడు, కూతురు, మరదలు, మేనల్లుడు, సోదరుడు, అత్త, స్నేహితుల పేర్లు పెట్టి నిండా దోచేసారాన్నారు. వీరిపై చట్టబద్దంగా విచారించి అసలైన అర్హులకు విలువైన పట్టాలు అందేలా చర్యలు తీసుకొనీ, సదరు వ్యక్తులపై 420 కేసులు నమోదు చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్, సహాయ కార్యదర్శి ఎర్రంశెట్టి రమణ, సహాయ కార్యదర్శి శ్రీనివాసులు, చేనేత కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు గుర్రం వెంకటస్వామి, చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బుడగ వెంకటనారాయణ, ప్లంబర్స్ అండ్ ఎలక్ట్రీషన్ కార్మిక సంఘం నాయకులు అధ్యక్ష,కార్యదర్శులు, గోవిందరాజు, లక్ష్మనారాయణ, ఉపాధ్యక్షులు, తాజుద్దీన్, సురేంద్ర, సుబ్బయ్య, ఆంజనేయులు, రామకృష్ణ, మసూద్, మరియు మహిళా సమాఖ్య లీడర్స్ లలితమ్మ,లింగమ్మ పాల్గొన్నారు.

### పాఠశాల-తల్లిదండ్రుల సమన్వయంతోనే

# విద్యార్థుల భవిష్యత్తు బలపడుతుంది

**- మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు**



**ధర్మవరం డిసెంబర్ 5 (మనసులో మాట)..** మండల పరిధిలోని మోటుమర్ల కేజీబీవీ పాఠశాలలో ఘనంగా నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కార్యక్రమానికి మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు ప్రధాన అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పిల్లల జీవిత నిర్మాణంలో మొదటి గురువులు తల్లిదండ్రులే. పిల్లలు సక్రమమైన మార్గంలో పయనించడానికి కుటుంబ వాతావరణం, తల్లిదండ్రుల శ్రద్ధ, ఉపాధ్యాయుల మార్గదర్శకత అత్యంత కీలకం అని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం విద్యా రంగాన్ని అత్యున్నత ప్రాధాన్యంగా తీసుకుని, ప్రభుత్వ పాఠశాలలను రూపాంతరం చేయడానికి అనేక విప్లవాత్మక కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థుల విద్యా పురోగతిని పరిశీలించడానికి, తల్లిదండ్రులకు వారి పిల్లల అభ్యాస స్థాయిని వివరించడానికి, పాఠశాల–తల్లిదండ్రుల మధ్య సమన్వయాన్ని పెంచడానికి రాష్ట్రవ్యాప్తంగా మెగా పిటిఎం కార్యక్రమాన్ని నిత్యం నిర్వహిస్తున్నాము అని స్పష్టం చేశారు.

పాఠశాలల్లో అమలవుతున్న ప్రభుత్వం కార్యక్రమాలపై స్పష్టమైన అవగాహన కల్పించబడుతుందని ఆయన వివరించారు.

పిల్లల భవిష్యత్తు మేలుకై తల్లిదండ్రులు నియమితంగా ఇలాంటి సమావేశాలకు హాజరై, ఉపాధ్యాయుల సూచనలను గౌరవించి, ఇంట్లో పిల్లలకు ఒక చదువు వాతావరణం సృష్టిస్తే, విద్యార్థులు ప్రతిభావంతులుగా ఎదగడం ఖాయం అని అన్నారు.

అలాగే ధర్మవరంలోని ఎస్సీ, బీసీ హాస్టళ్లలో ఆర్వో ప్లాంట్ల ఏర్పాటు, ఇటీవల బత్తలపల్లి కేజీబీవీ పాఠశాలలో ఆర్వో ప్లాంట్ అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ- 2 గోపాల్ నాయక్, కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపల్ చంద్రకళ, పేరెంట్స్ మీటింగ్ కమిటీ చైర్మన్ యాస్మిన్, పంచాయతీ సెక్రెటరీ మురళి, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## సాయిరాం మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఉచిత సంతాన సాఫల్య శిబిరం



**పలమనేరు డిసెంబర్ 5 ( మనసులో మాట):** పలమనేరు సాయిరాం మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మరియు సంతాన సాఫల్య కేంద్రం గర్భగుడి సంతాన సాఫల్య కేంద్రం సంయుక్తంగా శుక్రవారం నిర్వహించిన ఉచిత సంతాన సాఫల్య శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. ప్రజల ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన పెంచడం, ప్రత్యేకంగా వంధ్యత్వ సమస్యలు ఎదుర్కొంటున్న మహిళలు మరియు దంపతులకు సరైన వైద్య మార్గదర్శకత్వం అందించడం ఈ శిబిరం యొక్క ప్రధాన ఉద్దేశ్యం. ఈ కార్యక్రమంలో సాయిరాం మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డా. తరంగిణి గర్భాశయ నిపుణులు, ఇన్ఫర్టిలిటీ స్పెషలిస్ట్, గర్భగుడి ఐవిఎఫ్ సెంటర్ డా. పి.వి. వాసవీదేవి గారు ఇన్ఫర్టిలిటీ స్పెషలిస్ట్ కలిసి సేవలందించారు. పలమనేరు పట్టణంతో పాటు సమీప గ్రామాల ప్రాంతాల నుండి సుమారు మొత్తం 56 మంది మహిళలు ఈ శిబిరంలో పాల్గొని ఉచిత స్కానింగ్, కన్సల్టేషన్, కౌన్సిలింగ్, సెమెన్ అనాలసిస్ పరీక్షలు పొందారు. ప్రతి పేషెంట్‌ను వ్యక్తిగతంగా పరిశీలించిన డా. తరంగిణి, వారి జీవన శైలి, ఆహారపు అలవాట్లు, పీరియడ్స్ సమయంలో జాగ్రత్తలు, ఒత్తిడి ప్రభావం వంటి అంశాలను వివరించారు. అలాగే గర్భం దాల్చకపోవడానికి గల కారణాలుహార్మోనల్ అసమతుల్యత, థైరాయిడ్ సమస్యలు, పాలీసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్ (పి సి ఓ ఎస్) ఊబకాయం వంటి సమస్యలను సమగ్రంగా వివరించారు. మరో వైపు డా. పి.వి. వాసవీదేవి గారు మాట్లాడుతూ వయసు 35 దాటిన తరువాత మహిళల్లో గర్భధారణ అవకాశాలు తగ్గుతాయని, అంతేకాకుండా ట్యూబ్స్ బ్లాక్ అవడం, పీరియడ్స్ అనియమితంగా రావడం, అండోత్పత్తి సరిగా లేకపోవడం వంటి సమస్యలు వంధ్యత్వానికి ప్రధాన కారణాలని తెలిపారు. ఆధునిక ఐవిఎఫ్, ఐ యు ఐ, ల్యాపరోస్కోపీ వంటి చికిత్సల ద్వారా గర్భం దాల్చే అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని ఆమె వివరించారు. ఈ శిబిరంలో పాల్గొన్న దంపతులకు మానసిక ధైర్యం కల్పిస్తూ, అవసరమైన వారికి ప్రత్యేక చికిత్స ప్రణాళికలను అందించారు. ఉచిత క్యాంప్‌కు ప్రజలు మంచి స్పందన ఇచ్చినందుకు డా. యుగంధర్ గారు సంతోషం వ్యక్తం చేస్తూ, "పల్లెల్లో ఇంకా వంధ్యత్వంపై అపోహలు ఉన్నాయి. వాటిని తొలగించి, ఆధునిక వైద్యం అందరికీ చేరేలా చేయడం మా బాధ్యత. ఇలాంటి ఉచిత క్యాంప్‌లను భవిష్యత్తులో తరచుగా నిర్వహించి మరింతమంది ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తాము" అని తెలిపారు. శిబిరం విజయవంతం కావడానికి సహకరించిన వైద్య సిబ్బంది, నిర్వాహకులు, మరియు హాజరైన ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ప్రజలు ఇలాంటి ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకుని ఆరోగ్యవంతమైన కుటుంబ జీవితాన్ని నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు.

## క్రమశిక్షణతో కూడిన విద్య భవిష్యత్తు బంగారంగా ఉంటుంది - మున్సిపల్ కమిషనర్ సాయి కృష్ణ

**ధర్మవరం డిసెంబర్ 5 (మనసులో మాట)..** క్రమశిక్షణతో కూడినటువంటి విద్య భవిష్యత్తు బంగారు భవిష్యత్తు అవుతుందని మున్సిపల్ కమిషనర్ సాయి కృష్ణ, నేషనల్ లీగల్ అడ్వైజర్ లాయర్ సుమలత, లైన్స్ క్లబ్ ప్రతినిధి రాధాకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని మోడల్ హైస్కూల్లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. తదుపరి ముఖ్య అతిథులు పాఠశాలల్లో పాఠశాలలోని పలు గదులను వారు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ మోడల్ స్కూల్లో లభిస్తున్న ఈ మౌలిక సదుపాయాలు పిల్లల అభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతుందని తెలిపారు. విద్యార్థులు ధైర్యంగా సమాజంలో ఉన్న పరిస్థితులను అర్థం చేసుకొని చక్కగా చదువుకొని జీవితములో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. వ్యాసరచనలో, తరగతి టాపర్ లో నిలిచిన విద్యార్థులకు మెమొంటోన్స్ ను ముఖ్య అతిథున చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పద్మశ్రీ, ఎస్ఎంసి చైర్మన్ నాగేంద్ర, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.






## రబీ ప్రణాళికలపై అవగాహన

పలమనేరు డిసెంబర్ 5( మనసులో మాట): వెలుగు కార్యాలయం నందు శుక్రవారం పలమనేరు వ్యవసాయ డివిజన్ పరిధిలో ఉన్న7 మండలాలైన పలమనేరు, బైరెడ్డిపల్లి,వీకోట, శాంతిపురం, రామకుప్పం, కుప్పం, గుడిపల్లె మండల వ్యవసాయ అధికారులకు వ్యవసాయ విస్తరణ అధికారులకు ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి విత్తనాలు ఎరువులు పురుగుల మందుల డీలర్లకు రబీ ప్రణాళికలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి జె. మురళీకృష్ణ హాజరైనారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ.... రైతులకు నాణ్యతతో కూడిన ఎరువులను బయోమెట్రిక్ విధానం ద్వారా తెలియజేయాలని విక్రయ దారులకు సూచించారు. భౌతిక నిల్వలు ఆన్లైన్ నిల్వలు సమానంగా ఉండేలా చూచుకోవాలని తెలిపారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి ఉద్దేశిస్తూ రైతులకు ప్రకృతి వ్యవసాయం వైపు ఆసక్తి చూపేలా ప్రదర్శన క్షేత్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రబీలో బావులు బోర్లు క్రింద ఆరుతడి పంటలు వేసుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పలమనేరు సహాయ వ్యవసాయ సంచాలకులు సావిత్రి, గీత,ఏడు మండలాల ఏవోలు సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఏ సంబంధం లేకున్నా పిల్లల ఉన్నతి కోసం తపించే వారే ఉపాధ్యాయులు..

**- నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్**



ధర్మవరం డిసెంబర్ 5 (మనసులో మాట) ఏ సంబంధం లేకపోయినా అనునిత్యం తల్లిదండ్రుల కంటే ఎక్కువగా మన ఉన్నతిని కోరుకునేది ఉపాధ్యాయులు మాత్రమేనని ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని బీఎస్ఆర్ బాలుర , బాలికల పాఠశాలల్లో జరిగిన మెగా పేరెంట్స్ మరియు టీచర్స్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా శ్రీరామ్ కు రెండు పాఠశాలల్లోని విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘన స్వాగతం పలికారు. అక్కడున్న తల్లిదండ్రులను శ్రీరామ్ పలుకరిస్తూ ముందుకెళ్లారు. పాఠశాలలో విద్యార్థులు తయారు చేసిన నమూనాలను శ్రీరామ్ పరిశీలించి.. మంచి ప్రతిభ చూపిన వారిని అభినందించారు. అనంతరం విద్యార్థులు, తల్లిదండ్రులతో ప్రత్యేకంగా మాట్లాడుతూ పాఠశాలల్లో ఉన్న పరిస్థితుల గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ బీఎస్ఆర్ పాఠశాల అంటే.. జిల్లాలోనే అగ్రస్థానంలో ఉందన్నారు. ఇక్కడ చదువుకున్న వారంతా వివిధ రంగాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్నారన్నారు. ఇక్కడ చదువుకునే అవకాశం రావడం అదృష్టమని అభిప్రాయపడ్డారు. మన ఇంట్లో తల్లిదండ్రులైనా మన పట్ల ఏదో ఒక సందర్భంలో నిర్లక్ష్యంగా ఉంటారేమో కానీ మన గురించి అను నిత్యం ఆలోచించేది ఉపాధ్యాయులేనన్నారు. వారి పిల్లలతో సమానంగా నా విద్యార్థి కూడా రాణించాలని వారు కోరుకుంటారన్నారు అని తెలిపారు. పిల్లలు అన్ని రంగాలపై అవగాహన కల్గి ఉండి ఒక ఉన్నతమైన లక్ష్యంతో ముందుకెళ్లాలన్నారు. మనం ఎందులో ఉన్నా దానిపై అవగాహన ఉండాలని సూచించారు. గతంలో అమ్మాయిలు చదువుకునేందుకు ఇంత ప్రోత్సాహం, సౌకర్యాలు లేవన్నారు. కానీ ఇప్పుడు ప్రభుత్వం అన్నీ కల్పిస్తోందని.. ఇలాంటి సమయంలో తల్లిదండ్రులు ఇచ్చిన స్వేచ్ఛను ఎవరూ దుర్వినియోగం చేసుకోవద్దన్నారు. ఎవరో ఒకరు చేసిన తప్పుకు అందర్నీ వేలెత్తి నిందించే పరిస్థితి ఉంటుందని అలాంటి తప్పులు పక్క వారిపై కూడా ప్రభావం చూపుతాయన్నారు. తెలిసీ తెలియని వయసులో చేసే తప్పులు మన జీవితానికి శాపంగా మారుతాయన్నారు. తల్లిదండ్రులు కలలు కన్న విధంగా వాటిని సాకారం చేసేలా ముందుకెళ్లాలన్నారు. పిల్లల చదువుల గురించే కాకుండా వారి నడవడిక గురించి తెలుసుకునేందుకు ప్రభుత్వం, మంత్రి నారా లోకేష్ ఈ కార్యక్రమాన్ని తీసుకొచ్చారని.. తల్లిదండ్రులు ఇలాంటి సమావేశాల్లో తప్పకుండా పాల్గొనాలని వారు స్పష్టం చేశారు.

## నాలుగు టన్నుల బియ్యం పట్టివేత

**కేసు నమోదు చేసిన రెవెన్యూ అధికారులు**



ధర్మవరం డిసెంబర్ 5 (మనసులో మాట)మండల పరిధిలోని గుడ్ షెడ్ కొట్టాల వద్ద గోట్లూరు కు పోయే దారిలో ఒక బోలోరో వాహనం ఆటోలో 4 టన్నుల స్టోర్ బియ్యం తరలిస్తుండగా, ఆర్ ఎస్ ఎఫ్ విద్యార్థి సంఘం నాయకుడు సాకే హరి, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి నాగార్జున తదితరులు అడ్డుకొని సమాచారాన్ని రెవెన్యూ అధికారులకు అందించారు. సి ఎస్ డి టి చెన్నకేశవ నాయుడు ఘటన స్థలానికి చేరుకొని నాలుగు టన్నుల స్టోర్ బియ్యమును, రెండు వాహనాలను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు వారు తెలిపారు. తదుపరి విద్యార్థి సంఘం నాయకులను ఎమ్మార్వో అధికారులు అభినందించారు.

# సీఎం ఆదేశిస్తే రాజీనామాకు సిద్ధం

- ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం వ్యాఖ్యలు



సీఎం ఎలాంటి నిర్ణయం తీసుకుంటే దానికి కట్టుబడి ఉంటా.. ఎన్నికలు ఎదుర్కోవడం నాకు కొత్తేం కాదు.. ఎన్నో ఎన్నికలు చూశా.. 11 సార్లు కొడ్లాడిన చరిత్ర నాది. రేవంత్ రెడ్డి మరో పదేళ్ల పాటు సీఎంగా కొనసాగితేనే రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని వ్యాఖ్యానించారు.

**హైదరాబాద్, డిసెంబర్ 5:** రాజీనామాపై ఎమ్మెల్యే దానం నాగేందర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తన రాజీనామా అంశాన్ని సీఎం నిర్ణయంతో ముడిపెట్టాడు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశిస్తే రాజీనామా చేయమని వెనకాడనన్నారు. తాజాగా మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఫైట్ చేయడం, గెలవడం తన రక్తంలోనే ఉందని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. నియోజకవర్గ పరిధిలోని హిమాయత్‌నగర్, నారాయణగూడలో రూ. 1.40కోట్లతో చేపట్టనున్న డ్రైనేజీ, రోడ్ల పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం అనర్హత వేటు అంశంపై దానం స్పందించారు. రాజీనామా ప్రస్తావన ఇంకా రాలేదు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉన్నాను. నాకు ఎన్నికలు కొత్త కాదు.. ఇప్పటికి 11 సార్లు కొట్లాడిన చరిత్ర ఉంది. అనర్హత అంశంపై సుప్రీంకోర్టులో విచారణ జరుగుతోంది. నా వాదనలు వినిపిస్తానని అన్నారు. రేవంత్‌రెడ్డి మరో పదేళ్లు సీఎంగా కొనసాగితేనే రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్తుంది. రైజింగ్ తెలంగాణ కోసం తలపెట్టిన గ్లోబల్ సమ్మిట్‌ను రాష్ట్ర ప్రభుత్వం విజయవంతంగా నిర్వహిస్తుందని దానం నాగేందర్ అన్నారు. అనర్హత అంశంపై సుప్రీంకోర్టులో విచారణ జరుతుందని గుర్తు చేశారు. 'సుప్రీంకోర్టులో అప్పీల్ చేశా.. కేసు కోర్టులో పెండింగ్ ఉంది.. స్పీకర్ దగ్గర కూడా అనర్హత పిటిషన్ పెండింగ్‌లో ఉంది.. సుప్రీంకోర్టులో నా వైపు నుంచి వాదనలు వినిపిస్తా.. సందర్భాన్ని బట్టి రాజీనామాపై నిర్ణయం తీసుకుంటా..


మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
తెలంగాణ
హైదరాబాద్ | రంగారెడ్డి | మహబూబ్ నగర్ | మెదక్ | నల్గొండ
నిజామాబాద్ | ఆదిలాబాద్ | కరీంనగర్ | వరంగల్ | ఖమ్మం
శనివారం 6 డిసెంబర్ 2025




# సాయి ఈశ్వర్ మరణానికి ప్రభుత్వానిదే బాధ్యత



- బీసీ రిజర్వేషన్లతో మోసం వల్లే అతను ఆత్మహత్య
- కుటుంబానికి 50 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి
- బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీష్‌రావు డిమాండ్

**హైదరాబాద్, డిసెంబర్ 5 (మనసులో మాట):**

సాయిఈశ్వర్ మరణానికి ప్రభుత్వానిదే బాధ్యతని బీఆర్ఎస్ ఆరోపించింది. బీసీ రిజర్వేషన్ల పేరుతో మోసం చేయడం వల్లనే అతను ఆత్మహత్యకు పాల్పడ్డాడని విమర్శించింది. బీసీ రిజర్వేషన్ల పేరిట సీఎం రేవంత్ రెడ్డి చేసిన దారుణమైన మోసానికి సాయి ఈశ్వర్ అనే యువకుడి నిండు ప్రాణం బలైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామన్న హామీకి కాంగ్రెస్ సర్కారు తూట్లు పొడవడాన్ని తట్టుకోలేకే ఈశ్వర్ ఆత్మాహుతి చేసుకున్నాడని తెలిపారు. పంచాయతీ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు కేవలం 17 శాతానికే కుదించిన ముఖ్యమంత్రి రాష్ట్రంలోని వెనుకబడిన వర్గాలకు వెన్నుపోటు పొడిచారని కేటీఆర్ మండిపడ్డారు. ఇది ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన హత్యేనని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కూడా సాయి ఈశ్వర్ మరణానికి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. కులగణనను మొదలుకుని న్యాయస్థానాల్లో నిలబడని జీవోల దాకా కాంగ్రెస్ ఏమాత్రం చిత్తశుద్ధి లేకుండా కామారెడ్డి డిక్లరేషన్‌కు సమాధి కట్టిందని కేటీఆర్ అన్నారు. బాధితుడి కుటుంబానికి ప్రభుత్వం 50 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ల పేరిట సీఎం రేవంత్ రెడ్డి ఆడిన రాక్షస రాజకీయ క్రీడలో తమ్ముడు సాయి ఈశ్వర్ బలైపోవడం తనను తీవ్రంగా కలిచివేసిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు అన్నారు. బీసీ బిడ్డ ఆత్మబలిదానానికి కారణమైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీసీ సమాజం ఎన్నటికీ క్షమించదని తెలిపారు. ఇది ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన హత్య అని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి అధికార దాహానికి బలైన ప్రాణం ఇది అని పేర్కొన్నారు. సాయి ఈశ్వర్ ఆత్మకు శాంతి కూరాలని ఆ దేవుడిని హరీశ్‌రావు ప్రార్థించారు. బాధితుడి కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలని, రూ. 50 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని బీఆర్ఎస్ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని సాయి ఈశ్వర్ ఇటీవల ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే తీన్మార్ మల్లన్నను కలవడానికి వెళ్లిన సాయిఈశ్వర్ గురువారం సాయంత్రం.. ఆయన ఆఫీసు ముందు పెట్రోల్ పోసుకుని నిప్పటించుకున్నాడు. ఇది గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించాడు. వారు మంటలను ఆర్పివేసి సాయిఈశ్వర్‌ను గాంధీ ఆస్పత్రికి తరలించారు. అక్కడే పరిస్థితి విషమించడంతో శుక్రవారం సాయిఈశ్వర్ ప్రాణాలు కోల్పోయాడు.

# పదేండ్లు దోచుకున్న వాళ్ల
# పవర్ కట్ అయ్యింది

## అభివృద్ధి కోసం ఎవరినైనా కలుస్తా.. ఎవరితోనైనా మాట్లాడుతా

- వారి పాలనలో వేలకోట్లు దోచుకున్నరు
- పాలనను గాలికి వదిలేశారు
- వరి వేస్తే ఉరి అని బెదిరించారు
- ఉచిత విద్యుత్ పేటెంట్ కాంగ్రెస్‌దే
- నర్సంపేట సభలో సీఎం రేవంత్‌రెడ్డి



**వరంగల్, డిసెంబర్ 5 (మనసులో మాట):**

బీఆర్ఎస్ నేతలు అధికారంలో ఉండగా పదేళ్లలో భారీగా ఆస్తులు సంపాదించారు.. కానీ ఈ ప్రాంతం అభివృద్ధిని గాలికి వదిలేశారని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. కేసీఆర్ ఆనాడు వరి వేసుకుంటే ఉరి వేసుకున్నట్లేనని అన్నారు.. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం.. వ్యవసాయాన్ని లాభసాటిగా మారు స్తూ.. వరికి ప్రోత్సాహకాలిచ్చామని తెలిపారు. సన్న వడ్లుల పండిస్తే 500 బోనస్ ఇస్తున్నామని అన్నారు. ఉచిత విద్యుత్ పేటెంట్ మా పార్టీదని రేవంత్‌రెడ్డి తెలిపారు. గత పాలకులు ఫాంహౌస్‌లు కట్టుకున్నారు, విమానాలు కొన్నారు.. ఉద్యమగడ్డ వరంగల్ కు మాత్రం ఏమీ ఇవ్వలేదని ఘాటు విమర్శలు చేశారు. గత పాలకులు రైతు రుణమాఫీ చేయలేదు.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతు రుణమాఫీ చేసింది.. రాష్ట్రంలో కోటి 10 లక్షల రేషన్ కార్డులు ఇచ్చాం.. 3 కోట్ల 10 లక్షల మందికి ఈ ప్రభుత్వం సన్న బియ్యం ఇస్తోందని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. వరంగల్ విమానాశ్రయం కోసం గత సీఎం కేసీఆర్ ఏనాడూ ప్రయత్నించలేదు. పదేళ్లు రాష్ట్రాన్ని పాలించి కొత్తగా ఒక్క ఎయిర్‌పోర్టు ను కూడా సాధించలేదని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం వరంగల్ జిల్లా నర్సంపేటలో పర్యటించారు. రూ.532 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం నర్సంపేటలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించారు. వరంగల్ గడ్డకు చెందిన ఎందరో వీరులు తమ పరాక్రమాన్ని ప్రపంచానికి చూపారు. కాకతీయ యూనివర్సిటీ పోరాటాలు ఎప్పుడూ స్ఫూర్తినిస్తాయి. తెలంగాణ వస్తే.. సమస్యలు పరిష్కారం అవుతాయని ఈ జిల్లా ప్రజలు ఆశించారు. కుర్చీలో కూర్చున్న వారి ఆస్తులు పెరిగాయి కానీ, ప్రజల జీవితాలు మారలేదు. మీ ఓటునే ఆయుధంగా మార్చి.. గడీల పాలనను కూల్చారు. ప్రజాపాలనకు రెండేళ్లు పూర్తవుతోంది. వరి వేస్తే.. ఉరి వేసుకున్నట్టే అని ఆనాటి సీఎం కేసీఆర్ అన్నారు. ఈ ప్రభుత్వం మాత్రం.. రైతు పండించిన చివరి గింజ వరకు కొంటోంది. కాంగ్రెస్ వస్తే.. కరెంట్ ఉండదని ఆనాటి సీఎం దుష్ప్రచారం చేశారు. రైతు బంధు బంద్ అవుతుందని ప్రజలను బెదిరించారు. కాంగ్రెస్ పవర్‌లోకి వచ్చాక.. రాష్ట్రాన్ని దోచుకున్న వారి పవర్ మాత్రమ్ కట్ అయ్యింది. వ్యవసాయానికి ఉచిత విద్యుత్‌పై పేటెంట్ హక్కు ఉన్నది కాంగ్రెస్‌కు మాత్రమే. గత సీజన్‌లో 9 రోజుల్లోనే రూ.9వేల కోట్లను రైతు భరోసా కింద ఇచ్చాం. ఈ దేశంలో వరి అత్యధికంగా పండిస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమే. సన్న వడ్లకు క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తున్నాం. గత ప్రభుత్వం పదేళ్లపాటు పేదలకు కొత్తగా ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు. రాష్ట్రంలో 1.10 కోట్ల రేషన్ కార్డుల ద్వారా.. 3.10 కోట్ల మంది లబ్దిదారులకు సన్నబియ్యం ఇస్తున్నాం. రేషన్ కార్డుల్లో కొత్తవారికి చేర్పులు, మార్పులకు అవకాశం కల్పించాం. సన్నబియ్యం ద్వారా పేదల ఆకలి తీరుస్తున్నాం అని సీఎం అన్నారు. రేవంత్ తో సహా వచ్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి. వరంగల్ ఎమ్మెల్యేలు, నాయకులు, అధికారులు సీఎం రేవంత్ కు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నర్సంపేటపై వరాల జల్లు కురిపించారు సీఎం రేవంత్. రూ.532.24 కోట్లతో నర్సంపేటలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు సీఎం. రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. 130 కోట్లతో ప్రభుత్వ వైద్య కళాశాల, వసతి గృహాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. 82.56 కోట్లతో హన్మకొండ-నర్సంపేట- మహబూబాబాద్ రోడ్డు విస్తరణ, మరమ్మతు పనులకు శంకుస్థాపన చేశారు. ÷ఔ.17.28 కోట్లతో నర్సంపేట- పాఖాల రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. రూ. 56.40 కోట్లతో నర్సంపేట నుంచి నెక్కొండ రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. రూ.26 కోట్లతో ప్రభుత్వ నర్సింగ్ కాలేజీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రూ. 20 కోట్లతో నర్సంపేట పట్టణంలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. వైఎస్ హయాంలో 25 లక్షల ఇందిరమ్మ ఇళ్లు కట్టించి పేదవాళ్లకు ఇచ్చారు.. పదేళ్లు సీఎంగా ఉన్న కేసీఆర్.. డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తానని హామీ ఇచ్చి పేదల్ని మోసం చేశారు.. పేదల ఆత్మ గౌరవం పెంచేందుకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం.. 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అందిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్ కు ఏమేమి ఉన్నాయో వరంగల్ కు కూడా అవే తీసుకు వచ్చే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. మార్చి 31 లోపల వరంగల్ లో ఎయిర్ పోర్టును ప్రారంభించుకుంటామన్నారు. వరంగల్ లో అండర్ డ్రైనేజ్, ఔటర్ రింగ్ రోడ్డును నిర్మించుకుంటాం.. సౌర విద్యుత్ ని ఉత్పత్తి చేసే బాధ్యతను మహిళలకు అప్పగించామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.

# మార్చిలో లక్ష ఇండ్లు



- జూన్ నాటికి మరో 2 లక్షలు ఇండ్లు
- ఏప్రిల్ నుంచి రెండో విడత మంజూరు
- త్వరలో అర్బన్ హౌసింగ్ పాలసీ
- హిల్ట్ పాలసీపై కేటీఆర్‌వి అర్థం లేని విమర్శలు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడి

'వచ్చే మూడేళ్లలో అర్బన్ ప్రాంతాల్లోనూ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం. ఇక్కడ జీ ప్లస్ త్రీ, జీ ప్లస్ ఫోర్ విధానంలో నిర్మిస్తాం. మధ్య తరగతి వర్గాలకూ మంజూరయ్యేలా చర్యలు చేపట్టాం. ప్రస్తుతం 3.82 లక్షల ఇళ్ల నిర్మాణం జరుగుతోంది" అని పొంగులేటి తెలిపారు.

**హైదరాబాద్, డిసెంబర్ 5 (మనసులో మాట):**

తమ ప్రభుత్వం వచ్చాక పేదలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. అర్హులైన పేదలందరికీ ఇళ్లు ఇవ్వాలన్నది తమ ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల అంశంపై నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇల్లు కేటాయించే బాధ్యత తీసుకున్నట్లు పేర్కొన్నారు. వచ్చే మూడేళ్లలో అర్బన్ ప్రాంతాల్లోనూ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం. ఇక్కడ జీ ప్లస్ త్రీ, జీ ప్లస్ ఫోర్ విధానంలో నిర్మిస్తాం. మధ్యతరగతి వర్గాలకూ మంజూరయ్యేలా చర్యలు చేపట్టాం. ప్రస్తుతం 3.82లక్షల ఇళ్ల నిర్మా ణం జరుగుతోందని పొంగులేటి తెలిపారు. రాష్ట్రంలో మూడు లక్షల ఇందిరమ్మ ఇళ్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయని మంత్రి పొంగులేటి వ్యాఖ్యానించారు. త్వరలో లక్ష ఇళ్లు గృహప్రవేశానికి సిద్ధం అవుతాయని పేర్కొన్నారు. వచ్చే ఏడాది మార్చి నాటికి మూడు లక్షల ఇళ్లకు గృహప్రవేశం పూర్తి అవుతుందని వివరించారు. వచ్చే ఏప్రిల్ నాటికి రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభం అవుతుందని చెప్పుకొచ్చారు. కోర్ అర్బన్ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల కోసం కూడా ప్రణాళిక సిద్ధమైందని వెల్లడించారు. గ్రౌండ్ ప్లస్ ఫోర్ బిల్డింగ్ నిర్మించి పేదలకు ఇచ్చే ప్రణాళికలు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. త్వరలో అర్బన్ ప్రణాళిక ప్రకటిస్తామని స్పష్టం చేశారు. ఓ ఆర్ ఆర్‌కు ఆనుకుని నలువైపులా ఉన్న స్థలాల్లో ఇళ్లు నిర్మిస్తామని తెలిపారు. ఒక్కో చోట 10వేల ఇళ్లు నిర్మించి నో ప్రాఫిట్, నో లాస్ కింద మధ్యతరగతి ప్రజలకు ఇస్తామని వివరించారు. గ్లోబల్ సమ్మిట్‌లో ప్రణాళికలు ప్రకటిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం హౌసింగ్ శాఖను నిర్వీర్యం చేసిందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హౌసింగ్ శాఖను తిరిగి తాము బలోపేతం చేశామని వివరించారు. గతంలో నిర్మించి మధ్యలో వదిలేసిన ఇళ్లకు కూడా ఇందిరమ్మ పథకం వర్తింపజేయాలని తాము ఆలోచిస్తున్నామని చెప్పుకొచ్చారు. రూరల్‌లో, అర్బన్‌లో ఇళ్ల స్థలం లేని నిరుపేదలకు కూడా త్వరలో శుభవార్త చెబుతామని పేర్కొన్నారు. ఒక విడతలోనే ఇళ్లు ఇచ్చి తాము చేతులు దులుపుకోమని చెప్పుకొచ్చారు. హిల్ట్‌పాలసీ పై మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వాఖ్యలపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పందించారు. హిల్ట్ పాలసీపై కేటీఆర్ అడ్డగోలుగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. కేసీఆర్ అధికారంలోకి వస్తే హిల్ట్ పాలసీ రద్దు చేస్తామని అంటున్నారని... నోటికొచ్చినట్లుగా కేటీఆర్ మాట్లాడటం సరికాదని హితవు పలికారు. బీఆర్ఎస్ ప్రాంతీయ పార్టీ అని.. వారి హయాంలో ఇష్టం వచ్చినట్లుగా చేశారని ఫైర్ అయ్యారు. తమ ప్రభుత్వం చాలా వినూత్న నిర్ణయాలు తీసుకుంటుందని.. కేసీఆర్ హయాంలో లాగా తాము చేయమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.



# సారీ మై లార్డ్!

## హైకోర్టుకు హైడ్రా కమిషనర్ క్షమాపణలు

## న్యాయస్థానం ఎదుట హాజరైన ఏవీ రంగనాథ్

**హైదరాబాద్, డిసెంబర్ 5 (మనసులో మాట):**

హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలంగాణ హైకోర్టుకు హాజరై క్షమాపణ చెప్పారు. బతుకమ్మకుంట కేసు విచారణలో భాగంగా ఆయన హాజరయ్యారు. ఈ కేసులో హైడ్రాపై సుధాకర్‌రెడ్డి అనే వ్యక్తి కోర్టు ధిక్కరణ పిటిషన్ వేశారు. ఈక్రమంలో న్యాయస్థానం ఆదేశాలతో రంగనాథ్ శుక్రవారం కోర్టుకు వచ్చారు. గతంలోనే హాజరు కావాల్సి ఉండగా హాజరు కాలేదు. దీంతో హైకోర్టు తీవ్రంగా పరిగణించి ఆదేశాలు జారీచేసింది. దీంతో ఆయన హాజరయ్యారు. హైదరాబాద్ బతుకమ్మకుంట పరిధిలోని ప్రైవేటు స్థలానికి సంబంధించి యథాతథస్థితిని కొనసాగించాలని జూన్ 12న ఇచ్చిన ఉత్తర్వులను ఉల్లంఘించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్‌పై కోర్టు ధిక్కరణ కింద చర్యలు తీసుకోవాలంటూ సుధాకర్‌రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై అక్టోబరు 31న విచారించిన హైకోర్టు.. కోర్టు ధిక్కరణ చర్యలు ఎందుకు తీసుకోరాదో నవంబరు 27న వ్యక్తిగతంగా హాజరై వివరణ ఇవ్వాలంటూ కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేసింది. అయితే బాచుపల్లిలో అత్యవసర పనులు ఉన్నందున హాజరుకాలేకపోతున్నానని.. మినహాయింపు కోరుతూ రంగనాథ్ మధ్యంతర పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ మౌసమీ భట్టాచార్య, జస్టిస్ మధుసూదన్‌రావు ధర్మాసనం నవంబర్ 27న విచారణ చేపట్టింది. ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది స్వరూప్ ఊరిళ్ల వాదనలు వినిపిస్తూ తప్పనిసరి అధికారిక విధులతోపాటు, తన హాజరుతో కోర్టును ఇబ్బంది పెట్టరాదన్న కారణంగా మినహాయింపు కోరుతున్నారనగా ధర్మాసనం తీవ్రంగా స్పందిస్తూ ఆయన కోర్టు పట్ల చూపిన దయకు అభినందనలు తెలియజేస్తున్నా మని వ్యాఖ్యానించింది. కోర్టు తలచుకుంటే ధిక్కరణను ఎదుర్కొంటున్న కమిషనర్‌ను ఉదయం నుంచి సాయంత్రం వరకు కోర్టులో నిలబెట్టగలదన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని హెచ్చరించింది. హాజరు మినహాయింపునకు నిరాకరిస్తూ కమిషనర్ దాఖలు చేసిన మధ్యంతర పిటిషన్‌ను కొట్టివేసింది. ఈక్రమంలో శుక్రవారం హైడ్రా కమిషనర్ రంగనాథ్ తాజాగా హైకోర్టు ఎదుట హాజరై క్షమాపణలు చెప్పారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక




# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు హైకోర్టు నోటీసులు

**హిల్ట్ పాలసీపై కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశం**

**తదుపరి విచారణ 29కి వాయిదా**

**హైదరాబాద్, డిసెంబర్ 5:** హిల్ట్ పాలసీపై తెలంగాణ హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. హిల్ట్ పాలసీపై ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ పిటిషన్లు దాఖలు చేశారు. 9,292 ఎకరాల భూ కేటాయింపుల విషయంలో రూపొందించిన జీఓ నిబంధనలకు విరుద్ధంగా ఉందని హైకోర్టుకు ఆయన తెలిపారు. దీనిపై సీబీఐ లేదా ఈడీ దర్యాప్తు చేయించాలని పిటిషనర్ విజ్ఞప్తి చేశారు. ఇప్పటివరకు ఉన్న రికార్డులను సీజ్ చేసి ఫోరెన్సిక్ ఆడిట్ చేయించాలని కోర్టుకు విన్నవించారు. పిటిషనర్ వాదనలు విన్న ధర్మాసనం.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది. వెంటనే రిప్లై ఫైల్ దాఖలు చేయాలని న్యాయస్థానం ఆదేశించింది. తదుపరి విచారణను డిసెంబర్ 29వ తేదీకి వాయిదా వేసింది హైకోర్టు.

## మరో బాలుడిపై వీధికుక్క దాడి

**హైదరాబాద్, డిసెంబర్ 5:** హైదరాబాద్‌లో మరో బాలుడిపై వీధి కుక్కలు దాడికి తెగబడ్డాయి. యూసుఫ్‌గూడ పరిధిలోని శ్రీలక్ష్మీనరసింహనగర్‌లో ఇంటి ముందు ఆడుకుంటున్న మాన్వీత్ నందన్ అనే రెండేళ్ల చిన్నారిపై వీధి కుక్క దాడికి దిగింది. చిన్నారి చేతిని కరిచే ప్రయత్నం చేసింది. అక్కడే ఉన్న బాలుడి తాత అప్రమత్తమై కర్రతో కొట్టడంతో వీధికుక్క అక్కడి నుంచి వెళ్లిపోయింది. అనంతరం గాయాలపాలైన బాలుడిని కుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. కాగా, వీధికుక్కల విజృంభణపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నగరంలో వీధి కుక్కల దాడులు జరుగుతున్నా, ప్రభుత్వం, జీహెచ్‌ఎంసీ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు.

## కాళోజీ వర్సిటీ ఇన్‌చార్జ్ వీసీగా రమేష్



**హైదరాబాద్, డిసెంబర్ 5:** కాళోజీ నారాయణరావు యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ ఇన్‌చార్జ్ వీసీగా డా. రమేష్ రెడ్డిని ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి క్రిస్టినా ఉత్తర్వులు జారీ చేశారు. రమేష్ రెడ్డి ప్రస్తుతం యాదాద్రి భువనగిరి ప్రభుత్వ మెడికల్ కాలేజీకి ప్రిన్సిపల్‌గా పని చేస్తున్నారు.గతంలో డీఎంఈగా పని చేసిన విషయం తెలిసిందే. కాగా,అక్రమమార్గంలో విద్యార్థులను పాస్ చేశారని ఆరోపణలు రావడంతో విజిలెన్స్ విచారణ కొనసాగుతున్న క్రమంలో నందకుమార్‌రెడ్డి వీసీ పదవికి రాజీనామా చేశారు. ఐదుగురు విద్యార్థులు అక్రమ మార్గంలో పాస్ అయ్యారని వచ్చిన ఆరోపణలపై విజిలెన్స్ విచారణ కొనసాగుతున్నది. ఇలాంటి నాటకీయ పరిణామాల మధ్య డాక్టర్ రమేష్ రెడ్డిని ఈ నియామకం జరగడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## కారులో తరలిస్తున్న 4కోట్లు స్వాధీనం



**హైదరాబాద్, డిసెంబర్ 5:** కారులో తరలిస్తున్న హవాలా డబ్బును పోలీసులు ఛేజ్ చేసి పట్టుకున్నారు. నగరంలోని శామీర్‌పేటలో కారులో భారీగా హవాలా నగదు లభ్యమైంది. టైర్లు, సీట్ల కింద రూ.4 కోట్ల నగదును పోలీసులు గుర్తించారు. హవాలా మార్గంలో తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో బోయిన్‌పల్లి క్రైమ్ పోలీసులు తనిఖీలు చేపట్టారు. హవాలా డబ్బు కేసులో 2024లో ఓ వ్యక్తి పరారయ్యాడు. ఇవాళ ఆ వ్యక్తి భారీ మొత్తంలో నగదుతో నిజామాబాద్ నుంచి వస్తున్నట్లు టాస్క్‌ఫోర్స్ పోలీసులకు సమాచారం అందింది. ఈ నేపథ్యంలో తనిఖీలు నిర్వహించిన పోలీసులు శామీర్‌పేట ఔటర్ రింగ్ రోడ్డు వద్ద నిందితుడిని అదుపులోకి తీసుకొని, డబ్బును స్వాధీనం చేసుకున్నారు.

## గ్లోబల్ సమ్మిట్ విజయవంతం కావాలి

**సందేశం పంపిన సోనియాగాంధీ**



**న్యూఢిల్లీ,డిసెంబర్5:** తెలంగాణ అభివృద్ధిలో రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ కీలక పాత్ర పోషించ నుందని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియాగాంధీ పేర్కొన్నారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ సోనియాగాంధీ సందేశం పంపించారు. డిసెంబర్ 8,9 తేదీల్లో సమ్మిట్ జరుగనుంది. ఇటీవలే సిఎం రేవత్ కాంగ్రెస్ అగ్రనేతలకు ఆహ్వానాలు అందించారు. ఈ క్రమంలో సోనియా శుభాకాంక్షలు తెలుపుతూ సందేశం పంపడం విశేషం. రాష్ట్రాభివృద్ధికి సంబంధించిన కీలక ప్రాజెక్టులు, ప్రణాళికల్లో భాగస్వాములు కావాలనుకునే వారికి ఈ సదస్సు వేదికగా నిలుస్తుందన్నారు. అర్బన్, సెమీ అర్బన్, గ్రామీణ వ్యవసాయాభివృద్ధి ప్రాజెక్టులకు సమ ప్రాధాన్యం ఇచ్చేలా మూడంచెల వ్యూహంతో తెలంగాణ ముందుకు సాగుతోందని సోనియా తన సందేశంలో పేర్కొన్నారు. తెలంగాణలోని మానవ, సహజ వనరులు, ప్రజల వ్యాపార, సాంకేతిక నైపుణ్యాలు, అంతర్జాతీయ ప్రతిభ అభివృద్ధికి సమ్మిట్ మరింత తోడ్పడుతుందని పేర్కొన్నారు. ఈ నెల 8, 9వ తేదీల్లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ నిర్వహించనున్నందుకు... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సోనియాగాంధీ అభినందనలు తెలిపారు. రాష్ట్రాభివృద్ధికి సీఎం చేస్తున్న కృషి విజయవంతం కావాలని ఆమె ఆకాంక్షించారు. సదస్సులో పాల్గొననున్న వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

# పోటీ పరీక్షలకు సిద్ధం కండి

**త్వరలోనే ఉద్యోగ నోటిఫికేషన్ ఇస్తాం**

**రాజకీయాలతో జీవితాలు నాశనం చేసుకోవద్దు**

**నిరుద్యోగులకు సిఎం రేవంత్ కీలక సూచన**

**వరంగల్, డిసెంబర్ 5:** నిరుద్యోగులకు సీఎం రేవంత్ రెడ్డి కీలక సూచన చేశారు. నిరుద్యోగులు పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని.. త్వరలోనే నోటిఫికేషన్ ఇవ్వబోతున్నామని చెప్పారు. పంచాయితీ ఎన్నికల కోసం చదువుకున్న యువత సమయం వృథా చేసుకోవద్దని సూచించారు. రాజకీయాలు ఎప్పుడైనా చేయొచ్చుని.. వయోపరిమితి దాటితే ప్రభుత్వ ఉద్యోగాలకు అనర్హులు అవుతారని హెచ్చరించారు. తల్లిదండ్రులు పిల్లలను బాగా చదివించుకోవాలని.. చదువుకుంటేనే మీ పిల్లలు.. కుటుంబాలు బాగుపడతాయని అన్నారు. ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా శుక్రవారం నర్సంపేటలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా రూ.508 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం బహిరంగ సభలో పాల్గొని ఆయన మాట్లాడారు. వరంగల్ పర్యటనకు వస్తే స్ఫూర్తి కలుగుతుందన్నారు. పోరాట యోధుల స్ఫూర్తితో పాలన కొనసాగిస్తున్నామని.. కానీ గత పాలకులు ఫామ్ హౌస్‌లు నిర్మించుకున్నరు.. కార్లు కొన్నారు.. పదేండ్లు పాలించిన వాళ్లే ఆస్తులు పెంచుకున్నారని ఆరోపించారు. ఈ ప్రాంత ప్రజలకు పదేండ్లలో ఏమీ రాలేదన్నారు. వరి వేస్తే ఉరి అని ఆనాడు కేసీఆర్ అన్నారు.. కానీ మేం సన్న వడ్లకు బోనస్ ఇస్తున్నామని తెలిపారు. దుక్కిదున్నే ప్రతి రైతుకు 24 గంటల కరెంటు ఇస్తున్నామని.. ఉచిత కరెంట్ పేటెంట్ హక్కు కాంగ్రెస్‌దేనని స్పష్టం చేశారు. రెండేండ్ల క్రితం గడీలను కూల్చి ప్రజాప్రభుత్వాన్ని ఏర్పాటు చేశామని.. పదేండ్లు దోచుకున్న వారి గడీలకు కరెంటు పీకేశామన్నారు. మార్చి 31లోపు వరంగల్ ఎయిర్ పోర్టు పనులు స్టార్ట్ చేస్తామని తెలిపారు. ఈ నెలాఖరులోపు మమునూరు ఎయిర్ పోర్టు భూసేకరణ పూర్తి అవుతుందని




చెప్పారు. పదేళ్లలో కేసీఆర్ ఒక్కరోజైనా వరంగల్ ఎయిర్ పోర్టు గురించి ఆలోచించాడా అని ప్రశ్నించారు. విదేశాలలో చదువుకున్నామని పొడుగుపొడుగు మాటలు చెప్పే వాళ్లకు తెలంగాణలో రెండవ ఎయిర్ పోర్టు తేవాలనే సోయి ఎందుకు లేదని నిలదీశారు.

# 92 ఇండిగో విమానాలు రద్దు

- శంషాబాద్ విమానాశ్రయంలో పోర్ట్‌లో ప్రయాణికుల ఆందోళన
- ఇండిగో విమానాల రద్దుతో ప్రయాణికుల ఆగ్రహం
- ఏపీ మంత్రి పార్థసారథి చొరవతో అయ్యప్ప భక్తులకు ప్రత్యేక విమానం





**హైదరాబాద్,డిసెంబర్ 5:** ఇండిగో విమానాల రాకపోకలను నిలిపేయడంతో శంషాబాద్ విమానాశ్రయంలో ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేశారు. మొత్తం 92 విమానాలు రద్దు చేసినట్లు ఆ సంస్థ వెల్లడించింది. ఇందులో శంషాబాద్‌కు రావాల్సినవి 43, ఇక్కడి నుంచి వెళ్లాల్సినవి 49 ఉన్నాయి. ముందుగా బుక్ చేసుకున్న సర్వీసుల రద్దుపై ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. చెక్‌ఇన్ అయిన తర్వాత రద్దు సమాచారం ఇవ్వడంపై నిరసన తెలిపారు. మరోవైపు విశాఖ నుంచి 8 ఇండిగో విమాన సర్వీసులు రద్దు చేశారు. వీటిలో హైదరాబాద్, చెన్నై, బెంగళూరు, అహ్మదాబాద్‌కు వెళ్లాల్సినవి ఉన్నాయి. ఏపీ మంత్రి పార్థసారథి జోక్యంతో శబరిమలకు వెళ్లే అయ్యప్ప భక్తులకు ప్రత్యేక విమాన సదుపాయాన్ని కల్పించారు. అంతకుముందు విజయవాడ వెళ్లేందుకు శంషాబాద్‌లో ఇండిగో విమానం కోసం పార్థసారథి వేచి ఉన్నారు. అయ్యప్ప భక్తులు ప్రయాణించే విమానం ఆలస్యంపై అడిగి తెలుసుకున్నారు. వారి ఆందోళనను గమనించి స్వయంగా కేంద్రమంత్రి రామ్మోహన్‌తో మాట్లాడారు. శబరిమలకు విమాన సర్వీసు ఏర్పాటు చేయించారు. విజయవాడకు వెళ్లాల్సిన విమానం మిస్ కావడంతో మంత్రి పార్థసారథి రోడ్డు మార్గంలో బయలుదేరారు. తమకోసం శ్రమపడి ప్రయాణ సదుపాయం కల్పించిన ఆయనకు అయ్యప్ప భక్తులు ధన్యవాదాలు తెలిపారు. ఇకపోతే దేశీయ విమానయాన సంస్థ ఇండిగో విమానాల రద్దు పరంపర కొనసాగుతున్నది. సిబ్బంది కొరత, సాంకేతిక సమస్యలతో వరుసగా మూడో రోజూ పెద్ద సంఖ్యలో సర్వీసులు నిలిచిపోయాయి. శుక్రవారం మొత్తం 500కుపైగా విమానాలను సంస్థ రద్దు చేసింది. దీంతో ఎయిర్‌పోర్టుల్లో ఇండిగో ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. బోర్డింగ్ ప్రక్రియ ముగిసి 12 గంటలవుతున్నా తాము వెళ్లాల్సిన విమానానికి సంబంధించిన ఎలాంటి సమాచారం లేకపోవడంతో ఆందోళనకు దిగుతున్నారు. శంషాబాద్ విమానాశ్రయంలో అయ్యప్ప స్వాముల నిరసనతో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకున్నది. హైదరాబాద్ నుంచి కొచ్చి వెళ్లాల్సిన విమానం 12 గంటల పాటు ఆలస్యం కావడంతో అయ్యప్పలు ఆందోళనకు దిగారు. ఇండిగో విమానం గురువారం సాయంత్రం హైదరాబాద్ నుంచి కొచ్చి వెళ్లాల్సి ఉంది. ఈ విమానంలో వెళ్లాల్సిన అయ్యప్ప భక్తులు సాయంత్రమే శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్నారు. అయితే, విమానం శుక్రవారం ఉదయానికి కూడా బయలుదేరకపోవడంతో ఆందోళనకు దిగారు. బోర్డింగ్ గేటుకు అడ్డంగా బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. 12 గంటలుగా తాము విమానాశ్రయంలోనే ఉన్నామని, విమానం గురించి తమకు సమాచారం ఇవ్వడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కూడా చేయలేదని అసహనం వ్యక్తం చేశారు. కాగా, ఇండిగో విమానాల రద్దు కారణంగా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రెండు, మూడు రోజులుగా విమానా సర్వీసులు లేకపోవడంతో ఎయిర్‌పోర్టుల్లో ప్రయాణికులు పడిగాపులు కాస్తున్నారు.

## అమెరికాలో అగ్నిప్రమాదం



**ఇద్దరు హైదరాబాద్ విద్యార్థుల మృతి**

**హైదరాబాద్, డిసెంబర్ 5:** అమెరికాలోని బర్మింగ్‌హామ్‌లో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. అపార్ట్‌మెంట్ కంప్లెక్స్‌లో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ఇద్దరు తెలుగు విద్యార్థులు మృతిచెందారు. బర్మింగ్‌హామ్ లోని అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లో పదిమంది తెలుగు విద్యార్థులు నివసిస్తున్నట్లు సమాచారం. హఠాత్తుగా చెలరేగిన మంటలతో ఉక్కిరిబిక్కిరైనా విద్యార్థులు.. అపార్ట్‌మెంట్‌లో ఫైర్ ప్రారంభమైన కాసేపటిలోనే ఘాటైన పొగ వెలువడడంతో విద్యార్థులు శ్వాస తీసుకోలేక భయంతో కేకలు వేశారు. ప్రాణ భయంతో వణికిపోయారు. పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు ఘటనా స్థలికి చేరుకున్నారు.లోపల చిక్కుకుపోయిన 13 మంది విద్యార్థులను అగ్నిమాపక సిబ్బంది బయటకు తీసుకొని వచ్చారు. ఇద్దరు విద్యార్థులకు తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ హైదరాబాద్ చెందిన ఇద్దరు తెలుగు విద్యార్థులు మృతి చెందారు. మృతి చెందిన వారిలో ఉడుముల సహజ రెడ్డి, కూకట్ పల్లికి చెందిన మరొక విద్యార్థి ఉన్నట్లు సమాచారం. అలబామా యూనివర్సిటీలో ఉన్నత విద్య చదువుతున్న విద్యార్థులుగా గుర్తించారు. మృతుల కుటుంబాల్లో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి.

## సోమాజిగూడ రెస్టారెంట్‌లో స్వల్ప అగ్నిప్రమాదం

**హైదరాబాద్, డిసెంబర్ 5 :**సోమాజిగూడ లోని శ్రీకన్య కంఫర్ట్ రెస్టారెంట్ లో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. రెస్టారెంట్ కిచెన్ నుండి దట్టంగా పొగలు వెలువడ్డాయి. బిల్డింగ్ అయిదవ అంతస్తులో రెస్టారెంట్ ఉంది. భవనం నాలుగో అంతస్తులో ఉఖి జ్యూవెలర్స్ ఉంది. అయిదవ అంతస్తులో ఉన్న రెస్టారెంట్ నుండి పొగలు వెలువడ్డాయి. దీంతో అంతా భయాందోళనకు గురయ్యారు. ఉద్యోగులు, ఇతర పనులకు వెళ్లిన వారు ఇళ్లకు వెళ్లే సమయం కావడంతో అగ్నిప్రమాదం ఆందోళన కలిగించింది. స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో ఘటన స్థలానిక్కి ÷ర్, డిజార్డర్ సిబ్బంది చేరుకున్నారు. వెంటనే సహాయక చర్యలు ప్రారంభించి భవనం లోపల ఉన్న వారిని బయటికి తరలించారు. అగ్ని ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.




## ఎమిరేట్స్ విమానానికి బాంబు బెదిరింపులు

**శంషాబాద్‌లో సురక్షితంగా ల్యాండ్**

**హైదరాబాద్, డిసెంబర్ 5:** హైదరాబాద్‌కు వచ్చే విమానాలే లక్ష్యంగా వరుసగా బాంబు బెదిరింపులు రావడం తీవ్ర కలకలం సృష్టిస్తోంది. శుక్రవారం దుబాయ్ నుంచి హైదరాబాద్ వస్తోన్న ఎమిరేట్స్ విమానానికి బాంబు బెదిరింపులు వచ్చాయి. ఈ క్రమంలో విమానాన్ని సురక్షితంగా ల్యాండ్ చేశారు. ఈకే526 విమానం దుబాయ్ నుంచి హైదరాబాద్ కు వస్తోంది. ఈ క్రమంలో విమానాన్ని పేల్చేస్తామంటూ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి సంబంధించి ఎయిర్‌పోర్ట్ కస్టమర్ సపోర్ట్ కేంద్రానికి ఇ-మెయిల్ వచ్చింది. దీంతో అప్రమత్తమైన అధికారులు ఎయిర్‌పోర్టులో ఆ విమానాన్ని సురక్షితంగా ల్యాండ్ చేశారు. ప్రయాణికులందరినీ సురక్షితంగా కిందికి దింపారు. ఆ తర్వాత విమానాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఇప్పటివరకు ఎలాంటి అనుమానాస్పద వస్తువులు లభించలేదు. కాగా.. గురువారం కూడా హైదరాబాద్‌కు వచ్చే విమానాలు లక్ష్యంగా బాంబు బెదిరింపులు వచ్చాయి. సౌదీ అరేబియాలోని మదీనా నుంచి హైదరాబాద్‌కు వస్తున్న విమానంలో బాంబు పెట్టినట్లు మెయిల్ రావడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. విమానాన్ని అహ్మదాబాద్ విమానాశ్రయంలో అత్యవసరంగా ల్యాండ్ చేసి.. తనిఖీలు చేశారు. షార్జా నుంచి హైదరాబాద్ వస్తున్న మరో విమానానికి కూడా ఇలాంటి బెదిరింపులే వచ్చాయి. ఈ క్రమంలో దాన్ని శంషాబాద్ విమానాశ్రయంలో సురక్షితంగా ల్యాండ్ చేశారు.

## ఎవరినీ సంప్రదించకుండానే లేబర్ కోడ్లు

**కేంద్రం తీరుపై మండిపడ్డ మాజీ ఎంపీ వినోద్**

**హైదరాబాద్, డిసెంబర్ 5:** కేంద్ర ప్రభుత్వం ఎవరిని సంప్రదించకుండానే నాలుగు లేబర్ కోడ్‌లను తెచ్చిందని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ ఆరోపించారు. బీఆర్టీయూ అధక్షుడు రాంబాబు యాదవ్‌తో కలిసి శుక్రవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనేక చట్టాలను కుదించి 29 కు పరిమితం చేసి నాలుగు లేబర్ కోడ్స్‌ను తెచ్చిందని మండిపడ్డారు. కార్మిక వర్గాలు ఈ కొత్త లేబర్ కోడ్స్‌పై ఆందోళనగా ఉన్నాయన్నారు. చట్టాలు పాస్ చేసే ముందు కార్మికు వర్గాల అభిప్రాయాన్ని కేంద్రం తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఏఐ ఎక్స్ లెన్స్ సెంటర్ ఏర్పాటుకు
# ఆస్ట్రేలియాతో కీలక ఒప్పందం

● మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు




**హైదరాబాద్, డిసెంబర్ 05 (మనసులో మాట):**

తెలంగాణ రాష్ట్రంలో కృత్రిమ మేధ (ఏఐ) కు సంబంధించిన సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం శుక్రవారం కీలక ఒప్పందం చేసుకుంది. ఆస్ట్రేలియాకు చెందిన డీకిన్ యూనివర్సిటీ భాగస్వామ్యంతో ఈ కేంద్రాన్ని నెలకొల్పనున్నారు. దేశంలోనే ఈ తరహా నైపుణ్య శిక్షణ కేంద్రం మొట్టమొదటిది కావడం విశేషం. సచివాలయంలో ఆస్ట్రేలియా అంతర్జాతీయ విద్యా మంత్రి జూలియన్ హిల్ తో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఈ ఎంఓయు వివరాలను వెల్లడించారు. ఫ్యూచర్ సిటీలో ఏర్పాటు చేయనున్న ఏఐ యూనివర్సిటీలో ఈ సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ను నెలకొల్పనున్నట్లు శ్రీధర్ బాబు తెలిపారు. డీకిన్ అప్లయిడ్ ఆర్టిఫిషియల్ ఇన్స్టిట్యూట్ ఈ ఎక్సలెన్స్ సెంటర్ ను రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి నిర్వహిస్తుందని ఆయన వివరించారు. కాలేజీల నుంచి కేవలం అకడమిక్ గ్రాడ్యుయేట్లను కాకుండా, ప్రపంచ స్థాయి నైపుణ్యాలతో కూడిన ప్రతిభావంతులను తయారు చేయాలన్న లక్ష్యంతోనే ఆస్ట్రేలియా ప్రభుత్వంతో ఈ భాగస్వామ్య ఒప్పందం చేసుకున్నట్లు మంత్రి చెప్పారు. ప్రభుత్వ పాలన, ఆరోగ్యం, విద్య, ఐటీ, లైఫ్ సైన్సెస్, వ్యవసాయం, క్రిటికల్ మినరల్స్, రేర్ ఎర్త్ మెటల్స్ రంగాల్లో పరిశోధన నైపుణ్య శిక్షణ అందించడానికి ఈ సెంటర్ ఎక్స్ లెన్స్ ఉపయోగపడుతుంది. డిజిటల్ ఇండియా భవిష్యత్తుకు తెలంగాణ ముఖ ద్వారం కానుందని శ్రీధర్ బాబు పేర్కొన్నారు. విదేశీ విశ్వవిద్యాలయాలను రాష్ట్రానికి తీసుకురావడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగానే ఈ ఒప్పందం జరిగిందని ఆయన తెలిపారు. రాష్ట్రంలోని ప్రముఖ విద్యాసంస్థల్లో కూడా నైపుణ్య శిక్షణ ఏర్పాట్లు జరుగుతున్నాయని మంత్రి తెలిపారు. ఇటీవల ఆస్ట్రేలియాను సందర్శించిన సందర్భంగా డీకిన్ యూనివర్సిటీని రాష్ట్రంలో క్యాంపస్ ఏర్పాటు చేయాల్సిందిగా ఆహ్వానించినట్టు ఆయన గుర్తు చేశారు. తెలంగాణలో నూతన ఆవిష్కరణలకు అనుకూలమైన పర్యావరణం ఉందని, ఈ ఎక్సలెన్స్ సెంటర్ సేవలు మరింత ఉపయోగపడతాయని ఆయన అన్నారు. ఇప్పటికే ఉద్యోగాల్లో ఉన్న వృత్తి నిపుణులకు తమ దేశంలో ఉన్నత స్థాయి నైపుణ్యాల్లో శిక్షణ అందించడానికి కూడా ఆస్ట్రేలియా అంగీకరించింది. ఈ ఎంఓయు కార్యక్రమంలో ప్రభుత్వ ఐటీ సలహాదారు ఐ. సాయిక్రిష్ణ, ఆస్ట్రేలియా ప్రతినిధులు క్యామ్ గ్రీన్, కరేన్ సాండర్ కాక్, నథానియెల్ వెబ్, స్టీవెన్ బిడిల్, హిల్లరీ మెక్ గీచి, స్టీవెన్ కానోలీ, విక్రం సింగ్, ఐటీ శాఖ చీఫ్ స్ట్రాటెజిస్ట్ శ్రీకాంత్ లంకా తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర భవిష్యత్తు కోసం ఆర్థిక రోడ్ మ్యాప్

● సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, డిసెంబర్ 05 (మనసులో మాట):**

డిసెంబర్ 8 నుండి భారత్ ఫ్యూచర్ సిటీలో జరగనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ పూర్తిగా ఆర్థిక సదస్సు అని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ ద్వారా రాబోయే రెండు దశాబ్దాలకు రాష్ట్ర ప్రగతిశీల విధానం ఆర్థిక రోడ్‌మ్యాప్‌ను ప్రకటించడమే ఈ సమ్మిట్‌ను నిర్వహించడం వెనుక ఉన్న లక్ష్యమని ఆయన తెలిపారు. 2047 నాటికి రాష్ట్రం మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారాలనే ప్రతిష్టాత్మక లక్ష్యానికి ఇది అనుగుణంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం ప్రజాభవన్‌లో ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డిలతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. పలువురు ఉన్నతాధికారులు ఇందులో పాల్గొన్నారు. భారత్ ఫ్యూచర్ సిటీలో జరిగే గ్లోబల్ సమ్మిట్‌లో ప్రతినిధులకు అత్యుత్తమ నాణ్యతతో కూడిన అనుభవం ఉండేలా చూసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర భవిష్యత్తు వృద్ధి ప్రణాళికలపై మరిన్ని విషయాలను చేర్చడానికి ప్రాధాన్యత ఇస్తూ విజన్ డాక్యుమెంట్‌ను ఖరారు చేయాలని సూచించారు. పాలసీ డాక్యుమెంట్ సాధారణ ప్రజలకు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అధికారులను కోరారు. దేశవ్యాప్తంగా కొనసాగుతున్న విమానాల రద్దు దృష్ట్యా, హైదరాబాద్‌కు వచ్చే పోయే విమానాలకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖతో సంప్రదించి పరిష్కరించాలని ఆదేశించారు. దావోస్‌లోని వరల్డ్ ఎకనామిక్ ఫోరంలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ స్థాయి విజయాన్ని ప్రదర్శించడంపై ముఖ్యమంత్రి తన దార్శనికతను వివరించారు. ఈ సమ్మిట్ దావోస్ తరహాలో విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, ఇతర మంత్రులతో కలిసి గ్లోబల్ సమ్మిట్ యొక్క మినిట్ టు మినిట్ షెడ్యూల్‌ను రేపు విడుదల చేస్తారు.

# పల్లెలు స్వయంశక్తితో అభివృద్ధి చెందాలి

● సర్పంచులకు కేసీఆర్ పిలుపు



**ఎర్రవెల్లి/నరసన్నపేట, డిసెంబర్ 05 (మనసులో మాట):**

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ ను ఆయన దత్తత గ్రామాలైన ఎర్రవెల్లి నర్సన్నపేట గ్రామాలకు చెందిన నూతన సర్పంచులు వార్డు మెంబర్లు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. తన నివాసానికి వచ్చిన సర్పంచులను కెసిఆర్ సాదరంగా ఆహ్వానించి, గ్రామస్థుల సమష్టి మద్దతుతో ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచులను శాలువాలతో సత్కరించారు. వారికి మిఠాయిలు పంచారు.

### బీఆర్ఎస్ పాలన -గ్రామీణాభివృద్ధి స్వర్ణయుగం

గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణలోని గ్రామాలన్నీ స్వయం సమృద్ధి చెంది స్వయం పాలిత కేంద్రాలుగా, గ్రామీణ ఆర్థిక వ్యవస్థలుగా వర్ధిల్లుతున్నాయని కెసిఆర్ అన్నారు. దళిత గిరిజన బహుజన మహిళా వర్గాలకు కుల వృత్తులకు ఆనాడు తమ ప్రభుత్వం అందించిన ప్రోత్సాహం, పల్లె ప్రగతికి అందించిన ఆర్థిక సహకారం, పంచాయితీరాజ్ వ్యవస్థ బలోపేతానికి తోడ్పాటును అందించాయని ఆయన గుర్తు చేశారు. ముఖ్యమంత్రిగా తాను చేపట్టిన పాలనా సంస్కరణలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని తెలిపారు.

### గ్రామస్థుల ఆవేదన -దిగజారిన పరిస్థితులు:

తన వద్దకు వచ్చిన గ్రామస్థులను, వారి యోగక్షేమాలను కెసిఆర్ పేరు పేరునా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గత బీఆర్ఎస్ పాలనలో గొప్పగా వర్ధిల్లిన గ్రామాలు నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని రకాలుగా దిగజారిన పరిస్థితిని గ్రామస్థులు ఆయన దృష్టికి తెచ్చి ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో విద్యుత్ సాగునీరు సహా వ్యవసాయాభివృద్ధికి, పల్లె ప్రగతికి నిరంతరం విడుదలైన నిధులు, కుల వృత్తులకు దళిత బహుజన గిరిజన మహిళల కోసం అమలుచేసిన పథకాలు, అందించిన ఆర్థికసాయం గురించి గ్రామస్థులు స్మరించుకున్నారు.

### గ్రామస్థుడి భావోద్వేగ వ్యాఖ్య:

ఈ సందర్భంగా ఒక గ్రామస్థుడు మాట్లాడుతూ: “సార్ మీ హయాం మా పల్లెలకు సువర్ణ యుగం. ఇప్పుడేముంది సార్ గోస మిగిలింది. అన్ని కులాలు అరిగోస పడుతున్నయి. మీరు ఉన్నప్పుడు మీ విలువ తెల్వలేదు ఇప్పుడు అర్థమైతాంది. మళ్ళా మీరొస్తే తప్ప తెలంగాణ పల్లెలకు మునుపటి కళ రాదు. కాంగ్రెస్ ప్రభుత్వం ల ఇగ మాగ్గూడ రెండేండ్లకే సరిపోయింది సార్” అని అన్నారు. ఆయన వివరణలో బాధతో పాటు నవ్వులు విరిసాయి.

### ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి:

దీనికి సమాధానంగా మాట్లాడిన కెసిఆర్ వారికి ధైర్యం చెప్పారు. “మనకు అన్ని కాలాలు అనుకూలంగా ఉండవు. కొన్ని కొన్ని సమయాల్లో కష్టాలు వస్తాయి, వాటికి వెరవకూడదు. మళ్ళా మన ప్రభుత్వమే వస్తది. తెలంగాణ పల్లెలకు తిరిగి మంచిరోజులు వస్తాయి. అప్పటి దాకా ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో అధైర్య పడొద్దు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అందించిన స్ఫూర్తితో స్వయంశక్తితో పల్లెలను అభివృద్ధి చేసుకుంటూ ముందుకు నడవాలి” అని వివరించారు.

### గంగదేవిపల్లి ఆదర్శం:

నూతనంగా ఎన్నికైన సర్పంచులు గొప్ప ఆలోచనలతో తమ గ్రామాలను అభివృద్ధి చేసుకునేందుకు ప్రణాళికలు రచించుకోవాలని కెసిఆర్ సూచించారు. గంగదేవిపల్లి లాంటి అభివృద్ధి చెందిన స్వయం సహాయక గ్రామాలను ఆదర్శంగా తీసుకుని, ప్రజల భాగస్వామ్యంతో కమిటీలు వేసుకుని మన పల్లె అభివృద్ధికి పాటుపడాలి అన్నారు. ఎవరో ఏదో చేస్తారని ఏదో ఇస్తారని ఆశలు పెట్టుకొని నష్టం కావొద్దని ఆయన తెలిపారు. బంగ్లాదేశ్ కు చెందిన సామాజిక ఆర్థికవేత్త, ప్రొఫెసర్ యూనిస్, మన దేశానికే చెందిన అన్నా హజారే లాంటి దార్శనికుల కృషిని కెసిఆర్ ఈ సందర్భంగా వివరించారు. వారిని ఆదర్శంగా తీసుకుని గత బీఆర్ఎస్ ప్రభుత్వం అందించిన స్ఫూర్తితో తమ పల్లెలను సామాజిక ఆర్థిక స్వయం సమృద్ధి కేంద్రాలుగా తీర్చి దిద్దుకోవాలని కెసిఆర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఎర్రవెల్లి గ్రామ సర్పంచ్ నారన్నగారి కవితా రామ్మోహన్ రెడ్డి దంపతులు, ఉప సర్పంచ్ ఎద్మ సబితా కరుణాకర్, నర్సన్నపేట గ్రామ సర్పంచ్ గిలక బాల నర్సయ్య సహా ఇరు గ్రామాలకు చెందిన ప్రముఖులు, మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.



# గ్లోబల్ సమ్మిట్‌కు హాజరవుతా

## హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖ్వీందర్ సింగ్ సుఖు హామీ

**హిమాచల్ ప్రదేశ్, డిసెంబర్ 05 (మనసులో మాట):**



తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ‘తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025’కు తప్పకుండా హాజరవుతానని హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు హామీ ఇచ్చారు. ఈనెల 8, 9 తేదీల్లో తెలంగాణలో జరగనున్న ఈ సమ్మిట్‌కు ఆహ్వానించేందుకు శుక్రవారం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్వయంగా హిమాచల్ ప్రదేశ్ వెళ్లారు. సీఎం సుఖ్వీందర్ ను కలిసి సమ్మిట్‌కు హాజరవ్వాలని మంత్రి ఆహ్వానించారు. అనంతరం తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి పనులపై ఇరువురు చర్చించారు. ఈ సందర్భంగా తెలంగాణ అభివృద్ధి అద్భుతమని హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖ్వీందర్ కితాబు ఇచ్చారు. ప్రపంచ దేశాల నుంచి పెట్టుబడులను ఆకర్షించడం, రాష్ట్ర బ్రాండ్‌ను అంతర్జాతీయ స్థాయిలో ప్రమోట్ చేయడంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ సమ్మిట్ ను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది. ఈ సదస్సులో తెలంగాణ రైజింగ్-2047 దార్శనిక పత్రాన్ని ఆవిష్కరించనున్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో దాదాపు 3 వేల మంది ప్రముఖులు, పారిశ్రామిక వేత్తలు, టెక్నాలజీ నిపుణులు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు, దౌత్యవేత్తలు ఈ సదస్సుకు హాజరుకానున్నారు. ఈ సదస్సులో భాగంగా క్రీడా నగర ప్రాజెక్టులు, సినీ స్టూడియోలు, పర్యాటక భాగస్వామ్యాలు వంటి వివిధ రంగాల్లో అవగాహన ఒప్పందాలు కుదిరే అవకాశం ఉంది. తెలంగాణ ప్రభుత్వం ఈ సమ్మిట్‌ను దావోస్ సదస్సు తరహాలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది. రాష్ట్ర భవిష్యత్ ప్రణాళికలకు ఇది కీలక వేదికగా మారనుంది. కాగా, ఇప్పటికే ప్రధాని నరేంద్ర మోడీ, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేలను కూడా సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా ఆహ్వానించారు.

# గ్లోబల్ సమ్మిట్‌కు ఆహ్వానం

## అసోం సీఎం హిమంత బిస్వా శర్మను కలిసిన మంత్రి జూపల్లి కృష్ణారావు



**హైదరాబాద్, డిసెంబర్ 05 (మనసులో మాట):**

తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ‘తెలంగాణ రైజింగ్-2047’ గ్లోబల్ సమ్మిట్‌కు హాజరుకావాలంటూ అసోం ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మను పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రత్యేకంగా ఆహ్వానించారు. డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్ భారత్ ఫ్యూచర్ సిటీలో సమ్మిట్ నిర్వహిస్తున్న సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు గువహాటిలో ముఖ్యమంత్రి హిమంతను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. తెలంగాణ అభివృద్ధి, అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్రాన్ని నిలిపేలా చేస్తోన్న ఈ సమ్మిట్‌కు హాజరుకావాలని ఆయన కోరారు. సమ్మిట్‌లో ఆవిష్కరించనున్న విజన్ డాక్యుమెంట్ గురించి కూడా అసోం సీఎంకు మంత్రి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావును అసోం ముఖ్య కార్యదర్శి డాక్టర్ రవి కోట, అడిషనల్ సీఎస్ కళ్యాణ చక్రవర్తి కలిశారు.

# కశ్మీర్ సీఎంతో మంత్రి ఉత్తమ్ భేటీ

## గ్లోబల్ సమ్మిట్‌కు రావాలని ఆహ్వానం



**న్యూ ఢిల్లీ, డిసెంబర్ 05 (మనసులో మాట):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ భారత్ ఫ్యూచర్ సిటీలో ఈ నెల 8 9 తేదీల్లో నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్-2047 గ్లోబల్ సమ్మిట్‌కు హాజరు కావాలని రాష్ట్ర నీటి పారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జమ్మూ కశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాను ప్రత్యేకంగా ఆహ్వానించారు. న్యూఢిల్లీలోని జమ్ము కశ్మీర్ హౌస్‌లో ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాను మంత్రి కలిశారు. ఈ భేటీలో రాష్ట్ర ప్రభుత్వం ముద్రించిన గ్లోబల్ సమ్మిట్ ఆహ్వాన పత్రికను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఒమర్ అబ్దుల్లాకు అందజేశారు. 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వృద్ధి లక్ష్యంగా తెలంగాణ భవిష్యత్తు సంకల్పంతో ముందుకు సాగుతుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. దీనికి అనుగుణంగా అన్ని రంగాల వృద్ధి లక్ష్యాలు అనుసరించే భవిష్యత్తు ప్రణాళికలను విశ్లేషించేలా తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించినట్లు తెలిపారు. నీతి అయోగ్ సలహాలు సూచనలతో పాటు అన్ని రంగాల నిపుణుల మేథో మథనంతో తయారు చేసిన ఈ విజన్ డాక్యుమెంట్‌ను గ్లోబల్ సమ్మిట్‌లో ఆవిష్కరించనున్నట్లు మంత్రి ఒమర్ అబ్దుల్లాకు వివరించారు. ఈ సందర్భంగా జమ్మూ కశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా మాట్లాడుతూ తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు ఆహ్వానించినందుకు తెలంగాణ ముఖ్యమంత్రిని స్వయంగా ఆహ్వానపత్రాన్ని అందచేసిన మంత్రిని ధన్యవాదాలు తెలిపారు. తాను సమ్మిట్‌కు ప్రత్యక్షంగా హాజరు కాలేకపోతున్నానని గ్లోబల్ సమ్మిట్ విజయవంతం కావాలని ఆశిస్తున్నానని అదేవిధంగా హైదరాబాద్ ప్రపంచ స్థాయి నగరంగా అభివృద్ధి చెందుతుందని విశ్వసిస్తున్నానని ఆయన అన్నారు.

# సాయుధ దళాల పతాక దినోత్సవం

## రూ.లక్ష విరాళం అందించిన సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, డిసెంబర్ 05 (మనసులో మాట):**

సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని పురస్కరించుకుని సైనిక్ వెల్ఫేర్ ప్రతినిధులు శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఆయన జూబ్లీ హిల్స్ నివాసంలో కలుసుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పతాక దినోత్సవ నిధికి లక్ష రూపాయల విరాళాన్ని అందించారు. దేశ రక్షణ కోసం పోరాడే సైనికుల కుటుంబ సంక్షేమానికి ఈ నిధి ఎంతో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ‘బోల్డ్ అండ్ బ్రేవ్’ అనే పుస్తకాన్ని కూడా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సైనిక్ వెల్ఫేర్ డైరెక్టర్ కర్నల్ రమేష్ కుమార్, కెప్టెన్ శ్రీనేష్ కుమార్, కెప్టెన్ నరోత్తమ్ రెడ్డి, కెప్టెన్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లోకి ఏకగ్రీవ సర్పంచ్, ఉప సర్పంచ్




**నేరడిగొండ:** మండలంలోని కొరిటికల్(కె) గ్రామ పంచాయతీ సర్పంచ్ ఆత్రం భీంరావు, ఉప సర్పంచ్ కటారే నూర్ సింగ్‌లు శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. మండల కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గ ఇంచార్జి ఆడే గజేందర్ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామపంచాయతీల అభివృద్ధి బాధ్యతను తాను నెరవేర్చుతానని హామీ ఇచ్చారు. అధికార పార్టీలో ఉంటేనే గ్రామాల అభివృద్ధి వేగవంతం అవుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం అందించే రూ.10 లక్షలతో పాటు తనకు లభించే నిధుల ద్వారా మరో రూ.10 లక్షలు మంజూరు చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తిత్రే నారాయణ్ సింగ్, అర్క సీతారాం పటేల్, సిడం జనార్దన్, ఆత్రం చిత్రు, మహాదు, ఆత్మ డైరెక్టర్ అందు సింగ్, మాజీ ఉప సర్పంచ్ సాబ్లే నూర్ సింగ్, పవర్ విఠల్, సాబ్లే కార్తర్ సింగ్, జట్వే షేర్ సింగ్, అర్క అనిల్, గోతి గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి

**నేరడిగొండ:** గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా చేపట్టా లని రాష్ట్ర ఎన్నికల పరిశీలకుడు టి వెంకన్న అన్నారు. మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియలో భాగంగా శుక్రవారం నామినేషన్ చివరి రోజు మండల కేంద్రంలో కొనసాగుతున్న నామినేషన్ ప్రక్రియను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఎన్నికల నిర్వహణ బాధ్యతగా నిర్వహించాలని సూచించారు. నియమాల ఉల్లంఘన జరగకుండా చూడాలని ఆదేశించారు. ఆయన వెంట ఎంపీడీఓ శేఖర్, ఆర్ఓ, ఏఆర్ఓ, పంచాయతీ సెక్రటరీ నర్సారెడ్డి, సిబ్బంది ఉన్నారు.

## ఏసీబీ వలకు చిక్కిన పంచాయతీ కార్యదర్శి




**బెల్లంపల్లి:** ఇందిరమ్మ ఇళ్ల కోసం లబ్దిదారుడి వద్ద లంచం తీసుకుంటూ కన్నెపల్లి పంచాయతీ కార్యదర్శి ఏసీబీ వలకు చిక్కాడు. వివరాల్లోకి వెళితే.. కన్నెపల్లి పంచాయితీ కార్యదర్శి గొల్లపల్లి రాజ్‌కుమార్ మూడవ విడతలో డబ్బులు ఇప్పించ డానికి రూ.10వేల లంచం అడిగాడు. బాధితుడు అంతగా ఇచ్చుకోలేనని బేరమాడగా, రూ.5వేలకు ఒప్పుకున్నాడు. అతను అవినీతి నిరోధక బృందానికి సమాచారం అందించాడు. శుక్రవారం ఏసీబీ అధికారులు అకస్మాత్తుగా దాడి చేసి పంచాయతీ కార్యదర్శిని అరెస్టు చేశారు. ఆదిలాబాద్ ఏసీబీ డీఎస్పీ మధు వివరాలను మీడియాకు వెల్లడించాడు. ఎవరైనా లంచం అడిగితే వెంటనే ఏసీబీకి సమాచారం అందించాలని కోరారు.

## దేశ ప్రజల జీవన విధానాన్ని మార్చేసిన మహానేత బాబాసాహెబ్

**ఆసిఫాబాద్ టౌన్:** భారత దేశ ప్రజల జీవన విధానాన్నే మార్చేసిన మహానేత బాబాసాహెబ్ అంబేద్కర్ అని ఆసిఫాబాద్ న్యాయవాది కే కిషోర్ అన్నారు. 1956 డిసెంబర్ 6 బాబాసాహెబ్ అంబేద్కర్ మహా పారినిర్వాన్ దివస్ ను పురస్కరించుకొని శుక్రవారం ఆ మహనీయుడికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రజల హక్కుల ప్రధాత, మహిళా హక్కుల కోసం తన కేంద్ర మంత్రి పదవిని తృణప్రాయంగా వదిలేసిన గొప్ప త్యాగశీలి కొనియాడారు. బుద్ధుని, జ్యోతిబాపూలే, కబీర్‌దాస్ ఆలోచన విధానంతో ముందుకు నడిచిన మహనీయుడి కృషి ఫలితమే ఈ దేశంలోని ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వెనుకబడిన వర్గాల అభివృద్ధి జరుగుతుందన్నారు. ఆయన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.

## టెర్రస్‌పై గంజాయి మొక్కల పెంపకం

**ఇద్దరు బీహారీలను అరెస్ట్ చేసిన పోలీసులు**



**హైదరాబాద్ :** టెర్రస్‌పై గంజాయి పెంచుతున్న ఇద్దరు బీహారీ వాసులను పోలీసులు అరెస్ట్ చేశారు. మలక్ పేట్ గంజ్ మిషన్ మార్కెట్లో ఒక భవనం టెర్రస్ పై బీహార్ కి చెందిన ఇద్దరు వ్యక్తులు గంజాయి మొక్కలను పెంచుతూ శుక్రవారం హైదరాబాద్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బందికి పట్టుబడ్డారు. మహబూబ్ మాన్షన్ మార్కెట్ భవనంలో కింద మొత్తం మార్కెట్ షాపులుగా ఉన్నాయి. పైన టెర్రస్ లో బీహార్ కు చెందినటువంటి లవకుశ, బీమ్లేష్ అనే ఇద్దరు అద్దెకు ఉంటున్నారు. టెర్రస్ పై గత ఆరు నెలలుగా గంజాయి మొక్కలను పెంచుతూ వాటిని ఏపుగా పెరిగిన అనంతరం గంజాయిగా మార్చి అమ్మకాలు జరుపుతూ సొమ్ము చేసుకుంటున్నారు. టెర్రస్ పై గంజాయి మొక్కలు పెంచుతున్నారనే సమాచారం అందుకున్న హైదరాబాద్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ చంద్రశేఖర్ గౌడ్ ఎస్ఐ శ్రీనివాస్ సిబ్బంది కలిసి టెర్రస్ పై దాడి నిర్వహించారు. ఈ దాడిలో మూడు నుంచి 6 మీటర్ల ఎత్తులో పెరిగినటువంటి ఐదు గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నారు. గంజాయి మొక్కలతో పాటు 55 గ్రాముల ఎండు గంజాయి రెండు సెల్‌ఫోన్‌లతో నిందితులను అరెస్ట్ చేశారు. ఈ గంజాయి చెట్ల నుంచి సుమారు 10 కిలో కేజీల గంజాయి దిగుబడిగా వచ్చే అవకాశాలు ఉన్నాయని ఎన్‌ఫోర్స్‌మెంట్ టీం అంచనాలు వేశారు. నిందితులను గంజాయి మొక్కలను కాచిగూడ ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు సీఐ చంద్రశేఖర్ గౌడ్ తెలిపారు.

## ముగిసిన మూడోదశ నామినేషన్లు

**హైదరాబాద్:** పంచాయతీ ఎన్నికల్లో భాగంగా శుక్రావారంతో నామినేషన్ల పక్రియ పూర్తయింది. మూడో దశ నామినేషన్ల స్వీకరణలో భాగంగా ఆఖరిరోజు నామినేషన్లు స్వీకరించారు. చివరి రోజు కావడంతో నామినేషన్ల పక్రియ ఊపందుకుంది. సాయంత్రం 5 గంటల వరకే నామినేషన్లు స్వీకరించాల్సి ఉన్నా.. ఎక్కువ మంది నామినేషన్లు వేయడంతో కేంద్రాలన్ని కిటకిటలాడాయి. గడువు లోను నామినేషన్ కేంద్రాలలోకి వచ్చిన అభ్యర్థులకు టోకెన్లు ఇచ్చి ఆలస్యంగానైనా నామినేషన్లను స్వీకరించారు దీంతో మూడో దశ ఆఖరిరోజు నామినేషన్ల స్వీకరణ పక్రియ ముగిసింది. మూడో విడతలో మొత్తం182 మండలాల్లో ఎన్నికలు జరగనున్నాయి. అందులో భాగంగా 4 వేల159 సర్పంచ్ స్థానాలకు నామినేషన్లు వేశారు.

# యాప్ ద్వారా పౌష్టిక ఆహారం పర్యవేక్షణ

**ఐటీడీఏ ఇంచార్జి పీఓ యువరాజ్ మర్మాట్**



**ఉట్నూర్:** ఐటీడీఏ పరిధిలోని ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, కొమురంభీం ఆసిఫాబాద్ లలోని గిరిజన పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు అందిస్తున్న పౌష్టిక ఆహారంపై ఐటీడీఏ పల్స్ యాప్ ద్వారా నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని ఉట్నూర్ ఐటీడీఏ ఇంచార్జి పీఓ యువరాజ్ మర్మాట్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులకు కామన్ డైట్ మెనూ సక్రమంగా అమలు చేయడానికి యాప్‌ను ప్రారంభించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ యాప్ ద్వారా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వసతిగృహ సంక్షేమ అధికారులు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం స్నాక్స్, రాత్రి భోజనం ఫోటోలు యాప్‌లో అప్ లోడ్ చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఇప్పటివరకు యాప్‌ను ఉపయోగించి ఫొటోస్ అప్లోడ్ చేస్తున్నారని, ఈ ఫోటోలు, వివరాలను నిత్యం పర్యవేక్షించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ యాప్‌లో ఏవైనా సమస్యలు ఉంటే ఎప్పటికప్పుడు పరిష్కరించడం జరుగుతుందని, ఆహారంలో నాణ్యత, పరిశుభ్రతను నిర్ధారించడానికి ఫోటోలను అప్లోడ్ చేసిన తర్వాత రోజువారీగా పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు.



## ఏసీబీకి చిక్కిన లంచగొండి అడిషనల్ కలెక్టర్

**60వేల లంచం తీసుకుంటుండగా పట్టివేత**

**హన్మకొండ:** హనుమకొండ అడిషనల్ కలెక్టర్ ఏసీబీకి పట్టుబడ్డారు. రూ. 60 వేలు లంచం తీసుకుంటూ అడ్డంగా దొరికిపోయారు. హనుమకొండ అదనపు కలెక్టర్, జిల్లా ఇన్‌ఛార్జి విద్యాశాఖ అధికారి వెంకట్ రెడ్డి లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. కలెక్టరేట్ కార్యాలయంలో ఆయన రూ. 60 వేల లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు. విద్యాశాఖ వ్యవహారానికి సంబంధించి ఈ లంచం తీసుకున్నట్లు సమాచారం. వెంకట్ రెడ్డితో పాటు మరో ఉద్యోగిని కూడా ఏసీబీ అధికారులు విచారిస్తున్నారు. ఇంకా హనుమకొండ కలెక్టరేట్లో ఏసీబీ అధికారులు విచారణ జరుపుతున్నారు. హనుమకొండ కలెక్టరేట్ లో రైడ్స్ చేసిన ఏసీబీ అధికారులు.. ఓ ప్రైవేట్ స్కూల్ రెన్యువల్ చేసేందుకు సంస్థ యాజమన్యం నుంచి లంచం తీసుకుంటున్న సమయంలో హనుమకొండ అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డిని రెడ్ హ్యాండెడ్ పట్టుకున్నారు. వెంకట్ రెడ్డి ప్రస్తుత హనుమకొండ డీఈవోగా కూడా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఓ ప్రైవేట్ స్కూల్ రెన్యువల్ కోసం లంచం డిమాండ్ చేసి రూ. 60 వేలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ ఇంట్లో ఏసీబీ అధికారులు సోదాలు చేశారు. సుమారు వంద కోట్ల విలువైన ఆస్తులను సీజ్ చేశారు. అక్రమాస్తుల కేసులో ఏసీబీ ఆయనపై పలు కేసులు నమోదు చేశారు ఏసీబీ అధికారులు.

## మౌలిక వసతుల పనులు వెంటనే పూర్తి చేయాలి

**ఆసిఫాబాద్ టౌన్:** జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతుల కల్పన పనులను వెంటనే పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్, జిల్లా విద్యాధికారి దీపక్ తివారి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో రహదారులు భవనాలు, పంచాయితీ రాజ్, విద్య, గిరిజన సంక్షేమ శాఖ, ఇంజనీరింగ్ అధికారులు, ఈడబ్ల్యూఐడీసీ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలను కల్పించాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని యాజమాన్యాల కింద ఉన్న పాఠశాలల్లో తాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, అదనపు గదుల నిర్మాణం, పాఠశాల భవనాల మరమ్మత్తులు, ఇతర అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. నీతి అయోగ్ కార్యక్రమం కింద మంజూరైన పాఠశాలలు, అంగన్వాడి భవనాల నిర్మాణ పనులు వేగవంతం చేసి పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# బైక్‌కు సైడ్ ఇవ్వలేదన్న అక్కసు




## బస్ డ్రైవర్‌పై దాడికి బైకర్ యత్నం

**వేములవాడ:** ఇటీవల సిరిసిల్ల జిల్లాలో ఓ కారు డ్రైవర్ తనకు సైడ్ ఇవ్వలేదన్న కారణంతో ఆర్టీసీ డ్రైవర్ పై దారుణంగా దాడికి పాల్పడిన ఘటన చోటుచేసుకున్న విషయం తెలిసిందే. ఆ కారు డ్రైవర్ తీరుపై ప్రజలు మండిపడ్డారు. ఆర్టీసీ డ్రైవర్ ఫిర్యాదుతో ఆ కారు డ్రైవర్ పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. ఈ ఘటన మరవకముందే మళ్లీ ఇదే జిల్లాలో తన బైకుకు సైడ్ ఇవ్వలేదని ఆర్టీసీ డ్రైవర్ పై దాడికి యత్నించాడు ఓ వ్యక్తి. మద్యం మత్తులో వేములవాడ డిపోకు చెందిన బస్సు డ్రైవర్, కండక్టర్‌పై దాడికి యత్నిం చాడు ఆ వ్యక్తి. వేములవాడ పట్టణంలోని బ్రిడ్జి వద్ద మూర్తి రెడ్డి అనే వ్యక్తి తన బైక్‌కు సైడ్ ఇవ్వలేదన్న చిన్న కారణంతో మద్యం మత్తులో వేములవాడ డిపోకు చెందిన బస్సు డ్రైవర్, కండక్టర్‌లపై దుర్భాషలాడుతూ దాడికి దిగేందుకు ప్రయత్నించాడు. ప్రయాణికుల ముందే బూతులు తిడుతూ నానా హంగామా సృష్టించాడు. ఘటన సమయంలో డ్రైవర్ తో పాటు స్థానికులు వీడియోలు రికార్డ్ చేయగా అవి ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. డ్రైవర్లు, కండక్టర్ల భద్రతను పెంచేందుకు చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కూడా కోరుతున్నారు. ఇదే జిల్లాలో ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి చేసిన ఘటన మరవకముందే మరోక ఘటన చోటు చేసుకోవడంతో ఆర్టీసీ సిబ్బంది ఆందోళన చెందుతున్నారు. ఆందోళన కలిగిస్తుందని ఆర్టీసీ సిబ్బంది వాపోతున్నారు.

## సాయి కుటుంబసభ్యులకు మాజీ మంత్రుల పరామర్శ

**50 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని డిమాండ్**

**హైదరాబాద్:** రిజర్వేషన్ల పరంగా బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసంతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడి గాంధీ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న సాయి ఈశ్వర్ మరణించడంపై మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. వీరు ఆస్పత్రిలో అంతకుముందు పరామర్శించారు. ఆయన కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు. సాయి ఈశ్వర్‌కు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదేశించారు. అయితే చికిత్స పొందుతూ మరణించాడు. అనంతరం మాజీ మంత్రులు మీడియాతో మాట్లాడుతూ.. సాయి ఈశ్వర్ కుటుంబానికి ప్రభుత్వం రూ. 50 లక్షల ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. 42 శాతం రిజర్వేషన్ మిమ్మల్ని ఎవరు అడిగారని ప్రశ్నించారు. 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత రేవంత్ సర్కార్ మోసం చేసిందని అన్నారు. అధికార పార్టీ నేతల దౌర్జన్యాలకు నిర్మల్ జిల్లాలో సర్పంచ్ అభ్యర్థి భర్త రవీందర్ ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. నల్లగొండ జిల్లాలో సర్పంచ్ అభ్యర్థి భర్తను మంత్రి కోమటిరెడ్డి అనుచరులు కిడ్నాప్ చేసి మూత్రం తాగించారని పేర్కొన్నారు. జనాభాలో సగభాగం ఉన్న బీసీలు ఏకమై ఈ ప్రభుత్వాన్ని గద్దె దింపుతామని హెచ్చరించారు.

# నారాయణపేట విద్యలో నూతన అధ్యాయం

- పాఠశాలల్లో సృజనాత్మకతకు కొత్త అడుగు




**నారాయణపేట, డిసెంబర్ 5 (మనసులో మాట):**

నారాయణపేట జిల్లా పాఠశాలల్లో అభ్యసన విధానాన్ని మరింత అనుభవపూర్వకంగా, సృజనాత్మకంగా మార్చేందుకు రెండు కీలక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. జిల్లా విద్యాశాఖ, సమగ్ర శిక్ష, పిఎం శ్రీ పాఠశాలలు, వై-హబ్, హెచ్ పి ఇండియా ఇన్క్వి-ల్యాబ్ ఫౌండేషన్‌తో కలిసి టి-మేకర్‌స్పేస్ కార్యక్రమం 22 ఎటిఎల్ ల్యాబ్‌ల రూపాంతర కార్యక్రమాలను ప్రారంభించాయి. ఈ కార్యక్రమాల ముఖ్య లక్ష్యం పిల్లల్లో ఆలోచించగలగడం, పరిశీలించగలగడం, సృష్టించగలగడం అనే నైపుణ్యాలను బలంగా పెంపొందించడం.

### ఆలోచనలను ఆవిష్కరించే టి-మేకర్‌స్పేస్

ఈ కార్యక్రమం పిల్లలకు పుస్తకాలలో చదివే విషయాలను మించి, స్వయంగా చేసి నేర్చుకునే అనుభవాన్ని ఇస్తుంది. రోబోటిక్స్, త్రీడి ముద్రణ, కోడింగ్, చిన్న నమూనాల తయారీ వంటి అంశాలపై 18 వారాల పాటు ప్రత్యేక శిక్షణ అందించబడుతుంది. పిల్లలు తమ చుట్టూ కనిపించే చిన్న సమస్యలకు పరిష్కారాలను ఆలోచించడం, వాటిని నమూనాలుగా తయారు చేయడంపై ముందడుగు వేస్తున్నారు. ఈ కార్యక్రమం పిల్లల్లో "నేను కూడా చేయగలను" అనే ఆత్మవిశ్వాసాన్ని పెంచే దిశగా సాగుతోంది.

### 22 ఎటిఎల్ ల్యాబ్‌ల రూపాంతరంతో కొత్త అభ్యసన సంస్కృతి

ఎటిఎల్ ల్యాబ్‌లు పిల్లలకు ప్రయోగాలు చేయడానికి, ఆలోచనలను పరీక్షించడానికి, చేతులతో నేర్చుకోవడానికి సహాయపడే సృష్టి స్థలాలు. ఈ రూపాంతర కార్యక్రమం ద్వారా జిల్లా వ్యాప్తంగా ఉన్న 22 ఎటిఎల్ లను పూర్తిస్థాయిలో పనికొచ్చే ప్రయోగశాలలుగా అభివృద్ధి చేయడం, ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం, విద్యార్థులకు కొత్త ఆలోచనల ప్రాజెక్టుల్లో మార్గనిర్దేశనం చేయడం జరుగుతోంది. దీనితో పాఠశాలల్లో శాస్త్రీయ దృక్కోణం, సమస్య పరిష్కార నైపుణ్యాలు పరిశోధనా అలవాట్లు మరింత బలపడుతున్నాయి. ఈ కార్యక్రమాన్ని ఆవిష్కరిస్తూ జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ మాట్లాడుతూ: "పిల్లల్లో ప్రశ్నించే అలవాటు, ఆలోచించే ధైర్యం, పరిష్కారాలను వెతికే పట్టు పెంపొందించడం ఈ కాలానికి అవసరమైన విద్య. ఈ కార్యక్రమాలు పిల్లలకు కొత్త అవకాశాలు తెరిచి పెట్టి, నేర్చుకునే విధానాన్ని మరింత ఫలవంతం చేస్తున్నాయి" అని అన్నారు. అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ మాట్లాడుతూ: "ఒక చిన్న 'ఎందుకు?' అనే ప్రశ్నే ఆవిష్కరణకు మొదటి అడుగు. టి-మేకర్‌స్పేస్, ఎటిఎల్ ల్యాబ్‌లు ఆ ప్రశ్నలకు దారి చూపే వేదికలు. ఉపాధ్యాయులు పాఠశాలలు పిల్లలకు తోడుగా నిలిస్తే వారు మరెన్నో కొత్త ఆలోచనలను ప్రపంచానికి పరిచయం చేస్తారు" అని తెలిపారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ ఎం. గోవిందరాజు, ఏఎంఓ విద్యాసాగర్, సైన్స్ అధికారి భానుప్రకాశ్, ఆలోకిత్ యధునందన్, ఇన్క్వి-ల్యాబ్ ఫౌండేషన్ ప్రతినిధి నగేష్ పాల్గొన్నారు. పిల్లల్లో సృజనాత్మకత రూపొందించగల సామర్థ్యం పెంపొందిస్తూ, నారాయణపేట జిల్లా విద్యను కొత్త స్థాయికి ఈ రెండు కార్యక్రమాలు తీసుకెళ్తున్నాయి.



# మహిళా, శిశు అభ్యున్నతి కీలకం

## ఎంపీ డాక్టర్ కడియం కావ్య

**న్యూ ఢిల్లీ, డిసెంబర్ 5 (మనసులో మాట):**

మహిళల సాధికారత, బాలల సంక్షేమం, పోషణ, రక్షణ సేవల అమలు రాష్ట్ర పురోగతికి ముఖ్యమని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య లోక్‌సభలో అన్నారు. ఈ అంశాలపై ఆమె అడిగిన ప్రశ్నకు కేంద్ర మహిళా శిశు అభివృద్ధి శాఖ సహాయ మంత్రి సావిత్రి ఠాకూర్ సమాధానం ఇచ్చారు. బేటీ బచావో బేటీ పడావో ఈ పథకం బాలికల విద్య, రక్షణ, నైపుణ్యాభివృద్ధిలో గణనీయ పురోగతి సాధించింది. తెలంగాణలోని అన్ని జిల్లాల్లో దీని అమలు ఉంది. 2022లో నిలిపివేసిన మహిళా శక్తి పథకానికి బదులుగా ఈ మిషన్ అమలు అవుతోంది. ఇది మహిళల భద్రత, రక్షణ, సాధికారతపై దృష్టి సారించింది. వరంగల్ జిల్లా మహిళా అభివృద్ధి కేంద్రం (డిహెచ్ఈడబ్ల్యూ) అవగాహన కార్యక్రమాలలో ముఖ్య పాత్ర పోషిస్తోంది. ఈ పథకం ద్వారా పిల్లల పోషణ, ప్రీ-స్కూల్ విద్య, మౌలిక సదుపాయాల అభివృద్ధి జరుగుతుంది. తెలంగాణలో 35,769 అంగన్‌వాడీ కేంద్రాలు శిశువుల ఎదుగుదల పర్యవేక్షణ పరికరాలతో సిద్ధంగా ఉండడం వల్ల పోషకాహార లోపాలను సకాలంలో గుర్తించి చర్యలు తీసుకుంటున్నారు. మీల్స్, టేక్ హోమ్ రేషన్ ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలు, వయోజన బాలికలకు పోషకాహారం అందుతోంది.

### మహిళా రక్షణ సేవలు:

వన్ స్టాప్ సెంటర్లు (ఓఎస్సీ): మహిళలపై హింస నివారణలో ఈ కేంద్రాల పాత్ర ముఖ్యమని మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 36 ఓఎస్సీలు 2015 నుండి 77,858 మంది మహిళలకు వైద్య, చట్టపర, మానసిక సహాయం వంటి సేవలు అందించాయి. 181 హెల్ప్‌లైన్: ఈ మహిళా హెల్ప్‌లైన్ ఈఆర్ఎస్ఎస్%-%112తో అనుసంధానమై 76,444 కేసుల్లో స్పందించినట్లు మంత్రి వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, ఈ పథకాలు వరంగల్ సహా గ్రామీణ ప్రాంతాల్లో మరింత వేగంగా అమలు కావాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో పోషకాహార లోపం, లింగ వివక్ష తగ్గించే దిశగా ఈ పథకాలు ప్రభావవంతంగా పనిచేయాలని ఆమె స్పష్టం చేశారు.

# ఉస్మానియా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

## భవనాల కంటే కొత్త నిర్మాణాలే ముఖ్యం

## సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, డిసెంబర్ 05 (మనసులో మాట):**

ఉస్మానియా యూనివర్సిటీ (ఓయూ) అభివృద్ధి పనులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం తన జూబ్లీ హిల్స్ నివాసంలో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. యూనివర్సిటీని ప్రపంచంతో పోటీపడేలా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ఎంత ఖర్చు పెట్టడానికైనా సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. యూనివర్సిటీలోని పాత భవనాలకు మరమ్మతులు చేయడం కంటే, విద్యార్థుల సంఖ్య ఆధారంగా కొత్త భవనాల నిర్మాణంపై దృష్టి సారించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. వీసీ ప్రొఫెసర్లతో కలిసి అధికారులు యూనివర్సిటీలో పర్యటించాలని ముఖ్యమంత్రి సూచించారు. ఈ నెల 10న తాను స్వయంగా యూనివర్సిటీని సందర్శిస్తానని ముఖ్యమంత్రి తెలిపారు. యూనివర్సిటీ అభివృద్ధి ప్రణాళిక పైన కచ్చితంగా విద్యార్థుల అభిప్రాయాలు తీసుకోవాలి. వారి సూచనలను పరిగణనలోకి తీసుకుని డిసెంబర్ 31న పూర్తి ప్రణాళికను ప్రకటించాలని ఆదేశించారు. ప్రపంచంతో పోటీపడేలా యూనివర్సిటీ విద్యార్థులను తీర్చిదిద్దడానికి, అధ్యాపకులను విదేశాలకు పంపి శిక్షణ ఇవ్వాలని ముఖ్యమంత్రి సూచించారు. ఉస్మానియాను దేశంలోనే బెస్ట్ యూనివర్సిటీగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ సమీక్షా సమావేశంలో ప్రభుత్వ సలహాదారు కె. కేశవరావు, సీఎంఓ ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రాణా, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ దేవసేన, ఓయూ వీసీ ప్రొఫెసర్ కుమార్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కాశీం, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం

- గ్లోబల్ సమ్మిట్‌పై మంత్రి తుమ్మల

**హైదరాబాద్, డిసెంబర్ 05 (మనసులో మాట):**

తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ - 2025" ప్రధాన లక్ష్యం రాష్ట్రాన్ని 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడం అని వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత వస్త్ర పరిశ్రమల శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ సుమారు 200 బిలియన్ డాలర్ల వద్ద ఉందని, వచ్చే రెండు దశాబ్దాల్లో తెలంగాణను 15 రెట్లు పెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చే మహా దృక్పథానికి ఈ గ్లోబల్ సమిట్ ప్రధాన వేదికగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం సచివాలయంలో గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై జరిగిన సమీక్షా సమావేశంలో మంత్రి తుమ్మల సమ్మిట్‌లో ప్రదర్శించాల్సిన ఆడియో విజువల్స్ (ఎవి) కంటెంట్‌పై అధికారులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర ఆర్థిక లక్ష్య సాధనలో వ్యవసాయ రంగమే అత్యంత కీలక పాత్ర పోషించబోతోందని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్ర స్థూల విలువ (జి ఎస్ వి ఎ) లో 17 శాతం వాటా కలిగి, గ్రామీణ జనాభాలో 66 శాతం మందికి ఉపాధి అందించే వ్యవసాయ అభివృద్ధి తెలంగాణ ఆర్థిక వృద్ధికి కేంద్ర బిందువుగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. రైతు ఆదాయం పెరగడం, ఉత్పాదకత పెరుగుదల, విలువ ఆధారిత వ్యవసాయం విస్తరణ, ఎగుమతుల పెంపు వంటి అంశాలు 3 ట్రిలియన్ ఆర్థిక లక్ష్యాన్ని సాధించడానికి అత్యంత కీలకమని మంత్రి అధికారులకు వివరించారు. వస్తువుల అంతర్జాలం ఆధారిత సూక్ష్మ నీటిపారుదల, నేల ఆరోగ్య నిర్వహణ, కృషి



సాంకేతిక పరిశోధన, అగ్రిటెక్ పరిశోధన, గ్లోబల్ సీడ్ లీడర్‌షిప్, మెగా హార్టికల్చర్ క్లస్టర్లు, ఆయిల్ పామ్ విస్తరణ, వ్యవసాయ పర్యాటకం వంటి కార్యక్రమాలు తెలంగాణ వ్యవసాయాన్ని గ్లోబల్ ప్రమాణాలకు తీసుకెళ్తాయని ఆయన అన్నారు. రైతు ఉత్పత్తి సంస్థలను (ఎఫ్ పి ఓ) ఆహార పంపిణీ సంస్థలతో అనుసంధానం చేసే ప్రక్రియను పరిశీలించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. పాల, మాంసం, మత్స్య రంగాల పెంపు అధునాతన అగ్రి లాజిస్టిక్స్ వంటి కార్యక్రమాలు రైతుల ఆదాయాలను గణనీయంగా పెంచడమే కాకుండా, వేల కోట్ల రూపాయల విలువైన వ్యవసాయ ఎగుమతులకు మార్గం సుగమం చేస్తాయని తెలిపారు.

### సాంకేతిక ఆధారిత సాగు:

రైతు సంక్షేమం ప్రభుత్వం యొక్క మొదటి ప్రాధాన్యత అని మంత్రి పునరుద్ఘాటించారు. ఇకపై సాంకేతికత ఆధారిత, డాటా ఆధారిత, మార్కెట్ ఆధారిత వ్యవసాయ మోడల్ ద్వారా రైతులను మరింత సాధికారులను చేయడం ప్రభుత్వ సంకల్పమని స్పష్టం చేశారు. "వ్యవసాయ రంగం బలపడితేనే తెలంగాణ ఆర్థిక వ్యవస్థ బలపడుతుంది. రైతు శ్రమే రాష్ట్ర అభివృద్ధికి మూలం. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా మార్చే మహా లక్ష్యంలో, వ్యవసాయం అత్యంత ముఖ్యమైన ప్రేరణా శక్తి అవుతుంది" అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయశాఖ సెక్రటరీ సురేంద్ర మోహన్, డైరెక్టర్ గోపి, అగ్రికల్చర్ యూనివర్సిటీ ఉపకులపతి జానయ్య, హార్టికల్చర్ యూనివర్సిటీ ఉపకులపతి రాజిరెడ్డి, మార్క్ ఫెడ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, హెచ్ ఎ సి ఎ మేనేజింగ్ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి మార్కెటింగ్ డైరెక్టర్ లక్ష్మీబాయి పాల్గొన్నారు.

## దొంగిలించబడిన 106

# మొబైల్ ఫోన్లు స్వాధీనం

## బాధితులకు అందజేసిన జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



**నారాయణపేట, డిసెంబర్ 5 (మనసులో మాట):**

నారాయణపేట జిల్లాలో మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న బాధితులకు ఊరట లభించింది. గత మూడు నెలల్లో సీఈఐఆర్ పోర్టల్ ద్వారా స్వాధీనం చేసుకున్న 106 మొబైల్ ఫోన్లను శుక్రవారం జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఎస్పీ కార్యాలయంలోని సమావేశ మందిరంలో బాధితులకు తిరిగి ఇచ్చారు. రికవరీ చేసిన ఈ ఫోన్ల విలువ సుమారు 16 లక్షల రూపాయలు ఉంటుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ: మొబైల్ ఫోన్ పోయిన వెంటనే సీఈఐఆర్ పోర్టల్‌లో లేక దగ్గరలోని పోలీసు ఠాణాలో వెంటనే ఫిర్యాదు చేయాలి. మొబైల్ దొంగతనం చేసిన వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం. దొంగతనమైన ఫోన్లు నేర కార్యకలాపాలకు ఉపయోగపడే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. అనుమానాస్పదంగా ఉన్న పాత సెకండ్ హ్యాండ్ మొబైల్ ఫోన్లను కొనరాదు. తమ వ్యక్తిగత మొబైల్ ఫోన్లను జాగ్రత్తగా ఉంచుకోవాలని ఎస్పీ సూచించారు. దొంగతనానికి గురైన సెల్ ఫోన్లు తప్పనిసరిగా పట్టుకోవడం జరుగుతుందని, నేరస్తులను గుర్తించి కేసులు నమోదు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. జిల్లాలోని ఐటి కోర్ పోలీసులు ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానం సాయంతో ఈ 106 ఫోన్లను ట్రేస్ చేసి రికవరీ చేయడంలో ముఖ్య పాత్ర పోషించారు. వారి కృషిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎండి రియాజ్ హుల్ హక్, డిఎస్పీలు ఎన్. లింగయ్య, మహేష్, సిఐలు శివశంకర్, రాజేందర్ రెడ్డి, రామ్ లాల్, సైదులు, ఐటి కోర్ ఎస్సై సురేష్, ఇతర ఎస్సైలు పోలీసు సిబ్బంది బాధితులు పాల్గొన్నారు.

# విద్యార్థులు కలలు కనాలి

## ఆవిష్కరణకు కృషి చేయాలి : జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాల పల్లి, డిసెంబర్ 5 (మనసులో మాట):**

విద్యార్థులు తమ విద్యార్థి దశ నుంచే శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని, కలలు కనాలని వాటి సాకారానికి నిరంతరం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో స్థానిక శాంతి నికేతన్ పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన 53వ విద్యా, వైజ్ఞానిక సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. కలెక్టర్ ప్రసంగిస్తూ.. కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా, సమాజానికి ఉపయోగపడే ఎన్నో నూతన ఆవిష్కరణలు విద్యార్థుల నుంచి రావాలని ఆకాంక్షించారు. ఆకాశంలో ఎగిరే పక్షులను చూసే రైట్ సోదరులు విమానాన్ని తయారు చేశారని గుర్తు చేశారు. ప్రకృతిని పరిసరాలను గమనించడం ద్వారా అద్భుతాలు సృష్టించవచ్చని ఆయన విద్యార్థులకు సూచించారు. మానవ జీవితంలో శాస్త్ర సాంకేతికత ఎంతో కీలకమని, అది మన జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుందని ఆయన తెలిపారు.

### సైన్స్ ఫెయిర్ విజయవంతం

రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ ఆదేశాల మేరకు జిల్లాలో డిసెంబర్ 5, 6 తేదీలలో జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ ఇన్స్పైర్ మేళాను నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సైన్స్ ఫెయిర్ లో 147 సైన్స్ ఫెయిర్ ప్రాజెక్టులు 77 ఇన్స్పైర్ ప్రాజెక్టులు ప్రదర్శించడం జరిగిందని విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో వైజ్ఞానిక దృక్పథాన్ని, వైజ్ఞానిక వైఖరిని పెంపొందించడానికి భావి శాస్త్రవేత్తలుగా ఎదగడానికి దోహదపడుతుందని వివరించారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించుటకు ఉపాధ్యాయులచే 13 సైన్స్ ఫెయిర్ నిర్వహణ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది. విద్యార్థులు ఏర్పాటు చేసిన వివిధ రకాల విద్యా వైజ్ఞానిక స్టాళ్లను కలెక్టర్ పరిశీలించి అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిఈఓ రాజేందర్, ఎంపిడిఓ తరుణి ప్రసాద్, జిల్లా సైన్స్ అధికారి స్వామి, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యానవన పంటల పరిశీలన



**వికారాబాద్, డిసెంబర్ 5 (మనసులో మాట):**

ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ సంచాలకులు యాస్మీన్ బాషా శుక్రవారం వికారాబాద్ జిల్లాలో క్షేత్ర పర్యటన చేశారు. ఈ పర్యటనలో భాగంగా ఆమె వికారాబాద్ మండలంలోని ఆలంపల్లి, నారాయణపూర్, పూలమద్ది గ్రామాలను సందర్శించారు. 12.5 ఎకరాలలో ఆయిల్ పామ్ పంట సాగు చేస్తున్న రైతు మేకల చంద్రశేఖర్ రెడ్డి పొలాన్ని సంచాలకులు పరిశీలించారు. పంట సస్యరక్షణ నిర్వహణపై రైతుకు తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. ఇక్కడ పసుపు, క్యారెట్, పందిరి పద్ధతిలో కూరగాయలు సాగు చేస్తున్న రైతు మోహన్ రెడ్డి పొలాన్ని సందర్శించారు. పంట సాగు పద్ధతులు, ప్రభుత్వ మద్దతు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే నారాయణపూర్ గ్రామంలో ఉన్న ఒక ప్రైవేట్ కూరగాయ నర్సరీను సందర్శించి, రైతులకు నాణ్యమైన కూరగాయ నారును సరఫరా చేయాలని సూచించారు. బంద్ ఆలి సాగు చేస్తున్న బంతి పూల తోటను డ్రాగన్ ఫ్రూట్, చామగడ్డ పంటలు సాగు చేస్తున్న నరసింహ రెడ్డి పొలాలను ఆమె పరిశీలించారు. పంట రక్షణపై రైతులకు సూచనలు సలహాలు ఇచ్చారు. రైతుల సమస్యలు సాగు పద్ధతులు స్వయంగా తెలుసుకోవడానికి ఈ పర్యటన ఉపకరించింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ అధికారి ఎం.ఏ సత్తార్, ఉద్యోగి యమున, హెచ్ ఈ ఓ ఆంజనేయులు ఎకోపామ్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు పారమిత విద్యార్థులు ఎంపిక



**కరీంనగర్, డిసెంబర్ 5 (మనసులో మాట):**

ఇటీవల కరీంనగర్ పట్టణంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఆల్ఫోర్స్ ఈ టెక్నో పాఠశాలలో మూడు రోజులు బాలల వైజ్ఞానిక ప్రదర్శన జరిగింది. ఈ ప్రదర్శనలో నగరంలోని పారమిత విద్యా సంస్థల విద్యార్థులు అద్భుత ప్రతిభ చూపించి తొలి స్థానాలను గెలుచుకున్నారు. దీనితో రాష్ట్ర స్థాయి ఇన్స్పైర్ మానక్ పోటీలకు రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలకు ఎంపికయ్యారు. ఈ విషయాన్ని పారమిత విద్యాసంస్థల నిర్వాహకులు అనుకర్ రావు తెలిపారు. ఈ విజయంలో పారమిత హెరిటేజ్ పాఠశాల తొమ్మిదో తరగతి విద్యార్థి ఎ. వికాస్ పారమిత ఉన్నత పాఠశాల ఎనిమిదో తరగతి విద్యార్థి ఎం. హరినాథ్ రెడ్డి రాష్ట్ర స్థాయి ఇన్స్పైర్ పోటీలకు ఎంపికయ్యారు. అదే విధంగా, జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో పారమిత హెరిటేజ్ పాఠశాల తొమ్మిదో తరగతి విద్యార్థి మిహ ముబారక్ 'వ్యర్థ పదార్థాల నిర్వహణ' అంశంపై, పారమిత ఉన్నత పాఠశాల ఎనిమిదో తరగతి విద్యార్థి కె. రుగ్వేద్ 'ఆరోగ్యం పరిరక్షణ' అనే అంశంపై అద్భుత ప్రదర్శనలు ఇచ్చి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారు. ఈ సందర్భంగా, రాష్ట్ర స్థాయి ఇన్స్పైర్ పోటీలకు వైజ్ఞానిక ప్రదర్శనలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల అధ్యక్షులు డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావు, పారమిత విద్యాసంస్థల నిర్వాహకులు ప్రసూన, రాకేష్, రశ్మిత, అనుకర్ రావు, ప్రాచీ, వినోద రావు, వి.యు. యం ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, గోపీకృష్ణ, బాలాజి, సమన్వయకర్తలు, మార్గదర్శక గురువులు లలిత్ మోహన్ సాహు, అంజన్ కుమార్, మహేష్, గురువులు, తోటి విద్యార్థులు ప్రత్యేకంగా అభినందించారు.

# కాంగ్రెస్ మోసానికి ఈశ్వర చారి బలిదాన ప్రయత్నం



**కళ్యాణ్కర్ నర్సింగ రావు**

**గజ్వేల్, డిసెంబర్ 5 (మనసులో మాట):**

కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలకు మరో విద్యార్థి బలిదానానికి ప్రయత్నించాడని, ప్రజల సమస్యలు, మౌలిక వసతులపై దృష్టి పెట్టకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోందని కళ్యాణ్కర్ నర్సింగ రావు విమర్శించారు. గజ్వేల్‌లో విలేకరులతో ఆయన మాట్లాడారు. గతంలో రేవంత్ రెడ్డి కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో బీసీలకు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చారని, ఇప్పుడు మళ్లీ ప్రజలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు. ఈ మోసాన్ని గమనించిన సాయి ఈశ్వర చారి తీవ్ర మనస్థాపానికి గురై ఆత్మహత్యాయత్నం చేశాడని, ప్రస్తుతం గాంధీ ఆసుపత్రిలో చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని పోరాడి సాధించుకున్న స్ఫూర్తితోనే బీసీ రిజర్వేషన్లను కూడా సాధించుకోవాలని, అంతేకానీ ఎవరూ అధైర్యపడి ఆత్మబలిదానాలు చేసుకోవద్దని నర్సింగ రావు విజ్ఞప్తి చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచి బీసీ ఉద్యమాన్ని మళ్లీ రగిలించి హక్కులు సాధించుకుందామని పిలుపునిచ్చారు. రాజ్యాంగం కల్పించిన ఓటు అనే ఆయుధంతో నమ్మకద్రోహం చేసే నాయకులకు గుణపాఠం చెప్పాలని సూచించారు. కేంద్రంలోని బీజేపీ అయినా, రాష్ట్రంలోని కాంగ్రెస్ అయినా ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తే ఆయా పార్టీలను ఓడించినప్పుడే బీసీల ఆత్మగౌరవం నిలబడుతుందని స్పష్టం చేశారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఈశ్వర సాయి చారి త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు ఆర్కే శ్రీనివాస్, బొల్లిపల్లి బాలమణి శ్రీనివాస్ రెడ్డి, కళ్యాణ్కర్ స్రవంతి శ్రీనివాస్, మామిడి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# హేమంత్ సోరెన్ తో భట్టి భేటీ

**గ్లోబల్ సమ్మిట్ కు ఆహ్వానం**



**హైదరాబాద్, డిసెంబర్ 05 (మనసులో మాట):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'తెలంగాణ రైజింగ్ 2047' గ్లోబల్ సమ్మిట్‌కు హాజరు కావాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు జారండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌ను ప్రత్యేకంగా ఆహ్వానించారు. జారండ్ సీఎం నివాసంలో జరిగిన ఈ భేటీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, గ్లోబల్ సమ్మిట్ ఆహ్వాన పత్రికను సీఎం హేమంత్ సోరెన్‌కు అందజేశారు. 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వృద్ధి లక్ష్యంగా తెలంగాణ భవిష్యత్తు సంకల్పంతో ముందుకు సాగుతుందని డిప్యూటీ సీఎం వివరించారు. దీనికి అనుగుణంగా అన్ని రంగాల వృద్ధి లక్ష్యాలు అనుసరించే భవిష్యత్తు ప్రణాళికలను విశ్లేషించేలా తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించినట్లు ఆయన తెలిపారు. నీతి అయోగ్ సలహాలు సూచనలతో పాటు అన్ని రంగాల నిపుణుల మేధో మథనంతో తయారు చేసిన ఈ విజన్ డాక్యుమెంట్‌ను గ్లోబల్ సమ్మిట్‌లో ఆవిష్కరించనున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు జారండ్ సీఎంకు వివరించారు. హైదరాబాద్ భారత్ ఫ్యూచర్ సిటీలో ఈనెల 8, 9 తేదీల్లో ఈ సమ్మిట్ జరగనుంది.

# నిరుద్యోగ యువతకు అండ

- మెగా జాబ్ మేళాలో 81 మందికి ఉద్యోగ నియామక పత్రాలు




**పెద్దపల్లి, డిసెంబర్ 5 (మనసులో మాట):**

పెద్దపల్లి రీజినల్ టాస్క్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమం విజయవంతమైంది. సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన ఈ జాబ్ మేళాకు భారీ స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో ఎంపికైన 81 మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ నియామక పత్రాలను అందించారు.

**ఉపాధి కల్పనపై ప్రత్యేక దృష్టి:**

నిరుద్యోగ యువతకు వివిధ ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో జిల్లా యంత్రాంగం ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తుందని జిల్లా ఉపాధి అధికారి ఎం. రాజశేఖర్ తెలిపారు. ఇందులో భాగంగా నిర్వహించిన ఈ మెగా జాబ్ మేళాకు 16 ప్రైవేట్ కంపెనీల ప్రతినిధులు హాజరై ప్రత్యేక స్టాళ్లను ఏర్పాటు చేశారని ఆయన వివరించారు. ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్, డిగ్రీ, వివిధ వృత్తి నైపుణ్యం కళాశాలలకు ముందస్తుగా సమాచారం ఇవ్వడం వలన మొత్తం 931 మంది నిరుద్యోగ యువతీ యువకులు, గ్రాడ్యుయేషన్ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు జాబ్ మేళాకు హాజరయ్యారు. వివిధ కంపెనీలు అభ్యర్థుల నైపుణ్యాలు, విద్యా అర్హతలను పరిశీలించి 81 మందికి ఉద్యోగాలు కల్పించారు.

**నైపుణ్యాలను పెంపొందించుకోవాలి:**

పెద్దపల్లి రీజినల్ టాస్క్ సెంటర్ లో వివిధ కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులకు ప్రైవేట్ కంపెనీలలో మంచి వేతనాలతో ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని రాజశేఖర్ తెలిపారు. నిరుద్యోగ యువత తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ఆయన కోరారు. రీజినల్ టాస్క్ సెంటర్ లో డిగ్రీ ఉత్తీర్ణత సాధించిన నిరుద్యోగ యువతీ యువకులకు వివిధ కోర్సులలో శిక్షణ ఉచితంగా అందించి ఉద్యోగ అవకాశాలు కూడా ఇప్పించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు రీజినల్ టాస్క్ సెంటర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి అధికారి సూచించారు. నూతనంగా ఉద్యోగాలకు ఎంపికైన యువతీ యువకులకు కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్ ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పనాధికారి రాజశేఖర్, రీజినల్ టాస్క్ సెంటర్ ఇంచార్జి కౌసల్య, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంతో పర్యావరణ పరిరక్షణ

- కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ, డిసెంబర్ 05 (మనసులో మాట):**

పర్యావరణ ఆరోగ్య పరిరక్షణకు ప్రకృతి వ్యవసాయమే సరైన మార్గమని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. లింగాల ఘనపూర్ మండలం జీడికల్ గ్రామంలో ఎంపిక చేసిన 30 మంది "కృషి సఖీల" శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం కలెక్టర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అంబికా సోని, రైతులు, స్వయం సహాయక సభ్యులు పాల్గొన్నారు. సహజ వ్యవసాయం రసాయన రహితంగా ఉండడం వల్ల అనారోగ్య సమస్యలు రావని కలెక్టర్ అన్నారు. పశువులను (ముఖ్యంగా దేశవాళీ ఆవు జాతులను) సమగ్రంగా ఉపయోగించుకుని, పొలంలో తయారు చేసే జీవామృతం, ఘన జీవామృతం, బీజామృతం, నీమాస్త్రం, దశపర్ణి వంటి జీవ పదార్థాలను వినియోగించడం ద్వారా ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చని తెలిపారు. పంటల వైవిధ్యాన్ని ప్రోత్సహించడం, జీవ వైవిధ్యాన్ని కాపాడడం వంటి అనేక ప్రయోజనాలు దీనివల్ల కలుగుతాయని ఆయన చెప్పారు. అధిక రసాయన వినియోగం కారణంగా మట్టి సారవంతత తగ్గడం, నీటి కాలుష్యం, పర్యావరణ సమస్యలు పెరుగుతున్నాయని కలెక్టర్ అన్నారు.

**జాతీయ మిషన్ అమలు**

రైతు ఖర్చులను తగ్గిస్తూ, పర్యావరణానికి హితంగా ఉండే సహజ వ్యవసాయాన్ని భారత ప్రభుత్వం "జాతీయ సహజ వ్యవసాయ మిషన్" దేశవ్యాప్తంగా అమలు చేస్తోందని కలెక్టర్ తెలిపారు. ఇందులో భాగంగా జనగామ జిల్లాలో 12 మండలాల్లో 15 క్లస్టర్లు ఎంపిక అయ్యాయి. జిల్లాలో మారీ స్వచ్ఛంద సంస్థ శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తుందని, రైతు మాస్టర్ ట్రైనర్లు ఎంపిక చేసి, వారు ఇతర రైతులకు శిక్షణ ఇస్తారని కలెక్టర్ వివరించారు. ఎంపిక చేసిన 15 క్లస్టర్లలో రైతుల వివరాలు సేకరించి, సంబంధిత రైతుల పొలాల మట్టి నమూనాలను పరీక్ష కేంద్రాలకు పంపించడం జరిగిందన్నారు. సహజ వ్యవసాయం ద్వారా పండించిన కూరగాయలు ఇతర పంటల ఉత్పత్తులకు మార్కెట్ సహకారం అందించడానికి కలెక్టరేట్ కార్యాలయంలో స్టాల్ ఏర్పాటుకు అవకాశం కల్పిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. శిక్షణ కార్యక్రమం ప్రారంభానికి ముందు మైలారం వెంకన్న అనే రైతు ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో చేపడుతున్న వానపాముల ఎరువుల తయారీ, వర్మి వాష్ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. దేశవాళీ ఆవుల పేడ గోమూత్రం ద్వారా తయారు చేయబడిన బిజమృతం, జీవామృతం, ఆకుల కాషాయం మజ్జిగతో తయారు చేసిన శిలీంద్ర నాశకాలను సందర్శించారు. తక్కువ ఖర్చుతో ఇంకుడు గుంతలను పొలం గట్ల వెంబడి బయో చార్ తో అనుసంధానించి ఏర్పాటు చేసుకోవాలని రైతులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మారీ సంస్థ ప్రతినిధులు, వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

**పవర్ ట్రాన్స్ఫార్మర్ ప్రారంభం**

జనగామ పట్టణం 2 సెక్షన్ పరిధిలో గల కలెక్టరేట్ సబ్ స్టేషన్ లో నూతనంగా ఏర్పాటు చేసిన అదనపు 5 ఎం వి ఎ (మెగా వోల్ట్ ఆంపియర్) పవర్ ట్రాన్స్ఫార్మర్‌ను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శుక్రవారం ప్రారంభించారు. గతంలో కలెక్టరేట్ సబ్ స్టేషన్ లో ఒకటే 5 ఎం వి ఎ పవర్ ట్రాన్స్ఫార్మర్ ఉండగా, సుమారు 80 లక్షల రూపాయలు వ్యయంతో లోడ్ షేరింగ్ సమస్యను అధిగమించి వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించటం కోసం ఈ అదనపు ట్రాన్స్ఫార్మర్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సూపర్ఇంటెండింగ్ ఇంజనీర్ సంపత్ రెడ్డి, ఆపరేషన్ డి ఇ లక్ష్మీ నారాయణ రెడ్డి, డి ఇ టెక్నికల్ గణేష్, ఎ డి ఇ వేణుగోపాల్, ఎ డి ఇ టి ఆర్ ఇ శ్రీధర్, టౌన్ వన్ ఏ ఇ సౌమ్య, చంద్రమోహన్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# క్రీడలు వ్యక్తిత్వాన్ని మెరుగుపరుస్తాయి

**ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్‌లో ఎస్పీ డాక్టర్ వినీత్**



**నారాయణపేట, డిసెంబర్ 05 (మనసులో మాట):**

నారాయణపేట జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్రెండ్లీ మెగా క్రికెట్ టోర్నమెంట్ ఉత్సాహభరితంగా ముగిసింది. ఫైనల్ మ్యాచ్ అనంతరం విజేత మక్తల్ జట్టుకు, రన్నర్ టీమ్ మరికల్ జట్టుకు నగదు బహుమతితో పాటు కప్‌లను జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ అందజేశారు. ఈ టోర్నమెంట్‌లో జిల్లా పరిధిలోని 12 పోలీస్ స్టేషన్ల పరిధిలోని 24 యువకుల జట్లు, రెవెన్యూ, మీడియా, వైద్యులు, పోలీసు జట్లు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ క్రీడలు మనిషిలో క్రమశిక్షణ, ఓర్పు, సహనం, నాయకత్వ లక్షణాలు పెంపొందిస్తాయని తెలిపారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, ముఖ్యంగా ఫలితాన్ని ఎలా స్వీకరిస్తామన్నదే ముఖ్యమని చెప్పారు. గెలుపు ఓటములను సమానంగా అంగీకరించే స్పోర్ట్స్ మెన్‌షిప్ ప్రతి క్రీడాకారుడిలో అవసరమని పేర్కొన్నారు. పోలీసు సిబ్బంది, యువత క్రీడల్లో చురుకుగా పాల్గొనడం ద్వారా శారీరక మానసిక ఆరోగ్యం మెరుగుపడి, ఒత్తిడి తగ్గి, స్నేహభావం పెరుగుతుందని తెలిపారు. యువత క్రీడల వైపు దృష్టి సారించాలని, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు యువతను భాగస్వామ్యులను చేసుకుంటూ పనిచేస్తున్నామని ఎస్పీ తెలిపారు. "ప్రతి యువకుడు యూనిఫాం లేని పోలీస్" అని గుర్తించుకోవాలని, సమాజ శ్రేయస్సు కొరకు యువత పాటుపడాలని సూచించారు. భవిష్యత్తులో ప్రతి సంవత్సరం నవంబర్ నెలలో ఈ క్రికెట్ టోర్నమెంట్ తప్పకుండా నిర్వహించాలని పోలీసు అధికారులకు ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు. ప్రథమ బహుమతి: రూ. 10,000/- (సునందా హాస్పిటల్స్ డాక్టర్ ప్రసాద్ శెట్టి స్పాన్సర్ చేశారు) రన్నర్స్: రూ. 5,000/- షీల్డ్ (కిడ్స్ హాస్పిటల్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి స్పాన్సర్ చేశారు) టోర్నీ మొత్తంలో ప్రతి రోజు క్రీడాకారులకు భోజనం అందించిన లయన్స్ క్లబ్ బృందానికి, స్పాన్సర్ చేసిన వైద్యులకు ఎస్పీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.మొదట బ్యాటింగ్ చేసిన మరికల్ జట్టు 10 ఓవర్లలో 84 పరుగులు చేసి ఏడు వికెట్లు కోల్పోయింది. మక్తల్ జట్టు 8.2 ఓవర్లలో 85 పరుగులు చేసి విజయం సాధించింది. మొత్తం 24 జట్లు (మీడియా, రెవెన్యూ, పోలీసు, వైద్యులు సహా) పాల్గొన్న ఈ టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించిన ఆర్గనైజింగ్ బృందాన్ని ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎండీ రియాజ్ హుల్ హక్, డిఎస్పీలు నల్లపు లింగయ్య, మహేష్, వైద్యులు ప్రసాద్ శెట్టి, మధుసూదన్ రెడ్డి, సిఐ లు శివశంకర్, రామ్ లాల్, రాజేందర్ రెడ్డి, సైదులు, ఎస్సైలు, పి ఇ టి రమణ వివిధ మండలంలోని క్రీడాకారులు పాల్గొన్నారు.

# కొమురవెల్లి, సిద్దిపేట రైల్వే పనులు వేగవంతం చేయాలి

**దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్**



**సికింద్రాబాద్, డిసెంబర్ 05 (మనసులో మాట):**

దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ శుక్రవారం సికింద్రాబాద్-సిద్దిపేట సెక్షన్‌ను తనిఖీ చేశారు. ఈ తనిఖీలో ఆయనతో పాటు జోన్ డివిజన్‌కు చెందిన సీనియర్ రైల్వే అధికారులు ఉన్నారు. సంజయ్ కుమార్ శ్రీవాస్తవ సికింద్రాబాద్-సిద్దిపేట సెక్షన్‌లో రియర్ విండో తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ట్రాక్‌లు, వంతెనలు, సిగ్నలింగ్ వ్యవస్థల భద్రతా అంశాలను సమీక్షించారు. ముఖ్యంగా, మనోహరాబాద్-కొత్తపల్లి నూతన బ్రాడ్ గేజ్ లైన్‌లోని రాబోయే హాల్ట్ స్టేషన్ అయిన కొమురవెల్లి రైల్వే స్టేషన్‌లో జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు. కొమురవెల్లి మల్లన్న స్వామి భక్తులకు రైలు అనుసంధానాన్ని సులభతరం చేయడానికి ఈ స్టేషన్ నిర్మాణం జరుగుతోంది. జనరల్ మేనేజర్ కొత్త స్టేషన్ భవనం పనులను సమీక్షించి, ప్రాజెక్టును నిర్ణీత లక్ష్యంలోగా పూర్తి చేయడానికి పనులను మరింత వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు.

**సిద్దిపేట స్టేషన్ తనిఖీ:**

తరువాత జనరల్ మేనేజర్ సిద్దిపేట రైల్వే స్టేషన్‌ను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ప్రయాణీకుల సౌకర్యాలను సమీక్షించారు స్టేషన్ మాస్టర్ కార్యాలయం, సర్క్యులేటింగ్ ప్రాంతం, రిలే గదిని పరిశీలించారు. అనంతరం సిద్దిపేట-సిరిసిల్ల మధ్య జరుగుతున్న కొత్త రైల్వే లైన్ పనుల పరిశీలనలో ట్రాక్‌లు, వంతెనలు సిగ్నలింగ్ వ్యవస్థల భద్రతా అంశాలను సమీక్షించారు.



# ఫైనల్ మ్యాచ్‌కు పెద్ద మార్పులు!

- ప్రసిద్ధ్ కృష్ణకు ఉద్వాసన పలికే చాన్సే
- నితీష్ కుమార్ రెడ్డికి అవకాశం!!
- నేడు దక్షిణాఫ్రికాతో భారత్ మూడో వన్డే



**విశాఖపట్నం:** భారత్– దక్షిణాఫ్రికా మధ్య వన్డే సిరీస్ ఇప్పుడు కీలక దశకు చేరుకుంది. విశాఖపట్నంలో జరిగే మూడో, చివరి వన్డే రెండు జట్లకు 'డూ ఆర్ డై' మ్యాచ్ అవుతుంది. మొదటి మ్యాచ్‌లో విజయం సాధించిన తర్వాత, భారత్ రెండో వన్డేలో ఘోరంగా దెబ్బతింది. దక్షిణాఫ్రికా 359 పరుగుల భారీ లక్ష్యాన్ని సులభంగా ఛేదించింది. కాబట్టి, ఇప్పుడు కెఎల్ రాహుల్ కెప్టెన్సీలోని జట్టుపై ఒత్తిడి రెట్టింపు అయింది. రెండో వన్డేలో భారత బౌలర్లు పూర్తిగా విఫలమయ్యారు. ముఖ్యంగా ఫాస్ట్ బౌలర్ ప్రసిద్ధ్ కృష్ణ 8.2 ఓవర్లలో 85 పరుగులు సమర్పించుకున్నాడు. ఒక్క వికెట్ కూడా తీయలేదు. అతని ప్రదర్శన మొత్తం సిరీస్‌లో సాధారణంగా ఉంది. నిరంతరం పరుగులు ఇవ్వడం, ఎటువంటి ప్రభావాన్ని చూపించలేకపోవడంతో, సెలెక్టర్లు, టీమ్ మేనేజ్‌మెంట్ ఇప్పుడు మార్పులకు మాత్రమే అవకాశం ఉంది. నిర్ణయాత్మక మ్యాచ్‌లో ప్రసిద్ధ్ కృష్ణను జట్టు నుంచి ఉద్వాసన పలకాలని భావిస్తున్నారు. నివేదికల ప్రకారం, అతని స్థానంలో యువ ఆల్ రౌండర్ నితీష్ కుమార్ రెడ్డిని ప్లేయింగ్ 11లో చేర్చవచ్చు. నితీష్ రెడ్డి దేశవాళీ క్రికెట్‌లో అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. డెత్ ఓవర్లలో వేగంగా పరుగులు చేయడంతో పాటు వికెట్లు తీసే సామర్థ్యాన్ని కూడా కలిగి ఉన్నాడు. విశాఖపట్నం పిచ్ బ్యాటింగ్‌కు సహకరిస్తుంది. కాబట్టి, జట్టుకు బ్యాటింగ్‌లో లోతును అందించగల ,బౌలింగ్‌లో ఆరో ఆప్షన్‌గా సహాయపడే ఆల్ రౌండర్ అవసరం. గత రెండు మ్యాచ్‌లలో టీమ్ ఇండియా చివరి ఓవర్లలో పరుగులు సాధించడంలో ఇబ్బంది పడింది. అటువంటి పరిస్థితిలో, నితీష్ రెడ్డిని చేర్చడం భారత బ్యాటింగ్‌కు బలాన్ని చేకూరుస్తుంది. జట్టు సమతుల్యతను కూడా మెరుగుపరుస్తుంది.ప్రసిద్ధ్ కృష్ణను తొలగిస్తే, బౌలింగ్ యూనిట్ ఈ విధంగా ఉండవచ్చు, అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా, కుల్దీప్ యాదవ్, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, నితీష్ రెడ్డి ఆరో బౌలర్‌గా ఉంటారు. ఈ కలయిక జట్టుకు బ్యాటింగ్, బౌలింగ్ విభాగాలలో స్థిరత్వాన్ని అందిస్తుంది. ఆఖరి వన్డేలోనూ టీమిండియా తుది జట్టులో మార్పులు చేసే అవకాశం లేదు. శ్రేయస్ అయ్యర్ గైర్హాజరీలో వచ్చిన అవకాశాన్ని రుతురాజ్ గైక్వాడ్ అందుకున్నాడు. అద్భుత సెంచరీతో ఆకట్టుకున్నాడు. దాంతో రిషభ్ పంత్, తిలక్ వర్మ, ధ్రువ్ జురెల్ బెంచ్‌కే పరిమితం కావాల్సిన పరిస్థితి ఏర్పడింది. మరోవైపు శుభ్‌మన్ గిల్ గైర్హాజరీలో వచ్చిన అవకాశాలను యశస్వి జైస్వాల్ అందిపుచ్చుకోలేకపోయాడు.వరుసగా రెండు మ్యాచ్‌ల్లో విఫలమయ్యాడు. అయితే మూడో వన్డేలో అతనికి ఆఖరి అవకాశం దక్కనుంది. ఒకవేళ జైస్వాల్‌ను తప్పించాలనుకుంటే రుతురాజ్ గైక్వాడ్‌ను ఓపెనర్‌గా ఆడించాల్సి ఉంటుంది. ఆ సాహసం గంభీర్ చేయకపోవచ్చు. ఇప్పటికే బ్యాటింగ్ ఆర్డర్‌లో చేసిన ప్రయోగాలపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. తొలి రెండు వన్డేల్లో సుందర్ అంచనాలను అందుకోలేకపోయాడు. కేఎల్ రాహుల్ సూపర్ ఫామ్‌లో ఉండగా.. రవీంద్ర జడేజా ఫినిషర్ పాత్ర పోషించాల్సి ఉంది. స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా కుల్దీప్ యాదవ్ సత్తా చాటాలి. రెండో వన్డేలో విఫలమైన భారత పేసర్లు అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా , ప్రసిధ్ కృష్ణ మెరుగ్గా బౌలింగ్ చేయాలి. ఫీల్డింగ్ కూడా మెరుగుపడాలి. అప్పుడే భారత్‌కు విజయం సాధ్యమవుతుంది. బెంచ్ ప్లేయర్లు ధ్రువ్ జురెల్, రిషభ్ పంత్, తిలక్ వర్మలకు నిరాశే ఎదురవ్వనుంది.

ఇక విశాఖపట్నంలో వన్డే ఫార్మాట్‌లో భారత జట్టు రికార్డు అద్భుతంగా ఉంది. టీమ్ ఇండియా ఈ మైదానంలో ఇప్పటివరకు 10 మ్యాచ్‌లు ఆడింది. ఇందులో 7 మ్యాచ్‌లలో భారత జట్టు విజయం సాధించగా, రెండు మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. ఒక మ్యాచ్‌లో ఫలితం రాలేదు. స్టేడియం పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉంటుంది. ఈ పిచ్‌లో అత్యధిక స్కోర్లు భారత్ జట్టువే. డిసెంబర్ 18, 2019న భారత్ వెస్టిండీస్‌పై 5 వికెట్ల నష్టానికి 387 పరుగులు చేసింది. అదేవిధంగా, ఏప్రిల్ 5, 2005న పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత జట్టు 9 వికెట్ల నష్టానికి 356 పరుగులు చేసింది. రెండు మ్యాచ్‌ల్లోనూ భారత జట్టు విజయం సాధించింది. అత్యల్ప స్కోరు రికార్డు న్యూజిలాండ్‌పై ఉంది. అక్టోబర్ 29, 2016న భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో న్యూజిలాండ్ 79 పరుగులకు ఆలౌట్ అయింది. రెండో అత్యల్ప స్కోరు భారత్‌ది. మార్చి 19, 2023న ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో భారత జట్టు 117 పరుగులకు ఆలౌట్ అయింది. పరుగుల తేడాతో అతిపెద్ద విజయాన్ని భారత్ 2016లో న్యూజిలాండ్‌పై నమోదు చేసింది. భారత జట్టు 190 పరుగుల తేడాతో గెలిచింది. వికెట్ల తేడాతో అతిపెద్ద విజయం ఆస్ట్రేలియా పేరున ఉంది. ఆస్ట్రేలియా 2023లో భారత్‌ను 10 వికెట్ల తేడాతో ఓడించింది.

### తుది జట్టు(అంచనా)

రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ, రుతురాజ్ గైక్వాడ్, వాషింగ్టన్ సుందర్/నితీష్ కుమార్ రెడ్డి/, కేఎల్ రాహుల్(కెప్టెన్), రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, ప్రసిధ్ కృష్ణ, అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా.

**ధ్రువ్ జురెల్, రిషభ్ పంత్, నితీష్ కుమార్ రెడ్డి, తిలక్ వర్మ**



# ఐసీసీ అవార్డుకు భారత మహిళా క్రికెటర్ నామినేట్

భారత మహిళా క్రికెటర్ షెఫాలీ వర్మ నవంబర్‌కు సంబంధించి ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది అవార్డు రేసులో నిలిచింది. అవార్డుకు షెఫాలీ నామినేట్ అయినట్టు ఐసీసీ శుక్రవారం వెల్లడించింది. నవంబర్‌లో భారత జట్టు తొలిసారిగా ఐసీసీ వరల్డ్ కప్ గెలవడంలో షెఫాలీ కీలక పాత్ర పోషించింది. ప్రాతిక రావల్ గాయపడటంతో ఆమె స్థానంలో వచ్చిన ఆమె ఆస్ట్రేలియాతో జరిగిన సెమీస్‌లో ఆకట్టుకోలేకపోయింది. కానీ, సౌతాఫ్రికాతో ఫైనల్‌లో ఆమె అదరగొట్టింది. 78 బంతుల్లో 87 పరుగులు చేసి భారత్ టైటిల్ సాధించడంలో ముఖ్య పాత్ర పోషించడమే కాకుండా ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచింది. షెఫాలీతోపాటు ఆమెతోపాటు యూఏఈకి చెందిన ఇషా ఓజా, థాయిలాండ్‌కు చెందిన తిపాట్చా పుట్టావోంగ్ కూడా అవార్డుకు పోటీపడుతున్నారు. ఇప్పటివరకు భారత్ తరపున హర్మన్‌ప్రీత్ కౌర్, దీప్తి శర్మ, స్మృతి మంధాన మంత్లీ అవార్డులు గెలిచారు.



# ఐపీఎల్ అనేది పెద్ద టోర్నమెంట్

## నేను బ్యాటింగ్ మాత్రమే చేస్తే సరిపోదు

## కేకేఆర్ మాజీ ఆల్‌రౌండర్ ఆండ్రీ రస్సెల్

**కోల్‌కతా:** కోల్‌కతా నైట్‌రైడర్స్ మాజీ ఆల్‌రౌండర్ ఆండ్రీ రస్సెల్ తాను ఐపీఎల్‌కు గుడ్‌బై చెప్పడం వెనుకున్న కారణాన్ని రివీల్ చేశాడు. 37 ఏళ్ల రస్సెల్ ఇటీవలే ఐపీఎల్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. 2026 సీజన్‌కు సంబంధించిన వేలంలో తన పేరును ఉంచకూడదని నిర్ణయించుకున్నట్లు చెప్పాడు. దీంతో కేకేఆర్ ఫ్యాన్స్ షాక్‌కు గురయ్యారు. ఆల్‌రౌండర్ రస్సెల్ అలా సడెన్‌గా ఎందుకు రిటైర్మెంట్ ఇచ్చాడో తెలియక ఆందోళన చెందారు. అయితే తాన రిటైర్మెంట్‌కు అసలు కారణాన్ని రస్సెల్ స్వయంగా చెప్పేశాడు. రస్సెల్ రీసెంట్‌గా ఓ ప్రముఖ స్పోర్ట్స్ వెబ్‌సైట్‌కు ఇంటర్వ్యూ ఇచ్చాడు. 'ఐపీఎల్ అనేది పెద్ద టోర్నమెంట్. ఈ టోర్నీలో మ్యాచ్‌లు ఎక్కువగా ఉంటాయి. చాలా ప్రయాణం చేయాల్సి ఉంటుంది కూడా. ప్రాక్టీస్, జిమ్, వర్క్‌లోడ్ ఇలా అన్నింటినీ బ్యాలెన్స్ చేసుకోవడం చాలా కష్టం. ఒక ఆల్‌రౌండర్‌గా నాకు అది మరింత ఛాలెంజింగ్‌గా ఉంటుంది. నేను బ్యాటింగ్ మాత్రమే చేస్తే సరిపోదు' 'ఒక్కో మ్యాచ్‌లో కనీసం 2 ఓవర్లు బౌలింగ్ కూడా చేయాలి. నేను చక్కగా బౌలింగ్ చేయగలిగాను అనుకున్నప్పుడే, బ్యాటింగ్‌లో కూడా రాణించగలను. అంతేగానీ కేవలం ఇంపాక్ట్ ప్లేయర్‌గా బరిలోకి దిగి సిక్స్‌లు బాదేస్తే సరిపోతుంది అని నేను అనుకోను. బ్యాటింగ్, బౌలింగ్ రెండూ సమర్థంగా చేసినప్పుడే నేను ఆటను ఆస్వాదించగలను' రస్సెల్ వివరించాడు. అయితే ఐపీఎల్?లో ఆటకు గుడ్ బై చెప్పిన రస్సెల్ కోల్‌కతా నైట్‌రైడర్స్ జట్టుతో మాత్రం ఇంకా రిలేషన్ కొనసాగించనున్నాడు. ప్లేయర్‌గా గుడ్ బై చెప్పిన రస్సెల్ వచ్చే సీజన్ నుంచి కేకేఆర్ కోచింగ్ స్టాఫ్‌లో జాయిన్ కానున్నాడు. 'పవర్ఫుల్ కోచింగ్' అంటూ తాను రిటైర్మెంట్ పోస్టుకు రాసుకొచ్చాడు.కాగా, ఐపీఎల్ కెరీర్‌లో రస్సెల్ మొత్తం 139 మ్యాచ్‌ల్లో 174.18 స్ట్రైక్ రేట్ తో 2651 పరుగులు చేశాడు. ఇందులో 12 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. 88లి అతడి అత్యధిక వ్యక్తిగత స్కోర్. అటు బౌలింగ్‌లోనూ రస్సెల్ రాణించాడు. ఐపీఎల్‌లో 123 వికెట్లు నేలకూల్చాడు. 2026 ఐపీఎల్ మినీ వేలానికి ముందు కేకేఆర్ రస్సెల్‌ను రిలీజ్ చేసింది. దీంతో వచ్చే సీజన్‌లో అతడు ఏ జట్టుకు ఆడాతాడో అని ఆసక్తి నెలకొన్న వేళ రస్సెల్ ఐపీఎల్ నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించేశాడు.

# రెండో టెస్ట్‌లో ఆస్ట్రేలియా భారీ ఆధిక్యం

**బ్రిస్బేన్:** ప్రతిష్టాత్మక యాషెస్ సిరీస్‌లో భాగంగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న రెండో టెస్ట్‌లో ఆస్ట్రేలియా భారీ ఆధిక్యం దిశగా సాగుతోంది. బ్రిస్బేన్ వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో ఆసీస్ బ్యాటర్లు అద్భుత ప్రదర్శన కనబర్చారు. దాంతో రెండో రోజు ఆట ముగిసే సమయానికి ఆసీస్ 73 ఓవర్లలో 6 వికెట్లకు 378 పరుగులు చేసింది. జేక్ వెదరాల్డ్(78 బంతుల్లో 12 ఫోర్లు, సిక్స్‌తో 72), మార్నస్ లబుషేన్(78 బంతుల్లో 9 ఫోర్లు, సిక్స్‌తో 65), స్టీవ్ స్మిత్(85 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్స్‌లతో 61) హాఫ్ సెంచరీలతో రాణించాడు.ట్రావిస్ హెడ్(43 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 33), కామెరూన్ గ్రీన్(57 బంతుల్లో 7 ఫోర్లతో 45) మరోసారి దూకుడుగా ఆడాడు. అలెక్స్ క్యారీ(45 బంతుల్లో 5 ఫోర్లతో 46 బ్యాటింగ్)తో పాటు మైఖేల్ నేజర్(15 బ్యాటింగ్) క్రీజులో ఉన్నారు. ఇంగ్లండ్ బౌలర్లలో బ్రైడన్ కార్స్(3/113) మూడు వికెట్లు తీయగా.. బెన్ స్టోక్స్(2/93) రెండు వికెట్లు పడగొట్టాడు.జోఫ్రా ఆర్చర్ ఒక వికెట్ తీసాడు. ప్రస్తుతం ఆసీస్ 44 పరుగుల ఆధిక్యంలో ఉంది. వన్డే తరహా బ్యాటింగ్‌తో ఆసీస్ దూకుడుగా ఆడింది. 5.17 రన్‌రేట్‌తో వేగంగా పరుగులు రాబట్టింది. మూడో రోజు ఆటలో తొలి సెషన్ మొత్తం ఆడినా ఆసీస్ ఆధిక్యం 150 పరుగులకు చేరుతుంది. అప్పుడు మ్యాచ్‌పై పట్టు చిక్కుతుంది. తొలి టెస్ట్‌లో ఆసీస్ విజయం సాధించిన సంగతి తెలిసిందే. అంతకుముందు 325/9 ఓవర్‌నైట్ స్కోర్‌తో రెండో రోజు ఆటను కొనసాగించిన ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 334 పరుగులు చేసింది. ఓవర్‌నైట్ స్కోర్‌కు 9 పరుగులు మాత్రమే జోడించింది. జోఫ్రా ఆర్చర్‌ను బ్రెండన్ డగ్గెట్ ఔట్ చేయడంతో ఇంగ్లండ్ ఇన్నింగ్స్ ముగిసింది. జోరూట్(206 బంతుల్లో 15 ఫోర్లు, సిక్స్‌తో 138 నాటౌట్) అజేయ శతకంతో రాణించగా.. జాక్ క్రాలీ(76) హాఫ్ సెంచరీతో సత్తా చాటాడు. ఆసీస్ బౌలర్లలో మిచెల్ స్టార్క్(6/75) ఆరు వికెట్లు తీయగా.. మైఖేల్ నేజర్, స్కాట్ బోలాండ్, బ్రెండన్ డగ్గెట్ తలో వికెట్ తీసారు.




# రిచా ఘోష్ ఆన్ డ్యూటీ

## డీఎస్పీగా బాధ్యతల స్వీకరణ

### బేసిక్ పే ప్లస్ బోనస్

**వెస్ట్ బెంగాల్:** మహిళల వన్డే ప్రపంచకప్ విజేత, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) విధ్వంసకర వికెట్ కీపర్ రిచా ఘోష్‌ను వెస్ట్ బెంగాల్ ప్రభుత్వం.. సిలిగురి అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్(ఏసీపీ)గా నియమించింది. డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఖ్రూా) హోదాలో ఆమె ఈ బాధ్యతలు చేపట్టింది. వెస్ట్ బెంగాల్ డీజీపీ(డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్) శ్రీ రాజీవ్ కుమార్(ఐపీఎస్) చేతుల మీదుగా రిచా ఘోష్ బాధ్యతలు స్వీకరించింది. పోలీస్ డ్రెస్‌లో రిచా ఘోష్ డీజీపీని కలవగా.. ఈ ఫొటోలను ఎక్స్ వేదికగా వెస్ట్ బెంగాల్ పోలీస్ విభాగం పంచుకుంది. ప్రస్తుతం ఈ ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. లేడీ సింగం రిచా ఘోష్ అని ఫ్యాన్స్ ఆమెపై ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. క్రికెటర్ నుంచి పోలీస్ అధికారిగా నియామకమైన రిచా ఘోష్ జీవిత ప్రయాణానికి సంబంధించిన వీడియోను కూడా వెస్ట్ బెంగాల్ పోలీసులు సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. మహిళల వన్డే ప్రపంచకప్ 2025లో భారత జట్టు విజేతగా నిలవడంలో 22 ఏళ్ల రిచా ఘోష్ కీలక పాత్ర పోషించిన సంగతి తెలిసిందే. దాంతో వెస్ట్ బెంగాల్ ప్రభుత్వం తమ రాష్ట్ర ప్లేయర్ అయిన రిచా ఘోష్‌కు డీఎస్పీ ఉద్యోగంతో పాటు రూ.34 లక్షల క్యాష్ ప్రైజ్ అందజేసింది. అంతేకాకుండా బంగా బిభూషణ్ అనే బిరుదును ప్రకటించింది. రిచా ఘోస్ స్వస్థలమైన సిలిగురిలోని చందమణి టీ ఎస్టేట్ ప్రాంతంలో ఆమె పేరు మీద కొత్త క్రికెట్ స్టేడియం కూడా నిర్మిస్తామని ప్రకటించింది.పవర్ హిట్టర్ అయిన రిచా ఘోష్ 16 ఏళ్ల వయసులోనే అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేసింది. ముఖ్యంగా ప్రపంచకప్ ఫైనల్లో దూకుడుగా ఆడి భారత్‌కు భారీ లక్ష్యాన్ని అందించింది. 8 మ్యాచ్‌లు ఆడిన రిచా ఘోష్ 39.16 సగటు 133.52 స్ట్రైక్‌రేట్‌తో 235 పరుగులు చేసింది. భారత బ్యాటర్లలో రిచా ఘోష్‌దే అత్యుత్తమ స్ట్రైక్‌రేట్. ఈ టోర్నీలో మొత్తం 12 సిక్స్‌లు బాదిన రిచా ఘోష్.. ఒక ఎడిషన్‌లో అత్యధిక సిక్స్‌లు బాదిన భారత ప్లేయర్‌గా నిలిచింది. వుమెన్స్ ప్రీమియర్ లీగ్‌లో ఆర్‌సీబీకి రిచా ఘోష్ ప్రాతినిధ్యం వహిస్తోంది.



మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక




## తేరే ఇష్క్ మే తెలుగు ట్రైలర్ విడుదల

కోలీవుడ్ స్టార్ ధనుష్, బాలీవుడ్ హీరోయిన్ కృతి సనన్ జంటగా నటించిన రొమాంటిక్ డ్రామా 'తేరే ఇష్క్ మే'. ఈ చిత్రం నవంబర్ 28న ప్రేక్షకుల ముందుకు వచ్చి బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్ అందుకుంది. అయితే ఇదే సినిమాను తెలుగులో అమరకావ్యం పేరుతో విడుదల చేయబోతున్నారు. ఈ సందర్భంగా మూవీ నుంచి తెలుగు ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రబృందం. ఈ సినిమాకు ఆనంద్ ఎల్ రాయ్ దర్శకత్వం వహించగా.. ఏఆర్ రెహమాన్ సంగీతం అందించారు. ఆనంద్ ఎల్ రాయ్, ధనుష్ కాంబినేషన్‌లో 'రాంఝణా', 'అత్రంగి రే' తర్వాత మూడో చిత్రంగా ఈ సినిమా తెరకెక్కింది.




# పుష్ప-2 విడుదలకు ఏడాది

### ఎమోషనల్ పోస్ట్ చేసిన అల్లు అర్జున్

### విమల్ థియేటర్‌లో పుష్ప-2 టిక్కెట్ల రగడ

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కథానాయకుడిగా సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన బ్లాక్ బస్టర్ చిత్రం 'పుష్ప: ది రూల్' గతేడాది ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బ్లాక్ బస్టర్‌ను అందుకోవడమే కాకుండా రూ.1800 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. ఈ చిత్రం విడుదలై నేటికి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా మూవీని గుర్తుచేసుకుంటూ అల్లు అర్జున్ సోషల్ మీడియా వేదికగా ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. 'పుష్ప' ఫ్రాంచైజీ తన జీవితంలో ఒక మరువలేని ప్రయాణంగా మిగిలిందని అల్లు అర్జున్ పేర్కొన్నారు. 'పుష్ప' మా జీవితంలో ఐదేళ్ల పాటు సాగిన మరువలేని ప్రయాణంగా నిలిచింది. ఈ చిత్రానికి ప్రేక్షకుల నుంచి లభించిన అపారమైన ప్రేమ, శక్తి, మా కళను మరింత లోతుగా అధ్యయనం చేయడానికి అవసరమైన ధైర్యాన్ని అందించింది. ఈ చిత్రాన్ని ఒక అద్భుతంగా మార్చినందుకు ఈ దేశంలోని ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతి ఒక్కరికీ మేము ఎల్లప్పుడూ కృతజ్ఞులమై ఉంటాము. నా కళాకారులందరితో, సాంకేతిక నిపుణులతో, మొత్తం యూనిట్‌తో, నిర్మాతలు, పంపిణీదారులు మరియు ముఖ్యంగా మా కెప్టెన్ సుకుమార్ గారితో కలిసి ఈ ప్రయాణంలో నడవడం నాకు దక్కిన గొప్ప గౌరవం. ఈ ప్రయాణంలో భాగమైన మీ ప్రతి ఒక్కరికీ నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మరోసారి, హృదయం నిండా కృతజ్ఞతతో ధన్యవాదాలు అంటూ అల్లు అర్జున్ రాసుకొచ్చాడు. ఇదిలావుంటే బాలానగర్ విమల్ థియేటర్‌లో పుష్ప 2 టికెట్ల రగడ కొనసాగింది. పుష్ప 2 రిలీజ్‌కు ఏడాది పూర్తయిన సందర్భంగా విమల్ థియేటర్‌లో పుష్ప 2 సినిమా వేశారు. ఈ నేపథ్యంలో పలువురు అభిమానులకు టికెట్స్ అందలేదు దీంతో ఫ్యాన్స్ ఆగ్రహానికి గురయ్యారు. టికెట్స్ లేకపోవడంతో ఆగ్రహంతో రెండు వర్గాలకు చెందిన ఫ్యాన్స్ పొట్టుపొట్టు కొట్టుకున్నారు. ఈ ఘర్షణకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## సైక్ సిద్ధార్థ నుంచి సాంగ్ విడుదల

శ్రీనందు హీరోగా నటిస్తూ.. స్వయంగా నిర్మిస్తోన్న చిత్రం 'సైక్ సిద్దార్థ' వరుణ్ రెడ్డి దర్శకత్వంలో రూపొందుతోంది. యామిని భాస్కర్ కథానాయిక. డిసెంబర్ 12న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా ఇందులోని లవ్‌సాంగ్‌ను విడుదల చేశారు. 'ధుమ్ తకుమ్..' అంటూ సాగే ఈ పాటకు కాశర్ల శ్యామ్ లిరిక్స్ రాయగా.. జెస్సీ గిఫ్ట్ ఆలపించారు.







## అవతార్-3లో వారణాసి స్పెషల్ వీడియో

'వారణాసి' సినిమాను దర్శకధీరుడు రాజమౌళి భారీ స్థాయిలో తెరకెక్కించనున్న విషయం తెలిసిందే. వీరిద్దరి కాంబినేషన్‌లో సినిమా వస్తుందని తెలిసినప్పటినుంచే ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి ఏర్పడింది. తాజాగా దీనికి సంబంధించిన ఓ ఆసక్తికర విషయం హాలీవుడ్‌లోనూ వైరల్ అవుతోంది. అవతార్ 3 సినిమాలోను 'వారణాసి' సర్‌ప్రైజ్ ఉండనున్నట్లు హాలీవుడ్ మీడియా పేర్కొంది. దీంతో ఈ న్యూస్ సోషల్ మీడియాలో షేర్ అవుతోంది.'అవతార్' డైరెక్టర్ జేమ్స్ కామెరూన్ అంటే రాజమౌళికి ఎంత అభిమానమో తెలిసిన విషయమే. సందర్భం వచ్చినప్పుడల్లా జక్కన్న ఆయన గురించి చెబుతూనే ఉంటారు. ఇప్పుడు జేమ్స్ కామెరూన్ దర్శకత్వం వహించిన 'అవతార్ 3' సినిమాలో రాజమౌళి 'వారణాసి' సర్‌ప్రైజ్ ప్లాన్ చేసినట్లు వార్తలు వస్తున్నాయి. డిసెంబర్ 19న 'అవతార్ 3' ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సినిమాలోనే 'వారణాసి'కి సంబంధించిన ప్రత్యేక వీడియోను ప్రదర్శించే ఆలోచన చేస్తున్నట్లు హాలీవుడ్ మీడియా పేర్కొంది. ప్రస్తుతం 'వారణాసి' సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇందులో మహేశ్ రుద్ర పాత్రలో నటిస్తున్నారు. విలన్ పాత్ర కుంభగా పృథ్వీరాజ్ సుకుమారన్ కనిపించనున్నారు. ప్రియాంకా చోప్రా.. మందాకినిగా సందడి చేయనున్నారు. ఇప్పటికే విడుదలైన వీరి లుక్స్‌కూ విశేష స్పందన దక్కింది.

# జపాన్‌లో బాహుబలి ప్రత్యేక ప్రదర్శన

### కార్యక్రమంలో పాల్గొన్న ప్రభాస్



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ మరోసారి తన క్రేజ్‌ను విదేశాల్లో నిరూపించాడు. జపాన్‌లో జరిగిన 'బాహుబలి: ది ఎపిక్' ప్రత్యేక ప్రదర్శనకు హాజరైన ప్రభాస్, అక్కడ అభిమానులతో కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా తీసిన ఫోటోలు సోషల్ మీడియాలో ఇప్పుడు దుమ్ము రేపుతున్నాయి. ఈ ఫోటోలలో ప్రభాస్ కనిపించిన కొత్త లుక్ ప్రత్యేక ఆకర్షణగా మారింది. ఇప్పటివరకు చూడని స్టైలిష్ అవతారంలో కనిపించిన డార్లింగ్, జపాన్ అభిమానులను మాత్రమే కాదు, ఇండియన్ సినీ లవర్స్‌ని కూడా షాక్‌కి గురి చేశారు. ప్రభాస్ తాజా లుక్ చూసిన అభిమానులు.. ఈ లుక్ స్పిరిట్‌ది అయి ఉంటుందేమో అని అంటున్నారు. జపాన్ ఫ్యాన్స్‌తో ప్రభాస్ ఆప్యాయంగా మాట్లాడిన వీడియోలు, ఫోటోలు జపనీస్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ల్లో తెగ వైరల్ అవుతున్నాయి. దీంతో మరోసారి 'బాహుబలి' మేనియా కనిపిస్తోంది. ఇటీవల బాహుబలి ది ఎపిక్ చిత్రం ఇండియాలో విడుదలై మంచి టాక్ అందుకుది. బాహుబలి రెండు పార్ట్‌లని ఒక పార్ట్‌గా చేసి బాహుబలి ది ఎపిక్ పేరుతో విడుదల చేశారు. ఇక ఇదిలా ఉంటే ప్రభాస్ ప్రస్తుతం రెండు భారీ పాన్-ఇండియా ప్రాజెక్టుల్లో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. హను రాఘవపూడి దర్శకత్వంలో ఫౌజీ అనే చిత్రం చేస్తున్నాడు. ఈ సినిమా షూటింగ్ చాలా కాలం క్రితమే ప్రారంభమైంది. ఆర్మీ నేపథ్యంతో తెరకెక్కుతున్న ఈ చిత్రం కోసం ప్రభాస్ కొత్త లుక్ ట్రై చేస్తున్నాడనే ప్రచారం వినిపిస్తోంది.మరోవైపు సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో స్పిరిట్ అనే చిత్రం చేస్తున్నాడు. ఈ మూవీ షూటింగ్ ఇటీవలే మొదలైంది. సందీప్ వంగా సినిమా కోసం ప్రభాస్ మరింత రగ్గడ్, ఇ÷-టనెన్స్ లుక్‌లో కనిపిస్తున్నాడా? అంటూ అభిమానులు అనుమానిస్తున్నారు.ప్రభాస్ కొత్త ఫోటోలు షేర్ అయిన కొన్ని గంటల్లోనే వేలాది లైక్స్, రీట్వీట్లతో రచ్చ చేస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న డార్లింగ్ అభిమానులు ఈ లుక్‌ను చూసి మైమరిచిపోతున్నారు.

# ఆర్థిక లావాదేవీలపై అనవసర వార్తలు తగవు

### త్వరలోనే అఖండ-2 విడుదల ఉంటుందన్న దగ్గుబాటి





నందమూరి బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో భారీ అంచనాల మధ్య రూపొందిన తాజా చిత్రం 'అఖండ 2' విడుదల వాయిదా పడటం టాలీవుడ్‌లో చర్చనీయాంశమైంది. వాస్తవానికి ఈ చిత్రం డిసెంబర్ 5న విడుదల కావాల్సి ఉండగా.. కొన్ని ఆర్థికపరమైన ఇబ్బందుల కారణంగా వాయిదా పడిన విషయం తెలిసిందే. ఈ వివాదంపై తాజాగా టాలీవుడ్ అగ్ర నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ అయిన సురేష్ బాబు స్పందించారు. 'అఖండ 2' వాయిదాకు గల అసలు కారణాలను బయటపెట్టకుండా అనవసరపు ఊహాగానాలకు తెరదించారు. సైక్ సిద్దార్థ సినిమా కార్యక్రమంలో పాల్గొన్న సురేష్ బాబు 'అఖండ 2' ఇష్యూ గురించి ప్రస్తావిస్తూ.. నేను కూడా ఆ సమస్య గురించి మాట్లాడాటానికే వెళ్లాను. త్వరలోనే 'అఖండ 2' సమస్య పరిష్కారమవుతుంది. అఖండ 2 కి సంబంధించి అన్నీ ఆర్థికపరమైన ఇబ్బందులే అవి బయటకు వెల్లడించకూడదు అని అన్నారు. అలాగే సినిమాకు సంబంధించిన ఆర్థిక వ్యవహారాల గురించి ఎవరి ఇష్టం వచ్చినట్లు వాళ్లు రాస్తున్నారు. ఇది దురదృష్టకరం. ప్రతిఒక్కరూ 'అఖండ 2' రిలీజ్ కాకపోవడానికి ఏవేవో కారణాలు చెబుతున్నారు. అన్ని కోట్లు చెల్లించాలట అని రాస్తున్నారు. అవి అన్నీ అనవసరపు ప్రస్తావనలు అని సురేష్ బాబు స్పష్టం చేశారు. ఆడియన్స్ సినిమా ఎప్పుడు రిలీజ్ అవుతుందా అని ఎదురు చూస్తున్నారు. త్వరలోనే ఈ సమస్య పరిష్కారమై సినిమా విడుదలవుతుంది. అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

CHIEF EDITOR BY **KANCHARLA ATCHUTA RAO** PUBLISHED AND OWNED BY KANCHARLA UPENDRA. D.NO. 1-86-3/LIG-230/5, SECTOR 5, MVP COLONY, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 530017. RNI.Title.Code:-APTEL/25/42169. PRINTED BY **CHAITANYAVARADHI** PRINTERS D.NO. 3-39, BHARNIKAM VILLAGE & POST, PARAVADA MANDAL, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 531021. E-MAIL: kancharlamediaprint@gmail.com CELL: 8374758861